# యద్దనపూడి సులోచనారాణి

# చీకటిలో చిరుదీపం



## కృతజ్ఞతలు

నేను అడగగానే ఎంతో బిజీగా వుండికూడా "కారు ర్యాలీ" గురించి, నేను ఆ ర్యాలీలో వెళ్ళివచ్చానా అని నాకు అన్పించేటంత క్షుణ్ణంగా, "చార్మినార్ ఛాలెంజ్ ర్యాలీ!" గురించి నాకు వివరంగా చెప్పి, బుక్స్ యిచ్చిన-

స్టయిల్ కౌన్సిల్ అధినేత

శ్రీ కుమార్ పెనుమత్సగార్కి

నా ప్రత్యేక హృదయపూర్వకమైన కృతజ్ఞతలు

# చీకటిలో చిరుదీపం

సిటీకి దూరంగా!

నిర్జన ప్రాంతం!

ఎగుడు దిగుడుగా, గుట్టలు మెట్టలుగా వున్న మధ్య ప్రాంతంలో నుంచి ఒక కచ్చారోడ్డు సమతలంగా వున్న ప్రదేశం వైపు జారివచ్చినట్లుగా వుంది.

ఊరిచివర కావటంవల్ల, అక్కడనుంచి 'నేషనల్ హైవే' దూరంగా వుండటంతో, ఎలాంటి జనసమర్ధం కన్పించటంలేదు.

ఆ ఆరుబయలులో, పరుగులుదీస్తున్న గాలి ఈలవేస్తూ వచ్చి, కచ్చా రోడ్డుమీద వున్న మట్టిని ఒక్కసారి తనతో లేపి, కిలకిలా నవ్వుతూ దూసుకు వెళ్ళిపోయింది. హుషారుగా వున్న ఆ గాలి పిలుపుకి వేయి కోర్కెలతో, కోటి ఆశలతో ఆనందంగా లేచిన మట్టి, ఆ వేగం అందుకోలేక తనలో ఆశలురేపి నిర్దయగా వెళ్ళిపోయిన గాలిని చూసి విస్తుపోయినట్లుగా, ఒంటరిగా, ఏం చెయ్యాలో తెలియనట్లుగా, ఆశాభంగంతో చెల్లాచెదురయి, మెల్లగా నేలమీదకి సోలిపోతున్నట్టుగా వాలిపోయింది. అక్కడున్న చెట్లు, పుట్టలు, రాళ్ళు రప్పలు నిశ్శబ్దంగా యీ దృశ్యాన్ని చూస్తున్నట్టు వుండిపోయినాయి.

ఇంతలో ఎక్కడో సుదూరంగా రాళ్ళు 'ఫట్' 'ఫట్' 'ఫట్'మని పేలిన శబ్దం దిక్కులు పిక్కటిల్లేలా వినిపించింది. తనని డైనమేట్‌తో పేలుస్తుంటే, ప్రకృతి చేస్తున్న ఆర్తనాదంలా వుంది ఆ శబ్దం.

మళ్ళీ అంతటా నిశ్శబ్దం!

ఈ ప్రపంచంలో అలా ఎన్ని గొంతులు ఒక్కసారి నిస్సహాయంగా అరిచి, తమకి న్యాయం జరగదని, లాభంలేదని మౌనంగా వుండిపోతున్నాయో!

ఒక్కక్షణం గాలికూడా బిత్తరపోయినట్లు తన అల్లరి, యీలపాట ఆపేసినట్టు మౌనంగా వుండిపోయింది. కాస్త ఆగిన తర్వాత మళ్ళా యీలపాట పాడ్తూ, పరుగులు దీస్తూ, డాన్స్‌చేస్తూ అక్కడున్న చెట్లని, తుప్పలని తాకి గిలిగింతలు పెడుతూ చిలిపిచేష్టలు ప్రారంభించింది.

ప్రియుడి చేతివేళ్ళు బుగ్గమీద చిటికవేస్తే శరీరం పులకరించిన స్త్రీలా, ఒక అడవి పూలచెట్టు ఆకులు చిరుకంపనతో సిగ్గుగా కదిలినాయి. అక్కడ వాతావరణం అంతా మనిషి సృష్టించే గందరగోళం ఎరగనట్టుగా, ప్రకృతికి ఆ ప్రదేశం ఏకాంత స్థలమా అన్నట్టుగా వుంది.

ఇంతలో దూరంనుండి మెల్లగా శబ్దం విన్పించసాగింది. చెట్లు, చేమలు చెవులు నిక్కబొడుచుకున్నట్టు ఆ శబ్దం ఏమిటా అని ఆలకిస్తున్నట్టుగా నిలబడి వున్నాయి.

"బర్ర్... ర్ర్ ర్ర్" మని క్రమంగా దగ్గరకి వస్తున్న ఆ శబ్దం ఒక ఇంజన్ ధ్వని. దూరంగా చుక్కలా ఎత్తుమీద కన్పించి, క్రమంగా దిగువకి వస్తూ, చెవులు చిల్లులుపడేలా శబ్దంచేస్తూ వస్తున్న ఆ శబ్దం ఒక స్కూటర్‌ది!

దానిమీద ఒక 20 సంవత్సరాల అమ్మాయి వుంది. జీన్స్ వేసుకుని తెల్లటి టాప్ వేసుకుని, పొట్టి జుట్టుని పోనీటైల్‌గా కట్టుకుంది. ముఖానికి తెల్లటి ఫ్రేమ్‌తో తేనెరంగు కళ్ళద్దాలు పెట్టుకుంది. ఎగుడుదిగుడుగా వున్న రోడ్డుమీద వస్తున్నా, వేగం తగ్గని ఆమె ధోరణి చూస్తే స్కూటర్ నడపటంలో మంచి ప్రావీణ్యమే వుందని తెలుస్తోంది. గతుకుల దారిని లక్ష్యపెట్టకుండా ఎడాపెడా వస్తున్న ఆ అమ్మాయికి ఈ ప్రపంచంలో 'జాగరూకత' అనే పదంపట్ల పెద్ద నమ్మకం వున్నట్టు కన్పించటంలేదు. ఆ అమ్మాయి ఎటు తిప్పుతుంటే అటు తిరుగుతూ విశ్వాసంగా వస్తున్న ఆ స్కూటర్ అంతలో ఏమైందో బాధతో కెవ్వుమన్నట్లుగా ఫట్‌ఫట్‌మని శబ్దంచేస్తూ ఆగిపోయింది.

ఆ అమ్మాయి స్కూటర్ దిగి పరీక్షచేసి, సరిచేసి స్టార్ట్ చేయబోయింది. అది గుర్ర్! గుర్ర్‌మని మూలిగిందే తప్ప కదలలేదు. ఆ అమ్మాయి ముఖానికి వున్న కళ్ళద్దాలు నెత్తిమీదకి తోసుకుని ఒకసారి చుట్టూ చూసింది. లాభంలేదు. చుట్టుపక్కల ఎక్కడా కనుచూపుదూరంలో నరసంచారం అనేది కన్పించడం లేదు. ముందుకి 'హైవే' కి వెళ్ళాలన్నా రెండు కిలోమీటర్లు, వెనక్కి తిరిగి తండ్రివున్న రాళ్ళు పగలకొట్టే క్వారీ దగ్గరకి వెళ్ళాలన్నా మూడు కిలోమీటర్లు దీన్ని తోసుకుంటూ నడిచి వెళ్ళాలి. పైన నెత్తిమీద కాస్తున్న ఎండ చురుగ్గానే వుంది. ఆ అమ్మాయి కనుబొమ ముడిచి, పెదవి నములుతూ ఒక్కక్షణం ఏం చెయ్యాలా అన్నట్టు ఆలోచనగా చూసింది.



గాలి ఈలపాట జోరుగా పాడుతోంది. ఆ అమ్మాయి జుట్టుని అల్లరిగా అటూ యిటూ వూపేస్తోంది. "అంతదూరం యీ గాడిదని తోస్తూ తీసుకువెళ్ళటమా! నావల్లకాదు" అనుకుంది. స్కూటర్‌మీద చెయ్యివేసి ఒక కాలుమీద శరీరం బరువు అంతా మోపినట్టుగా మగపిల్లాడిలా నిలబడి నడుంమీద చెయ్యి పెట్టుకుని మళ్ళా చుట్టూ చూసింది. కాస్తకూడా ఆశ కలగలేదు. "డాడీ యింకో మూడు నాలుగు గంటల తర్వాతగానీ కారులో యిటురారు. అప్పటివరకు నా గతి ఏమిటి? ఎవరైనా ధర్మాత్ములు యిటు వచ్చేవరకూ నాకీ వనవాసం తప్పదా అనుకుంటోంది. పొద్దుట మమ్మీమీద కోపంతో బ్రేక్‌ఫాస్ట్ కూడ తినకుండా వచ్చేసింది. అసలే ఆకలి కడుపులో నకనకలాడుతోంది. ఇప్పుడెలా? దాహం వేస్తోంది. మళ్ళా చుట్టూ చూసింది. అంతటా కొండలు, గుట్టలు, రాళ్ళు తప్ప ఇంకేం లేదు.

ఆ అమ్మాయికి ఆ నిశ్శబ్దం ఏమిటోగా అనిపించసాగింది.

లేచిన మొదలు తల్లి యింట్లో పనివాళ్ళమీద అరిచే అరుపులు, రేడియో ధ్వని, కుక్కలగోల, కాలేజీలో క్లాస్‌మేట్స్ నవ్వులు, రోడ్లమీద వాహనాల రొద. అసలు ఇంత నిశ్శబ్దంగా వుండగా చూడడం ఇదే మొదలేమో!

ఆ నిశ్శబ్దం మెల్లగా, ఆమెగుండెల్లో ఒక రకమైన భయాన్ని కలగచేయ సాగింది.

మళ్ళా తలతిప్పి ఆ చుట్టుపక్కలంతా కలియచూసింది.

ఎక్కడా నరసంచారంలేదు.

వచ్చేజాడ కూడా కన్పించటంలేదు.

ఇక్కడికి ఇప్పుడెవరైనా దొంగలు వస్తే?

ఒకసారి తన ఒంటిమీద ఆభరణాలు చూసుకుంది. చెవులకి ముత్యాల టాప్స్, మెడలో సన్నటి గొలుసు తప్ప ఇంకేం లేవు. బంగారం గురించి తనకేం భయంలేదు. అడక్కముందే తీసి వాళ్ళ చేతుల్లో పెట్టేస్తుంది. ఇవి పోయినంతమాత్రాన తనకేం ఫర్వాలేదు. మమ్మీ పేరిట నాలుగు బ్యాంకుల్లో నాలుగు లాకర్లనిండా నగలు నిండివున్నాయి. ఆ అమ్మాయికి ఆ నిశ్శబ్దం, ఒంటరితనం మెల్లగా వెరపు కల్పించసాగింది. ఇక్కడ నిలబడేకంటే, మెల్లగా నడవటం నయం అనిపించింది. మళ్ళా ఒక్కసారి దాన్ని బాగుచేయటానికి వంగింది. ఇంతలో ఒక్కసారిగా మళ్ళా పెద్దగా గాలి వీచింది.

వెంటనే దుమ్ము పైకి లేచింది.

"ఛీ!ఛీ! వెధవమట్టి" ఆ అమ్మాయి లేచి వంటినిండా పడిన దుమ్ముని కంపరంగా దులుపుకుంటోంది.

పొగలా గుమిగూడిన దుమ్ము క్రమంగా మాయమైంది.

"బట్టలన్నీ పాడైపోయినాయి.. వెధవ..." అంటున్న ఆ అమ్మాయి హఠాత్తుగా మిగతా మాటలు గొంతులోనే మింగేసినట్టుగా ఆగిపోయింది. దుమ్ము పూర్తిగా తగ్గేసరికి ఎదురుగా ఒక అతను నిలబడి వున్నాడు. అతని జుట్టు జన్మలో తైలసంస్కారం అనేది ఎరుగనట్టుగా చింపిరి జుట్టు ముఖం మీదకి చిందరవందరగా పడుతోంది.

గడ్డం మాసి బవిరిగడ్డంలా వుంది.

బట్టలు మట్టిమరకలతో వుండటం కాకుండా, అక్కడక్కడా చిరిగి వేళ్ళాడుతున్నాయి.

కళ్ళు ఎర్రగా వున్నాయి. మనిషి బక్కచిక్కినట్టు, ఎముకల గూడులా వున్నాడు.

ఆ అమ్మాయి ఎదురుగా హఠాత్తుగా ప్రత్యక్ష్యం అయిన ఈ ఆకారంచూసి కెవ్వుమనబోయి ఎలాగో ఆ కేక గొంతులోనే మింగేసేలా నిగ్రహించుకుంది.

అతను పిచ్చివాడో, హంతకుడో, దొంగో ఏదీ తెలియటంలేదు.

ఆ అమ్మాయి వెంటనే రానినవ్వు పెదవులమీదకి తెచ్చుకుని చాలా ధైర్యంగా చూస్తూ "ఇది... ఇది స్టార్ట్ అవడంలేదు" అంది.

అతను క్షణంసేపు ఆ అమ్మాయిని, ఆ స్కూటర్‌ని మార్చి చూశాడు.

తర్వాత వంగి దాన్ని పరీక్ష చేయసాగాడు.

అతను పరీక్ష చేస్తున్నాడో! ఇంకా అది కదలకుండా పాడుచేస్తున్నాడో!

ఆ అమ్మాయికి వెంటనే అక్కడున్న రాయి రెండుచేతులతో ఎత్తి అతని తలమీద వేసి పగలగొట్టేద్దామా అన్పించింది.

ఇంతకు... ఇతను సరిగ్గాలేడు. తనని ఏమైనా చేస్తే?

ఇతన్ని తను చంపేసినా ఫర్వాలేదు. డాడీ ఎలాగో అలా కేసు లేకుండా చూడగలడు.

తనని ఏమైనా చేస్తే తనకి ఇక్కడ దిక్కేది?



అతన్ని చూస్తుంటే అసహ్యం వేస్తోంది అతని దగ్గరనుంచి వచ్చే ఆ వాసన వాంతి తెప్పించేట్టుగా వుంది.

అతను స్కూటర్ వైర్లు వూడపెరికి వాటిని వూది, సరిచేసి మళ్ళా అమరుస్తున్నాడు. ఆ అమ్మాయి ఆ స్కూటర్‌కాదు తన ప్రాణం అతని చేతిలో చిక్కినట్లుగా భయపడిపోతోంది. తను ఇక్కడనుండి క్షేమంగా బైటపడటం ఎలా?

అతను బాగుచేసి స్కూటర్ హాండిల్ పట్టుకుని, కాలితో ఒక్క తన్ను తన్నాడు. అతని కుడిచేతిమీద మధ్యవేలు క్రింద పెద్ద పుట్టుమచ్చ వుంది. అతని బలం చాలలేదు. మళ్ళా తన్నాడు. అది వెంటనే "బర్ర్‌ర్" మంటూ శబ్దం చేసింది. మరోసారి తన్నాడు. స్కూటర్ ఈసారి బుద్ధిమంతురాలిలా స్టార్ట్ అయింది.

ఆ అమ్మాయికి చెప్పలేనంత ఆనందం వేసింది.

లోలోపల భయంతో వణికిపోతున్నా, పైకి గంభీరం పూసుకుని నవ్వుతూ, "థాంక్‌యూ. థాంక్‌యూ వెరీమచ్. మీరు దేవుడిలా అచ్చు ఆయనలాగానే, వచ్చేసి సాయం చేశారు" అంటూ అతన్ని పొగిడేసింది. కొన్ని సమయాల్లో పొగడ్తలు బాగా పనిచేస్తాయని రాజేశ్వరి ఆంటీ ఎప్పుడూ చెబుతూ వుంటుంది.

ఆ అమ్మాయి స్కూటర్‌మీద కూర్చుని స్టార్ట్ చేస్తుంటే అతను వెంటనే దానిమీద చేయివేసి ఆపుచేశాడు.

"ఏయ్, వెళ్తావేమిటి?" అన్నాడు. అతని కంఠధ్వని అడవిలో సింహం అరుపులా వుంది.

ఆ అమ్మాయి బిక్కచచ్చిపోయినట్టు చూసింది. ఆమెకళ్ళు ప్రమాదం శంకిస్తున్నట్టు పెద్దవి అయినాయి. అతని మీదనుండి స్కూటర్ పోనిద్దామా అనుకుంది. లాభంలేదు. ఖర్మకాలి అది మళ్ళీ ఆగిపోతే అతను తనని చంపేస్తాడు. ఆ కళ్ళేమిటి అలా వున్నాయి? అలా చిట్లించి చూస్తాడేమిటి?

ఇతను నన్ను ఏమైనా చేస్తే? ఆమె మనసు మెరుపు వేగంతో పనిచేస్తోంది.

అతన్ని చూస్తుంటే, ఆ అమ్మాయికి కడుపులో వాంతిలాంటిది మెలి తిరగసాగింది! మొన్న ఫైవ్‌స్టార్ హోటల్లో ప్రదీప్ అంత మంచి బెడ్‌మీదకి రమ్మనమని ఆహ్వానిస్తే, పెళ్ళి అవాలి ముందు అంటూ నీతులు చెప్పింది. ఈ వికారం తనకి వ్రాసి పెట్టి వుండబట్టా! అతని కంఠం మళ్ళా విన్పించింది.

"ఏమిటలా చూస్తావ్! పని చేయించుకోవడం తెలుసుగానీ, డబ్బు యివ్వడం తెలియదా?" ఆ మాటలు ఈడ్చి చెంపమీద కొట్టినంత తీవ్రంగా వున్నాయి.

"డబ్బా?!!" అ అమ్మాయి ముఖంలోకి వెర్రి సంతోషం వచ్చేసింది. ఇతను కోరేది డబ్బా! ఈ క్షణంలో తనవల్ల సాధ్యంకాదు కానీ, అయి వుంటే ఆస్తిమొత్తం అమ్మమ్మ తనకి ప్రత్యేకంగా వ్రాసి ఇచ్చిన ఆరెకరాలతోసహా అతనికి ఇచ్చేస్తుంది. ఈ కంపుకొట్టే మనిషి తన ఒంటిమీద చేయి వేయకుండా వుంటే అంతే చాలు.

ఆ అమ్మాయి వెంటనే పర్స్ తీస్తూ "డబ్బు ఎందుకు యివ్వను? చాలా యిస్తాను. మీరు దేవుడు అనుకున్నానుగా. దేవుడు డబ్బు తీసుకుంటాడా అని" ఏదేదో చెప్పేస్తోంది. అతను అదేం విననట్టుగా, పర్స్‌నే చూస్తున్నాడు. పర్స్ చూడగానే అతని కళ్ళు కోరిన దైవం ప్రత్యక్షం అయినట్లు మెరిశాయి. ఆ అమ్మాయి మీదపడి దాన్ని దోచుకున్నట్టుగా, రెప్పపాటులో లాగేసుకున్నాడు.

అది చేతికి చిక్కగానే, త్వరగా రెండడుగులు పక్కకివేసి, దూరంగా పోయి పర్స్ తెరిచాడు. అతని చేతుల్లోకి పరిరూపాయలనోటు వచ్చింది. దాన్ని అతని కళ్ళు ఆబగా చూసినాయి. వెంట వెంట పర్స్ ఖాళీ చేశాడు. కానీ అందులోనుంచి ఏవేవో కాగితాలు, రశీదులు రెండు రూపాయల కాగితంతప్ప ఇంకేం కన్పించలేదు. ఒక్కనిముషం అతను నిశ్చేష్టుడైనాడు.

ముఖంలో క్రోథం వేయి నాలుకలతో పడగ ఎత్తిన పాములా లేచింది. చూస్తుండగానే అతని కళ్ళలోకి ఆశాభంగం పెనుతుఫానులా ముంచుకు వచ్చేసింది.

"ఏయ్!" అరుస్తూ వెనక్కి తిరిగాడు.

అప్పటకే ఆ అమ్మాయి స్కూటర్‌మీద దూరంగా వెళ్ళిపోతూ కన్పించింది.

"ఏయ్! ఏయ్! నిన్ను చంపేస్తాను. నన్ను మోసం చేశావు. ఆగు" అంటూ చేయి ఎత్తి అరుస్తూ వెంటపడ్డాడు. మరుక్షణం రాయితగిలి బోర్లాపడ్డాడు.

మట్టిలోకి బోర్లాపడిన వెంటనే లేవలేకపోయాడు.

ముందుకు వెళుతున్న ఆ అమ్మాయి భుజంమీద నుంచి తలతిప్పి చూసింది.

అతను పడ్డాడు! పరిగెత్తుకు రావడంలేదు. "హమ్మయ్య..." గుండెలమీద చేయి వేసుకుంది. మళ్ళీ తిరిగి చూసింది. అతను మట్టి గొంతులోకి పోవడం వల్లనేమో, ఖంగ్ ఖంగ్‌మని ఉక్కిరిబిక్కిరి అవుతూ దగ్గుతున్నాడు. తన అదృష్టం గొప్పది. అతను లేవలేకపోయాడు.



అక్కడనుంచి ఆమె ఎక్కిన స్కూటర్ ఆఘమేఘాలమీద వెళ్తూన్నట్టుగా, రాళ్ళు, రప్పలు, చెట్టు, చేమలు లక్ష్యపెట్టకుండా అతివేగంగా 'నేషనల్ హైవే' వైపు దూసుకుపోసాగింది.

'హైవే' మీదకి రాగానే రోడ్డుమీద హారన్‌చేస్తూ వస్తూ పోతూ ఎదురవుతున్న కార్లు, లారీలు, గడ్డిబళ్ళు, పాలవ్యాను చూస్తూంటే ప్రాణం లేచి వచ్చింది. వారంతా తన ఆత్మీయులైనట్లుగా సంతోషం వేసింది. మెడమీదనుంచి, చెంపలమీదనుంచి జారుతున్న చెమట బిందువులని కర్చీఫ్‌తో తుడుచుకో సాగింది. మనిషి సాటిమనిషితో మాట్లాడకపోయినా, అలా కన్పిస్తూ ఒక తోడుగా వుండటమే ఎంత అవసరం అనుకోసాగింది.

పది నిముషాల క్రిందట తను గడిపిన నిర్జన ప్రదేశం, ఆ వెర్రిమనిషి గుర్తురాగానే శరీరం జలదరించింది. ఈరోజు తను లేచిన వేళ మంచిది. అందుకే ఎలాంటి ప్రమాదం జరగకుండా బైటపడింది. కేవలం అదృష్టమే! మమ్మీ అందుకే కాబోలు ఎప్పుడూ "ఆడపిల్లవి! ఒంటరిగా వెళ్లవద్దని" పోరుపెడుతూ వుంటుంది.

ఆ అమ్మాయి స్కూటర్ సరాసరి తీసుకువచ్చి ఒక కూల్‌డ్రింక్ షాపుద్దగర ఆపింది. దిగి వచ్చి లిమ్కా అని అడిగి తీసుకుని గడగడా తాగేసింది. అప్పటికి కాస్త ప్రాణం కుదుట పడినట్టుగా అనిపించింది. అక్కడ ఫోన్‌లో షాపుకుర్రాడు మాట్లాడుతున్నాడు. అతను పెట్టేసే వరకు వేచి చూస్తూ నిలబడింది. అతను ఫోన్ పెట్టేయగానే ఎక్స్యూజ్‌మీ! ఒక ఫోన్ చేసుకుంటాను. చాలా అర్జెంట్ అంది. అతను అందించాడు. ఆ అమ్మాయి వెంటనే నంబర్ తిప్పింది.

అవలతనుంచి పలకగానే "హలో ఆంటీ! నేను రమ్యని మాట్లాడుతున్నాను. ప్రమీల వుందా? వెరీగుడ్... ఒక్కసారి అర్జెంటుగా ఫోన్ దగ్గరకి రమ్మని చెప్పరూ! ప్లీజ్! చాలా అర్జెంటు ఆంటీ..." ఆ మాట్లాడటంలో, 'ఆంటీ' అని పిలవడంలో అక్షరాలు సాగలాగుతూ, గారాలుపోయి, గొంతు హెచ్చరిస్తూ, తగ్గిస్తూ, మాటల్ని, భావాల్ని డాన్స్ చేయిస్తున్నట్టుగా వుంది. అవతల ప్రమీల ఫోన్ దగ్గరకి వచ్చేలోపల, రమ్య చేతివేళ్ళతో అక్కడున్న బల్లమీద టక్‌టకా వాయించింది. ఒకసారి పాదాలు ఎత్తి నిటారుగా మునివేళ్ళమీద నిలబడి మళ్ళా భూమికి ఆనించింది. పోనీటైల్ చేత్తో సరిచేసుకుంది. చేతిగోళ్ళ రంగు పరీక్ష చేసింది.

అవతలనుంచి స్నేహితురాలి గొంతు విన్పించగానే "హాయ్ ప్రమ్మీ! నేను ఊరి చివరనుంచి మాట్లాడుతున్నాను. నేను ఈరోజు మా క్వారీ దగ్గరనుంచి వస్తుంటే దోవలో "మైగాడ్" ఒక్కక్షణం మాట్లాడటం ఆపేసి కళ్ళు మూసుకుంది. అరేయార్! ఏం చెప్పను? ఒక థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్! నీకు తెలుసుగా? క్వారీనుంచి వస్తుంటే మధ్యలో అన్నీ గుట్టలు, రాళ్ళు, రప్పలూను! అక్కడ ఒక అతను ఎదురయ్యాడు. గడ్డం మాసి వుంది. కళ్ళు తుపాకిగుళ్ళలా మెరుస్తున్నాయి. నేను స్కూటర్‌మీద వస్తుంటే దారికి అడ్డంగా నిలబడి స్కూటర్‌మీద చేయివేసి ఆపేశాడు. భయమా? నాకా? షటప్... సిల్లీగా వాగకు. నాకెందుకు భయం? ఎంత హాండ్‌సమ్‌గా వున్నాడో తెలుసా? రస్టిక్‌గా వున్నాడు. ఒడ్డూ పొడుగూ వున్న మాంచి ఆజానుబాహువు విగ్రహం! నేను కళ్ళు తిప్పుకోలేకపోయానంటే నమ్ము!

అసలు అతను అలా నిలబడటంలోనే ఎంత రాజసమో తెలుసా? క్లింట్ ఈస్ట్ వుడ్ పాత సినిమాల్లో వుండేవాడే...! సన్నటి పొడుగాటి మొహంతో? సరిగ్గా అదే కట్! ఊ! నిజంగా! మా అమ్మమీద ఒట్టు! నేను చెప్పేది అబద్ధం అయితే నా కళ్ళు పోతాయనుకో. నా స్కూటర్ ఆపేసి, పర్స్ తీయ్! అన్నాడు. నేను తీశాను. అందులో డబ్బు ఎక్కువ లేదు. నీకు తెలుసుగా? ఈ మధ్య మమ్మీ ఇంట్లోవున్న డబ్బంతా ఆ రాజేశ్వరి ఆంటీ వెంట తిరుగుతూ ఎలా తగలపెట్టేస్తోందో! ఎప్పుడూ నా పర్స్‌లో డబ్బే వుండనీయకుండా లాగేస్తోంది.

నేను సందేహంగా పర్స్ తీసి ఇచ్చాను. అందులో ఎక్కువ డబ్బు లేదేమోనని డిసప్పాయింట్ అవుతాడేమోనని గబగబా నా చెవులకి, చేతులకి, మెడలో వున్న సొమ్ము తీసేసి దోసిట్లో పట్టుకుని అందించాను.

అసలు అతను నాకెంత నచ్చాడంటే, తీసుకోండి. ఇవేకాదు. మీ కోసం నా ప్రాణం అయినా ఇలా ఇచ్చేస్తాను అందామనుకున్నాను. నో ప్రమ్మీ! అసలు భయంవేయలేదు. నీకు తెలియదు. ఆ క్షణంలో అతన్ని చూడగానే ఒక కరెంట్ నా శరీరంలో ప్రవేశించినట్టు ఎంత ఆనందం కలిగిందో చెప్పలేను. ఇప్పుడు నీతో ఎలా మాట్లాడుతున్నానో అచ్చు అలాగే మాట్లాడాను. మా నాన్నమీద ఒట్టు. లేదు...! తీసుకోలేదు! అతను వాటిని చూసి ఫక్కున నవ్వాడు.

"నన్ను చూస్తే నీకు భయం వేయటంలేదా?" అన్నాడు.

"లేదు" అన్నాను.



అతను ప్రశంసగా చూశాడు. "కంగ్రాచ్యులేట్ యూ!" అన్నాడు.

ఇంతలో పక్కన రాయి దొర్లిన శబ్దం అయింది. అతను వెంటనే జేబులోనుంచి మెరుపులా పిస్టల్ తీసి అటు తిరిగాడు. అది కేవలం రాయేనని, అక్కడనుంచి ఎవ్వరూ రావటంలేదని తెలుసుకుని, పిస్టల్ మళ్ళా మెల్లగా జేబులో పెట్టేసుకున్నాడు. నా వైపు తిరిగి చిరునవ్వుతో, "గో! యంగ్‌లేడీ!" అన్నాడు. నేను వచ్చేశాను. ఆ! ఎగ్జాట్లీ! యూ ఆర్ కరెక్ట్! ఏ రాజస్థాన్ నుంచో వచ్చిన దొంగ అయివుంటాడు. ఊళ్ళో రోజూ దొంగతనాలు అని పేపర్లో వార్తలు పడుతూనే వున్నాయిగా. అబ్బ! తెల్లగా, పొడుగ్గా! ఎంత ఛార్మింగ్ పర్సనాలిటీయో తెలుసా! ఇంకా నా కళ్ళముందు అదే రూపం కన్పిస్తోంది. ఓహ్! ఏం చిరునవ్వు? అరేయార్! నువ్వేగనక అతన్ని చూస్తేనా! అతన్ని తప్ప ఇంకెవరినీ పెళ్ళి చేసుకోనని శపథం చేస్తావు. అసలు యీ ఎక్స్‌పీరియన్స్ వుందే! ఎంతచెప్పినా తక్కువే అనుకో! ఎవరికివారు పొందాల్సిందే డియర్! మణికి ఫోన్‌చేసి చెప్పు. ఊ! ఇప్పుడే. రూపకి, కళ్యాణికి కూడ రింగ్స్ కొట్టేయి. ఆ మాట! అందరినీ సరిగ్గా 4-30 కల్లా "నాజిరా" దగ్గర వుండమని చెప్పు. ఉయ్ విల్ సెలబ్రేట్ దిస్ అకేషన్ యార్. "నో! నేనిప్పుడు నీ దగ్గరకి రాలేను మాన్! మా మమ్మీ నాకో పనిపెట్టింది. సికింద్రాబాద్‌లోవున్న ఆ వికలాంగుల శరణాలయం. అదేమిటి?" వెంటనే గుర్తురాక నెత్తిమీద చేతితో మొట్టుకుంది. ప్రమ్మీ ఈలోపల అవతలినుంచి గుర్తుచేయగానే "అవును. కరెక్ట్ యార్! "ఆసరా!" అక్కడికి పోయి ఏమిటో వివరాలు దగ్గరుండి వ్రాయించుకు రావాలి. సాయంత్రం రాజేశ్వరి ఆంటీ మా ఇంటికి డిన్నర్‌కి వస్తోందిలే! ఆవిడ పరిచయం కాదుగానీ, మా మమ్మీ మా యిల్లంతా ఒక "సోషల్ వెల్‌ఫేర్ ఆఫీస్" చేసిందనుకో! చస్తున్నాను అంటే నమ్ము. చాలా బోర్‌యార్. మమ్మీ అ పన్లు నన్ను చేయమని నా ప్రాణం తోడుతోంది. ఓ.కె! నేను "ఆసరా"కి వెళ్ళి మమ్మీకి ఆ కాగితాలు యిచ్చి హోటల్‌కి వచ్చేస్తాను. యస్! ఈ రమ్మీకి టైమంటే టైమ్! మాట అంటే మాట! కట్ అంటే కట్! నీకు తెలుసుగా. నేను వచ్చేసరికి మీరు అక్కడ వుండకపోతే చంపేస్తాను...: జాగ్రత్త! ఓ.కే! సీ.యూ!" అంటూ ఫోన్ పెట్టేసింది.

ఫోన్‌దగ్గర కుర్రాడు వింతగా చూస్తున్నాడు. రమ్య ఫోన్ పెట్టేసిన వెంటనే, పర్స్‌కోసం జేబులో చేయి పెట్టింది. వెంటనే షాక్ తిన్నట్టు చూసింది. అప్పుడుగాని, ఆ పిచ్చాడికి పర్స్ ఇచ్చినట్టు గుర్తురాలేదు. ఇప్పుడెలా? లిమ్కా తాగేసింది. ఫోన్ చేసేసింది! వాళ్ళకి డబ్బులు ఇవ్వాలి. ముఖం వెలవెలా పోయింది. కానీ వెంటనే నిగ్రహించుకుంది. మనసులో ఆదుర్దా మాత్రం కన్పరచనీయకుండా మెత్తటి చిరునవ్వు విసిరి, "ఒక చిన్న పేపర్ యిస్తారా?" అని అడిగింది.

ఆ కుర్రాడు ఆ పనిచేయటం తనకి ఎంతో ఆనందంలా తెచ్చియిచ్చాడు.

రమ్య దానిమీద గబగబా ఒక కారునంబర్ గీకింది. అది అతనికిస్తూ "సారీ! నా దగ్గర డబ్బులు లేవు. ఇంకో గంట తర్వాతనో, సాయంత్రానికో, ఇటువైపు యీ నంబరుగల కారు వస్తుంది. ఆపి డబ్బులు వసూలు చేసుకోండి..." కాగితం అతనిమీద పడేసి గబగబా అంటూనే స్కూటర్ దగ్గరకి పరిగెత్తి ఒక్కతన్నుతో దాన్ని స్టార్ట్‌చేసి, రివ్వున వెళ్ళిపోయింది.

"ఏయ్... ఏయ్" అంటూ కుర్రాడు పరుగెత్తాడు.

ఒక పెద్దాయన "ఏమిట్రా?" అంటూ వచ్చాడు.

అతను జరిగింది చెప్పాడు.

ఆ పెద్దాయన ఆ కాగితం చూశాడు. "ఓస్! ఈ కారా! అయితే మన డబ్బులు ఎక్కడికీ పోవులే! ఈ కారు గజలింగంగారిది. ఆయన క్వారీకి ఇటే వెళ్ళాలి. రావాలి. ఇంకో దోవలేదు."

"ఆ అమ్మాయి" కుర్రాడు సందేహంగా చూశాడు.

"ఆయన కూతురు. ఆయనెంత నిదానమో కూతురంత జణజణ లాడించేస్తుంది. పాపం ఆయనకి అక్షరం ముక్కరాదు. కూతురు ఇంగ్లీషులో మాట్లాడేస్తుంటే ఆయనకి చెప్పలేనంత సంబరం. కూతురికి తల్లిపోలికలే. నోరు జాస్తి" అన్నాడు.

## 2

రమ్య నడుపుతున్న స్కూటర్ సికింద్రాబాద్‌లో సరోజినీదేవి రోడ్డు వెనక సందులో వున్న ఒక పాత బంగళాముందు వచ్చి ఆగింది. ఆ భవనం బైట నుంచి చూస్తే సున్నం పెచ్చులు వూడి, రంగులు మాసిపోయి, అక్కడక్కడా వాననీళ్ళు కారిన ఆకుపచ్చ పాకుడు చారికలతో, పాడుబడినట్టుగా వుంది.



దాని కాంపౌండ్‌వాల్ అక్కడక్కడా పడిపోయి వుంది. చెక్కగేటు మధ్యలో అడ్డంగా వున్న చెక్క వూడిపోయి తొర్రిలా కన్పిస్తోంది. గేటుప్రక్కనే ప్రహరీగోడ మీద ఎత్తుగావున్న బోర్డుమీద 'ఆసరా' వికలాంగులకేంద్రం అని బోర్డు వుంది.

రమ్య స్కూటర్ ఆపి తాళంవేసి, గేటు తెరుచుకుని లోపలికి వచ్చింది. గేటు దగ్గరనుంచి ఎదురుగా కన్పిస్తున్న ఆ బిల్డింగ్‌వరకూ అటూ ఇటూ బోర్డర్‌గా ఇటుకలు ఏటవాలుగా పాత సున్నంవేసి వున్నాయి. వాటి పక్కనే తెలుపు, పసుపు, వయొలెట్ లాంటి వివిధ రకాల చామంతులు విరగబూసి వున్నాయి. వాటిని చూడగానే ఎవరో చాలా శ్రద్ధ తీసుకుని నీళ్ళుపోసి, ఆలనాపాలనా చూసి పెంచి పోషిస్తున్నట్టుగా, ఆకులు నవనవలాడుతూ, పూలు బలంగా కళకళలాడిపోతూ దిగులుగా, పాడుబడినట్టున్న ఆ పరిసరాలని ఒక్కసారి సజీవమయంగా చేస్తున్నట్టున్నాయి.

ఆ ఆవరణలో ప్రవేశించగానే దూరంగా పిల్లలనవ్వులు, కేరింతలు విన్పించసాగాయి. మరోపక్క ఎక్కడో బట్టలు రాయిమీద వేసి రపరపా ఉతుకు తున్న శబ్దం వినవస్తోంది. చెట్లకి పైపు వదిలినట్లున్నారు. దానిలోనుంచి ధారగా నీళ్ళు చిమ్ముతున్న ధ్వని విన్పిస్తోంది.

రోడ్డుమీద వెళ్ళేవారికి ఈ భవనంవైపు చూస్తే, అది ఒక గబ్బిలాలు ఎగిరేటంత పాడుబడిన శిధిలంలా కన్పిస్తుంది. లోపల ఆవరణలోకి రాగానే చెట్ల పచ్చదనం, రంగురంగుల పూలు, పిల్లల ఆనందం నిండిన కేరింతలు, కేకలు మొదలైన వాటితో, బైట కన్పించిన దానికి పూర్తి విరుద్ధంగా, సజీవంగా వున్న వాతావరణం ఎదురవుతుంది.

రమ్య ఆ పరిసరాలు చూస్తూ హైహీల్స్ టకటక్ మనిపిస్తూ మెట్లెక్కి వరండాలోకి వచ్చింది. అక్కడ కుడివైపున ఒక 20, 22 సంవత్సరాల మధ్య వయసుగా కన్పిస్తున్న ఒకతను కూర్చుని తల దించుకుని, కొయ్యగుర్రం ఒకటి కాలు విరిగిన భాగం సరిచేస్తున్నాడు.

రమ్య హైహీల్స్‌మీద గిర్రున అతనివైపు తిరిగింది.

"ఏయ్ మిష్టర్! స్రవంతి అనే ఆవిడ ఎక్కడుంటుంది?" అని అడిగింది.

అతను తలఎత్తలేదు. తదేకంగా పని చేసుకుంటున్నాడు.

"ఏయ్ మిష్టర్ నిన్నే" అరిచినట్టుగా పిలిచింది.

అతను ఈ శబ్దం వచ్చినవైపు యిటు తిరుగుతున్నట్టుగా తలతిప్పి చూశాడు.

"నన్నేనా?" అడిగాడు.

"నిన్నే. స్రవంతి అనే ఆవిడ ఎక్కడుంటుంది?"

"సరాసరి లోపలికి వెళ్ళి ఎడమవైపుకి తిరగండి. అక్కడ ఆఫీసు వుంటుంది" అన్నాడు.

రమ్యకి అతను చూసే విధానంబట్టి అప్పుడుగాని, అతను కళ్ళు కన్పించని వ్యక్తి అని అర్థంగాలేదు.

రమ్య మళ్ళా హైహీల్స్‌మీద గిర్రున ఇటువైపు తిరిగింది. ఠక్‌ఠక్‌మని శబ్దంచేస్తూ కారిడార్‌లో నడవసాగింది. గోడలకి అక్కడక్కడా సుభాషితాలు పెట్టి వున్నాయి.

కుడివైపున, "మనిషికి శోభనిచ్చేది ఆత్మసౌందర్యం మాత్రమే! బాహ్య సౌందర్యం కాదు" అని వుంది.

"షిట్!" రమ్య గిరుక్కున ముఖం తిప్పేసింది.

అక్కడ గోడకి ఎదురుగా మరో పోస్టర్ అంటించి కన్పించింది.

"ఆనందంగా వున్నవారు దుఃఖంలో వున్నవారికి చేయూతనివ్వాలి."

రమ్య ఆ పోస్టర్‌నుంచి కావాలనుకున్నా కళ్ళు తిప్పుకోలేక పోయింది. అది చాలా ఆర్టిస్టిక్‌గా వుంది. ఒక పిల్ల ఏడుస్తోంది. శరీరం నల్లటిఛాయ. ఆ ముఖంలో దిగులు, కళ్ళల్లో నీళ్ళు. ఆర్థికంగా సమాజంలో అట్టడుగున వుండేవారి దీనత్వం కన్పిస్తోంది. అనాగరోగ్యంతోనో, ఆకలితోనో, చిక్కి గుంటలుపడిన ఆ చెక్కిళ్ళమీద కన్నీటిబొట్లు రాలుతున్నాయి. ఒకచెయ్యి వాటిని తుడుస్తోంది. ఆ చెయ్యి తెల్లగా, బొద్దుగా, ఆరోగ్యంగా, అందంగా బంగారు గాజులతో, వేళ్ళకి రవ్వల ఉంగరాలతో శ్రీమంతురాలిలా వుంది.

ఆ ముఖంలో, ఆ నలుపులో దీనత్వం!

ఆ చెయ్యిలో అందం! ఆరోగ్యం, రాజసం!

రమ్య కారిడార్ దాటి వచ్చింది. అక్కడనుండి పక్కకి తిరిగితే కంటికెదురుగా అంతా ఖాళీస్థలమే! అక్కడ గుల్‌మొహర్‌చెట్లు, వేపచెట్టు, బాదంచెట్టు పెరిగి ఎండ నేలకి వాలనీయని గొడుగుల్లా వున్నాయి.

ఆ చెట్లక్రింద పిల్లలు చాలామంది వున్నారు.

వాళ్ళలో రకరకాల అంగవైకల్యాలు గలవాళ్ళు, చాలా పొట్టిగా, బానపొట్టతో వున్నవాళ్ళు, కుంటివాళ్ళు, గుడ్డివాళ్లు, మరుగుజ్జులా వున్నవాళ్ళు,



గ్రహణం మొరికిలతో ముఖంలో లోపం వున్నవాళ్ళు, అందరూ శారీరకంగా ఏదోఒక లోపం వున్నవాళ్ళే!

"స్రవంతి ఎక్కడ?" చంకలక్రింద కర్రలతో నడుస్తున్న ఒక అబ్బాయిని అడిగింది.

"అదుగో" చూపించాడు.

రమ్య అతను చూపించినవైపు చూసింది. దూరంగా, బాదంచెట్టు దగ్గర వరండాలో, దాదాపు తన వయసే వున్న ఒక అమ్మాయి జైపూర్‌ఫుట్ వేసిన ఒక కుర్రాడిచేత అతన్ని పట్టుకుని అడుగులు వేయిస్తోంది.

"అక్కా! మీ కోసం ఎవరో వచ్చారు" కుంటి కుర్రాడు చెప్పాడు. స్రవంతి యీ కేక విని తిరిగి చూసింది. అప్పటికే రమ్య అక్కడికి వచ్చింది.

తననితాను పరిచయం చేసుకుంటూ "నేను సూర్యకాంతంగారి అమ్మాయిని. వారంరోజులక్రింద మా మమ్మీ, మా రాజేశ్వరి ఆంటీగారితో కలిసివచ్చి యీ కేంద్రం చూశారుట కదా! మీరు ఈ నెలలో జరిపే వార్షికోత్సవానికి రాజేశ్వరీ ఆంటీని ఏవేవో బహుమతులు ఇవ్వమని అన్నారుట కదా."

స్రవంతి చిరునవ్వుతో, "వారే మాకు ఇస్తామని అన్నారు" అని చెప్పబోయింది. రమ్య ఆ మాట విన్పించుకోలేదు. 'మా మమ్మీ ఆ వివరాల తాలూకు కాగితాలు తెమ్మన్నారు. ఈ రాత్రి ఆంటీ మా యింటికి వస్తున్నారు' గబగబా చెప్పేసింది.

"అలాగే! రండి. కాగితాలు ఆఫీసులో వున్నాయి. ఇస్తాను" అంది. స్రవంతి బైలుదేరబోతూ ఆగి, ఆ కుర్రాడితో 'రవీ! నడవడం ఆపకు. గోపీ ఇలారా! రవికి సాయం చెయ్యమ్మా. నేనిప్పుడే వస్తాను' అంది. అతను తల వూపాడు.

ఇద్దరూ ఆఫీస్‌రూమ్‌వైపు నడుస్తున్నారు.

అక్కడ పారిజాతం చెట్టుక్రింద కృష్ణుడి బొమ్మ చెక్కివుంది.

'ఈ బొమ్మని చూశారా! ఒక కాళ్ళులేని అబ్బాయి చెక్కాడు' స్రవంతి చూపిస్తూ చెప్పింది. ఆ చూపించటంలో ఏదో గర్వం, అభిమానం! స్రవంతి ఇంకోటి చూపించింది.

"ఆ సిమెంట్ బెంచీమీద ఆ గొడుగు చూశారా? అదుగో! ఆ కాళ్ళూ, చేతులూ సన్నగా, పొట్టలావుగా లేదూ అతను తయారుచేశాడు."

రమ్య నవ్వలేదు. అలాగా అని ఆసక్తి చూపలేదు. ఆ ముఖంలో ఇక్కడ నుంచి ఎప్పుడు బైటపడదామా అనే విసుగు కన్పిస్తోంది.

మెట్లెక్కి ఆఫీసు గదివైపు వస్తుంటే, ఒక ఐదారేళ్ళ కుర్రాడు ఎదురయ్యాడు. అతనికి ఒక చెయ్యి కాలు పోలియో వచ్చి పీలగా వున్నాయి. 'అక్కా! ఇదుగో నేను కాగితం పడవ చేశాను' అంటూ ఉత్సాహంగా చూపించాడు.

స్రవంతి ఆగి ఆ క్షణంలో రమ్య అనే వ్యక్తి పక్కన వున్నట్టుకూడా మర్చిపోయినట్టుగా, ఆ కాగితం పడవని అబ్బురంగా చూస్తూ "అబ్బా! ఎంత బాగుంది? చాలా బాగా చేశావు. వెరీగుడ్. రఘూ ఈజ్ ఏ క్లెవర్ బాయ్!" అంటూ దగ్గరకి తీసుకుని వీపుమీద తట్టింది.

ఆ నిముషంలో స్రవంతిని చూస్తే ఆమెకి యీ పిల్లల విషయమే ప్రథమం. తర్వాతనే మిగతా విషయాలన్నీ అన్నట్లుగా తెలుస్తోంది.

"వెళ్ళి ఆడుకో" ఆ కుర్రాడికి చెప్పి బైలుదేరింది.

ఇద్దరూ గది దగ్గరకు వచ్చారు.

"రండి" గది తలుపులు గడియతీస్తూ అంది.

రమ్య ఆమెవెంట లోపలికి అడుగుపెట్టింది.

ఆ గది చిన్నదే అయినా, చాలా పొందికగా నీట్‌గా వుంది. కిటికీ తలుపులు తెరిచివుండటంతో గాలి, వెలుతురూ ధారాళంగా వస్తున్నాయి. గదిలో ఎదురుగా టేబిల్, దానిమీద ఫోన్ వున్నాయి. విజిటర్స్ వస్తే కూర్చోవటానికి నాలుగైదు కుర్చీలున్నాయి. గోడదగ్గర గోద్రెజ్ బీరువా వుంది. గదిలో మూలగా స్టూలుమీద ఒక కూజా, దానిమీద గ్లాసు బోర్లించి వున్నాయి.

స్రవంతి టేబిల్ దగ్గర కూర్చుని డ్రాయర్ సొరుగు లాగుతూ, "మమ్మీ సాయంత్రం వచ్చి కలెక్ట్ చేసుకుంటానని చెప్పారు. అందుకని రెడీగా పెట్టలేదు. ఒక్క నిముషంలో వివరాలు వ్రాసి ఇచ్చేస్తాను" అంది.

సొరుగులోంచి కాగితాలు తీస్తూ తలతిప్పి కిటికీలోనుంచి రవి జైపూర్‌లెగ్‌తో సరిగ్గా నవడటం ప్రాక్టీస్ చేస్తున్నాడా లేదా అని చూసింది.

రమ్య నిలబడే వుంది.

"కూర్చోండి" స్రవంతి చిరునవ్వుతో అంది.

రమ్య ఆమె ఆహ్వానాన్ని మన్నించలేదు. ఆమె చేసిన మర్యాదకి కనీసం 'థాంక్‌యూ' అని అయినా అనలేదు. అలాగే నిలబడింది.



స్రవంతి కాగితాలు తీసి పరిశీలిస్తోంది.

రమ్య అటూ ఇటూ దిక్కులు చూస్తోంది.

మళ్ళా ఇక్కడ కూడా పోస్టర్లే!

సరిగ్గా స్రవంతి కూర్చున్నచోటికి వెనక గోడమీద గుమ్మంలో అడుగు పెట్టగానే కంటిని ఆకర్షించేట్టుగా వుంది.

"గొంగళిపురుగు కూడా సృష్టి తనకి ప్రసాదించిన ధర్మం నెరవేరుస్తుంది. నేను అందంగా వున్నానా లేదా అని ఎప్పుడూ విచారపడదు" పోస్టర్‌మీద ఎదురుగా గొంగళిపురుగు, దాన్ని చూస్తున్న ఒక అవిటి పిల్లాడు వున్నాడు.

"దాహం వేస్తోంది" అంది రమ్య.

"ఒక్క నిముషం" అని స్రవంతి 'కిట్టూ!' అని కేకపెట్టింది.

వెంటనే ఒక మరుగుజ్జు పరుగెత్తుకు వచ్చాడు.

"వారికి మంచినీళ్ళు యివ్వు" అంది స్రవంతి.

కిట్టూ గునగున నడుచుకుంటూ వెళ్ళి క్షణంలో కూజామీద గ్లాసు తీసి, అందులోకి నీళ్ళు ఒంపి, అరచేతుల్లో పెట్టుకుని, తన చేతివేళ్ళు గ్లాసుకి తగలకుండా జాగ్రత్తగా తెచ్చి యిచ్చాడు.

రమ్య అతన్ని చూడగానే ఒక అడుగు వెనక్కివేసింది. వికారంగా వున్న అతని కుబ్జరూపం చూడగానే ఆమెముఖంలో ఏవగింపు కన్పించింది. అది ప్రదర్శించటమే గొప్పతనం అనుకుందిగాని, దాచుకోవటానికి ప్రయత్నించడం తన ధర్మం అనుకోలేదు.

మంచినీళ్ళు తీసుకోలేదు.

ఒకక్షణం కిట్టూముఖంలో బాధ రెపరెపలాడింది. స్రవంతివైపు తలతిప్పి చూశాడు. స్రవంతి కాగితంమీద వ్రాస్తుండడంవల్ల ఇది గమనించలేదు. కిట్టూ గ్లాసు టేబిల్‌మీద పెట్టేసి వెళ్ళిపోయాడు.

రమ్య ఆ గ్లాసుని అసహ్యంగా చూసింది తప్ప ముట్టుకోలేదు.

ఇంతలో ఒక 45 సంవత్సరాల స్త్రీ అక్కడికి వచ్చింది. ఆమె ఎలాంటి అవకరం లేకుండా నల్లగా, పొట్టిగా, బలంగా వుంది. వస్తాదులా వుండే ధైర్యం, తెగింపు, పొగరుబోతుతనం ఆమెలో కన్పిస్తున్నాయి.

వ్రాస్తున్న స్రవంతి తలెత్తి చూసింది.

"ఏమిటి అంజమ్మా!" అంది.

"సుశీలమ్మగారు ఈ కాగితాలు బీరువాలో పెట్టమన్నారమ్మా" చేతిలో కాగితాలు చూపించింది.

స్రవంతి డ్రాయరు లోపలనుంచి తాళంచెవులగుత్తి తీసి ఇచ్చింది.

అంజమ్మ బీరువా దగ్గరకి వెళ్తూ, విలాసంగా, కూలింగ్‌గ్లాసెస్ చేత్తో అటూ ఇటూ తిప్పుతూ నిలబడిన రమ్యని ఎగాదిగా వింతచూపులతో నిశితంగా చూసి వెళ్ళింది.

స్రవంతి కాగితాలు రమ్యవైపు పెట్టి "చూడండి, ఇవిగో! వార్షికోత్సవంనాడు బహుమతులుగా ఇవ్వటానికి యివి కావాలి. చైనీస్ చెక్కర్స్, మూడు చక్రాల సైకిళ్ళు, ఈ బొమ్మల పుస్తకాలు, రంగుపెన్సిళ్ళు, ఈ మౌత్ ఆర్గన్స్" స్రవంతి చెబుతుంటే, ఇంతలో ఒక ఎనిమిది సంవత్సరాల అమ్మాయి పరుగెత్తుకువచ్చి స్రవంతి చీరకుచ్చెళ్ళు గట్టిగా పట్టుకుని ఒడిలో ముఖం దాచేసుకుంది. ఆ అమ్మాయి ముఖంలో గ్రహణం మొరిక... నోరు దగ్గర పైపెదవి పగిలిన ముక్కు కలిసిపోయి, చూడగానే చాలా వికృతంగా కన్పిస్తోంది. కాళ్ళూ, చేతులూ సన్నగా వున్నాయి.

స్రవంతి రమ్యతో మాట్లాడుతున్నదల్లా ఆపేసింది. ఆ అమ్మాయి తలమీద ఆప్యాయంగా చేయివేస్తూ "బేబీ! ఏమిటమ్మా?" అంది.

"అక్కా! రాధిక డాడీ వస్తారనీ, నన్ను ఇంటికి తీసుకువెళ్ళిపోతారనీ అంటోంది. నేను వెళ్ళనక్కా" తల వేగంగా ఒడిలో అటూ ఇటూ తిప్పేస్తూ అంది.

స్రవంతి బేబీ తలమీద చేయివేసి నిమిరింది. "రాధిక నిన్ను ఏడిపించటానికి అలా అని వుంటుంది. అది నిజంకాదమ్మా"

"ఉహూ, డాడీ వస్తారు. నేను వెళ్ళను."

"అలాగే! నీ కిష్టం లేకపోతే డాడీ తీసుకువెళ్ళరు. నేనసలు పంపనుగా!"

"నిజంగా!"

"నిజంగానే చెబుతున్నాను" స్రవంతి కంఠం ఎంతో లాలనగా, నమ్మకం కలిగిస్తున్నట్లుగా వుంది.

బేబీ స్రవంతి ఒడిలోనుంచి తల తీయలేదు. కానీ గట్టిగా చీరకుచ్చెళ్ళని పట్టుకున్న వేళ్ళుమాత్రం తగ్గినట్టు కాస్త వదులు అయినాయి.



స్రవంతి బేబీ తలమీద తట్టింది. తర్వాత మళ్ళీ రమ్యతో కాగితాలు చూపిస్తూ సవివరంగా చెప్పసాగింది.

ఇంతలో ఫోన్ మోగింది. అంజమ్మ వచ్చి తీసింది. అవతలి వ్యక్తి కంఠం వినగానే, "మాధవనాయర్‌గారు" అంటూ స్రవంతికి యిచ్చింది. అంజమ్మ ఆ పేరు చెప్పటంలోనే ఎంతో గౌరవం కన్పరచింది.

స్రవంతి చెప్పటం ఆపి ఫోన్ తీసింది. ఆయన పేరు వినగానే ఆమెముఖం నవవికసిత కుసుమం అయింది.

"హలో అంకుల్! ఊ! అవును. సరే తాళంచెవులు సత్యంగారింట్లో ఇవ్వండి. నేను వచ్చేసరికి ఆరున్నర దాటుతుంది. సరే! కూరలు నేను వస్తూ కొని తెస్తాను. అలాగే! ఓ.కె. బై" అంటూ ఫోన్ పెట్టేసింది.

మళ్ళా రమ్యతో, "ఇవన్నీ మీరు కొన్నాసరే! లేక డబ్బు యిచ్చి మమ్మల్ని కొనమన్నాసరే! మా ఆఫీసు తరపున వెళితే షాపువాళ్లు 30 శాతం డిస్కౌంట్ ఇస్తారు. ఇంకేమైనా వివరాలు కావాలంటే మమ్మీగారిని నాకు ఫోన్ చేయమనండి. నేను ఆరున్నరవరకూ ఇక్కడే వుంటాను. నన్ను రమ్మంటే మీ ఇంటికి వస్తాను. రాజేశ్వరమ్మగారిని కలవమంటే కలుస్తాను. షి యీజ్ ఎ నైస్ లేడీ! మా హోమ్‌కి చాలా సాయం చేశారు."

స్రవంతి ఒడిలో తలపెట్టుకుని పడుకునివున్న బేబీ ఇప్పుడు తలతిప్పి అలా ఒడిలో పడుకునే రమ్యని గమనిస్తోంది.

మళ్ళీ ఫోన్ మోగింది.

అంజమ్మ తీసింది. స్రవంతి కిస్తూ "బేబీ డాడీ జగదీష్‌చంద్రగారు" అంది. తండ్రిపేరు వినగానే బేబి మళ్ళా ఒడిలో ముఖం దాచేసుకుంది. మళ్ళా వేళ్ళు చీరకుచ్చెళ్ళమీద బిగిసినాయి.

స్రవంతి ఫోన్ అందుకుంది.

"హలో! నమస్తే" ఈసారి కంఠస్వరం చాలా మర్యాదగా వుంది.

"ఇదుగో! బేబీ ఇక్కడే వుంది. షి ఈజ్ ఫైన్. బొమ్మలు వేసింది. మీరు చూస్తే ఆశ్చర్యపోతారు. యస్ ఐ థింక్ సో! బేబీకి ఆ టాలెంట్ వుందనే అనిపిస్తోంది. ఇదుగో మాట్లాడండి" అని ఫోన్ చూపిస్తూ "బేబీ! డాడీ పిలుస్తున్నారు" అంది.

"ఉహు! నేను మాట్లాడను" తల తిప్పింది. ఎంత చెప్పినా రాలేదు.

"సాయంత్రం మీరు వస్తానని అంటున్నారుగా? అప్పుడు కబుర్లు చెబుతుందిట. యస్. షి ఈజ్ ఏ నైస్ గర్ల్. బేబీని గురించి మీరు వర్రీ అవకండి. థ్యాంక్ యూ" స్రవంతి ఫోన్ పెట్టేసింది.

"ఏమిటీ? ఆయన కూతురిని చూడటానికి వస్తున్నారా?"

"అవును అంజమ్మా! అయిదుగంటలకి వస్తారుట. రేపు ఊరు వెళుతున్నారు. వెళ్ళేముందు చూడటానికి వస్తున్నారు."

"పాపం ఎంత ప్రేమ! పిల్లని ఇంట్లో పెట్టుకోవటానికి లేని ప్రేమ చూడటానికి వస్తోంది కాబోలు"

"అంజమ్మ!" స్రవంతి కసురుతూ, మందలింపుగా చూసింది.

రమ్య కాగితాలు తీసుకుని బైలుదేరింది. ఎప్పుడెప్పుడు ఆ వాతావరణంలో నుంచి బైటపడ్తానా అన్నట్లు గబగబా వచ్చేసింది. గేటుదాటి స్కూటర్ దగ్గరకి వస్తుంటే 'అమ్మయ్య' అని గట్టిగా గాలి పీల్చుకుంది. ఆ అవిటివాళ్ళ వికారమైన ప్రపంచంలోనుంచి తను బైటపడినట్లుగా ఆనందంగా అన్పించింది.

ఒక్కసారి, కాళ్ళూ చేతులూ విదిలించి చూసుకుంది.

తను ఇలా ఏ అవకరం లేకుండా వుండటం ఎంత అదృష్టమో వారిని చూసింతర్వాతగాని కొట్టొచ్చినట్టు తెలియలేదు.

రమ్య స్కూటర్ స్టార్ట్ చేసింది.

## 3

సాయంత్రం అయింది.

నల్లటి చీకట్లు ముసురుకు వస్తున్నాయి. సిటీలో ఫిల్మోత్సవ్ జరుగుతూండటంతో, వీధులన్నీ రంగురంగు లైట్లతో, మిలమిలలాడుతూ మెరిసిపోతున్నాయి. ప్రతి షాపునీ, ఎదుటవారికంటే తాము అధికంగా వుండాలనే ఉత్సాహంతో, పట్టుదలతో అలంకరించినట్లుగా వుంది. ఎటువైపు చూసినా దీపతోరణాలే!

కార్లు బారులుగా పరుగులు దీస్తున్నాయి.

ఒక నాలుగురోడ్ల కూడలిలో–



కుడివైపునుంచి వచ్చేవారికి ఎర్రలైటు వెలిగింది.

కార్లు అన్నీ ఆగినాయి. చూస్తుండగానే తళతళలాడే రంగురంగుల రకరకాల కారులు బార్లు తీరినాయి.

నల్లటి అద్దాలుగల ఒక ఫియట్ కారులో కూర్చున్నవారు మాట్లాడుకుంటున్నారు.

డ్రైవర్ పక్క ముందుసీటులో కూర్చునివున్న ఒక ఏభైసంవత్సరాల ఆయన విసుగ్గా అంటున్నాడు. "సాయంత్రం అయిందంటే యిదే న్యూసెన్స్! ఈ రష్ ఎంత అంటే కారు కదిలినట్టే వుండదు" అతను వెనక్కి తిరిగి వెనుకసీటులో కూర్చుని వున్న ఒకామెతో, "మేడమ్! ఈ టైమ్‌లో మనం ఎక్కడికైనా వెళ్ళాలంటే మనం అనుకున్న టైమ్‌కి అరగంట ముందుగా బైలుదేరాలి. ఈ ఆలస్యం లెక్కవేసుకోకుండా కొంతమంది వెళ్ళాలి అనుకున్నచోటుకి ఆలస్యం అయిపోతుంటారు" అన్నాడు.

"మనం ఆ కోవకి చెందం అనుకుంటాను" అంది ఆమె.

ఆ వెలుగు చీకట్ల వాతావరణంలో ఆమె వయస్సు సరిగ్గా ఎంత వుంటుందో అంచనా వేయటం కష్టం. ఆమెగొంతు మాత్రం ఇరవై సంవత్సరాల అమ్మాయి గొంతులా నాజూకుగా వుంది. ఆమె కట్టుకున్న తెల్లసిల్క్‌చీర నీడలు తేలుతోంది. పెట్టుకున్న నగలు ఆ దీపాల వెలుగు పడినప్పుడు మిలమిలా మెరిసిపోతున్నాయి. జుట్టు పైకి ముడేసుకుంది. మెడ పొడుగ్గా వుంది. స్లీవ్‌లెస్ జాకెట్ వేసుకుంది. ఆమె కట్టుకున్న ఖరీదైన చీర, పెట్టుకున్న నగలు ఆమె అంతస్థుని తెలియచేస్తున్నాయి. ఆమె ఒడిలో వున్న జరీపర్స్‌ని అలవోకగా తెరిచి అందులోనుంచి జేబురుమాలు తీసి దానితో సున్నితంగా ముక్కు తుడుచుకుంది.

"ఒకటే జలుబు. నీళ్ళు కొత్త చేసినాయి" అంది.

ఆమెచేతి గాజులు, వేలికివున్న పెద్ద ఉంగరం ఒక శిల్పి అందంగా ఒక స్త్రీమూర్తి చేతికి ఎంతో శ్రద్ధగా అమర్చిన ఆభరణాల్లా వున్నాయి."

"మేడమ్! మీరు యీ పనుల గొడవలోపడి చాలా కష్టపడుతున్నారు. ఈమధ్య అస్సలు విశ్రాంతే లేకుండా పోయింది. మీరు నా మాట విని ఒక్కవారం పదిరోజులు ఏ ఊటీ అయినా వెళ్ళి వుండండి" పక్కనామె ఎంతో

బాధ్యతగల వ్యక్తిగా చెప్పింది. ఆమె వయసు పాతికపైనే వుంటాయి. వేషధారణలో మామూలుగా వుంది. కాని ఆమె కళ్ళు అత్యంత ఉత్సాహంగా, జీవితంలో ఎన్నడూ ఆశించనిది, ఊహించనిదీ జరిగినట్లుగా వుంది. ఆ అమ్మాయి ఆమెవైపే తిరిగింది. "మేడమ్! మీతో కలిసి నేను యిలా మీకారులో ప్రయాణం చేస్తున్నాను అంటే నన్ను నేను ఇంకా నమ్మలేకపోతున్నాను. నేను 'రాజేశ్వరిగారితో కలిసి ప్రయాణం చేశాను' అని చెప్పానంటే మా అమ్మా అక్కా మూర్ఛపోతారు. మీ పరిచయం కలగటం కేవలం నా అదృష్టం" ఆపుకోలేనట్టు అత్యంత ఉత్సాహంగా చెప్పేస్తుంటే, ఆవిడ రవంత కినుకుగా, "అబ్బా! శాంతా! నీ పొగడ్తలు యిక ఆపు. పొద్దుటినుంచీ చూస్తున్నాను. నన్ను పొగడ్తలతో వూరేగిస్తున్నావు. నీతో ప్రయాణం ఒక ఆవకాయ జాడీలో వున్నట్లుగా వుండకూడదు" అంది.

ముందు కూర్చున్న ఆయన ఫక్కున నవ్వాడు. ఆమె ఆయన్ని ఉద్దేశించి, "గౌరీశంకర్‌గారూ! ప్లీజ్! మీరయినా శాంతకి యీ పొగడ్తలు ఆపమని చెప్పండి."

"అవి పొగడ్తలు కావు మేడమ్! యదార్థాలు, పచ్చి నిజాలు. యింతెందుకు, నాలుగేళ్ళక్రితం తమ దగ్గరకి వుద్యోగంకోసం వచ్చినప్పుడు, నేను అచ్చు యీ శాంత యిప్పుడు ఫీలవుతున్నట్టే, ఆనందంతో తలమునకలు అయ్యాను అప్పుడప్పుడూ. మీకోసం ప్రాణం యిచ్చే నేను మనసు విప్పి చెప్పే మాటలు మీరు కూడా వింటుండాలి మేడమ్! ఇప్పటికి కూడా నన్ను ఎక్కడ పని చేస్తున్నావోయ్ అంటే, 'మేడమ్ రాజేశ్వరి గారి సెక్రటరీగానున్నాను అంటే విన్నవారు అమాంతం అందలం ఎక్కించినంత పనిచేస్తారు. మీ పేరు ప్రతిష్టలు, చేసే దానధర్మాలు, మీ మంచిమనసు, మీ గొప్ప గుణాలు అలాంటివి మేడమ్! రియల్లీ ఉయ్ ఆర్ ప్రౌడ్ ఆఫ్ యూ."

వారి మాటలకి అంతరాయం కలిగిస్తూ ఇంతలో కార్లు కాస్త ఆగాయో లేదో, బిచ్చగాళ్ళు వచ్చి ముసిరారు.

"అమ్మా! దానం చేయండి" ఒకతను డబ్బా చూపించాడు.

"అయ్యా! ఆకలి" ఒకామె కడుపుమీద కొట్టుకుంది.

"బాబో! పిల్లల తల్లిని" చేతిలో పడుకోబెట్టిన పిల్లాడిని చూపించింది.



"పొండి పొండి" గౌరీశంకర్ కసిరాడు.

"పొండి అవతలికి. రోడ్డుమీద కాస్త ఆగివుంటే చాలు. ఈగల్లా ముసురుతారు. ప్రాణాలు తీస్తారు" శాంతకూడా కసిరింది.

రాజేశ్వరీదేవి అద్దందింపి, బైట లైట్ల తోరణాలు చూస్తోంది. "ఆ వరస ఎంతో బాగుంది కదూ!" అంటోంది.

ఇంతలో గడ్డంమాసి, చింపిరి బట్టలతో వున్న ఒక యువకుడు కారు దగ్గరకి వచ్చాడు. బిచ్చం వేయమన్నట్లు చేయి ఆవిడవైపు లోపలికి చాచాడు.

"ఏయ్! అవతలికి వెళ్ళు" శాంత కసిరింది.

అతను వెళ్ళలేదు.

"చేయి విరక్కొట్టేస్తా. తీస్తావా లేదా?" గౌరీశంకర్ అరిచాడు.

ఆ అరుపులకి అతను భయపడలేదు. తీయలేదు. మొండిగా చాచిన చేయి అలాగే వుంచాడు. బక్కచిక్కి ఎముకలగూడులా వున్న ఆ చేయి అందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండిన వారిముందు మరింత వికృతంగా వుంది.

"ఏయ్! చెబుతుంటే నీక్కాదూ? వెళ్ళు" డ్రైవర్ కసిరాడు. అతను అప్పటికి కూడా తీయలేదు. చేయి యింకాస్త లోపలికి పోనిచ్చాడు. అతని చేతివేళ్ళు ఆమె కాలిమీదనున్న పర్స్ దగ్గరగా వున్నాయి. ఇది చూడగానే డ్రైవర్‌కి చాలా కోపం వచ్చింది. వెంటనే డోర్ తెరుచుకుని దిగి "దొంగవెధవా!" అంటూ అతన్ని పట్టుకుని ఎడాపెడా రెండువాయించి, విసురుగా అవతలికి తోశాడు. తను తోసిన ఆ తోపుకి అతను వెళ్ళి పేవ్‌మెంట్‌మీద పడ్డాడు.

మిగతా కార్లలో వాళ్ళు, స్కూటర్‌మీద వున్నవాళ్ళు అందరూ ఆ దృశ్యం చూస్తూనే వున్నారు.

డ్రైవర్ వచ్చి కారులో కూర్చుని ఠపీమని శబ్దం చేస్తూ డోర్ వేసుకున్నాడు. అతని ముఖంలో తన డ్యూటీ తను అనుకున్నదానికంటే ఎక్కువగానే నెరవేర్చాను అనే ఆత్మసంతృప్తి కన్పిస్తోంది. వ్యూ మిర్రర్ సరిచేసి, యజమానురాలి ముఖంలో ఎలాటి హావభావాలు కన్పిస్తున్నాయోనని చూడసాగాడు.

రాజేశ్వరీదేవి మాత్రం ఇంకా ఆ పేవ్‌మెంట్ వైపే చూస్తోంది. డ్రైవర్ తోసిన తోపుకి ఆ పేవ్‌మెంట్ మీద వెళ్ళి బోర్లాపడిన ఆ బిచ్చగాడు లేవలేదు. అతనిలో కదలిక కన్పించటంలేదు. చొప్పకట్టలా అలాగే వుండిపోయాడు.

ఆవిడ కళ్ళలో ఆదుర్దా కన్పించింది.

"జోసెఫ్! నీకు అంతా తొందరే. కాస్త ఆగితే ఆ వెధవే పోయేవాడుకదా. అంటూ సుతారంగా చేతివేళ్ళ కొనలతో జరీపర్స్ తెరిచి, అందులోను చేతికి అందిన రూపాయి నాణెం తీసి పేవ్‌మెంట్ మీద మూటలా వు పోయిన ఆ బిచ్చగాడి మీదకి విసిరేసింది. అది వెళ్ళి అతని వీపుమీద పడిం

ఇంతలో ఎర్రలైటు పోయి, అకుపచ్చ లైటు వెలిగింది. కదిలిన కా రంయ్‌న ఒకదానివెంట ఒకటి పరుగులు తీస్తున్నాయి.

ఆమెవున్న తెల్లటి ఫియట్ వెళుతుంటే, అందులోనుంచి వచ్చిన ఫారి పెర్‌ఫ్యూమ్ సువాసనలు అక్కడంతా అలుముకున్నాయి.

కారులో వెళుతుంటే గౌరీశంకర్ అన్నాడు. "మేడమ్! మీరు జోసెఫ్ ఆవేశపడ్డాడు అని మందలిస్తున్నారుగాని, నాక్కూడా ఆవేశం వచ్చింది. దొంగరాస్కెల్‌ని తన్ని తగలేయాలనిపించింది. అసలు యీ బెగ్గర్స్‌ని నవ కూడదు. వాళ్ళు యిలాగే మనదగ్గర అడుక్కుంటారు, అది వాళ్ళ వృత్తి ఆరాలుతీస్తే ఆ బిచ్చగాళ్ళకి ఒక్కొక్కరికి బాంక్ ఎకౌంట్స్ వుంటాయి. వాళ చెప్పే బాధలు సగంపైనే కల్పితాలు అయివుంటాయని అందరికీ తెలుసు

ఆవిడ చాలా ఆలోచనగా అంది. "గౌరీశంకర్! మనకి యీ బిచ్చగా ప్రాబ్లమ్ ఎక్కువకదా! అసలు మనం కొన్ని దేశాలకి వ్రాసి, ఫండ్స్ కలెక్ట్‌చే 'బెగ్గర్ హోమ్స్' ఎందుకు కట్టించకూడదు?"

"వెరీగుడ్ మేడమ్! మార్వలెస్ ఐడియా! ఆ రూపంగా మనం మళ్ ఒకటి రెండుసార్లు ఫారిన్‌కంట్రీస్ ట్రిప్ కొట్టిరావచ్చు. మనం వర్క్‌పుట్ చేద్దాం మేడమ్" కారు సర్కిల్‌దాటి వెళ్ళిపోయి కనుమరుగైపోయింది.

పేవ్‌మెంట్‌మీద మూటలా పడివున్న అతని దగ్గరకి ఒక పోలీస్ కానిస్టేబుల్ వచ్చాడు. భుజంమీద తట్టి, "ఏయ్ మిస్టర్! లే" అంటూ కసిరి లేపాడు.

అతను బలవంతంగా, లేవలేనట్లుగా లేచాడు.

"పద స్టేషన్‌కి" లాఠీతో తాకుతూ అన్నాడు. "వాడేం చేశాడండీ!" అన్నాడు పళ్ళు అమ్మే బండి అతను.

"ఏం చేశాడేమిటి? పబ్లిక్ న్యూసెన్స్‌గా తయారయ్యాడు. కార్ల వెంట పడుతూ, పిచ్చిమాటలు మాట్లాడుతూ..."



"పాపం! అసలతను మాట్లాడనే మాట్లాడడు కదండి" అన్నాడా కుర్రాడు.

"హుష్! వూరుకో! ఈయనగార్కి కేసులేం దొరకలేదేమో! నెలాఖరు వస్తోందిగా" అన్నాడు చెప్పులుకుట్టే అతను. "వాడు రోజూ వచ్చు ముష్టాడు కాదయ్యా... ఏమిటో అప్పుడప్పుడూ వచ్చి అడుక్కుంటాడు. వారం రోజుల పాటు అసలు కంటికే కన్పించడు..." అన్నాడు పళ్ళబండి అతను.

పోలీస్ కానిస్టేబుల్ అతన్ని నడవమని తనవెంట తీసుకువెళుతున్నాడు.

"నా అనుమానం ఏ సి.ఐ.డో అయివుంటాడని. ఆ తూలిపడటం అదంతా బహుశా ఒక నటన అయివుంటుందేమో?"

"అంతేనంటావా?"

"ఏమో! ఈ రోజుల్లో ఎవరిని ఏం నమ్మగలం? ఎవరు ఎలా తేలుతారో వూహించలేకపోతున్నాం" అన్నాడు.

## 4

"మిస్టర్ నాయర్! ఇతను మీకు ఏమౌతాడండీ?" పోలీస్ స్టేషన్‌లో, పోలీస్ సూపర్నెండెంట్ అడిగాడు. ఆయనకెదురుగ్గా పొడుగ్గా, లావుగా, బుంగమీసాలతో, బట్టతలతో, గండుపిల్లిలా వున్న ముఖంతో నాయర్ కూర్చుని వున్నాడు. ఆయన చెంపలు బాగా నెరసి వున్నాయి. చేతిలో సిగరెట్ వుంది.

"ఎవరన్నా మనకి ఏమైనా అవుతారు, అవరు అనేది అంతా కేవలం మనం అనుకోవటంలో వుంది మిస్టర్ సూపర్నెండెంట్" అన్నాడాయన. ఆయన కుర్చీలో వెనక్కి అనుకుని కులాసాగా కూర్చోవటం, ఆ సిగరెట్ కాల్చే ధోరణి, ప్రసన్నంగా, చిరునవ్వుతో వున్న ముఖంచూస్తే ఆయనకి తన విషయం తనకి బాగా తెలుసునని, ఈ ప్రపంచంలో సంబంధ బాంధవ్యాలు అంటూ మనుషులు పడే కుస్తీలని దూరంనుంచి చూస్తూ ఎంజాయ్ చేస్తున్న మనిషిలా వున్నాడు.

"చెప్పండి మిస్టర్ నాయర్! అతను మీ అబ్బాయా?"

"మీరు అవునంటే అవును. కాదంటే కాదు అనుకోండి" అక్కడున్న మరో కానిస్టేబుల్ అల్మైరాలో ఫైల్స్ పెట్టి తాళంవేస్తూ "మాధవ్‌నాయర్‌గారు ఘోటక బ్రహ్మచారి అని ఆ వీధిలోవాళ్ళంతా ఏకగ్రీవంగా సర్టిఫికెట్ ఇచ్చేస్తారు" అన్నాడు.

"అదేమిటి? పిల్లలు వుండటానికి పెళ్ళి అవసరం లేదుగా?" సూపర్నెండెంట్ జోక్ వేస్తున్నట్టు నవ్వాడు.

"యూ ఆర్ హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్..." చూపుడువేలుతో చూపిస్తూ అన్నాడు మాధవ్ నాయర్.

ఆయన ఆ మాట అన్న తీరుకి అక్కడున్న అందరూ ఫక్కున విరగబడి నవ్వారు. జవాను కూడా ముసిముసి నవ్వులు నవ్వాడు.

"దూరంగా కానిస్టేబుల్ కటకటాల తాళం తెరిచి, దాని లోపల కూర్చుని వున్న ఆ గడ్డం బిచ్చగాడిని వదిలేస్తున్నాడు.

"అతనికేమైనా సుస్తీయా? అట్లా ఎముకల పోగులా వున్నాడు" ఆరా తీశాడు ఆఫీసర్.

మాధవ్‌నాయర్ తల వూపాడు.

పోలీస్ ఆఫీసర్ మళ్ళా సానుభూతిగా అన్నాడు, "ఇతను మీకు చెందిన వ్యక్తి అంటున్నారు. మరి అలా వీధుల్లో అడుక్కుంటుంటే మీకు పరువునష్టంగా లేదా సర్?"

మాధవ్ నాయర్ ఎడంచేత్తో "అహ్..." అన్నట్టు ఆ మాటలని తోసేశాడు.

"చూడండి ఆఫీసర్! ఈ ప్రపంచంలో ప్రతిమనిషీ ఒక బిచ్చగాడే! పరువుకోసమో, డబ్బుకోసమో, ప్రేమకోసమో అడుక్కుంటూ అందరి వెంటపడి, అతనికంటే అసహ్యంగా తిరుగుతూ వుంటారు. ఏమంటారు?"

పోలీస్ ఆఫీసర్ వెంటనే విరగబడి నవ్వలేదు. "యూ ఆర్ కరెక్ట్" అనలేదు. ముఖం గంటుపెట్టుకున్నాడు. ఆయనకి తను ప్రమోషన్ కోసం అందరిచుట్టూ తిరగటం గుర్తుకువచ్చింది. అది తెలిసే ఈ పెద్దమనిషి తనకి యీ చురక వేశాడా అని క్రీగంట చూశాడు. కానీ మాధవ్‌నాయర్‌లో ఆ శ్లేష ఎక్కడా కన్పించలేదు. అసలు ఆయన ధోరణే అంత! ఎప్పుడూ సరదాగా నవ్వుతూ వుంటాడు. పిల్లలతోనూ, పెద్దలతోనూ ఒకేరకంగా కలిసిపోతుంటాడు. ఎప్పుడూ ఏదో ఒక జోక్‌వేసి చుట్టుపక్కలవాళ్ళందరూ ఫకాలున నవ్వేలా చేస్తుంటాడు.

కటకటాల మధ్యనుంచి విముక్తి లభించటంతో అతను వచ్చాడు. మాట్లాడకుండా అక్కడ నిలబడ్డాడు. అతన్ని కాస్త పరీక్షగా చూస్తే అతని చూపులుగాని,



అతని ధ్యాసగానీ ఇక్కడెక్కడా లేనట్లుగా తెలుస్తోంది. ఎక్కడో చూస్తున్నాడు. ఏదో ఆలోచిస్తున్నాడు. ఈ పరిసరాలతోగాని, యీ మనుష్యులతోగాని, తనకెలాంటి సంబంధంగాని, ఆసక్తిగాని ఏ మాత్రం లేనట్లుగా వున్నాడు. ఎక్కడైతేనేం, ఈ భూమి అంతా ఒకటే. ఎక్కడ కూర్చుంటే ఏముంది! అనే ధోరణి కన్పిస్తోంది. పోలీస్ జవాను వచ్చి కటకటాల తలుపులు తెరిచి ఇవతలికి పంపిస్తే, అతని ముఖంలో ఆనందం ఏమీ కన్పించలేదు. అదే నిర్లిప్తత! ఈ ప్రపంచంలో ఎక్కడున్నా ఒకటే అనే ధోరణి!

అతను ఒక్క నిముషం నిలబడ్డాడు.

దూరంగా మాధవ్‌నాయర్ పోలీసు అధికారులు కలిసి ఫక్కున విరగబడి నవ్వుతున్నారు. వాళ్ళెవరూ తనకి సంబంధం లేనట్లుగా అతను తలదించుకుని వెళ్ళిపోసాగాడు.

"ఒరేయ్ బాబూ! వెళ్ళిపోకురా నాయనా! నేనూ వచ్చేస్తాను. ఇదిగో జవాన్ బాబూ! మావాడిని ఆపమ్మా!" అంటూ మాధవ్‌నాయర్ హడావుడిగా కుర్చీలో నుంచి లేచాడు. పోలీస్ ఆఫీసర్‌తో కరచాలనం చేస్తూ "ఓ.కె, సర్. గుడ్‌నైట్! థ్యాంక్‌యూ! మావాడిని కాస్త గుర్తుపెట్టుకోండి. కటకటాల్లో పెట్టినా ఫర్వాలేదు. నేను వచ్చి విడిపించుకోగలను. కానీ ఒంటిమీద చేయి మాత్రం వేయకండి. వాడసలే ఎముకలగూడు. తట్టుకోలేక నోరు ఆవలించేస్తాడేమోనని నాకు భయం" ఆ మాట అంటుంటే ఆయన ముఖం, కళ్ళు ఎంత చిలిపిగా నవ్వాలని అనుకున్నా సీరియస్‌గా అయింది.

"కాస్త చూసీ చూడనట్టు వదిలేయమని మీ బాస్‌కి చెప్పండి" అని పక్కన కుర్చీలో పెట్టుకున్న హెల్మెట్ తీసి చంకక్రింద పెట్టుకుని బైలుదేరాడు.

ఆయన గబగబా అడుగులువేస్తూ వచ్చి ఆ గడ్డం యువకుడి భుజాలచుట్టూ చేయివేసి, పొదివి పట్టుకుని దగ్గరకి తీసుకున్నాడు. ఆ తీసుకోవటం చూస్తే ఆయన అతనికి తండ్రో లేక అత్యంత ప్రాణంయిచ్చే మిత్రుడో అని తెలుస్తుంది.

అతని భుజంచుట్టూ చేయివేసి మోటార్‌సైకిల్ దగ్గరకి నడిపించుకుంటూ వస్తున్న ఆయన బ్రతిమిలాడుతున్నట్లుగా "రోహిత్! నీకెన్నిసార్లు చెప్పాను? నువ్వు ఏదైనా చెయ్యిగానీ అలా రోడ్డుమీద కార్లవెంట పడవద్దని? రెండుసార్లూ నేను ఊళ్ళో వున్నాను కాబట్టి సరిపోయింది. లేకపోతే నీ గతేమిటి? వాళ్ళు

ఒక్కతన్ను తన్నారంటే చాలు. ఇక మంచినీళ్ళు అడగవు" ఆయన హెల్మెట్ తలకి బిగించుకుని మోటార్ సైకిల్ స్టార్ట్ చేశారు.

అతను ఆయనతో వెళ్ళడం బాగా అలవాటు అయినట్లు యాంత్రికంగా వెనక కూర్చున్నాడు.

"నా నడుంచుట్టూ చేయివేయరా తండ్రీ! మధ్యలో నువ్వు ఎక్కడైనా దూకేస్తే నాకు తెలుస్తుంది" హెచ్చరించాడాయన. మోటార్‌సైకిల్ స్టార్ట్ అయింది. ఒక ఫర్లాంగు కూడా రాలేదు. అతని తల ఆయన వీపుమీద వాలింది. "నిద్రపోకు" అరిచాడాయన.

## 5

డబ్బు చాలీచాలని జీవితాలు నివసించే వీధి అది! ఇరుకుగా వున్న సందు. పాతకాలం ఇళ్ళు. ఎక్కడ చూసినా ఇళ్ళనిండా కిటకిటలాడుతున్నట్టు పెద్దలు, పిన్నలు, ఆడవాళ్ళు. అద్దె ఎక్కువ చెల్లించలేక, చిన్న పోర్షన్ మాత్రమే తీసుకొని, వీలయినంతగా ఇంటిబైట మంచంమీదనో, చెట్లక్రిందనో బిచాణావేసి గడిపే మనుషులు వాళ్ళు! ఒకరి జీవితం మరొకరికి పుస్తకం తిరగేస్తూ చూస్తున్నంత క్షుణ్ణంగా తెలుసు. దాపరికాలు పెట్టుకుందామన్నా, అక్కడ సాగదు. ఎందుకంటే, అక్కడ మనిషికీ మనిషికీ, కుటుంబానికీ, కుటుంబానికి మధ్య దూరం తక్కువ. భార్యాభర్తలు సరాగాలు ఆడినా తెలుస్తుంది. అత్తాకోడళ్ళు పోట్లాడుకున్నా విన్పిస్తుంది. తండ్రీకొడుకులు అరుచుకున్నా అందరికీ అర్థం అయిపోతుంది. "నా జీవితం నాకు" అనే ప్రత్యేకతగాని, ఒంటరితనంగాని దక్కని జాగా అది. ఆ వీధిలో ఏ ఇంట్లో ఎవరుంటారో అందరికీ కంఠోపాఠమే. అందరి ఆర్థికబాధలూ అందరికీ తెలుసు. కొందరు రహస్యంగా గడపాలనుకునే ప్రేమకథలూ తెలుసు. ఆ వీధిలో రెండుపార్టీలుగా మనుష్యులున్నారు. కానీ మాధవ్‌నాయర్ అక్కడికి వచ్చిన తర్వాత వారి పోట్లాటలు, ద్వేషాలు కాస్త తగ్గినాయి. ఆ వీధికి ఆయన పెద్ద.

ఆ వీధిమధ్యలో వున్న ఇంటిముందు రిక్షా ఆగింది. స్రవంతి ఆ రిక్షాలో నుంచి దిగి, సీటుమీద పెట్టివున్న కూరలబుట్ట తీసుకుంది. ఊరిలో జరుగుతున్న ఫిల్మోత్సవ్ ఆడంబరం ఆ సందులోకి వచ్చినట్లుగా పాన్ దుకాణం అతను



తన బడ్డీకి రంగులైట్లు పెట్టాడు. స్రవంతి రిక్షా అతనికి డబ్బు ఇస్తుంటే, పక్కింటి నాగరత్నమ్మ పరుగెత్తుకు వచ్చింది. ఆవిడ మనవడిని చంకనేసుకొని అన్నం తినిపిస్తోంది. "అమ్మాయ్ స్రవంతి! ఇదిగో మీ మామయ్య ఇంట్లోలేడు. తాళంచెవి నాకిచ్చి వెళ్ళాడు" అంటూ చెంగుముడి విప్పి అందించింది. స్రవంతి తీసుకుంది.

నాగరత్నమ్మ కళ్ళు స్రవంతి చేతిలోవున్న కూరలబుట్టమీద పడినాయి. కళ్ళు పెద్దవిచేసి చూస్తూ "ఏమిటీ అవి? చిలకడదుంపలా? ఎంత బాగున్నాయి. వాటి దుంపతెగ! ఎంత రుచి! అవి నోట్లో వేసుకుని ఎన్నాళ్ళయిందో!" అంటూనే బుట్టలో ఒక చిలకడదుంప తీసుకుని తినేసింది. స్రవంతికి కోపం వచ్చినా, పెద్దావిడని ఏమీ అనలేక వూరుకుంది.

ఇంతలో స్రవంతిని చూడగానే దూరంగా అరుగుమీద ముడుచుకుని పడుకున్న కుక్కపిల్ల ఒకటి లేచి కుయ్, కుయ్‌మని అరుస్తూ, ఏడుస్తూ గోల చేయసాగింది. అది ఎప్పటిలా గంతులేస్తూ పరుగెత్తుకురాలేదు.

"బుజ్జీ!" అంది స్రవంతి ఆ కుక్కపిల్లని చూడగానే. చేత్తో చిటిక వేసి పిలుస్తూ పలకరించింది.

కుక్క రావటంలేదు కానీ దాని ఏడుపు, గోల ఇంకా ఎక్కువ అయినాయి.

నాగరత్తమ్మ మళ్ళీ వెంటనే చెప్పింది. "ఇదుగో అమ్మాయి, మధ్యాహ్నం మీ బుజ్జి సైకిల్ క్రింద పడింది. కాలు విరిగినట్టుంది" అంది.

"ఆ!!" అంటూనే స్రవంతి ఆ కుక్కపిల్ల దగ్గరకి పరుగెత్తింది. అది స్రవంతి మీదపడి గోల చేసేస్తోంది. ఏడుస్తోంది. అరుస్తోంది. నాలిక బైటపెట్టి, తన సంతోషం ప్రకటిస్తోంది.

"ఏమైందిరా బుజ్జీ?" స్రవంతి కూరలబుట్ట క్రిందపెట్టి కుక్కపిల్లని చేతుల మధ్యకి తీసుకుంది. కాలు చూస్తూంటే, అది బాధతో కంయ్, కంయ్‌మని అరిచింది. కాలుకు దెబ్బ బాగానే తగిలింది. కుక్కపిల్లని ఎత్తుకునే తాళం తీసింది.

"నేను వెళతానమ్మా" అంది నాగరత్తమ్మ. మనవడికి పెట్టే అన్నం గబగబా రెండుముద్దలు తన నోట్లో వేసేసుకుంది.

పాపం! స్రవంతికి ఆవిడని చూస్తే జాలేసింది. సవతి కొడుకు, కోడలు, పిల్లలు. చాలీచాలని జీతం. ఆవిడని అసలు అలా దగ్గర అట్టిపెట్టుకోవడమే

ఒక విశేషం. ఆ ఇంట్లో కడుపునిండా ఎవ్వరూ అన్నం తినరు. ఆవిడ ఇరుగు పొరుగూ దగ్గర చేరి, వారిని మంచిచేసుకుని ఏదో ఒకటి తింటూ క్షుద్బా తీర్చుకుంటూ వుంటుంది.

స్రవంతి ఆమెకి "ఆసరా"లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని అంది కానీ కొడుకు ససేమిరా అంగీకరించలేదు. "నేను నీకు అన్నంపెట్టలేనా?" అన్నాడు. అతన్ని కాదనే ధైర్యం ఆమెకి లేదు. ఇలా శక్తివుండికూడా, తమ కాళ్ళమీద తాము నిలబడలేని ఆడవాళ్లు ఎందరో! వారి జీవితాలు స్వతంత్రం అనేది ఎరగకుండా. అంతే!

స్రవంతి కుక్కపిల్లని ఎత్తుకునే ఇంట్లోకి వచ్చింది. మొదట దాన్ని తీసుకు వెళ్ళి ఒక కుర్చీలో పడుకోబెట్టి, అల్మైరా దగ్గరకి వెళ్ళి సెప్టిక్ పౌడర్, దూది తెచ్చి దాని కాలుకు వేసి కట్టుకట్టింది. అది స్రవంతి మెడమీద కాళ్ళువేసి ఒకటే గోల!

"తగ్గిపోతుందమ్మా. అల్లరిచేయకు. గొడవ చేయకు. బుజ్జి మంచి కుక్కపిల్ల. ఉండు పాలు తీసుకువస్తాను" అంటూ లేచింది.

కుక్కపిల్ల "పాలు" అన్నమాట వినగానే నోరూరినట్టుగా మూతి నాక్కోసాగింది.

స్రవంతి వంటగదిలోకి వెళ్ళి స్టవ్ వెలిగించి ముందు ఒక గ్లాసు పాలు దానికి చిరువెచ్చచేసి తీసుకువచ్చి దాని గిన్నెలో పోసి ముందుపెట్టింది. పాపం! ఆకలివేసింది కాబోలు, ఆదరాబాదరా తాగసాగింది. స్రవంతి దానివీపు నిమిరింది. పాలు తాగిన తర్వాత దాని గోల కాస్త తగ్గింది.

స్రవంతి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చింది. బట్టలు మార్చుకుని, వంటఇంట్లోకి వెళ్ళి టీ కెటిల్ స్టవ్‌మీద పెట్టింది. ముందుగదిలోకి వచ్చి, జడవిప్పి తల దువ్వుకోసాగింది.

ఇంతలో వాకిట్లో మోటార్‌సైకిల్ ఆగిన ధ్వని వినిపించింది. ఆ ధ్వని వినగానే, కుర్చీలో కునికిపాట్లు పడుతున్న కుక్కపిల్ల ఒక్కసారిగా మళ్ళీ లేచి అరుస్తూ, ఏడుస్తూ గలభా మొదలుపెట్టింది.

స్రవంతి గుమ్మంలోకి వచ్చి నిలబడింది.

ఆయన లోపలికి రాగానే, స్రవంతిని చూస్తూ "వచ్చేశావామ్మా! మనవాడు మళ్ళీ ఈరోజు అత్తవారింటికి వెళ్ళి వచ్చాడు. నాకు తెలిసిన యస్.ఐ. కాబట్టి



ఫోన్ చేశాడు. కాస్త ఆలస్యం అయితే నేను షాపునుంచి బైలుదేరి వెళ్ళిపోయే వాడినే! సరిగ్గా యింతలో ఫోన్ వచ్చింది. పోలీస్‌స్టేషన్‌కి పరుగెత్తాను. నేను వెళ్ళిపోయివుంటే, రాత్రంతా అక్కడే జాగరణ చేసివుండేవాడు. క్రితంసారిలా ఎక్కడున్నాడు? అని నా అంతట నేను వెతుక్కుని వెళ్ళేసరికి రెండుమూడు రోజులు పట్టేదేమో."

స్రవంతి ఆయన మాటలు శ్రద్ధగా వింటూనే, ఆయన చేతుల్లోవున్న హెల్మెట్ తీసుకొని, వెళ్ళి అల్మైరాలో పెట్టింది. అతను అక్కడ నిలబడలేదు. నిశ్శబ్దంగా ఆ మాటలేం తనకి పట్టనట్టుగా, తనకి సంబంధించనట్లుగా అక్కడనుంచి కుడివైపున్న గదిలోకి వెళ్ళిపోయాడు.

అతను ఆ గదిలోకి వెళ్ళిన కొద్దిసేపటికి, ఆ గదిలో వెలుగుతున్న లైట్ ఠక్కున ఆరిపోయింది.

ఆ తర్వాత మరే శబ్దం విన్పించలేదు.

స్రవంతి వంటయింట్లోకి వెళ్ళి మరుగుతున్న టీ కెటిల్ దించి, మాధవ్‌నాయర్ పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చేసరికి టీ కలిపి, రెండు మగ్స్‌లో తెచ్చి ఆయనకి అందించింది.

ఆయన ఒకటి తీసుకుని, రెండోదాన్ని కూడా అందుకుని గదివైపు తిరిగి, "రోహిత్!" అని పిలిచాడు.

గదిలోనుంచి సమాధానం రాలేదు.

"రోహిత్! ఏయ్ రోహిత్! ఇలారా! వచ్చి టీ త్రాగు, స్రవంతి కలిపింది. టీ చాలా బాగుంది" అన్నాడు.

గదిలో చీకటి కరగలేదు.

ఆయన టీ మగ్ పట్టుకుని గదిలోకి వెళ్ళాడు. వెంటే స్రవంతికూడా వెళ్ళింది.

అక్కడంతా కటిక చీకటి!

అసలు మనిషి వున్నాడో లేదో అలికిడి తెలియటంలేదు!

"ఏయ్ రోహిత్" ఆయన మళ్ళీ పిలిచాడు.

లేచి గదిలోకి వెళ్ళి గుమ్మం పక్కన వున్న స్విచ్ నొక్కారాయన.

లైటు వెలిగింది.

అతను గదిలో నేలమీద బోర్లాపడుకుని వున్నాడు.
అతనిలో చలనం లేదు.
"రోహిత్! టీ తాగు" అన్నారాయన.
అతను పలకలేదు.
ఆయన దగ్గరకి వెళ్ళి మోచేతిమీద కూర్చుని భుజంపట్టి కుదిపాడు. అతను గాఢసుషుప్తిలో వున్నట్లుగా వున్నాడు.
ఆయన అతని నిద్ర చూసి సంతోషపడలేదు.
గాఢంగా నిట్టూర్చి లేచారు.
"పదమ్మా వెళదాం" అన్నాడు వెళుతూ.
స్రవంతి లైటు తీసేయబోతూ అతని ముఖం చూసింది.
మాధవ్‌నాయర్ భుజంపట్టి అతన్ని తిప్పటంతో, అతను కాస్త వెల్లకిలా ఇటు తిరిగాడు.
అతని ముఖం ఈ ప్రపంచంలో వున్న విషాదానికంతటికీ, ఒంటరితనానికీ మారుపేరులా వుంది. ఇతను ఒక చీకటికూపం. అతనిచుట్టూ మౌనం అనే ఒక మహా భయంకరమైన, దుర్భేధ్యమైన గోడ ఎందుకో కట్టుకున్నాడు.
ఒక్కక్షణం అలాగే అచేతనురాలిలా చూస్తుండిపోయింది స్రవంతి. ఎవరిలోనైనా బాధని చూస్తే తనకి తెలియకుండానే వారిని అనునయించటానికి, ఓదార్చటానికి ఆమె మనసు ముందంజ వేస్తుంది.
అతన్ని అలా చూస్తుంటే, స్రవంతి గుండెల్లో ఒక దయాకెరటం మెల్లగా ప్రారంభం అయి అతనిపట్ల ఉవ్వెత్తున లేచి రాసాగింది.
ఇంతలో వాకిట్లో "నాయర్‌గారూ!" అని పక్కింటి సత్యం పిలుపు విన్పించింది.
"ఈరోజు మా శాంత బర్త్‌డేనండీ! ఇదుగో, మీ ఆశీస్సులకోసం తీసుకు వచ్చాను. అంకుల్‌కి దణ్ణం పెట్టమ్మా" అంటున్నాడు.
"రండి, రండి" నాయర్ ఆహ్వానించాడు.
"మీరు మరీ పిల్లల్ని ఇలా అందరికీ దణ్ణాలు పెట్టేయమనటం అలవాటు చేయకూడదు. వాళ్ళకి పెద్ద అయితే, దణ్ణాలు పెట్టి పనిచేయించుకోవటం అలవాటయిపోగలదు జాగ్రత్త!" అంటూ బెదిరించారు.
స్రవంతి గదిలో లైటు తీసేసి బైటకి వచ్చేసింది.



## 6

నాయర్ శాంతకి జేబులోనుంచి ఇరవై రూపాయల కాగితం తీసి యిచ్చాడు.
"అబ్బెబ్బె. డబ్బు వద్దండి. మీరు నాకు గురువులాంటివారు. మీరంటే మా కుటుంబంలో అందరికీ యిష్టం. మా ఆవిడ ఏమిటో అంటుంటుంది. నాయర్‌గార్కి ఫామిలీ లేకపోవడం ఏమిటి? ఈ బజారులో కుటుంబాలు అన్నీ ఆయనవే! ఆయనే మనకి పెద్ద! అసలు పెద్దవాళ్ళంటే, పిల్లల కష్టసుఖాలు చూస్తూ అలా మాధవ్‌నాయర్‌గారిలా వుండాలి. మీ నాన్న వున్నారు ఎందుకు? అంటూ దెప్పిపొడుస్తుంది."
మాధవ్‌నాయర్ చిరునవ్వుతో వింటున్నారు.
సత్యం నోరువిప్పితే చాలు, భార్య ప్రసక్తి దానంతట అదే వచ్చేస్తుంది. అతను ఆఫీసులోనైనా సరే, బజారులోనైనా సరే, సినిమాకి పోయాకైనా సరే, సంభాషణ ఎవరితో ఎలా మొదలైనా 'మా ఆవిడ' అంటూ ప్రారంభిస్తాడు.
స్రవంతికి కూడా సత్యం శాంతచేత స్వీట్ యిప్పించాడు.
"ఆంటీకి నమస్తే చెప్పు" అన్నాడు.
శాంతి ముద్దుగా, సిగ్గుగా చెప్పింది. మాధవ్‌నాయర్ మురిపెంగా సత్యం ఒడిలో కూర్చునివున్న ఆ చిన్నారినే చూస్తున్నాడు. సత్యం మళ్ళీ అన్నాడు. "మా ఆవిడ ఇంకోటికూడా ఎప్పుడూ అంటుంది. 'పరాయివాళ్ళం అయినా, మనల్ని ఆయన యింత స్వంతతండ్రిలా చూస్తున్నారు. ఆయనకే పెళ్ళి అయి, పిల్లలు వుంటే, ఇంకా ఎంత బాగా చూసేవారోనని."
"మిస్టర్ నాయర్! మీరసలు పెళ్ళి ఎందుకు చేసుకోలేదు?" అడిగాడు.
"నాకు పిల్లలంటే చాలా ఇష్టమే! కానీ భార్య సతాయింపు మాత్రం అస్సలు భరించలేను. మన జీవితం స్ప్రింగ్ వారిచేతిలో చిక్కాయనుకుని మనల్ని తోలుబొమ్మల్లా ఆడిస్తారు."
ఇంతలో పరమేశ్వరం కూడ వచ్చాడు.

"రండి సర్, రండి" నాయర్ ఆహ్వానించాడు.

వారిమధ్య పెళ్ళిగురించి, మగవాళ్ళ భయాలగురించి జోకులు ఒకదా వెంట ఒకటి వినవస్తున్నాయి. ముగ్గురూ 'ఒహ్హొహ్హో' అంటూ బిగ్గర నవ్వుతున్నారు.

స్రవంతి వంట ఇంట్లో వంట చేస్తోంది. ఆమె చెవులు వారి జోకుల ఆలకించటంలేదు. ఆమె మనసు ఆ చీకటిగదిలో నేలమీద బోర్లాపడుకు వున్న రోహిత్ గురించే ఆలోచిస్తోంది.

ఎక్కడ మాధవ్‌నాయర్!

ఎక్కడ తను!

ఎక్కడ రోహిత్!

ముగ్గురూ ఎక్కడినుంచో కొట్టుకువచ్చి యీ గూటిక్రింద చేరారు.

విధికూడా తమాషాగా తనని మాధవ్‌నాయర్‌తో కలిపింది. తనకి ఎవ్వరు లేదు. ఉన్న ఒక్క తండ్రీ చనిపోయాడు. ఒంటరిగా వుంటూ ఆ ఒంట జీవితం ఎదుర్కోలేక బాధపడుతూ, ఇరుగుపొరుగూ వేటకుక్కల్లా కాటు వేయటానికి తరుముకొని వస్తుంటే, చేతిలో డబ్బులేక, ఎక్కడికి వెళ్ళాలో తెలియక, ఇక్కడ ఈ రాక్షసులమధ్య దినదినగండం నూరేళ్ళ ఆయుష్షుల ఎప్పుడు ఏమౌతుందోనని హడలిపోతూ, యీ జీవితం ఎలా గడుస్తుందిరా భగవంతుడా అని కృంగిపోతున్న సమయంలో, ఒకరోజు ఉదయం గుబురుమీసాలతో, బట్టతలతో, ఒడ్డూపొడుగూ వుండి, చూడగానే మిలట్రీ అని తెలుస్తున్న యీ మాధవ్‌నాయర్ అంకుల్ తండ్రిపేరుని అడుగుతూ, అడ్రస్ వెదుక్కుంటూ వచ్చాడు.

ఆయన పోయి ఆర్నెల్లు అయిందని తను చెప్పింది.

"అయ్యో...! అలాగా...!" అని ఆయన కుర్చీలో కూలబడినట్లే అనిపించింది.

తను ఆయనకి భోజనం పెట్టింది.

ఆయన "అమ్మా!" అని పిలుస్తుంటే ప్రాణం లేచివచ్చినట్లే అనిపించింది.

తర్వాత తెలిసింది!

ఆయనకి ఎవ్వరూ లేరుట!



మిలట్రీనుంచి రిటైరయి తిరిగి వచ్చేశాడుట!

హైదరాబాద్‌లో సెటిల్ అవాలని ప్రయత్నం.

ఆయనకి తండ్రి ఒక్కడే యీ ఊరిలో పరిచితం.

స్నేహితుడు చచ్చిపోయాడు. అతని కూతురు వుంది. ప్రస్తుతానికి ఆయన పెట్టే బెడ్డింగ్ స్రవంతిని అడిగి ఆ ఇంట్లో పెట్టుకున్నాడు.

ఆయన రిటైరయినాడు. ఏదైనా వృత్తిని ఏర్పరచుకోవాలి. దానికోసం ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఆయనకి వచ్చిన నాలుగైదు రోజుల్లోనే స్రవంతి విషయం అర్థం అయింది. స్రవంతికి ఎవ్వరూలేరు. అయనకీ ఎవ్వరూలేరు. ఆయన వచ్చింతర్వాత స్రవంతి వెంటపడే వేటకుక్కల జోరు మెల్లగా తగ్గింది.

ఇంట్లో సింహంలాంటి మనిషి వుంటే, అందులోనూ మిలట్రీమనిషి, ఎవరు స్రవంతివైపు చూడటానికి సాహసిస్తారు? స్రవంతికి తండ్రివున్నప్పుడు కూడా ఎరగని నిశ్చింత ప్రప్రథమంగా కలగసాగింది.

మాధవ్‌నాయర్ గురించి గుసగుసలు ప్రారంభించారు. అందుకని వెంటనే ఆ ఇల్లుమారి వేరే యీ వీధిలోకి వచ్చారు. మాధవ్‌నాయర్ మెయిన్ రోడ్డుమీద వీడియో షాప్‌లో ఉద్యోగం సంపాదించారు.

స్రవంతికి ఆయన 'ఆసరా' అనే వికలాంగుల సంస్థలో సెక్రటరీగా ఉద్యోగం ఇప్పించాడు.

స్రవంతికి జీవితం హాయిగా వుంది.

తనది అనే ప్రపంచం ఏర్పడింది. ఆర్థికంగాగాని, సమాజపరంగా గానీ ఎలాంటి బాధలూ లేవు. దానికి కారణం మాధవ్‌నాయర్ అంకులే. స్రవంతికి కృతజ్ఞతగా అన్పిస్తోంది.

మాధవ్‌నాయర్‌కి ఒక బలహీనత వుంది. ఎవరు ఏ సాయం అడిగినా కాదనలేరు. ఆ పనులు చేయటానికి ఎంతోటైమ్ ఖర్చుచేస్తారు. తన స్వంతడబ్బు ఖర్చుపెట్టటానికి కూడా వెనకాడరు. ఆయన మనస్తత్వమే అలాంటిది. ఆయన క్షణంలో అందరినీ స్నేహితుల్ని చేసుకుంటారు. ఆ స్నేహం నిలుపుకోవాలని తాపత్రయపడ్తారు. స్రవంతి ఎప్పుడైనా ఏదైనా అంటే, "పోనీలేమ్మా! మనం వెళ్తూ యీ ప్రపంచంలోనుంచి ఏం తీసుకువెళ్ళలేం కదా! బ్రతికినన్నాళ్ళూ

తృప్తిగా, ఆనందంగా బ్రతకాలి. అదీ నా సిద్ధాంతం..." అనేవారు. స్రవంతి క్రమంగా ఆయన అర్థంకాసాగాడు.

ఆయనది ఒక చిన్నపిల్లాడి మనస్తత్వం.

పెద్దవాళ్ళకంటే చిన్నపిల్లలతోనే ఆయన ఎక్కువసేపు గడపగల "చూడమ్మా! ఈ పెద్దవాళ్ళు ఎందుకో తెలియదుగాని, ప్రతి చిన్నవిషయ రాద్ధాంతం చేసేట్టు చాలా కాంప్లికేట్ చేయటానికి చూస్తుంటారు. అ చేస్తేగానీ వారికి తృప్తి వుండదేమో! అసలు వాళ్ళకి నిత్యజీవితంలో డ్రామ టెన్షన్ బాగా కావాలనుకుంటా. చిన్నచిన్నవాటికి కొండంత ప్రాముఖ్యం ఇ తలలు బద్దలుకొట్టుకుంటారు. చిన్నపిల్లలు అలాకాదు. వారి మనస్తత్వ సూటిగా వుంటుంది.

ఆయన ఎప్పుడూ ఎవరో ఒకరి పనిమీద ఊరు వెళ్తూనే వుంటార తెలిసినవాళ్ళకి పెళ్ళి సంబంధాలు చూడటానికి, ఉద్యోగం ప్రయత్నమై ట్రాన్స్‌ఫర్లో, కాలేజీలో సీట్లో ఏదో ఒకపని వుంటూనే వుంటుంది.

"అంకుల్! ఎందుకింత చేస్తారు మీరు? వాళ్ళకి మీపట్ల కాస్తకూడా కృతజ్ఞ వుండదు" అని స్రవంతి ఆవేశపడితే, ఆయన శాంతపరుస్తూ "పోనీలేమ వారికి సాయం చేయటంలో నాకూ ఒక స్వార్థం వుందనుకో! ఆ పను నాకు చాలా ఆనందం కల్గిస్తాయి. చూడమ్మా! నేను చాలా సంవత్సరాల మిలట్రీలో ఒక యాంత్రికమైన జీవితం గడిపాను. అక్కడ ఎంతసేపూ తిం డిసిప్లిన్, ఎక్సర్‌సైజ్, యుద్ధంవస్తే ఇవి వదిలేసి పరుగులుదీయటం త మనిషి ఒంటరిగా తనకంటూ ప్రత్యేకమైన జీవితం అంటూ వుండదు. స్వే అనేది పూజ్యం! ఇక్కడ డిసిప్లిన్ కాదు! హాయిగా నవ్వవచ్చు. ఇష్టం వచ్చినప్పుడ ఇష్టంవచ్చిన చోటుకి వెళ్ళవచ్చు. అన్నేళ్ళ ఆ జీవితం తర్వాత ఇది నా ఆనందం కల్గిస్తోంది."

"మరి అసలు మిలట్రీలోకి ఎందుకు వెళ్ళారు అంకుల్?" అంది. స్రవం వచ్చినప్పటినుంచీ చూస్తోంది ఆయన మిలట్రీ జీవితాన్ని అందరిలా గ్లోరి చేయటంలేదు.

"తెలియక! చాలామందిలాగా నేనూ మిలట్రీలో చేరడం అంటే అదొ వీరోచిత ఘనకార్యం అనుకున్నాను. కానీ నాలాటి తిరుగుబోతుకీ, పొగర



బోతులకి ఆ జీవితం అస్సలు పడదు. ట్రైనింగ్ ప్రారంభం అయిన కొద్ది రోజులకే, నేను చేసిన పని చాలా తప్పు అని తెలుసుకున్నాను. పారిపోవాలని చాలా చూశాను. కానీ కుదరలేదు. ఆ డిసిప్లిన్ వుందే ఒక నరకం అనుకో! మొదట మా అమ్మని బెదిరించటానికి, ఏడిపించటానికి నేను మిలట్రీలోకి వెళ్ళిపోయాను. కానీ తర్వాత సంవత్సరాల తరబడి నేనే ఏడ్చుకుంటూ గడిపాననుకో!"

"మీ అమ్మ మీకు గుర్తుందా అంకుల్?"

ఆయన తలవూపాడు.

"మీ డాడీ ఏం చేసేవారు?" ఆసక్తిగా అడిగింది.

"నాకు తెలియదు. బహుశా నేను అనేవాడిని వున్నానని తెలిస్తే గుండెలు బాదుకుంటూ వుండేవాడేమో! నేను ఆయనని ఎరగను."

"మీ చిన్నప్పుడే పోయారా?"

"ఊహూ!"

"మరి?"

"ఆయన మా అమ్మని అసలు పెళ్ళి చేసుకోలేదు!" ఆయన కంఠం ఎలాగో అయింది.

"అలాగా!" ఆయన ముఖంలో భావం చూసిన తర్వాత అనునయంగా ఏమని అనాలో తెలియలేదు.

"స్రవంతీ! నాకు ఒకటే కోర్కె! నాకు జన్మయిచ్చిన ఆ స్కౌండ్రల్ ఎలా వుంటాడో ఒక్కసారి కళ్ళతో చూడాలి అని. మా అమ్మని ఎన్నిసార్లు అడిగానో! కానీ చెప్పలేదు ఆవిడ. అలిగాను! పోట్లాడాను! తిట్టాను! అయినాసరే ఆవిడ చెప్పలేదు. బహుశా ఆవిడకి నా అఘాయిత్యం స్వభావం బాగా తెలుసు కాబట్టి చెప్పలేదేమో!"

ఇప్పుడు అన్పిస్తోంది. ఆవిడ చెప్పకుండా మంచిపనే చేసిందని! చెప్పినట్లయితే నేను వెళ్ళి ఆయనని హత్యచేసి ఈపాటికి ఉరికంబం ఎక్కి చచ్చిపోయి, మళ్ళీ కుక్కలాగానో, ఎలకలాగానో, పిల్లిలాగానో పుట్టి తిరుగుతూ వుండేవాడినేమో! అసలు ఇప్పటికి కూడా ఆయనని తలుచుకుని పళ్ళు కొరుకుతూ, తిడ్తూనే వుంటాను. ఎందుకంటే ఆయన గురించి నాకు చెప్పలేదనే

కోపంతోనేగా నేను మా అమ్మమీద అలిగి మిలట్రీలోకి వెళ్ళిపోయాను. నేన ఇన్నాళ్ళుగా గడిపిన ఆ మిలట్రీ జీవితానికి కూడా కారణం ఆయనే అయ్యాడు రాస్కెల్! కన్పిస్తే షూట్ చేస్తాను" ఆయన ధోరణి చూసి స్రవంతి ఫక్కు నవ్వింది.

"అంకుల్! నాకు నవ్వు వచ్చేస్తోంది" అంది.

"నవ్వమ్మా! నవ్వు. నవ్వటం మనిషి జన్మహక్కు! అసలు నవ్వుతూ జీవితం గడపటానికే మనం పుట్టాం. ఆ రాస్కెల్ సంగతి గుర్తురాకపోతే నేనూ ఎప్పుడు నవ్వుతూనే వుంటాను."

"మీ ఊరు ఎలా వుంటుంది అంకుల్?"

"మా ఊరా!" ఆయన కుర్చీలో వెనక్కి వాలాడు. కళ్ళు అరమోడ్పుగా అయినాయి. ఒక స్వర్గాన్ని వర్ణిస్తున్నట్టే చెప్పారు. "స్రవంతీ! ఎప్పటికైనా నిన్ను మా ఊరు తీసుకువెళతాను. మా హవ్‌పిరై వుందే! ఓహ్! ఆ అందం, ప్రశాంతత ఇంక ఎక్కడా వుండదేమో! ఎక్కడ చూసిని బ్యాక్ వ్యాటర్స్! ఒడ్డువెంట కొబ్బరిచెట్లు! నీళ్ళలో మెల్లగా వెళుతుండే పడవలు! మా కేరళ స్త్రీలు ఎంత కష్టపడ్తారో తెలుసా?"

"టికెట్ రిజర్వ్ చేయించండి. రేపే వెళ్దాం అంకుల్. మీ హవ్‌పిరై చూడాలని నాకు చాలా యిష్టంగా వుంది" అంది ఉత్సాహంగా.

"నో!" ఆయన కలల్లోంచి యదార్థంలోకి వచ్చేసినట్టుగా సరిగ్గా కూర్చున్నాడు. "ఇప్పుడు కాదు" దృఢంగా అన్నారు.

"ఎందుకని?"

"అక్కడ ఇంకా మా చుట్టాలు ఇద్దరో ముగ్గురో బ్రతికివున్నారు. నేను వెళితే వాళ్ళకి తెలుస్తుంది."

"తెలిస్తే ఏమౌతుంది?"

"నన్ను చూడగానే మళ్ళీ మా అమ్మని తిడతారు. ఆవిడ చచ్చి స్వర్గాన వున్నా నా మూలంగా తిట్లుతింటూనే వుండాలి. అది నాకు నచ్చదు. పెళ్ళి కాకుండా నన్ను కన్నదని ఆవిడని ఒకటే తిట్లు తిట్టినారు. ఆఫ్‌కోర్స్! నన్ను కూడా తిట్టేవారనుకో! అబ్బా! ఆ తిట్లు ఇప్పుడు గుర్తుకువస్తుంటే..." ఆయన అవి వినలేనట్లు రెండుచెవుల్లో వేళ్ళు పెట్టుకున్నారు. కాస్త ఆగి "నో! నెవ్వర్! నా జన్మలో ఎప్పుడూ ఆ ఊరిముఖం కూడా చూడను. నాకక్కడ గౌరవంలేదు.



మనిషి అన్నవాడు తనకి ఎక్కడ గౌరవాభిమానాలు వుండవో అక్కడికి అస్సలు వెళ్ళకూడదు" ఆయన తువాలు తీసుకుని మెడలో వేసుకుని, బైటకి వెళ్ళిపోయాడు.

స్రవంతికి ఆయన ప్రవర్తన విచిత్రంగా వుండేది. నవ్వుతూ, నవ్విస్తూ, తుళ్ళుతూ వుండే ఆయన అంతర్యంలో ఇంత క్షోభ వుందని ఇదే మొదటిసారి తెలియటం.

ఆయన ఒకసారి మెడ్రాస్ వెళ్ళారు. నాలుగురోజుల తర్వాత వచ్చారు. వస్తూ గడ్డం మాసి, బట్టలు చిరిగిన ఒక యువకుడిని వెంటబెట్టుకుని వచ్చారు.

స్రవంతికి అతన్ని చూపిస్తూ "స్రవంతీ! ఇతని పేరు రోహిత్. రైలులో నాకు జ్వరంవస్తే చాలా సాయం చేశాడు. ఒకరోజంతా నన్ను కనిపెట్టుకునే వున్నాడు. మనింటికి తీసుకువచ్చాను" అన్నారు. స్రవంతి "నమస్తే!" అంటూ పలకరించింది.

అతను ప్రతినమస్కారం చేయలేదు. తనని కాదన్నట్టు తను చూస్తున్నాడు. అతని ధ్యాస అసలు ఇక్కడెక్కడా లేనట్టుగా నిలబడ్డాడు.

స్రవంతి అతనికి నాయర్‌గారితోపాటు టీ ఇచ్చింది.

అతను ఒక్కగుక్క తాగాడో లేదో వెంటనే వాంతి చేసుకున్నాడు.

"పాపం ఒంట్లో బాగాలేదు" అన్నారాయన.

"డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్దాం" అంది స్రవంతి.

అతను "వద్దు వద్దు" అన్నాడు.

అతను ఆ రోజంతా గదిలోనే పడుకుని వున్నాడు. స్రవంతి మర్యాద పాటిస్తూ అతిథి సత్కారంగా తను పడుకునే మంచంమీద యిస్త్రీ దుప్పటివేసి, దిండువేసి పక్క సిద్ధంచేసింది. ఐదు నిముషాల తర్వాత వెళితే అతను గదిలో క్రింద పడుకుని వున్నాడు.

అతను ఆ రోజంతా ఆ గదిలోనే పడుకుని వున్నాడు. భోజనానికి పిలిస్తే రాలేదు. మళ్ళీ వాంతి చేసుకున్నాడు. స్రవంతి అతను వాంతి చేసుకోవటం వినగానే నీళ్ళు తీసుకుని పరుగెత్తుకు వెళ్ళి అందించింది.

అతను తీసుకున్నాడు. తర్వాత అక్కడ కుర్చీలో కూలబడి చేతులతో కళ్ళు మూసుకున్నాడు.

అతని బట్టలనిండా రక్తపుమరకలు కన్పిస్తున్నాయి.

"ఏమిటి అతని సుస్తీ?" స్రవంతి మాధవ్‌నాయర్‌ని అర్థంగానట్టు చూసి ఆ తర్వాత అడిగింది.

"డ్రగ్స్!" అన్నారాయన.

స్రవంతి ఆయనవైపు ఆశ్చర్యంగా చూసింది. "డ్రగ్సా!" అంది.

"అవును."

"ఇతను ఒక డ్రగ్‌ఎడిక్ట్. అతనితో మనకేం ప్రమాదం లేదు. అసలు ఒకరిజోలికి రాడు. తన లోకంలో తను వుంటాడు. ఒకటి రెండు రోజుల్లో వెళ్ళిపోతాడులే!" అన్నారాయన.

రెండురోజులు దాటింది. వారంరోజులు గడిచాయి. పదిరోజులు అవుతోంది. అతను వెళ్ళిపోలేదు. వాళ్ళూ వెళ్ళిపోమని అనలేదు.

"మనం ఎలా చెబుతాం" ఆయన నసిగారు.

ఇరుగు, పొరుగువారు కుతూహలంతో "ఆ పిచ్చాడు ఎవరు?" అని అడిగితే మాధవ్‌నాయర్ "మా బంధువుల అబ్బాయి" అని చెప్పారు.

మొదట్లో వీధిలో పిల్లలు అతన్ని ఆటపట్టించబోయినా యీ మాట వినగానే ఆ పని ఆపేశారు.

నాలుగురోజుల తర్వాత అతను రోడ్డుమీద పడివుంటే, "ఇతను నాయర్‌గారి చుట్టంరా!" అంటూ పిల్లలు మోసుకువచ్చి ఇంట్లో దింపి వెళ్ళారు. ఒకసారి అతను కారుక్రింద పడబోతుంటే ఎవరో రక్షించి అడ్రస్ అడుగుతూ మళ్ళీ తీసుకువచ్చారు.

ఇంకోసారి అతను తోటి డ్రగ్‌ఎడిక్ట్స్‌తో కలిసి 'బ్రవున్‌షుగర్' కొంటుంటే పోలీసులు పట్టుకున్నారు. అతని జేబులో నాయర్‌గారి విజిటింగ్ కార్డు చూసి పోలీసు అధికారులు ఫోన్‌చేస్తే ఆయన వెళ్ళి విడిపించి తీసుకువచ్చారు. రెండురోజుల తర్వాత ఇంట్లోంచి నాయర్‌గారి వాచీ మాయం అయింది. అది అతను అమ్ముతుంటే పట్టుకుని పోలీసులు మళ్ళీ తీసుకువచ్చారు.

ఆ పూటనుంచి ఖరీదైన వస్తువులు పెట్టెలోపెట్టి తాళం వేయసాగింది.

తర్వాత, అతను వెళ్ళిపోలేదు. నాయర్‌గారు ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని చెప్పలేదు.



రోహిత్ చేష్టలు ఆయనకి చిరాకు కలిగించటానికి బదులు 'పోన్లే పాపం' అనే జాలి కలిగిస్తున్నాయి.

అతను క్రమంగా ఆ ఇంట్లో ఒక వ్యక్తి అయిపోయాడు. ఉదయం ఇంట్లోంచి వెళ్ళిపోతాడు. ఎక్కడెక్కడో తిరిగి రాత్రికి యింటికి వస్తాడు. ఒక్కొక్కసారి రెండేసి రోజులుంటాడు. ఇక రాడేమో, వెళ్ళిపోయాడేమోనని అనుకుంటే వాకిట్లో ప్రత్యక్షం అవటమో లేక వాకిటిలో ఏ గోడకి ఆనుకుని కూర్చునో కనిపిస్తాడు. కుక్కపిల్ల చూసి అరుస్తూ గోల చేస్తుంది. ఇరుగుపొరుగు వారికి నాయర్‌గారి బంధువు అయిన ఈ కుర్రాడు ఒక 'కాలక్షేపం' అయిపోయాడు. అతనికి నాయర్‌గారికి గల సంబంధ బాంధవ్యాలగురించి అందరూ రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. కొంతమంది స్రవంతిని అడిగేవారు. ఒకసారి స్రవంతి "అంకుల్! ఎమిటిదంతా? చాలా గోలగా వుందే" అంది.

"వుండనీయమ్మా! మనకేమిటి నష్టం? నేను ఎంతమందికో ఎన్నోరకాలుగా సాయం చేస్తున్నాను. ఇది ఒకరకం అని ఎందుకు అనుకోరు? అతనివల్ల మనకి ఖర్చుకాదు. ఎప్పుడో వస్తాడు, పోతాడు. మనకేం బాధ?" అన్నారు. స్రవంతి ఆపైన యిక అతన్ని గురించి ఆలోచించలేదు.

ఒకరోజున నాయర్‌గారు ఊళ్ళోలేరు. వరంగల్ వెళ్ళారు. మధ్యాహ్నం వేళ రోహిత్ వచ్చాడు. అలవాటుగా స్రవంతి తలుపు తీయగానే లోపలికి వచ్చిన అతను సరాసరి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

రాత్రి అవుతోంది. స్రవంతికి భయం వేయసాగింది. ఇంట్లో అంకుల్ లేరు! తను ఒక్కత్తే వుంది.

స్రవంతి పుస్తకం చదువుకుంటూ కూర్చుంది.

అతని గదిలో ఎలాటి శబ్దం లేదు.

ఆలోచించింది! చివరికి ధైర్యం చేసింది.

వెళ్ళి తలుపుమీద టక్‌టక్‌మని వేళ్ళతో కొట్టింది. అతనికేమీ విన్పించలేదు. స్రవంతి తలుపు తోసింది.

దగ్గరగా వేసివున్న తలుపు కిర్రుమంటూ తెరుచుకుంది. గదంతా చీకటి! కిటికీ కూడా మూశాడు కాబోలు! ఎలాంటి చిన్న వెలుతురు కూడా లేకుండా చిమ్మచీకటి!

స్రవంతి పిల్చింది.

"రోహిత్!"

అతను పలకలేదు.

లోపలికి అడుగుపెట్టి లైట్ వేసింది!

అతను మంచంమీద అడ్డంగా పడుకొని నిద్రపోతున్నాడు.

అతనిలో చలనం లేదు!

ఆ స్థితి సుఖనిద్రలో హాయిగా పడుకున్నట్లు లేదు. ఒంటిమీద తెలివిలేని తనంతో, ఒక నిర్జీవపదార్థంలా పడివున్నట్లుగా వుంది!

"రోహిత్!" దగ్గరకి వెళ్ళి పలకరించింది.

అతను కదలలేదు. కదిపినా కదిలే స్థితిలోలేదు. స్రవంతికి ఎందుకోగాని మొట్టమొదటిసారిగా అతన్ని చూస్తే జాలేసింది.

వయసులో వున్న మనిషి! జవసత్వాలతో కోరిన జీవితం ఆనందంగా అనుభవించాల్సినవాడు యిలా మనసుని, శరీరాన్ని ఎందుకిలా మత్తుమందులో ముంచేసుకుంటున్నాడు అతను? తను ఒక అనాథనని విరక్తా?

స్రవంతి ఆ రాత్రి నిశ్చింతగా నిద్రపోయింది.

ఆ తర్వాత అతనిపట్ల నమ్మకం, ధైర్యం ఏర్పడసాగినాయి. ఇతనివల్ల మామూలు మగవాళ్ళతో వుండే ప్రమాదం ఏ మాత్రంలేదు అన్పించింది.

## 7

మాధవ్‌నాయర్‌గార్కి రాను రాను కోర్కె కలగసాగింది. అది ఆయనలో వున్న వ్యసనంలాంటి గుణమే! సాయం చేయాలి అనే తపన! రోహిత్‌ని జీవితంలో మళ్ళీ మామూలు మనిషిని చేయాలనే ఆకాంక్ష కలగసాగింది.

రోహిత్‌ని వెంటపెట్టుకుని సైకాలజిస్ట్‌ల దగ్గరకి, సైకియాట్రిస్ట్‌ల దగ్గరకి తిరగసాగారు.

"అంకుల్! మీకేమైనా పిచ్చా? ఏమిటిదంతా? నాలుగురోజులుండి వెళ్ళిపోయే అతనికోసం" అంది.

"అందరం 'నాలుగురోజులుండి' వెళ్ళిపోయేవాళ్ళమేగా తల్లీ! కానీ, నాకెందుకో యీ ప్రయత్నం చేయాలనిపించింది."



ఒక మనిషిని ఒక వ్యసనం బారినుండి తప్పించి మామూలు మనిషిని చేయటం అనేది ఒక ఛాలెంజ్! అది అందరివల్లా సాధ్యంగాదు! ఇది నా శ్రమకి, సహనానికి పరీక్ష! నా యి పిచ్చిపిచ్చి పనులు భరించటం నీకు అలవాటు అయిపోయిందిగా తల్లీ! నన్నేమీ అనకు" అన్నారాయన.

"అంకుల్! ఒకటి చెప్పనా?" అంది.

"కమాన్! షూట్ యిట్!" అన్నారాయన.

"మీరు పెళ్ళి చేసుకోవాల్సింది! ఇల్లు, పిల్లలుపట్ల మీకు అమితమైన మమకారం వుంది అంకుల్! ఎందుకో అది మీ జీవితంలోకి రాకుండా పోయింది. మామూలుగా చిన్నచిన్న విషయాలకి మీరు ఎంత ఆనందపడిపోతారో! మొన్న చూడండి. సత్యంగారు మనల్ని భోజనానికి పిలిస్తే మీరు ఎంత చిన్నపిల్లాడిలా సంబరపడిపోయారో! అందరూ మీ యింటికి రావాలని, మీరు అందరిలో ఒకరుగా కలిసిపోవాలని మహా ఆరాటపడ్డారు. మీకు పెళ్ళి అయివుంటే, యిదంతా నిజంగా చాలా ఎంజాయ్ చేసి వుండేవారు. పిల్లల్ని మీరు ఎంత బాగా చూసుకునేవారో అనుకుంటాను."

స్రవంతి అలా అంటుంటే, ఆయన కళ్ళు చెమ్మగిల్లినాయి.

ఆ భావం ఆయన కంట్రోల్ చేసుకోలేకపోయారు.

అంతలోనే హఠాత్తుగా కళ్ళు తుడిచేసుకుంటూ "యూ ఆర్ కరెక్ట్ డియర్! కాని యిదంతా నాకు దక్కలేదంటే, దానికి మూలకారణం ఎవరో తెలుసా? ఆ స్కౌండ్రల్..."

"మీ డాడీ! అంతేనా?" అంది స్రవంతి పూర్తిచేస్తూ.

"అవును" అన్నారాయన.

"మీరు పెళ్ళి చేసుకోకపోవటానికి ఆయన కారణం ఎలా అవుతారు అంకుల్? మీరు ప్రతిదానికీ అన్యాయంగా ఆయనమీద నెపం వేస్తున్నారు?" అంది.

"నో! నేను అన్యాయంగా ఎవరినీ అనను. చూడమ్మా! ఆ స్కౌండ్రల్ మూలంగానే నాలో ఒక ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ మొదలు అయింది. నాకు పిల్లని ఎవరు యిస్తారు అనుకునేవాడిని కొన్నాళ్ళు. నా భార్య నన్ను గౌరవిస్తుందా అని మరికొన్నాళ్ళు భయపడేవాడిని, నా పుట్టబోయే పిల్లలకి

నా గతం మచ్చలా అవుతుందేమోనని మధనపడేవాడిని. పెళ్ళి అయితే న భార్యగాని, అత్తవారుగాని మాటిమాటికీ నా ఈ విషయం ఎత్తి ఒక అంకుశం నామీద ప్రయోగిస్తారేమో, అసలే నాకు కోపం ఎక్కువ అనుకునేవాడిని."

"మీవి అన్నీ అనవసర భయాలు అంకుల్" అంది.

"ఏదిఏమైనా పెళ్ళి అనే నౌక మిస్ అయినవారిలో నేనూ ఒకడిని."

"ఇప్పుడు మాత్రం ఏమైంది? మన వీధిచివర ఉన్న జయమ్మ టీచ మీరు అంటే చాలా యిష్టం. ఆమెకి కూడా పెళ్ళికాలేదు."

ఆయన చప్పున దణ్ణం పెట్టేశారు. "వద్దమ్మా! వద్దు" అన్నారు.

"ఎందుకని అంకుల్?"

"ఇన్నేళ్ళు స్వేచ్ఛగా తిరిగిన నేను ఇప్పుడు ఒకరికి బందీని కావాలం కష్టం. ఆ గుదిబండ ఏదో చిన్నప్పుడే పడిపోవాలి. అది అలవాటు అవుతుం ఆ భారం మోయటమే ఒక ఆనందంగా అన్పిస్తుంది."

స్రవంతి నవ్వేసింది.

"పైకి యీ మనిషి ఎంత తెగింపుగా, ధైర్యంగా కన్పిస్తారో లోలోప అంత వెరపు అన్నమాట" అనుకుంది.

❖ ❖ ❖

"స్రవంతీ!" గుమ్మంలోనుంచి పిలుపు విన్పించింది.

"ఆ!!" స్రవంతి తలెత్తి చూసింది.

గుమ్మంలో మాధవ్‌నాయర్ నిలబడి వున్నారు.

"ఏమిటమ్మా! ఏ లోకంలో వున్నావు? అంతెత్తున ఉలిక్కిపడ్డావు?" అన్నారాయన లోపలికి వస్తూ.

"వంట అయిపోయింది అంకుల్. ఇప్పుడీ పూరీలు గభాల్న చేస్తాను!" కలుపుతున్న పిండి తీసుకువెళ్తూ అంది.

ఇందాకటినుంచీ పరధ్యానంగా ఏదో ఆలోచిస్తూ పూరీలపిండి మర్ద చేస్తూనే వుంది. సత్యంగారు వాళ్ళు ఎప్పుడు వెళ్ళిపోయారో తెలియనే లేదు.

మాధవ్‌నాయర్ అక్కడున్న డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చున్నారు.

"నేను యీ రోజు సైకియాట్రిస్ట్ దగ్గరకి వెళ్ళి వచ్చానమ్మా!" అన్నారు.

"ఏమన్నారు ఆయన?" స్టవ్‌మీద మూకుడు పెట్టి పూరీలు వత్తుతూ అంది.



"ప్రయత్నంచేస్తే రోహిత్ మామూలు మనిషి కావచ్చు అంటాడాయన, కానీ ఫలితం రావడానికి ఆర్నెల్లు పడుతుందో, ఏడాది పడుతుందో, ఇంకెక్కువ అవుతుందో చెప్పలేం అన్నారు."

"దానిదేముంది? ప్రయత్నం చేద్దాం."

"దీనిలో నీ సహకారం కూడా చాలా కావాలమ్మా!"

"నాదా! నేనేం చేయగలను అంకుల్?" పూరీలు తీస్తూ అంది.

"డాక్టరుగారు చెప్పారు. మొట్టమొదట ఈ డ్రగ్‌యడిక్ట్ అయినవాళ్ళని మనం అసహ్యించుకోవటంలేదని తెలియటం ప్రారంభం అవాలిట. అతనంటే మనకి చాలా ఇష్టం అనీ, అతని యోగక్షేమాల కోసం మనం ప్రాకులాడే వ్యక్తులం అనీ అతనికి బాగా అర్థం అయేలా ముందు మనం చేయాలట. అసలు ట్రీట్‌మెంట్‌తోపాటు, ఇదికూడా చాలా అవసరమట. అదే చెప్పారాయన."

"దానికి నేనేం చేయగలను?"

"నువ్వే చేయగలవమ్మా"

"నేనా?!!" ఆశ్చర్యంగా చూసింది.

"అవును. నువ్వే...!" ఆయన అనునయంగా చెప్పసాగారు. "చూడమ్మా స్రవంతీ! నువ్వు 'ఆసరా'లో పనిచేస్తున్నావు. శరీరం అవకరంగల ఆ పిల్లలపట్ల నువ్వు ఎంత దయగా చూస్తావో నాకు తెలుసు! రోహిత్‌లో కూడా ఒక అవకరం వుంది. ఇది మానసికమైన అవకరం! దాన్ని అతను ఎదుర్కొనే శక్తి మనం ఇవ్వగలమేమో చూద్దాం."

"నేనేం చెయ్యగలను అంకుల్?" పూరీలు, కూర తెచ్చి టేబిల్‌మీద పెడ్తూ అంది.

"కాస్త నాతో కలసి ప్రయత్నం చేయమని అంటున్నాను. అతని అదృష్టం బాగుండా ఫలిస్తుంది. లేకపోతే లేదు. నేను నిన్ను కోరేది, అర్థించేది ఒక్కటే! ఇతనుకూడా మీ 'ఆసరా'లో గల ఏ కిట్టూలాగానో, బేబీలాగానో ఒక వ్యక్తి అనుకో! మొదట నువ్వు అతనితో కాస్త స్నేహంగా వుండటానికి ప్రయత్నించు. అతను యిటు చూస్తే ముఖం తిప్పుకుని వెళ్ళిపోకు."

"సరే అంకుల్!" స్రవంతి వెళ్ళి ఇద్దరికీ గ్లాసులతో మంచినీళ్ళు తెస్తు మాధవ్‌నాయర్ లేచి వెళ్ళి ఇద్దరి ప్లేట్లు తెచ్చి టేబిల్‌మీద పెట్టారు. అ పూరీ, కూర వడ్డించారు.

స్రవంతి వచ్చి కూర్చుంది.

"ఇందులో రోహిత్‌కి ఇలా సాయం చేయమని నిన్ను అడగట అర్థించటంలో నా స్వార్థం చాలా వుందమ్మా!" గుండెలమీద చేయి వేస చూపిస్తూ అన్నారాయన.

"ఏమిటది?"

"ఇప్పుడు చెప్పను. తర్వాత ఎప్పుడైనా చెబుతాను. నా యీ ప్రయ సక్సెస్ అయిందీ అంటే తప్పకుండా చెబుతాను. నీకు కాకపోతే ఇంక చెబుతాను" అన్నారాయన.

స్రవంతి మాట్లాడలేదు.

ఇద్దరూ మౌనంగా తినసాగారు.

"ఏమిటీ ఆలోచిస్తున్నావు?" అన్నారాయన.

"ఏంలేదు" అంది.

ఆయన ఇక తర్కించలేదు. ఎప్పటిలా భోజనం చేస్తున్నప్పుడు అ నవ్వులజల్లులు కురవలేదు. ఇద్దరూ తినటం అయింది. నాయర్ ఎప్ప ప్లేట్స్ తనే తీసేసి సింక్‌లోవేసి కడుగుతారు. స్రవంతి వద్దన్నా మొత్తుక వినరు. 'ఈ పని చేయటం ఏం కష్టమమ్మా! వంట చేయటం చాలా క అది నావల్లకాదుగానీ!' అంటారు. స్రవంతి గ్లాసులు కడిగి తుడిచిపెడుతు

"అంకుల్!" పిలిచింది.

"ఏమిటమ్మా?"

స్రవంతి పెదవులు ఏదో అడగటానికి కదిలి మళ్ళీ ధైర్యం చాల అంతలోనే ఆగిపోయినాయి.

"ఏమిటి? కమాన్! షూట్ ఇట్!" అన్నారాయన.

"అంకుల్! రోహిత్."

"ఊ! రోహిత్... ఏమిటీ?"

"మీ అబ్బాయా?" స్రవంతి మాటలు అస్పష్టంగా పలికినా ఆయన చూ బాగానే గ్రహించినాయి.



"ఏమిటీ?" ఒక్కసారి ఆయన ముఖం చిట్లించి చూశారు. ఆ వెంటనే ముఖం ఎత్తి ఫక్కున ఇంటిపెంకులు ఎగిరిపోయేటంత బిగ్గరగా నవ్వేశారు.

"మైగాడ్! నీ ముఖం చూసినప్పుడే నీకు ఈ అనుమానం వచ్చిందని అనుకున్నాను. నో డియర్! అలాంటి పురాణ కథలేం లేవు. ఏమిటీ! అతను నా కొడుకా? ఓ గాడ్! నేను అర్జెంట్‌గా ముందు అతని తల్లికోసం వెతకాల్సి వుంది. అవునా? అవునా! నో! నో!" ఆయన మళ్ళీ నవ్వారు.

స్రవంతి పెదవులమీదకి చిరునవ్వు వచ్చింది. ఆయన కాస్త ఆగి అన్నారు. "ఓ.కె! నీమాట ఎందుకు కాదనాలి? నా కొడుకే! నా పెంపుడు కొడుకు. అతనికి వారసత్వంగా నేనేం ఇవ్వగలను? బాస్టర్డ్ అనే తండ్రి హోదా తప్ప!" ఆయన మళ్ళీ విరగబడి నవ్వారు.

స్రవంతి ఆయన కడిగిన ప్లేట్స్‌ని తుడిచి రాక్‌లో పెడ్తోంది.

ఆయన సిగరెట్ వెలిగించుకుంటూ "అదికాదమ్మా! నేను ఒకపని చేయ బోతున్నాను. దానిలో నీ సాయం వుంటే నాకు తేలిక అవుతుందని. అదీ అసలు రహస్యం. నిన్ను 'ఆసరా'లో మామూలు ఉద్యోగంగానే చేర్పించాను నేను. తర్వాత తర్వాత నువ్వు ఆ పిల్లల్తో కలిసిపోయిన వైనం, ఆ చిన్నారి ముఖాల్లో నవ్వుల వెలుగు తెప్పించిన పద్ధతి చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది. అందుకే రోహిత్ విషయంలో కూడా నాకంటే నువ్వే బాగా చేయగలవని అనుకుంటున్నాను. ఇదో తమషా అయిన ఎక్స్‌పెరిమెంట్... ఎంతమందికి నేను పెళ్ళి కుదర్చలేదు? వుద్యోగాలు యిప్పించలేదు...? యిది కూడా అలాగే అనుకుంటున్నాను."

"సరే అంకుల్" అంది స్రవంతి.

"వెరీగుడ్" అన్నారాయన.

ఆయనికిప్పుడు ధైర్యం వచ్చింది.

ఆయన స్రవంతికి దగ్గరగా వున్న యీ ఆర్నెల్లలో జీవితంలో ఏనాడూ ఎరగనంత సుఖసంతోషాలు పొందుతున్నట్లుగా అన్పిస్తోంది. ఎక్కడెక్కడ తిరిగినా, ఇంటికి వచ్చేసరికి తనకోసం వేచి చూస్తున్నట్టుగా తన గది, తన పక్క, తన పుస్తకాలు ఎప్పుడూ నీట్‌గా సర్దివుంటాయి. అర్ధరాత్రివేళ ఇంటికి వచ్చినా స్రవంతి ముఖంలో చిరాకు వుండదు. 'అంకుల్! ఒక కప్పు టీ!' అంటుంది. స్రవంతి ఇచ్చిన వేడివేడి టీ తాగి, ఆ పడక్కుర్చీలో అలా పడుకుని

సిగరెట్‌ని కాలుస్తూ వుంటే ఆ స్వర్గమే దిగి వచ్చినట్టుగా అన్పిస్తోంది. నా అనేవాళ్ళు లేని ఎడారిలాంటి తన జీవితంలోకి స్రవంతి ఒక ఒయాసి తెచ్చింది. తనంటే యీ పేటలో అందరికీ గౌరవం. ప్రతిచిన్న విషయాని సలహా సంప్రదింపులకి వస్తారు. అత్తాకోడళ్ళు కీచులాడుకున్నా, పిల్లల సంబంధాలు వచ్చినా, వుద్యోగాలు కావాలన్నా తనని ఒక దైవంగా మన్న చేస్తారు.

తనదీ అనే ఒక ఇల్లు!

గౌరవ ప్రతిష్ఠలు!

సాటివారిముందు తలెత్తుకుని తిరగ్గలిగిన అవకాశం, అందరి చూపుల్ అభిమానం తప్ప అవహేళన అనేది లేనేలేదు. నాయర్‌గార్కి ఇది పూర్తిగా కొత్తజన్మలా వుంది. ఆయన చిన్నప్పటినుంచీ కలలుకన్న స్వర్గం కళ్ళెదుట దిగివచ్చి తనని ఆనందపరుస్తున్నట్టుగా వుంది.

దీనికంతటికీ మూలకారణం ఎవరు?

స్రవంతి! అవును. ముమ్మాటికీ స్రవంతియే!

స్రవంతి ఏనాడు అయితే, తనతో కలిసి ఒక రూఫ్‌క్రింద వుండటం ప్రారంభించిందో, ఆనాడే ఆయన తాగుడికి స్వస్తి చెప్పేశాడు. ఎప్పుడు ఆయనకి అది మితిమీరిన వ్యసనంకాదు. అయినా సరే!

లోకులు తనని గురించి కాస్తకూడా స్రవంతిని కించపరచకూడదు. ఆమెకి తను స్వంత తండ్రికంటే, ఎక్కువ గర్వకారణం అవాలి. తనకి తండ్రిహోదా యిచ్చి అందరిలో గౌరవప్రతిష్ఠలు ప్రసాదించింది. స్రవంతి అంకుల్‌గా మొదట తనని అందరూ మన్ననతో చూడటం ప్రారంభించినా అందరూ రాను రాను తను చేసే పనులవల్ల తనకి ఒక విశిష్టత్వం ఇవ్వసాగారు. ఆయన చేసిన మొదటి పని ఒకరిద్దరు జూదగాళ్ళయిన స్నేహితులని వదిలేశారు. వాళ్ళని ఇంటికి రావద్దని నిర్మొహమాటంగా చెప్పేశారు.

ఇంట్లో ఆడపిల్ల వుంది.

వాళ్ళ బుద్ధులు తనకి తెలుసు!

ఆడవారి గురించి వావి వరుసలు, వయసు వివక్షత లేకుండా అవాకులూ చవాకులూ పేలుతుంటారు.

కాస్త చుక్క నోట్లో పడితే మరీను. ఇక వారి నోటికి హద్దే వుండదు.



ఆయనకి ఈ ప్రపంచంలో అనుకోకుండా స్రవంతి అనే అదృష్టం దొరికింది. ఆ అదృష్టం జీవితంలో శాశ్వతంగా నిలుపుకోవాలీ అంటే ముందు తనకి కొన్ని అర్హతలుండాలి. తన ప్రవర్తన స్వచ్ఛంగా వుండాలి. స్రవంతి ఇలా తనని కన్నబిడ్డలా గౌరవిస్తూ, తనదీ అనే ఒక యిల్లు ఏర్పడటానికి మూలవిరాట్టు అవకపోతే తనకి ఈ గౌరవప్రతిష్ఠలుండేవా?

బ్యాచిలర్ అంటే అసలు ఎవరూ ఇల్లు అద్దెకి యివ్వరు. ఒకవేళ ఏ అద్దె డబ్బులకో ఆశపడి యిచ్చినా, ఆ గది తన స్నేహితులందరికి ఒక సత్రంలా తయారవుతుంది. అక్కడ పేకాటలు, తాగడం, తిట్టుకోవడం, ఎవరో ఒకరిద్దరు ఆడపిల్లల్ని తీసుకురావటం, ఇవన్నీ తన ప్రమేయం లేకుండానే జరిగిపోతాయి. మళ్ళీ ఆకలివేస్తే గుప్పెడు అన్నం పెట్టటానికీ, తలనొప్పి వస్తే ఒక కప్పు టీ ఇవ్వటానికీ ఎవరూ వుండరు.

అదొక భయంకరమైన జీవితం.

స్రవంతి తనని ఆ నరకం నుంచి తప్పించింది.

అందుకే ఆయన ఇంటిపనులు స్రవంతి వద్దన్నా చేస్తూ సంబరపడ్తారు. సత్యం భార్యాపిల్లలతో తన ఇంటికి భోజనానికి వస్తే సత్యం భార్య అన్నయ్యగారూ అంటూ తన ఇంటి గొడవలు చెప్తుంటే ఆయనకి ఎనలేని ఆనందం. పరమేశ్వరం ఇంటికి స్రవంతి, తనూ పండుగనాడు వెళితే అంత సంతోషం. హోటల్‌కి వెళితే ఆయన 'ఫామిలీ రూమ్' వైపు దారితీస్తుంటే సంబరం. ఇదివరకులా అలా వెళ్ళేవారివైపు ఈర్ష్యగా చూడాల్సిన దుస్థితిలేదు. ఆయనకి భగవంతుడిమీద నమ్మకంలేదు. కానీ ఇప్పుడు స్రవంతివెంట ఎప్పుడైనా గుడికి వెళుతుంటే, 'ఆ నమ్మకం' కలగసాగింది. ఎంతో శ్రద్ధగా కొబ్బరికాయ, పూలు వున్న బుట్టపట్టుకుని స్రవంతివెంట నడుస్తాడు. ఏ వూరు వెళ్ళినా ఆయన ఎప్పుడెప్పుడు ఇంటికి వస్తానా అని తహతహలాడ్తారు. ఇంటికి రాగానే స్రవంతి నోటివెంట 'అంకుల్' అనే పిలుపు వినగానే ఆయనకి సగంప్రాణం లేచివస్తుంది. మిగతా ప్రాణం స్రవంతి ఇచ్చే టీతో, ఆ తర్వాత పడక్కుర్చీలో కూర్చుని కాల్చే సిగరెట్‌తో లేచి వస్తుంది.

ఈ మధ్యనే పరమేశ్వరం "స్రవంతికి సంబంధాలు చూస్తున్నారా? పెళ్ళి ఎప్పుడు చేస్తారు? మా అక్క కొడుకు స్టేట్స్‌లో వున్నాడు. వచ్చేనెల వస్తున్నాడు.

ఇంజనీర్! మంచి వుద్యోగంలో వున్నాడు. కట్నాలు కానుకలూ అనుకుం
వెళితే మీకు అందే సంబంధం కాదులెండి. మీ స్నేహితుడిగా నేను వా
ఒప్పించగలను..." అంటూ ఏదేదో చెబుతున్నాడు.

మాధవ్‌నాయర్‌కి ఆయన చెప్పేవి యింకేవీ చెవికి ఎక్కడంలేదు.

ఆయన నెత్తిన పిడుగుపడినవాడిలా, అయోమయంగా చూస్తున్నాడు

స్రవంతి పెళ్ళా?! స్టేట్స్ పంపించాలా? ఏది? ఎక్కడ నా తుపాకి! వీ
కాల్చి అవతల పారేయాలి. రాస్కెల్! స్రవంతిని నా నుంచి దూరం చేయా
కుంటున్నాడా బాస్టర్డ్...!

మాధవ్‌నాయర్ ముఖం మాడ్చేసుకుని, తర్వాత వారంరోజులపా
పరమేశ్వరంతో మాట్లాడలేదు. ఆయన పలకరిస్తుంటే, తన ఆనందం అం
దోచుకుపోయే దొంగని చూసినట్టుగా, అనుమానంగానో, చిటపటలాడుతూ
అసహ్యించుకుంటున్నట్టుగానో చూడసాగారు.

పరమేశ్వరం స్రవంతిదగ్గర మొత్తుకున్నాడు.

"మీ మామయ్యకి ఏమైందమ్మా? నన్ను అలా చూస్తున్నాడు? అ
నాతో మాట్లాడనే మాట్లాడటంలేదు" అంటూ లబోదిబోమన్నాడు.
సాయంత్రం స్రవంతి 'అంకుల్! ఏమిటిది?' అని అడిగింది.

ఆయన జవాబు చెప్పలేకపోయాడు. ఏమని చెబుతాడు? నీకు మ
సంబంధం చెబితే అతన్ని నేను గౌరవించాల్సింది పోయి దొంగలా చూశా
అంటాడా?

అప్పుడు స్రవంతి కళ్ళలో ఎలాంటి అసహ్యం వస్తుంది?

"అంకుల్! నా ఆనందం మీ కిష్టంలేదా?" అంటే తనేం చెప్పాలి?

"అబ్బెబ్బె! అదేం కాదమ్మా!" చేతులు తిప్పేస్తూ గబగబా అన్నాడు.

వంట ఇంట్లోకి వెళుతున్న స్రవంతి వెనక్కి తిరిగి ఆశ్చర్యంగా చూసి
"ఏం కాదు అంకుల్?" అంది.

"ఆ!" మాధవ్‌నాయర్ ఈ లోకంలోకి వచ్చి తననితాను నిగ్రహిం
కున్నాడు.

"అదేనమ్మా! నేను... నేను వూరికే, తమాషా చేసి ఏడిపించటానికి, ష
ట్రీట్‌మెంట్ ఇద్దామని అలా చేశాను పరమేశ్వరంతో..."



స్రవంతి ఫక్కున నవ్వింది. "నాకు తెలుసు అంకుల్! మీరిలాంటిదే ఏదో చేశారని అప్పుడే అనుకున్నాను. 'పాపం' పరమేశ్వరం. తలకి తువాలు కట్టుకుని మంచంఎక్కి పడుకున్నాడు."

స్రవంతి మళ్ళీ ఫక్కున నవ్వింది.

ఆ నవ్వు ఆ ఇంట్లో కోటికాంతులు విరజిమ్మినట్టే వుంటుంది. స్రవంతి పాదాల సవ్వడి, గాజుల శబ్దం, 'అంకుల్' అంటూ ఆ పిలవటంలో ఆత్మీయాభిమానాలు.

స్రవంతి వస్తూ తెచ్చిన ఈ సందడి నా జీవితంలో ఒక కలలా తేలిపోదు కదా! అని భయపడసాగారాయన. ఇదివరకు అంటే అది వేరు.

ఈ స్వర్గంగురించి తెలియదు.

ఆయన చేతిలో వెలుగుతున్న సిగరెట్‌ని నేలమీద రాచేశారు.

'నో! స్రవంతి ఇచ్చిన ఈ జీవితం వుందే ఇది తను దక్కించుకోవాలి. కానీ ఎలా!' ఆయన కుర్చీలో ఆలోచనగా వెనక్కి వాలారు.

స్రవంతికి ఈడూజోడూ అయిన కుర్రాడు, తమతోపాటు వుండే వ్యక్తిని చూసి పెళ్ళిచేయాలి.

ఆయన దృఢనిశ్చయం చేసుకున్నాడు.

స్రవంతికి పెళ్ళిచేయాలి అది నిజమే!

కానీ ఆ రాబోయేవ్యక్తి తనని గౌరవించే మనిషి అయివుండాలి. అప్పుడు, ఈ స్వర్గం తన చేయిజారదు. వారి ఆనందానికి తను అడ్డురాడు.

ఆయన కళ్ళముందు స్రవంతిపిల్లలు తనమీద ఎక్కి మీసాలుపట్టుకుని లాగుతూ, తాతయ్యా! 'నీ ముక్కు గన్‌లా వుంది' అంటూ ఏడిపిస్తున్న దృశ్యం కదలసాగింది. వాళ్ళకి తను చాక్‌లెట్లు ఇస్తున్నట్లు, వాళ్ళని స్కూలుకి తీసుకు వెళుతున్నట్లు, వారితో కలసి స్రవంతి తనకి భోజనం పెడ్తున్నట్లు అనేక దృశ్యాలు కన్పించసాగినాయి. చిన్నారి బంగారుకొండలు! ఇద్దరు ముగ్గురు పిల్లలు! తనకి తోడుగా వుంటారు. వాళ్ళ చిన్న చిన్న మాటలతో, పన్లతో, తనకి క్షణం తీరుబడి వుండదు.

స్రవంతి - భర్తతో తనని గురించి చెబుతూ వుంటుంది.

"మా అంకుల్ వున్నాడే!... ఈయన..." అతను కూడా ఫక్కున నవ్వు తున్నాడు. ఇద్దరూ నవ్వుతున్నారు. తనూ నవ్వుతున్నాడు. పిల్లలు తనమీద

పడి మీసాలు లాగుతున్నారు. ఓహ్! ఆ విధంగా మాధవ్‌నాయర్ జీవితంలో అంతర్వాహినిగా కలిసిపోయే తన జీవితం గురించి, భవిష్యత్ గురించి దానికి వ్యూహరచన చేయసాగారు. ఎవరినో తెచ్చి వ్యక్తిని తీసుకువచ్చి పెళ్ళిచేస్తే అది ఒక రణరంగం అవుతుంది. తనకి కావాలి. ఇంక ఈ వయసులో టెన్షన్ భరించలేడు. స్రవంతి సుఖ వుండాలి. ఆవిడతో తన జీవితం తెల్లవారాలి. అదీ మాస్టర్ ప్లాన్.

"ఏమిటి అంకుల్! అంత దీర్ఘాలోచనలో మునిగిపోయారు" అడి స్రవంతి.

"ఏం లేదమ్మా!" అన్నారాయన.

"గుడ్‌నైట్ అంకుల్!"

"గుడ్‌నైట్ తల్లీ."

స్రవంతి తన గదిలోకి వెళ్ళింది.

## 8

స్రవంతి గదిలోకి వచ్చి మంచంమీద పడుకుంది. ఆమె కళ్ళము సాయంత్రం 'ఆసరా'కి వచ్చిన జగదీష్‌చంద్ర రూపమే కదులుతోంది. చక్కటి విగ్రహం అతనిది! సంస్కారం పుట్టిపడే వ్యక్తిత్వం. అతన్ని చూడ డబ్బులో పుట్టి డబ్బులో పెరిగిన అబ్బాయిలా వుంటాడు. అంత డబ్బు ఆ అహంగాని, పొగరుగాని అతని మాటల్లో కాని, చేష్టల్లో కాని రవ కూడా కన్పించదు.

అతను ఎన్ని పనులున్నా, రెండు మూడురోజులకోసారి బేబీని చూడటా వస్తూనే వుంటాడు. రోజూ ఏదో ఒక టైమ్‌లో బేబీకోసం ఫోన్ చేస్తూ ఉంటాడు. బేబీని చూడటానికి వచ్చి వదిలి వెళుతున్నప్పుడు అతని ముఖం కన్పించే బాధని చూస్తుంటే తనకే ఎలాగో అన్పిస్తుంది.

అతని మేనత్తకూతురు శ్రీదేవితో ఆస్థి+ఆస్థి కలవటంకోసం వివాహ చేశారు. ఆ వివాహంవల్ల అతని తల్లిదండ్రులు, మేనత్త, తాతగారు, అమ్మమ్మ శ్రీదేవి అందరూ చాలా సుఖంగా, సంతోషంగా, నిశ్చింతగా వున్నారు. నిజమే కానీ అతనికి మాత్రం రవంత కూడా సుఖంలేదు. ఆనందంలేదు.



అతనికీ, శ్రీదేవికీ కలిగిన మొదటి సంతానం బేబీ. బేబీ పుట్టుకతో వచ్చిన అవకరం వారి గుండెలని కదిల్చివేసింది. శ్రీదేవి, జగదీష్‌చంద్ర ఇద్దరూ అందంగా వుంటారు. వారి అందానికి మచ్చలా, ఆ ఇంట్లో ఒక వికృతమైన వస్తువులా తయారయింది బేబీ. శ్రీదేవి అసలు ఆ పిల్లముఖమే చూడను పొమ్మంది. వారికి మళ్ళీ పిల్లలు పుట్టలేదు.

ఇంటికి వచ్చినవాళ్ళంతా బేబీని చూచి నవ్వులు, గుసగుసలు, వెక్కిరింతలు. అది చూసి శ్రీదేవి ఏడుపులు, పెడబొబ్బలు. చివరికి ఈ బాధ శ్రీదేవి ఆత్మహత్య చేసుకునేవరకూ వెళ్ళింది.

అమ్మమ్మ ఎప్పుడూ మనవరాలిని 'ఎందుకు పుట్టావే పాపిష్టిదానా' అని తిట్టుండేది. ఇది ఏనాటి పాపఫలమో అంటూ వాపోయేది. జగదీష్‌చంద్ర తల్లి ఈ విషయంలో ఎంతసేపు వ్రతాలు, బాబాలు, పూజలు అంటూ ప్రాణం తీస్తుంది. ఎంత విషాదం అంటే బేబీకి వాళ్ళు అసలు పేరు కూడా పెట్టలేదు.

ఒక ప్రక్క శ్రీదేవి అలక! "ఇంత అవకరం గల పిల్ల ఈ ప్రపంచంలో ఇంతమంది ఆడవాళ్ళు వుండగా నాకే ఎందుకు పుట్టాలి" అంటూ ఏడుస్తుంది, ఆవేశపడ్తుంది, అరుస్తుంది.

"నువ్వే ఏదో పాపం చేశావు" అంటూ భర్తని దెప్పిపొడుస్తుంది. బేబీ ఈ పోట్లాటల మధ్య మొండిగా తయారైంది. తల్లికిష్టంలేదని తెలుసు. అతన్ని బంధువులు కొంతమంది రెండోపెళ్ళి చేసుకోమని సలహాలు.

ఇంట్లో వున్నా, బంధువులు కన్పించినా ఇదేమాట.

అతనికి పిచ్చెక్కించే పరిస్థితులు.

ఇంట్లో రవంత కూడా మనశ్శాంతిలేదు. అతని జీవితంలో అన్ని అదృష్టాలూ వుండి, మళ్ళీ ఏదీ అనుభవించనీయని వెలితి. ఎంత దురదృష్టం!

ఒకసారి శ్రీదేవి ఆవేశంతో బేబీగొంతు పట్టుకుని చేతులతో నులిమి చంపేయబోతుంటే, అతను అడ్డుపడి రక్షించాడు. ఆ మర్నాడే 'ఆసరా'కి తీసుకువచ్చి జాయిన్ చేసి వెళ్ళాడు. అక్కడ కూతురిని వదలి వెళుతుంటే, అతని కళ్ళలోకి నీళ్ళు చివ్వున ఉబికి వచ్చినాయి.

స్రవంతికి మొదట్లో అతని ధోరణి అర్థంగాలేదు.

అంత ప్రేమ గలవాడు ఎందుకు ఇక్కడ చేర్పించాడు? అనుకుంది. కానీ, రానురాను జగదీష్‌చంద్ర వీలయినప్పుడల్లా 'ఆసరా'కి వచ్చి కూతురుని

చూడటం, రాగానే చేతులు చాచి ఎత్తుకుని ముద్దాడటం, వదిలి వెళ్ళలే వెళ్ళటం, మాటిమాటికీ కూతురి గురించి వాకబుచేస్తూ ఫోన్ చేయటం, వేరే ఊరు వెళితే, స్రవంతికి ఉత్తరాలు వ్రాయటం బేబీని గురించి, ఈ సంఘటనల ద్వారా అతని మనసు కూతురిపట్ల చాలా ప్రేమమయంగా వుందని స్రవంతికి అర్థం కాసాగింది.

మొదట బేబీ తల్లిదండ్రులని వదిలి వుండటానికి చాలా గొడవచేసినా, త్వరలోనే స్రవంతికి మాలిమి అయింది. సంతోషంగా వుండసాగింది.

జగదీష్‌చంద్ర ఆరునెలల్లో బేబీలో వచ్చిన మార్పు చూసి ఆశ్చర్యపోయాడు. బేబీ ఒళ్ళుచేసింది!

కళ్ళల్లో ఆ దిగులు, బెరుకు మాయం అయినాయి.

సాటి పిల్లల్తో చక్కగా కలిసిపోయి ఆడుకుంటోంది.

బేబీ చేతుల్లో చిన్నారి బొమ్మలు రూపుదిద్దుకోసాగినాయి.

ఆ బొమ్మలు వేయటం అంటే బేబీకి ఎనలేని ఆనందం. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి బొమ్మవేసి వాటిక్రింద 'మమ్మీ-డాడీ' అని వ్రాసింది.

జగదీష్‌చంద్రకి తను యిక్కడ చేర్చిన బేబీయేనా ఈ అమ్మాయి అన్పించసాగింది. బేబీ ప్రవర్తనకూడా మారింది. ఈ మొండితనం పోయింది.

జగదీష్‌చంద్ర స్రవంతితో "స్రవంతిగారూ! మిమ్మల్ని కంగ్రాచ్యులేట్ చేయాలి. మీకు కృతజ్ఞత తెలపాలి" అన్నాడు.

"ఎందుకు?" అంది.

"బేబీలాంటి మొండిపిల్లలో ఎంతమార్పు తెచ్చారు? బేబీని మా ఇంట్లో నుంచి 'ఆసరా'కి తీసుకువస్తున్నప్పుడు నేను చాలా కృంగిపోయాను. నాకు నేనే ఒక రాక్షసుడిగా అన్పించాను. మేం ఎంత స్వార్థపరులం? బిడ్డ అందంగా లేదని సిగ్గుపడటమా?

కన్న తల్లిదండ్రులం ఇద్దరం లక్షణంగా బ్రతికివుండి బేబీని ఎవరూ దిక్కులేనట్లుగా ఒక అనాధలా, ఇక్కడ చేర్పిస్తున్నానే అని వ్యధచెందాను. నిజం చెబుతున్నాను. అప్పుడు నాకు తెలియలేదండీ! బేబీని ఒక 'దేవత' దగ్గరకి తెస్తున్నానని..."

"అంత పెద్దమాటలు అనవద్దు. నా డ్యూటీ నేను చేశాను. ఇది గొప్ప విషయం ఏమీకాదు" అంది స్రవంతి.

"మిమ్మల్ని పొగడాలనుకోవటం నా అభిమతం కాదండీ! ఇది, మీరు చేస్తున్నది కేవలం డ్యూటీ అని అంటే నేను ఒప్పుకోను. బేబీ క్రిందపడి దెబ్బ తగిలితే చప్పున లేవదీసి, దెబ్బతగిలి రక్తం కారినచోట మందురాసి, బ్యాండేజీ వేయటం అంటే అది కేవలం మీ డ్యూటీయే అనుకుందాం. కానీ బేబీ ఆ దెబ్బబాధకి తట్టుకోలేక, విలవిలాడుతుంటే, దగ్గరకి తీసుకుని సముదాయించటం, ఆమె బాధని మరిపించే పన్లు ఏం చెయ్యాలా అని ఆలోచించి వాటిని చేయడం, మళ్ళీ ఆ పిల్లముఖంలో చిరునవ్వు వచ్చేవరకూ మీరు వూరుకోకపోవటం యిది కేవలం డ్యూటీ అని నేను అనుకోనండీ."

స్రవంతి చిరునవ్వు నవ్వింది.

"స్రవంతిగారూ! మీరు బేబీని కాదు! నన్ను ఆదుకున్నారు" గుండెలమీద చేయి పెట్టుకుంటూ అన్నాడు.

"అంటే?"

"ఇప్పుడు నాకు ఎంత నిశ్చింతగా వుందో మీకు తెలియదండీ. ఐయామ్ వెరీ గ్రేట్‌ఫుల్ టు యూ! ఎందుకంటే, ఇదివరకు ఏ ఊరయినా వ్యాపారరీత్యా వెళితే, నా ప్రాణం అంతా బేబీమీదనే వుండేది. నేను వచ్చేసరికి శ్రీదేవి బేబీని బ్రతకనిస్తుందా? నేను మళ్ళీ కళ్ళారా చూస్తానా లేదా అని హడిలిపోతూ వుండేవాడిని. ఊళ్ళోవున్నా, పై ఊరు వెళ్ళినా అనుక్షణం నా ఆలోచన్లు బేబీగురించే మధనగా వుండేవి. ఇప్పుడు ఆ వర్రీ లేదు! నిశ్చింతగా వుంది. ఇప్పుడు బేబీ గుర్తుకువస్తే మీరు గుర్తుకువస్తారు. బేబీ మీ దగ్గర నవ్వుతూ వుంటుంది. ఆ ఆలోచన్ల నమ్మకం నాకెంత ధైర్యం ఇస్తుందో మీకు తెలియదు. బహుశా నేను మనసు విప్పి యిలా నిజం చెబితే మీరు పొగడ్తగా భావిస్తారేమో!"

స్రవంతికి తెలుస్తూనే ఉంది. అతను చెప్పేదాంట్లో నిజంవుంది. అతను సంతోషంగా, నిశ్చింతగా వున్నమాట నిజమే!

జగదీష్‌చంద్ర తన కృతజ్ఞతని చేతలరూపంగా ప్రదర్శిస్తూ వున్నాడు. ఆసరాలో వున్న పిల్లల సౌకర్యార్థం ఏదో ఒకటి చేస్తూనే వున్నాడు. పిల్లలు పడుకునే హాల్‌లో ఫాన్స్ పెట్టించాడు. అందరి మంచాలకి దోమతెరలు

కొని యిచ్చాడు. ఆటవస్తువులు చెప్పనే అవసరంలేదు. పండుగరోజు
అందరికీ ఏదో ఒక బహుమతి. టి.వి. కొని యిచ్చాడు. వేడినీళ్ళ సౌ
కోసం గీజర్స్ పెట్టించాడు.

'ఆసరా' ప్రెసిడెంట్ సుశీలాదేవికి జగదీష్‌చంద్ర అంటే చెప్పలేనంత

"చందూ! మైబాయ్! నీలాటి మెరికల్లాంటి కుర్రాళ్ళు నా చేతి
నలుగురు వుంటేనా, ఈ దేశంలో సగంమంది వికలాంగులని నేను
చేసుకోగలను" అనేది ఆవిడ.

"ఓ.కె. ష్యూర్ ఆంటీ! మీ స్రవంతి మనకి ఆసరాగా వుంటే,
మీరన్నట్టే చేయవచ్చు..." అతను ప్రశంసాదృక్కులతో చూస్తూ అన్నా
"నేను సాయం చేయటమే కాదు ఆంటీ! చేయగలిగినవాళ్ళ దృష్టికూడా
మళ్ళిస్తాను. రాజేశ్వరీ ఆంటీ అని మాకు బంధువులు అవుతారు.
మంచి సోషల్ వర్కర్! ఆమెని ఒకసారి ఇక్కడికి తీసుకువస్తాను" అ
వాగ్దానం చేశాడు.

ఆ వారంలోనే రాజేశ్వరీదేవిని, మిసెస్‌ని తీసుకువచ్చాడు. పిల్లలని
రాజేశ్వరీదేవి మనసు చలించిపోయింది. అప్పటికప్పుడు ఆమె 20వేల వి
ప్రకటించింది. జగదీష్‌చంద్ర, రాజేశ్వరీదేవిల కారు వెళ్ళిపోయింత
సుశీలాదేవి స్రవంతివైపు తిరిగి భుజంమీద తట్టూ, వాత్సల్యపూరిత
దృక్కులతో చూస్తూ "స్రవంతీ! అసలు కృతజ్ఞతలు నీకు చెప్పాల
దీనికంతటికీ కారణం నువ్వు! నువ్వు ఈ పిల్లలని ఎంతో శ్రద్ధగా చూస్తు
కాబట్టే మనకి ఇంత మంచిపేరు వచ్చింది. నువ్వు చేసిన మంచి
జగదీష్‌చంద్ర మనసులో ఎంతమంచి ఆలోచనలకి పునాది వేసిందో చూ
ఒక మంచిపని ఫలితం వేయి మంచిపనులకి పునాది అవుతుందని అం
ఇదే అనుకుంటాను" అంది ఆవిడ. ఆ క్షణంలోనే స్రవంతికి జీతం పెంచు
బస్‌పాస్ ఇవ్వమనీ, పిల్లలపట్ల స్వయంగా నిర్ణయాలు చేసే అధికా
కొన్ని ఇవ్వమని రికమెండ్ చేస్తూ వ్రాసింది. స్రవంతికి ఆమె సిఫా
ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయినట్టుగా వుంది. మంచి మార్కులతో పాసై
గోల్డ్‌మెడల్ తెచ్చుకున్న విద్యార్థిని మనసులా అయింది. తన అదృ
ఏమిటోగాని, అందరూ తనని ఆదరించి అభిమానించేవాళ్ళే దొరుకుతున్నా



తనేం చేసింది?

కాస్త ఆ పిల్లలపట్ల శ్రద్ధ తీసుకుంది!

అది వారికి పదిరెట్లు ఫలితం ఇచ్చింది.

తను వారికి స్వయంగా, ఆర్థికంగా ఏమీ సాయం చేయకపోయినా ఈ రూపంగా, తనమూలంగా వారికి సాయం జరగటం నిజంగా చాలా ఆనందించాల్సిన విషయమే!

పిల్లలకి ఇప్పుడు వేడినీళ్ళ స్నానాలు!

ఉక్కబోస్తే ఫాన్‌లు!

దోమలు కుట్టకుండా దోమతెరలు! కావాల్సిన ఆట వస్తువులు! స్రవంతి ఇంకా, ఇంకా వారికి కావాల్సిన అవసరాలు ఏమిటా అని ఆలోచిస్తోంది.

తన స్వవిషయానికి వస్తే, ఇంట్లో తండ్రికంటే ఎక్కువగా ఏ లోటూ లేకుండా చూసే అంకుల్!

'ఆసరా'లో ఎంతో గౌరవంగా చూసే సుశీలాదేవి.

మాటలతో చెప్పకుండా చేష్టలతో తన అభిమానం, కృతజ్ఞత వ్యక్తపరచే జగదీష్‌చంద్రప్రసాద్!

ఓహ్! జీవితం ఎంతో లక్షణంగా, సంపూర్ణమైన ఆనందంతో, ఏ లోటూ అనేది లేకుండా, హాయిగా, శాంతిగా, సంతోషంగా వుంది.

## 9

ఇరవై రోజుల తర్వాత...

ఈ మధ్యలో మాధవ్‌నాయర్ రోహిత్‌కి ఏం చెప్పాడోగానీ, ఎలా చెప్పాడో గాని, అతను ఆయనతో డాక్టర్ దగ్గరకి వచ్చాడు.

డాక్టర్ మహదేవన్ సైకియాట్రిస్ట్ మాత్రమే గాకుండా, డ్రగ్స్ ఎడిక్ట్స్‌కి చికిత్స చేయటంలో ప్రతిభ వున్నవారని తెలిసింది.

ఈ 20 రోజులనుండి మాధవ్‌నాయర్ రోహిత్‌ని దగ్గర కూర్చోపెట్టుకుని ఏదో చెబుతూనే వుండేవారు.

అతను మాత్రం ఇదేం పట్టనట్టు ఎటో చూస్తూండేవాడు.

మొట్టమొదట ఆయన డాక్టర్ దగ్గరకి తీసుకుని వెళతానని సూచ చేయగానే, అతను ఇంట్లోంచి వెళ్ళిపోయి నాలుగు రోజులపాటు అస యింటికి రాలేదు.

మాధవ్‌నాయర్ తిరిగి, తిరిగి చివరికి డ్రగ్‌ఎడిక్ట్స్ అయిన అతని ఫ్రెండ్స్‌ని కలిసి, వాళ్ళద్వారా రోహిత్ వున్నచోటు కనుక్కున్నారు. ఊరి చి ఎప్పుడో నవాబుగారి గుఱ్ఱాలు ప్రయాణం అలసట తీర్చుకునేందుకు కట్టి గుఱ్ఱపుశాలలో పడుకుని వున్నాడు. అక్కడంతా తుప్పలు, దుబ్బలు, చె పాడుబడిన శిథిలాల్లాటి మొండిగోడలు.

మాధవ్‌నాయర్ అక్కడ అపస్మారక స్థితిలో పడివున్న రోహిత్‌ని భుజంమీ వేసుకుని మెయిన్‌రోడ్డువరకూ నడిచివచ్చి అక్కడనుంచి ఆటోలో ఇంటి తీసుకువచ్చాడు.

ఆయన రోహిత్‌ని ఎత్తుకుని నడవటంతో, నడుం పట్టేసింది. స్రవం వేడినీళ్లు మరగపెట్టి, అందులో అమృతాంజనం వేసి తెచ్చి ఆయన వీపు కాపు వేస్తుంటే, ఆయన దూరంగా మంచంమీద పడుకుని పైకప్పుకే శూన్యంలోకి చూస్తున్న రోహిత్‌తో చెప్పారు.

"చూడు రోహిత్! నువ్వు ఎక్కడికి పారిపోయినా, ఈ భూమిమీద మూల దాక్కున్నా, నేను నిన్ను వెదికి పట్టుకోగలను. నన్ను నువ్వు తప్పించు కోలేవు తెలిసిందా? నీ ఫ్రెండ్స్ అందరూ నాకు తెలుసు. నేను వాళ్ళందరి డబ్బు పాతికా, పరకా అప్పిచ్చి వాళ్ళని మంచి చేసుకున్నాను. కమాన్ మైబాయ్ నీకు నువ్వు కొంచెం హెల్ప్ చేసుకో."

"ఇప్పటికి వేయిసార్లు చెప్పాను మీకు. నా వల్లకాదు!" రోహిత్ పైకప్పు చెబుతున్నట్టు అటే చూస్తూ చెప్పాడు. అతని స్వరం చాలా పీలగా వుంది.

"ఎందుకు కాదు?" మాధవ్‌నాయర్ గొంతులోకి ఆవేశం ఉబికివచ్చింది.

"ఇలా ఈ మత్తుమందులతో నీ జీవితం ధ్వంసం చేసుకుంటావా?" నాయ చప్పున లేచి రాబోతుంటే, స్రవంతి ఆయన చేతిమీద చేయివేసి ఆపుచేసింది కళ్ళతోనే, చెప్పే పద్ధతి అదికాదు" అన్నట్టు చూసింది.

నాయర్‌గారిలో ఒక్కసారిగా ఆవేశం తగ్గిపోయింది.

తనని తాను నిగ్రహించుకుని, వచ్చి అతను పడుకున్న మంచంమీ కూర్చున్నాడు. అతని చెయ్యి తన రెండుచేతుల్లోకి తీసుకుంటూ బ్రతిమాలుతు



స్వరంతో, "రోహిత్! ప్లీజ్! ఒక్కసారి... ఒక్కసారి... అసలు నువ్వు మానగలవో లేదో ప్రయత్నం చెయ్యి."

"నాకు చేయాలని లేదు..." బుజ్జి తోకాడిస్తూ దగ్గరకి వచ్చింది. అతను కాలితో ఒక్కతన్ను తన్నాడు. అది కుఁయ్‌మంటూ స్రవంతి దగ్గరకి పారిపోయింది.

"ఈ చీకటికూపంలో ఇలాగే వుండిపోతావా?"

"నేను చీకటికూపంలో నుంచి బైటపడ్డాను. ఇక్కడ అంతా దివ్యమైన ఆనందం, అనంతమైన సంతోషసాగరం" అతని కళ్ళలోకి ఆనందం వచ్చింది. "నా సంతోషం మీరు పాడుచేయకండి. నన్ను కొన్నాళ్ళయినా ఇలా బ్రతకనీయండి."

నాయర్‌గారు వచ్చి మంచంమీద కూర్చోవటంతో, ఆయన వెన్నుకి కాపు పెడ్తున్న స్రవంతికూడా, వేడినీళ్ళగిన్నె గుడ్డతో పట్టుకుని అక్కడికి తీసుకుని తనుకూడా మంచందగ్గరగా వచ్చింది. వారిద్దరి సంభాషణ వింటూ, ఆయన వీపుమీద కాపు పెట్టసాగింది. ఆయన ఆగ్రహం వదిలించుకుని మళ్ళీ బ్రతిమలాడ్తున్నారు.

"రోహిత్...! నా మాట విను! జీవితాన్ని నువ్వు అన్యాయంగా ధ్వంసం చేసుకుంటున్నావు. నువ్వు తీసుకునే ఈ మత్తుమందులు, నీ శరీరానికి నువ్వే చితి అంటిస్తున్నట్లుంది. అది నీకు తెలియటంలేదు. నువ్వు ఎక్కువరోజులు బ్రతకవు."

అతను అలౌకిక ఆనందంతో అన్నాడు. "నాకూ బ్రతకాలని లేదు."

"అదే! అదే! ఎందుకని?" ఆయన బిగ్గరగా అన్నాడు.

"మీకు చెప్పాల్సిన అవసరంలేదు."

"నువ్వు పిరికివాడివి. జీవితాన్ని ఎదుర్కోలేక యిలా చీకటికూపంలోకి పారిపోయావు."

అతను మాట్లాడలేదు.

ఆయన వ్యంగ్యంగా అన్నారు. "పిరికితనం! జీవితంలో ఎందుకూ పనికిరాక, ఏమీ చేయలేక, ఏదో ఆనందం దోచేసుకోవాలని, యిలా యీ మార్గం తొక్కి వుంటావు. అది ఒప్పుకో! ఒప్పుకుంటావా?" ఆయన రెట్టించారు.

డాక్టర్ అలా రెట్టించమనీ, అతన్ని వాగించమని, కుతర్కంతో అతని రెచ్చగొట్టమని సలహాయిచ్చారు. అప్పుడుగానీ, అతని ఆంతర్యపు పొరల్లో దాగివున్న వేదన ఏమిటో బైటపడదని ఆయన అభిప్రాయం. అసలు అతని గతం ఏమిటో తెలిస్తే అతన్ని సగం అర్థంచేసుకోవచ్చు! అప్పుడు చికిత్స విధానం సగం సులభం అవుతుంది.

అతన్ని నాయర్‌గారు అడిగితే "నాకెవ్వరూ లేరు. నేను ఒక అనాథని" అని చెప్పాడు. ఆ మాట వినగానే ఆయన హృదయం ద్రవించిపోయింది.

రోహిత్‌ని చూస్తుంటే ఆయనకి తన జీవితం గుర్తురాసాగింది.

థ్యాంక్ గాడ్...! ఈ అశాంతి అనే దావానలం తనని యింత ఘోరంగా దహించివేయలేదు.

రోహిత్ అనాథ అని తెలిసిన తర్వాత ఆయన మమకారం అతనిపట్ల వెల్లువలా పొంగిపొరలింది.

డాక్టర్ చికిత్స చేయటానికి చాలా డబ్బు ఖర్చు అవుతుందన్నా ఆయన ఏమాత్రం లక్ష్యపెట్టలేదు.

"ఎంతయినా ఫర్వాలేదు. ఇతను మామూలు మనిషి కావాలి డాక్టర్!" అన్నారాయన ఆవేశంగా.

"ఇతను మీకేమవుతాడు?" డాక్టర్ అడిగాడు.

"నిన్నటివరకూ అతనితో నాకేమంత బంధుత్వంలేదు. కానీ యీ క్షణం నుంచీ నాకు కొడుకు! నేను అతని పెంపుడు తండ్రిని. నా కొడుకుని నేను బాగుచేసుకోవాల్సిన ధర్మం, బాధ్యత నాపైన వున్నాయి కదా!"

డాక్టర్‌గారు తలవూపారు.

"మీరు బంధుత్వాలు కలుపుకున్నా, మానినా అది వేరే విషయం! కానీ మీ మూలంగా ఒక అనాథ, డ్రగ్ఎడిక్ట్ అయిన యితని జీవితం బాగుపడితే అంతకంటే గొప్పవిషయం ఇంకేముంటుంది? మీరు పట్టుదల వదలకుండా ప్రయత్నంచేస్తే ఇతను తప్పక బాగుపడతాడని నా నమ్మకం! కానీ మిమ్మల్ని యితను చాలా వేధిస్తాడు. విసిగిస్తాడు. కోపం తెప్పిస్తాడు. ఒక్కోసారి యీ డ్రగ్ఎడిక్ట్స్‌ని బాగుచేయాలనే తపనతో వారి బంధువులు అనారోగ్యంపాలు అవుతారు. ఆ ప్రమాదం మీకు రాకుండా జాగ్రత్త పడండి!" అన్నాడాయన.



"నాకు చాలా ఓపిక వుంది. బహుశా యీ విషయంలో మా అమ్మపోలిక వచ్చి వుంటుంది ఇతన్ని బాగుచేయాలని. అది అతన్ని వుద్ధరించటానికి కాదు! నన్ను వుద్ధరించుకోవటానికి. పిల్లవాడు చాలా తెలివి గలవాడని మీరు సర్టిఫై చేస్తున్నారు కదా!"

"యస్! హి ఈజ్ బ్రిలియంట్! నో డౌట్!"

"నాకు ఆ నమ్మకం చాలు" అన్నారాయన.

డాక్టర్‌గారు అన్నదానికంటే, ఎక్కువగానే రోహిత్ ఆయనని ఏడిపించుకు తింటున్నాడు. అయినాసరే ఆయన ఓపికగా భరిస్తున్నాడు.

"రోహిత్... ఒక్కసారి ప్రయత్నం చెయ్యి..." మళ్ళీ అడిగారాయన.

"నాకు చేయాలని లేదు."

"అదే! ఎందుకని అంటున్నాను?"

"మీకు చెప్పాల్సిన అవసరంలేదు" అతను కోపంగా అన్నాడు.

"ఎందుకని చెప్పవు?"

"చెప్పను! చెప్పను. నా యిష్టం! నన్ను వాగించవద్దు" రోహిత్ అరిచాడు.

మాధవ్‌నాయర్ అంతకన్నా పెద్దగొంతుకతో అరిచాడు.

"చెప్పకపోతే మానెయ్యవయ్యా! ఏం... నన్ను వుద్ధరిస్తున్నానని అనుకుంటున్నావా? అసలు యీ క్షణంనుంచీ నేను నీ సంగతే పట్టించుకోను."

రోహిత్ మంచంమీద పడుకున్నవాడల్లా లేచాడు.

అతను గుమ్మంవైపు పెద్దపెద్ద అంగలేస్తూ వెళ్ళిపోతుంటే మాధవ్‌నాయర్ అరిచాడు. "ఎలా వెళతావయ్యా అసలు? ఇన్నాళ్ళూ నా దగ్గరున్నావు. నా గది వాడుకున్నావు. మా ఇంట్లో భోజనం చేశావు. టీ తాగావు. వాటన్నింటికీ డబ్బులు కట్టి వెళ్ళు. కట్టకుండా వెళ్ళావంటే, చచ్చినా వూరుకోను. పోలీస్ రిపోర్ట్ ఇస్తాను. వాళ్ళు నిన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టేస్తే, నీకు అప్పుడు డ్రగ్స్ ఎక్కడనించి వస్తాయో చూస్తాను. నేను అన్నంతపనీ చేస్తాను. చేసి తీరతాను."

వెళ్ళబోతున్న రోహిత్ ఆగిపోయాడు.

అతను మెల్లగా వెనక్కి తిరిగి నాయర్‌వైపు చూశాడు.

అతని కళ్ళల్లో ఆశ్చర్యం, దైన్యం, నిస్సహాయత కన్పిస్తోంది.

"నువ్వు గుమ్మం దాటు! నేను పోలీసులకి అప్పచెప్పకపోతే చూడు. ఆ యస్.ఐ, నీకు తెలుసుగా! నేను చెప్పానంటే నిన్ను నెలరోజులుకాదు,

రెండునెలలు కూడా వదలడు. అప్పుడు డ్రగ్స్ లేకుండా ఎలా వు
చూస్తాను."

స్రవంతి కలగచేసుకుంది.

రోహిత్ దగ్గరకు వచ్చింది.

"రోహిత్! ప్లీజ్! అంకుల్‌కి కోపం తెప్పించకు. ఆయన అన్నంత పని
నువ్వు చాలా బాధపడతావు. నాకు తెలుసు. నువ్వు ఆ ఇంజక్షన్స్ లే
వుండలేవు. డాక్టర్ చెప్పినట్టు కాస్తకాస్త మెల్లగా డోసేజ్ తగ్గించ
ప్రయత్నించటం నువ్వు అనుకుంటే కష్టం ఏమీకాదు! ఇన్నాళ్ళూ
నువ్వు అనాథవి, నీకు ఎవరూ లేరు! ఇప్పుడు అలా కాదు! నీకు మేమ
వున్నాం! నువ్వంటే మాకిష్టం!"

అతను ఈమాట వినగానే ఏవగింపుగా ముఖం తిప్పేసుకున్నాడు
"ఈ మాటలు డ్రగ్స్‌కంటే భయంకరం అయినవి" అస్పష్టంగా అ
"ఏమిటీ?" అడిగింది.

అతను మళ్ళీ మాట్లాడలేదు.

"రోహిత్! నేనూ నీలాగే ఒంటరిదాన్నే. అంకుల్ దగ్గర వుండ
ఎంత ఆనందంగా వున్నానో చూడు. అంకుల్ చెప్పేమాట ఒక్కసా
ఆవేశం లేకుండా ఆలోచించు. బోలెడంత భవిష్యత్ వున్నవాడివి.
నువ్వు ఎందుకిలా ధ్వంసం చేసుకుంటావు? ఇప్పటికైనా మించిపోయి
లేదు. నువ్వు ఏ కారణాలవల్ల ఈ చీకటికూపంలోకి వెళ్ళావు అని
నిన్ను అడగటంలేదు. నీ గతంతో మాకేం సంబంధం లేదు. నువ్వు మా
మామూలు మనిషిలా అయితే బాగుంటుందని మా ప్రయత్నం. మేమి
చెప్తేచాలదు! నీకు నువ్వుకూడా సాయం చేసుకోవాలి రోహిత్. ఒక్కటి
నిజం. అంకుల్‌కి నువ్వంటే చాలా యిష్టం. ఆయన నిన్ను స్వంతకొడుకు
ఎక్కువగా..."

"అదుగో! ఆ సంబంధాలే నాకసహ్యం. నేను అనాథని. నాకెవ
సంబంధాలు పెట్టుకోవాలని లేదు" అతను అరిచాడు.

"అలాగే! పోనీ మనం ముగ్గురం ఫ్రెండ్స్. సరేనా... రోహిత్! ప్లీజ్! ఇం
రా. నీకు కోపం వస్తే మామీద అరువు, దెబ్బలాడు, ఏమైనా చెయ్యి. ఇంట్
మాత్రం వెళ్ళిపోకు! ప్లీజ్..." స్రవంతి అభ్యర్థనగా అంది.



రోహిత్ మాట్లాడలేదు.

అతని పాదం గుమ్మం బైటకి వెళ్ళడానికి కదులుతోంది.

స్రవంతి అనునయంగా వున్న కంఠంతో ఇలా అంది.

"రోహిత్! నువ్వు వెళ్ళదలచుకుంటే వెళ్ళిపో. మేం నిన్ను ఆపం. ఈరోజు యిలా పోట్లాడి మాత్రం వద్దు. రేపు వెళ్ళు. మంచో, చెడో, ఇన్ని నెలలు కలిసి ఒక కప్పుక్రింద వున్నాం. మేం నిన్నేమీ అనం. అనటానికి అధికారం అసలు మాకేం లేదు. నువ్వు రేపు వెళ్ళిపో, నీ యిష్టం. ఇక అంకుల్ నీకోసం వెతకటానికి నేను రానీయను. నీ జీవితంలోకి నువ్వు వద్దంటే, మేం నీ వెనకపడి నిన్ను విసిగించకూడదు. రా!"

స్రవంతి అర్థించగా అదేమిటో కాని గుమ్మంబైట పెట్టిన అతని పాదం వెనక్కి వచ్చేసింది. అలాగే నిలబడిపోయాడు.

స్రవంతి ముఖంలోకి ఆనందం వచ్చేసింది. "లోపలికిరా రోహిత్! నీకు టీ ఇస్తాను. మేం నీకు ఫ్రెండ్స్ రోహిత్! నీకు శత్రువులం కాదు."

రోహిత్ అలాగే నిలబడ్డాడు.

అతని ముఖంలో ద్వైదీభావపోరాటం కన్పిస్తోంది. వెళ్ళిపోవటమా? ఆ అమ్మాయి మాట మన్నించి మర్యాద చూపించటమా?

"రా రోహిత్!" అంది స్రవంతి.

రోహిత్ ముఖంతిప్పి మాధవ్‌నాయర్‌ని ఒక్కసారి తీవ్రంగా బద్ధశత్రువుని చూసినట్టు చూశాడు.

ఆయన అప్పటికే ముఖం త్రిప్పుకొని కుక్కపిల్లని సముదాయిస్తున్నాడు.

రోహిత్ లోపలికి వచ్చాడు.

సరాసరి తన గదిలోకి వెళ్ళిపోయి తలుపులు వేసుకున్నాడు.

స్రవంతీ, మాధవ్‌నాయర్ ముఖాలు చూసుకున్నారు.

అతను అలా తలుపులు వేసుకుంటే ఇంజక్షన్ చేతికి గుచ్చుకుంటున్నాడన్న మాటే!

స్రవంతి తగ్గుస్వరంతో అంది. "అంకుల్! మనం అతన్ని డ్రగ్స్‌నుంచి దూరంగా తీసుకువెళ్ళేది పోయి, ఇంకా అతన్ని అటువైపు ఎక్కువగా తరుముతున్నామేమో!"

"నాక్కూడా అలాగే అన్పిస్తోందమ్మా! ఏం చెయ్యాలో తెలియట అంతా అయోమయంగా వుంది. డాక్టరుగారు చెప్పినవేవీ అనుకున్న ఫ రాకపోగా, ఎదురు వస్తున్నాయేమిటి?"

"అలా నిరుత్సాహపడకండి. కొంత ఓపికపట్టి చూద్దాం" అంది.

"నేను పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తాను. ఈ మాధవ్‌నా పట్టుబట్టాడంటే వుడుంపట్టే" అన్నారాయన.

## 10

నాలుగు రోజుల తర్వాత...

మాధవ్‌నాయర్ ఊళ్ళో లేరు. సత్యంగారి మరదలుకి ఖమ్మంలో సంబంధం వుందంటే చూడటానికి ఆయనతోపాటు వెళ్ళారు. స్రవం ఉదయంనుంచీ ఒళ్ళునొప్పులు, జలుబు వుండటంతో 'ఆసరా'కి రా అంజమ్మకి ఫోన్ చేసింది.

భోజనంకూడా చేయాలనిపించలేదు.

రోహిత్ అరగంట క్రితమే ఇంట్లోంచి వెళ్ళిపోయాడు.

రోహిత్ లేవటం చాలా ఆలస్యంగా లేస్తాడు. అటూ ఇటూ తచ్చాడు తిరుగుతాడు. ఉంటే ఇంట్లో సాయంత్రంవరకూ వుండిపోతాడు. లేక వెళ్ళిపోతాడు.

డాక్టర్‌గారు అతని చేతికి ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు దొరకనీయవ సలహా యిచ్చారు.

ఈ డ్రగ్ అలవాటు అయినవారికి ఆ మత్తుమందు కొనుక్కోవట పడే అవస్థలు వర్ణనాతీతం అని ఆయన చెప్పారు. ఆ డ్రగ్ లేకపోతే వా బ్రతకలేరు. వారిలో ఈ అలవాటు, ఈ బలహీనత గమనించిన అమ్మ దారు... డ్రగ్‌కి విపరీతమైన ఖరీదు చెబుతాడు. ఎలాగైనా సరే దాన్ని పొంద ఇదీ వీరి తపన. చివరకి ముష్టివాళ్ళలా అడుక్కునేందుకు కూడా వెనుకాడ మాధవ్‌నాయర్, స్రవంతి ఈ విషయంలో చాలా జాగ్రత్త పడసాగారు.

ఇంట్లో డబ్బు దొరికే ప్రసక్తిలేదు.



మాధవ్‌నాయర్ రోహిత్‌కి ఎవ్వరు ఒక్కపైసా అప్పిచ్చినా వాళ్ళని చితక బాదుతానని చెప్పేశాడు. అతను బైటకి వెళ్ళేవరకూ ఆయనో, స్రవంతో కాపలాదారుగా ఎదురుగా ఏదో పని మిషతో అక్కడే వుంటారు.

రెండు రోజులనుండీ రోహిత్‌కి మత్తుమందు దొరకనట్టుంది. పిచ్చివాడిలా, కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

స్రవంతితో ఎన్నడూ ముఖంకూడా తిప్పిచూడనివాడు క్రితంరోజు సాయంత్రం వంట చేసుకుంటుంటే, వచ్చి వంటగది గుమ్మం దగ్గర నిలబడ్డాడు. ఆలుగడ్డలు చెక్కుతీస్తూ ఎందుకో ఇటు తిరిగిన స్రవంతి గుమ్మంలో నిలబడిన రోహిత్‌ని చూసి క్షణంసేపు ఆశ్చర్యపోయింది. వెంటనే అది నిగ్రహించుకుని, చక్కటి చిరునవ్వుతో, ఆత్మీయతాభిమానాలు నిండిన వాత్సల్యపూరిత దృక్కులతో చూస్తూ "ఏమిటి?" అంది.

అతను మాట్లాడలేదు. తటపటాయింపుగా చూశాడు. కళ్ళు నేలమీదకి వాలిపోయినాయి.

"ఆకలేస్తోందా?" అంది.

అతను లేదు అన్నట్టు అడ్డంగా తల తిప్పాడు.

స్రవంతి వూహించినట్టు గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోలేదు.

"ఏమిటి?" లాలన నిండిన స్వరంతో చిన్నపిల్లాడిని అడిగే అక్కలా అడిగింది.

"ఒక ఎనభై రూపాయలుంటే ఇస్తారా?" అతని గొంతు పాతాళగంగలా ఎక్కడినుంచో విన్పిస్తున్నట్టుంది. అదా సంగతి అనుకుంది. వెంటనే లేదని నిక్కచ్చిగా అనలేదు. "ఇలా అయితే ఎలా?" అంటూ లెక్చర్ యివ్వలేదు. నిస్సహాయంగా చూస్తూ "అమ్మో! ఎనభైరూపాయలే! నా దగ్గర ఎక్కడనించి వస్తాయి రోహిత్! నీకు తెలుసుగా? నాకు చాలీచాలని జీతం. అంకుల్ ఫించన్ యిదీ కలిపితే మనకి బొటాబొటీగా సరిపోతుంది. ఇంట్లో పంచదార లేదు. నేనే ఎవరిని అడగటమా అనుకుని ఛీ! వద్దు. ఒకరోజు టీ తాగడం మానేస్తే ఏమౌతుంది అనుకున్నాను" అంది.

చాలా సహజంగా చెప్పింది తను.

రోహిత్ ఏమీ అనలేదు. క్షణంసేపు ఆలోచనగా నిలబడి గిరుక్కున వెనక్కి తిరిగి అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

స్రవంతి స్నానం చేసింది. జడల్లుకుని వచ్చి దేవుడి పటంముందు దీప
పెడుతోంది.

ఇంతలో పక్కింట్లోంచి పెద్దగా అరుపులు, పెడబొబ్బల్లా విన్పించాయి

"దొంగ! దొంగ!"

"చంపండి. వెధవని! నరకండి."

"పోలీసులని పిలవండి."

"ఈ కాస్తదానికి పోలీసులు ఎందుకు?" అందరిమాటలు బిగ్గర
విన్పిస్తున్నాయి.

స్రవంతి ఆ కేకలు విని ఏమిటా ఆ సందడి అని ఇంట్లోంచి బైట
వచ్చింది.

"ఏమిటి పిన్నీ!" నాగరత్తమ్మని అడిగింది.

"మీ పక్కింట్లో కొత్తగా అద్దెకి వచ్చిన బ్యాంక్ ఆఫీసర్ లేదూ, వాళ్ళింట్
దొంగపడ్డాడు."

"ఇంత పట్టపగలా?" స్రవంతి ఆశ్చర్యపోయింది.

"ఈ దొంగలకి మరీ ఎంత తెగింపుఅయింది? పట్టపగలు అంద
ఇంట్లో వుండగానే దోచుకోవటానికి వస్తున్నారు?"

పక్కింట్లోంచి కేకలు విన్పిస్తున్నాయి.

"చంపండి."

"నరికి పోగులు పెట్టండి" దెబ్బలు కొట్టిన ధ్వని విన్పిస్తోంది.

"అయ్యో! అయ్యో! ఇతనా! నాగరత్తమ్మ గోడదగ్గరకి వచ్చి కేకలు పెడుతు
"స్రవంతీ! అమ్మాయ్ స్రవంతీ! మీ రోహిత్‌ని వీళ్ళు చావబాదుతున్నారేమ్మ
నోటివెంట రక్తం కారుతోంది" అంటూ కేకలుపెట్టింది. లోపలికి వెళుతు
స్రవంతి గభాల్న బైటకి వచ్చింది.

"ఏమిటి పిన్నిగారూ?"

"మీ రోహిత్ చచ్చిపోయాడేమ్మా... చావబాదుతున్నారు!"

"ఆ?!" స్రవంతి గభాల్న వీధివైపు నుంచి వచ్చి పక్కింట్లోకి పరుగెత్తింద
అక్కడ వరండాలో జనం గుమిగూడి వున్నారు.

స్రవంతి వారిని తోసుకుని లోపలికి పరుగెత్తింది.

అక్కడ నేలమీద రోహిత్ బోర్లా నేలని కరుచుకున్నట్టు పడివున్నాడు.



బ్యాంక్ ఆఫీసర్ కొట్టబోతున్నాడు. స్రవంతి చప్పున ఆయన చేయిపట్టి ఆపేసింది. "క్షమించండి. ఆగండి, అతనేం తప్పు చేశాడండీ?"

"ఏం చేశాడా?" ఆయన ఉరిమిచూశాడు.

"నేను స్నానంచేస్తూ బాత్‌రూమ్‌లో వున్నాను. మా ఆవిడ వంట ఇంట్లో వంట చేస్తోంది. వీడు చల్లగా మా ఇంట్లో దూరి ఇదుగో ఈ గడియారం తస్కరించి పారిపోతున్నాడు. మా ఆవిడ సమయానికి వచ్చి చూసి అరవబట్టి, నేను పరిగెత్తుకు రాబట్టి సరిపోయింది. దొంగ వెధవ! వీడికెంత ధైర్యం..." ఆయన కొట్టబోతుంటే స్రవంతి బలంగా చేయిపట్టి ఆపేసింది. "ఏవండీ! దొంగతనం చేస్తే పోలీసులకి అప్పగించాలి కాని, ఇలా కొట్టే హక్కు మీకు లేదండీ" అరుస్తూ అంది.

"అయ్యో! ఇతను మన నాయర్‌గారి అబ్బాయి."

"ఓరి! ఈ మత్తుమందు మహానుభావుడా?"

"వీధిలో కనిపిస్తే చాలు డబ్బు అప్పిస్తారా? అంటూ నా వెంటపడ్డాడు."

"నేను ఇతను కార్ల దగ్గర, బస్‌స్టాప్‌లో అడుక్కోగా చూశాను" అందరూ రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు.

స్రవంతి మాత్రం వెంటనే రోహిత్ దగ్గరకి వెళ్ళింది. అచేతనంగా పడివున్న అతని భుజంమీద తడుతూ, "రోహిత్!" అని పిలిచింది. రోహిత్ పలకలేదు.

అతన్ని 'రోహిత్' అంటూ బలవంతంగా ఇటు తిప్పిన స్రవంతి వెంటనే అయోమయంగా అయింది.

అతని నోటివెంట, ముక్కువెంట రక్తం కారుతోంది. కనుగుడ్లు మూసుకుపోతున్నాయి.

స్రవంతి వెంటనే అరిచింది.

"ఏవండీ! ఎవరైనా వెళ్ళి ఆటోని తీసుకురండి. వెంటనే డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్ళాలి."

"నేను పోలీస్ రిపోర్ట్ ఇస్తాను" ఇంటి యజమాని అరుస్తున్నాడు.

"ఊరుకోవయ్యా. ముందు డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్ళనీ. అతనికేమైనా అయిందంటే, నాయర్‌గారు నిన్ను తుపాకీతో కాల్చేస్తారు" ఒకాయన చెప్పి హడలగొట్టాడు.

ఎవరో ఆటోకోసం పరిగెత్తారు. క్షణంలో ఆటో వచ్చింది. స్రవంతి ఆటో లేవదీయటానికి ప్రయత్నిస్తుంటే ఒకరిద్దరు వచ్చి సాయంచేసి వడి తోటకూరకాడలా వ్రేళ్ళాడిపోతున్న రోహిత్‌ని తీసుకువచ్చి ఆటోలో కూ పెట్టారు.

రోహిత్ తలని ఒడిలో పెట్టుకుని కూర్చుంది. ఆటో కుదుపుకి అ నోటివెంట, ముక్కువెంట రక్తం ఇంకా వస్తోంది. స్రవంతి పైటచెంగు వుం చుట్టి, ముక్కుదగ్గర తుడుస్తూ నోటికి అదిమిపెట్టింది. అతని తల ఒడి గుండెల దగ్గరగా పొదివిపట్టుకుంది. అవతల వీధిలోవున్న డాక్టర్ దగ్గ తీసుకువచ్చింది. ఆయన పరీక్షచేసి, "లాభంలేదమ్మా! గవర్నమెంట్ హాస్పిట తీసుకువెళ్ళండి. వెంటనే రక్తం, ఆక్సిజన్ ఎక్కించాలి" అన్నాడు.

మళ్ళీ ఆటోలో హాస్పిటల్‌కి తీసుకువచ్చింది.

ఆ రక్తం కారటం చూస్తుంటే స్రవంతికి కళ్ళు తిరుగుతున్నాయి. అస ఇతను బ్రతుకుతాడా అనిపిస్తోంది.

ఆటోలోనుంచి దింపి హాస్పిటల్లోకి తీసుకువెళ్ళటానికి ఆటో అతనే సాయ చేశాడు.

డాక్టర్ వచ్చి రోహిత్‌ని వార్డ్‌లో మంచంమీద పడుకోబెట్టి ఆక్సిజ ఎక్కించేవరకూ అతను వెంటే వున్నాడు. మధ్యలో పక్క బెడ్ దగ్గర ఆసామి అడిగి ఫ్లాస్క్ తీసుకువెళ్ళి టీతెచ్చి "తాగండమ్మా" అన్నాడు.

"అయ్యో! మీకు శ్రమ" అంది.

"శ్రమ ఏం లేదమ్మా!" అన్నాడతను చాలా నమ్రతగా. గంటయింది

"ఇక నేను వెళతాను" అన్నాడు ఆటో అతను.

స్రవంతికి హఠాత్తుగా అప్పుడు గుర్తుకువచ్చింది.

తన దగ్గర కాణీలేదు. అతనికి ఆటో డబ్బులు ఇవ్వాలి.

"నేను... డబ్బు..." అంది ఖంగారుగా.

"ఏం ఫర్వాలేదమ్మా! నేను తర్వాత తీసుకుంటాను మేడం."

"నా అడ్రస్..." చెప్పబోయింది.

"నాకు తెలుసమ్మా. మీరు 'ఆసరా'లో పనిచేస్తారు. నేను అక్కడికి ఒకసా ఒక పిల్లాడిని తీసుకువచ్చి చేర్పించాను" అన్నాడు.



స్రవంతి 'హమ్మయ్య' అన్నట్టు నవ్వింది.

"థ్యాంక్ యూ!"

"నో మెన్షన్" వచ్చీరాని ఇంగ్లీషులో సిగ్గుగా చెప్పి వెళ్ళిపోయాడతను.

పాపం! ఎవరో. దేవుడిలా ఆదుకున్నాడు అనుకుంది స్రవంతి. రోహిత్‌వైపు చూసింది. అతను ఈ లోకంలో లేనట్లు పడివున్నాడు.

## 11

రాత్రి అయింది.

డ్యూటీ డాక్టర్ వచ్చాడు.

రోహిత్ పల్స్ చూశాడు.

వెళ్ళి పెద్ద డాక్టర్‌తో ఏదో ఫోన్‌లో మాట్లాడి వచ్చాడు.

వార్డ్‌బాయ్స్ స్ట్రెచర్ తీసుకువచ్చారు.

రోహిత్‌ని ఎమర్జన్సీ వార్డ్‌లో చేర్చారు.

ఏవేవో ఇంజక్షన్స్ ఇచ్చారు.

"మీ తాలూకు పెద్దవాళ్ళు వస్తారా?" అడిగాడు డ్యూటీ డాక్టర్.

"ఎందుకు?" అంది ఆదుర్దాగా.

"ఇతనికి ఈ రాత్రి గడవటం కష్టం. ఎవరైనా వుంటే మంచిది" అతను చెప్పి వెళ్ళిపోయాడు.

స్రవంతి నిశ్చేష్టురాలయింది.

అసలు ఈ ఎమర్జెన్సీవార్డ్‌లో అడుగు పెట్టినప్పటినుంచే మనసు మనసులో లేదు.

అదుగో! ఆ చివర, ఎనిమిదవ నెంబర్ బెడ్‌దగ్గర నాలుగు సంవత్సరాల క్రితం తండ్రి యిక్కడే పోయాడు. ఆయన పోవటం, ఆ సుస్తీ, ఆ ఆదుర్దా, ఆ గతం అంతా ఇప్పుడే, క్షణంక్రితం జరిగినట్లుగా వుంది.

రోహిత్ చెయ్యి కొద్దిగా కదిలింది.

స్రవంతి చప్పున ఆ చేతిని తన రెండుచేతులతోను పట్టుకుంది. స్రవంతి కళ్ళముందు తండ్రే గుర్తుకువస్తున్నాడు. ఆయన మరణ సమయం గుర్తుకు వస్తోంటే "రోహిత్!" పిలిచింది. అతను పలకటంలేదు. సమయానికి అంకుల్ కూడా ఊళ్ళో లేదు.

రోహిత్ చెయ్యి చల్లగా వుంది. స్రవంతి మొదటిసారిగా గమనించి
అతని కుడిచేతికి మధ్యవేలుక్రింద పెద్ద పుట్టుమచ్చ వుంది! స్రవంతి అ
కూర్చుంది.

ఆమెలో అణువణువూ, అతనిలో కొట్టుమిట్టాడుతున్న ఆ జీవాన్ని జాగ్ర
పొదివిపట్టుకుని గుండెల్లో ఎక్కడో వెచ్చటిచోటున దానికి అపాయం కా
ప్రాణభీతి కాని లేనిచోటున దాచేయాలన్నంత తపనగా వుంది!

ఇతన్ని దక్కించుకోవటం ఎలా?

ఎంత దురదృష్టం! సమయానికి అంకుల్‌కూడా లేరు.

ఆయన వుంటే ఇంకేమైనా చేయగలిగేవారేమో!

డాక్టర్లు చేయగలిగినదంతా చేస్తున్నాం అంటున్నారు.

రాత్రి పన్నెండుగంటలు అయింది.

అంతటా నిశ్శబ్దం!

తెల్లవారేసరికి ఈ పక్కలమీద వున్న శరీరాలు ఎంతమందివి సజీవ
వుంటాయో! ఎంతమందివి నిర్జీవంగా అయి స్మశానంకి వెళ్ళటానికి సి
అవుతాయో!

స్రవంతికి హఠాత్తుగా ఆ వార్డ్ ఒక ప్లాట్‌ఫారమ్‌లా అన్పించసాగి
రైలు వస్తుంది. ఎంతమంది రైలు ఎక్కేస్తారో! ఎంతమంది మిగిలిపోత
కదా! రైలులో వచ్చిన యమభటులు బిజీసైన్యంలా నిర్దాక్షిణ్యంగా ఈడ్చ
పోతారు కాబోలు.

డ్యూటీ డాక్టర్ మళ్ళీ వచ్చాడు.

"ఇంకెవరినైనా పెద్ద డాక్టర్‌ని పిలుస్తారా?" ఆతురతగా అడిగింది స్రవం

"అందరూ చూశారు మేడమ్! మేం చేయగలిగినదంతా చేస్తున్నాం. వా
ఆయుర్దాయం అనేదికూడా వుండాలి కదా!"

స్రవంతికి వెంటనే ఆవేశంగా అరవాలనిపించింది. "డాక్టర్! చాలిం
నీ వేదాంతం! ఆయుర్దాయం అనే దానిమీదనే కేవలం నమ్మకం పెట్టుకు
నీలాంటి డాక్టర్లు ఎందుకు? బోలెడన్ని లక్షలూ, కోట్లూ పోసి ఈ హాస్పిట
ఎందుకు?"

స్రవంతిముఖంలో ఆవేశం చూసి అన్నాడు.



"మీరు ఆవేశపడకండి. జరిగేది మనం ఏమీ ఆపలేం" అతను వెళ్ళిపోయాడు.

పక్క బెడ్‌దగ్గరకి వెళ్ళాడు.

చకచకా ఏవేవో పరీక్షలు చేశాడు.

"అయిపోయింది" ముఖంమీదకి దుప్పటి లాగేస్తూ చెప్పాడు.

అక్కడ కూర్చున్నావిడ ఘొల్లుమంది.

"హుష్! హుష్! వూరుకో... డాక్టరు పొద్దుటే అయిపోతుంది అన్నారుగా. సాయంత్రంవరకూ మనకి ఋణంకాబోలు" ఒకాయన ఆవిడని సముదాయిస్తున్నాడు. ఆవిడ కొడుకుట! కిడ్నీ ట్రబులట! పాపం! స్రవంతికి ఇందాక తన గోడు అంతా వెళ్ళబోసుకుంది.

గంట తర్వాత పక్కన ఆ పక్క ఖాళీ అయిపోయింది.

స్రవంతి ఊపిరి బిగపట్టి కూర్చుంది. ఆమె కళ్ళు రెప్పవాల్చలేనట్టు రోహిత్‌నే చూస్తున్నాయి.

ఇదేం చిత్రం!

ఎక్కడి రోహిత్!

ఎక్కడ తను!

తన చేతుల్లో వున్న అతని చేతిని చూసింది.

గుండెలు గుబగుబలాడుతున్నాయి.

ఇతని ఆఖరి క్షణాలు తన సమక్షంలో యిలా వ్రాసిపెట్టివుంది కాబోలు.

కాకపోతే ఎన్నెన్ని రోజులు ఇంట్లోంచి వెళ్ళిపోలేదు?

అక్కడెక్కడున్నా ఎందుకు కాలేదు?

అంకుల్ అన్నట్టు ఇతనికీ, తమకీ ఏదైనా ఋణానుబంధం వుందా ఏమిటి?

ఈ అంత్యదశ కోసమే తన దగ్గరకి వచ్చాడా అతను?

ఇప్పటికే తండ్రి మరణం మర్చిపోలేకపోతోంది తను!

అలాంటిది తన చేతుల్లో ఇంకో చావా?

స్రవంతి నిటారుగా అలాగే కూర్చుంది.

ఎక్కడో గడియారం రెండుగంటలు కొట్టటం విన్పించింది. స్రవంతికి గుండెల్లో గుబులు గుబులుగా వుంది.

మృత్యుముఖంలో వుండి ఈ జీవితంలో నుంచి మృత్యువు ఒడి వెళ్ళిపోతున్న అనామకుడైన ఈ అపరిచిత యువకుడిని జన్మలో తను పోలేదేమో! ఉహు! ఈ రాత్రి భయంకరమైన రాత్రి తను జన్మలో మర్చిపో

స్రవంతికి భయం వేస్తోంది.

ఎంత మామూలుగా వుండాలన్నా ఏడుపు వచ్చేస్తోంది.

పాపం!

రోహిత్ డ్రగ్ఎడిక్ట్ అయి, తన జీవితం తను నాశనం చేసుకునే ఒకటే తప్పు, మిగతా విషయాల్లో అతనిలో ఎలాంటి లోపం కన్పించే మామూలుగా వున్నప్పుడు ఎంతో మర్యాదగా వుండేవాడు.

టీ ఇచ్చినా, భోజనం పెట్టినా, ఎంత మొహమాటంగా తీసుకునేవా అతను ఎంత సిగ్గుగా, అభిమానంగా తప్పనిసరిగా, అవి తీసుకుంటున్నా తనకి అర్థం అవుతూనే వుండేది.

ఇంత మంచి అబ్బాయికి, మహమ్మారిలాటి ఆ మత్తుమందు అంటువ్యాధి ఎలా సోకిందో అనిపించేది.

అంకుల్ వస్తే తనేం చెప్పాలి?

రోహిత్ పోయాడు అని తెలియగానే ఆయనెంత కృంగిపోతాడో త బాగానే తెలుసు, కొడుకు, కొడుకు అంటూ ఎంతో ఆపేక్ష పెంచుకున్నా

అంకుల్ని అనటం దేనికి?

ఇప్పుడు చూస్తుంటే ఇతనంటే తనకి కూడా చాలా యిష్టంగా అనిపిస్తోంది.

ఈ ప్రపంచలో నా అనేవారులేని అనాధలు అంటే స్రవంతికి ఎప్పుడ జాలే. వారిని ప్రత్యేకమైన ఆదరణతో చూడాలని తాపత్రయపడ్తుంది.

మూడు గంటలు అయింది.

డ్యూటీ డాక్టర్ మళ్ళీ వచ్చాడు.

అతను ముందు సరాసరి రోహిత్ బెడ్‌దగ్గరకి వచ్చాడు.

అతను పరీక్ష చేస్తుంటే, స్రవంతి కళ్ళు పెద్దవిచేసి చూస్తోంది.

స్రవంతికి నోరంతా ఎండిపోయినట్టుగా వుంది.

రోహిత్ గురించి 'అయిపోయింది' అనే వార్త ఏ క్షణంలో వినాలో ఆదుర్దా! 'అయిపోయింది' అని తెలుసు. కానీ ఆ క్షణం ఎప్పుడు?



నిముషంలో సంభవిస్తుందోననే గాభరా! ఒక్కసెకను కూడా స్రవంతి రోహిత్ మీదనుంచి చూపులు మరల్చటంలేదు. అతని చెయ్యి తన రెండుచేతుల్లో పట్టుకుని వదలటంలేదు. ఆ చెయ్యి పట్టుకోవటం, మధ్య మధ్య అనుకోకుండా మెత్తగా అదమటం చూస్తే, ఒక ప్రియాతిప్రియమైన ఆత్మీయుడిని, ఇక తిరిగి చూడలేనేమో అనే అంత దూరదేశానికి పంపిస్తున్నటువంటి భావంగా వుంది.

అతన్ని ఇక నేను చూడను అని స్పష్టంగా, ఖచ్చితంగా తెలిసిన ఆ ఎడబాటుకి సిద్ధం అవుతున్న స్థితి!

ఉదయం నుంచీ పచ్చి మంచినీళ్ళు తాగలేదు.

స్రవంతికి కళ్ళు తిరుగుతున్నాయి.

అతను పరీక్ష చేస్తున్నాడు. స్రవంతివైపు చూస్తూ "మీ పెద్దవాళ్ళెవరూ రాలేదా?" అని అడిగాడు.

"మాకు, మాకెవరూ లేరు. ఉన్న అంకుల్ వూరు వెళ్ళారు" తడబాటుగా అంది.

డాక్టర్ చాలా సానుభూతిగా చూశాడు.

"డాక్టర్" ఆతురతగా పిలిచింది.

అతను వెనక్కి తిరిగాడు. స్రవంతి చూస్తోంది.

ఆదుర్దా, భయంతో పెద్దవి అయిన స్రవంతి కళ్ళలో ప్రశ్నార్థకం అతనికి అర్థం అయింది.

"ప్రమాదం ఇంకా దాటలేదు" అనేసి వెళ్ళిపోయాడు.

స్రవంతి హతాశురాలయినట్టు స్టూలుమీద కూలబడింది.

రోహిత్ చెయ్యి మళ్ళీ చేతుల్లో తీసుకుంది.

చాలా ఆవేశంగా, తనలో లోలోపల అనుకుంది. "రోహిత్! నువ్వు అనాధవి కావు! కనీసం బ్రతికి వున్నంతకాలం అలావున్నా, ఇప్పుడు చచ్చిపోయేటప్పుడు మాత్రం అనాధగా చచ్చిపోవటంలేదు. నేనే! నీకు దగ్గరగా వుండి వీడ్కోలు చెబుతున్నాను. స్నేహితురాలుగా నీకోసం నా ప్రాణం తపిస్తోంది! నువ్వు ఏ రోడ్డుపక్కనో, ఏ తుప్పల్లోనో, వైద్యసహాయం లేకుండా, దిక్కులేకుండా యీ ప్రపంచంనుంచి ఏ చెత్తకాగితమో విసిరేసినట్టుగా వెళ్ళిపోవటంలేదు. ఒక స్నేహితురాలు చేతుల్లో పొదివి పట్టుకుని, 'మృత్యువు' అనే మరో మిత్రుడికి

పదిలంగా అప్పచెపుతున్న ఒక విలువైన వ్యక్తిలా వెళుతున్నావు. ఇది రా నయం కదూ! నేను నీకు యింకా యింకా ఏమీ చేయలేకపోతున్నానే పడ్తున్నాను. అంకుల్ ఈ వార్త వింటే కుప్పలా కూలిపోతారు రోహిత్! కా నువ్వు అదృష్టవంతుడివి! చాలా అదృష్టవంతుడివి! ఉయ్ లవ్ యూ! ఉ లవ్ యూ రోహిత్! నిన్ను దక్కించుకోవాలని నేను ఎంతో ప్రయత్నిస్తున్నా కానీ నాకు సాధ్యంగావటంలేదు. అయినా అసలు నువ్వు చచ్చిపోవట నయమేమో! ఎందుకంటే యీ 'మత్తుమందు' అనే భయంకరమైన వ్యస నుంచి నువ్వు ఎలాగూ బైటపడలేవు. స్రవంతి ఆలోచిస్తూ అతని చేతిని చేతులతో మెల్లగా, మృదువుగా రాయసాగింది.

అతను బాధతో మెలిక తిరుగుతున్నట్టు, మృత్యువుతో ఆఖరిపోరా అన్నట్లు మూలుగుతూ కొద్దిగా కదిలాడు.

అతని ఎండి, పగిలి, నల్లగా అయిన పెదవులు కదిలాయి.

"రోహిత్!" స్రవంతి ముందుకు వంగింది.

"నన్ను వదలద్దు, నీతో వచ్చేస్తాను. నువ్వు వెళ్ళద్దు" అస్పష్టంగా పలికా

"వెళ్ళను రోహిత్! ఎక్కడికీ వెళ్లను. నేను నీ దగ్గరే వుంటాను" స్రవ అతనిమీదకి వంగి, ఎడమచెయ్యి అతని తలచుట్టూ వేసి దగ్గరకి పొ పట్టుకుంది. కుడిచేత్తో గుండెలమీద, అతి సున్నితంగా రాయసాగింది.

"రోహిత్! నేను ఇక్కడే వున్నాను. ఎక్కడికీ వెళ్ళను. వింటున్నావా? ఎక్క వెళ్ళను. నిన్ను వదిలి వెళ్ళనే వెళ్ళను. సరేనా! అసలు ఎందుకు వెళ్తా నిన్ను ఎప్పుడూ వదలను."

"నీ దగ్గరే వుంటాను, నిన్ను వదలి వెళ్ళను" అనేమాట అతనికి అవాలనీ, అతని మనసుకి ఎక్కాలి అన్నట్టు ఒకటికి పదిసార్లు, వందసా చెప్పినట్టు చెబుతున్న మృదుమధురంగా, లలితంగా వున్న ఆమె కంఠస్వ అతనిలో తపన మెల్లగా, శాంతపరిచినట్టుగా అతని కదలిక, ఆరాటం తగ్గి

స్రవంతికి కదలికలేని అతని శరీరం చూడగానే ఒక్కసారిగా పెద్దపె ఏడుపు వచ్చేసింది. అది గాభరాతో కూడిన ఏడుపు! కొంగులోకి నోరుపెట్టి ఏడుపు నిగ్రహించుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

ఇదిచూసి డాక్టర్ వెంటనే వచ్చాడు.



రోగి పల్స్ చూశాడు! హార్ట్ పరీక్ష చేశాడు.

స్రవంతితో అన్నాడు. "గాభరా పడకండి. మనచేతుల్లో ఏమీలేదు" అన్నాడు సానుభూతిగా.

స్రవంతి ఏడుపు ఆపుకుంటూ తల ఎత్తి చూసింది.

స్రవంతికి తండ్రి గుర్తుకువస్తున్నాడు. ఎదురుగా రోహిత్ కాదు! తండ్రి కన్పిస్తున్నాడు.

రోహిత్ తలచుట్టూ వేసినచేయి, అతని జుట్టుని నిమరసాగింది.

"నిన్ను వదలి వెళ్ళను నేను!" మళ్ళీ అంది.

స్రవంతి అలాగే కూర్చుంది. టైం సంగతి గుర్తుకురావటంలేదు. క్షణక్షణం భారంగా, బలవంతంగా ఈడ్చుకుంటూ వెళుతోంది కాలం.

హాస్పిటల్ బైట చెట్లమీద పిట్టల కలకలం మొదలైంది.

ప్రకృతి మేల్కొంటుంది! ఎక్కడో ఎవరో నడిచిన ధ్వని! నర్స్ మాటలు, డాక్టర్ పాదాల అలికిడి!

స్రవంతి ఆ శబ్దాలనిమాత్రమే యాంత్రికంగా వింటోంది.

ఇంతలో 'స్రవంతీ' అని పిలుపు విన్పించింది.

స్రవంతి దిగ్గున తిరిగి చూసింది.

ఎదురుగా మాధవ్‌నాయర్!

"అమ్మా!" అంటూ ఆయన ఆదుర్దాగా దగ్గరకి వస్తున్నాడు.

"స్రవంతి నిద్రలేని కళ్ళలోకి ఒక్కసారి సంతోషం వచ్చింది. "అంకుల్!" అంటూ లేవబోయింది. కానీ చెయ్యి రోహిత్ చేతులక్రింద అతని పొట్టమీద వుంది.

"అంకుల్!" అంది. ఆయన వచ్చి స్రవంతి భుజంచుట్టూ చేయివేసి దగ్గరగా తీసుకున్నాడు. రోహిత్‌ని చూస్తూ "యిప్పుడే ఇంటికి రాగానే చెప్పారు. వచ్చేశాను. ఎలా వుంది?" రోహిత్‌ని చూస్తూ అన్నారాయన. ఆయనకూడా స్రవంతి లాగానే అతని తలచుట్టూ చేయి వేశారు. స్రవంతి, మాధవ్‌నాయర్ ఇద్దరి చేతులమధ్య అతని తల వుంది. ఆయన అత్యంత ఆత్మీయంగా రోహిత్ తల నిమురుతున్నారు. నేను విని "నమ్మలేకపోయానమ్మా" అంటుంటే ఆయన కంఠం దుఃఖంతో పూడిపోయింది.

డ్యూటీ డాక్టర్ వెళ్ళిపోతూ వచ్చాడు.

మాధవ్‌నాయర్ అతనికి నమస్కరించాడు.

అతను రోహిత్‌ని పరీక్ష చేశాడు. గ్లూకోజ్ డ్రిప్ మెల్లగా, అతి మెల్ల
కదులుతోంది. అతనిలోకి వెళుతోంది.

"ఇటీజ్ ఎ గుడ్ సైన్!" అన్నాడతను అది చూస్తూ.

మాధవ్‌నాయర్ చేయి గట్టిగా పట్టుకుని వున్న స్రవంతి చెయ్యి మరి
గట్టిగా బిగిసింది. ఆ స్పర్శలో డాక్టర్‌మాట వినగానే సంతోషం కన్పిస్తోం

డాక్టర్ ఇంజక్షన్స్ యివ్వటానికి రోహిత్ చెయ్యి తీసుకున్నాడు. సూ
గుచ్చటానికి నరంకోసం వెతుకుతుంటే, అతని చేతిమీద చాలాచోట్ల స
మోపనంత మచ్చలు వున్నాయి.

"ఇతను డ్రగ్ఎడిక్టా?" అడిగాడతను.

"అవును" మాధవ్‌నాయర్ చెప్పారు.

"అందుకే మందులు పనిచేయలేదు. ఇతనికి తగిలిన దెబ్బలకి
ప్రాణాపాయం ఏమీలేదు. అయినా ఇలాంటి ప్రమాదం ముంచు
వచ్చిందంటే, శరీరంలో ఓపిక లేకపోవటమే కారణం. ఎనీవే! ఇతను ప్రమా
దాటినట్లే అనుకుంటున్నాను. మధ్యాహ్నానికి కాని సరిగ్గా తెలియదు" అన్నా

స్రవంతి, మాధవ్‌నాయర్ ముఖాలు చూసుకున్నారు.

డాక్టర్ వెళ్ళిపోతూ, నాయర్‌గారితో 'పాపం రాత్రినుంచీ యీమె ఒంటరి
చాలా ఆదుర్దాగా గడిపారు. గివ్ హర్ సమ్ రెస్ట్' అని చెప్పి వెళ్ళిపోయా

మాధవ్‌నాయర్ తను కూర్చుని స్రవంతిని వెళ్ళి ముఖం కడుక్కు
రమ్మనమని చెప్పాడు.

స్రవంతి రాగానే కూర్చోమని చెప్పి వెళ్ళి కాఫీ తెచ్చియిచ్చాడు. స్రవం
తాగింది.

"నువ్వు ఇంటికి వెళ్ళమ్మా!" అన్నారు.

"ఉహూ!అక్కడ వంటరిగా వుండలేను అంకుల్! అదీగాకుండా నేను ఇక్క
వుంటాను అని రోహిత్‌కి ప్రామిస్ చేశాను" అంది.

"ప్రామిస్సా?" అన్నారాయన అర్థంగానట్టు చూస్తూ.

"అవును..." అంటూ రోహిత్ కలవరింత చెప్పింది.



"సరే, ఇలారా" మాధవ్‌నాయర్ స్టూలు తన పక్కకి జరిపాడు. స్రవంతి దానిమీద కూర్చుంది.

"ఇలా తల పెట్టుకుని కాసేపు పడుకో తల్లీ" అన్నారాయన.

స్రవంతి కాదనలేదు. లేదనే ఓపిక లేదు అసలు. స్టూలుమీద కూర్చుని, ఆయన ఒడిలో తలపెట్టుకుని పడుకుంది. చేయి రోహిత్‌చేతిలో వుంది. స్రవంతి కళ్ళమీదకి మత్తు వచ్చేస్తోంది. మనసు ఎంతహాయిగా వుంది! అంకుల్ దగ్గరున్నారు. రోహిత్‌కి గ్లూకోజ్ ఎక్కుతుంది.

## 12

ఆరు రోజుల తర్వాత...

అదే హాస్పిటల్‌లో రోహిత్ స్పెషల్‌రూమ్‌లో మంచంమీద పడుకుని వున్నాడు. ఆ మంచంమీద పడుకున్న వ్యక్తి రోహిత్ అంటే నమ్మశక్యం కానట్టుగా వుంది. దానికి కారణం అతని ముఖం బాగా చిక్కివున్నా స్పష్టంగా కన్పిస్తోంది. అతని గడ్డం షేవ్ చేసేశారు, జుట్టు చింపిరితనంపోయి, క్రాఫ్‌గా వుంది. అతని బవిరిగడ్డంతో, చింపిరిజుట్టుతో ఇన్నాళ్ళూ కప్పబడిపోయినట్టున్న అతని ముఖం ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తోంది. పొడుగాటి ముఖం, కళ్ళు ఇంకా నీరసంగా, పీక్కుపోయినట్టే లోపలికి వున్నాయి. అతనిది చక్కటి నాసిక అని యిప్పుడు స్పష్టంగా తెలుస్తోంది.

అతన్ని అలుముకొని వున్న ఛిద్రం ఏదో కడిగేసినట్టు పోయినట్టు, అతని ముఖం శుభ్రంగా వుంది.

తలక్రింద దిళ్ళు ఎత్తుగా పెట్టగా పడుకుని వున్నాడు.

నుదురుమీద, మణికట్టు దగ్గర దెబ్బలకి ఇంకా ప్లాస్టర్లు వేసి వున్నాయి.

అదే మంచంమీద నాయర్‌గారు కూర్చుని, పాలలో ముంచిన బ్రెడ్‌ముక్కలు చెంచాతో తీసి, అతని నోటికి అందించి తినిపిస్తున్నారు.

"ఇక చాలు" అన్నాడు రోహిత్.

"తినమ్మా! మా తండ్రివిగా! డాక్టర్‌గారేమని చెప్పారు? ఈ మందులకి బాగా తినకపోతే కడుపులో వికారంగా వుంటుందని, తలనొప్పి వస్తుందని చెప్పలేదూ! ప్లీజ్, ఈ రెండుముక్కలూ తిను."

ఆయన అలా బలవంతం చేస్తుంటే, అతను కాదనలేనట్టుగా తినసా

అక్కడికి కాస్త దూరంలో స్రవంతి బత్తాయిలు రసం తీస్తోంది.

ఇంతలో డాక్టర్ వచ్చాడు.

అతను ఆ రోజురాత్రి రోహిత్‌కి ప్రాణాపాయంగా వున్నప్పుడు చ వ్యక్తి.

అతను లోపలికి వస్తూ బ్రెడ్ తింటున్న రోహిత్‌ని చూస్తూ, "హ అంటూ పలకరించాడు. వస్తూనే స్రవంతిని కూడా చూసి, ప్రకాశవం చిరునవ్వు నవ్వి "హలో!" అన్నాడు.

"హలో!" అంది స్రవంతి.

డాక్టర్ లోపలికి రాగానే మాధవ్‌నాయర్ లేచారు. డాక్టర్ మంచ కూర్చుని రోహిత్ హార్ట్‌బీట్ చూశాడు. బ్లడ్‌ప్రెషర్ చెక్ చేశాడు. థర్మామీట జ్వరం చూశాడు. జ్వరంలేదు.

"వెరీగుడ్! అంతా నార్మల్‌గా వుంది. మీరు రేపు ఇంటికి వెళ్ళిపోవ అన్నాడు.

"థాంక్యూ డాక్టర్!" అన్నారు నాయర్.

"థాంక్స్ నాకెందుకు?" అతను రోహిత్‌వైపు చూస్తూ "మీరు ఆ అమ్మా చాలా థ్యాంక్స్ చెప్పాలి. మిమ్మల్ని 'కంటికి రెప్పలా' అంటారే అలా కాపా మిష్టర్ రోహిత్ "యూ ఆర్ రియల్లీ వెరీ వెరీ లక్కీ" అంటూ లేచాడు. రో కళ్ళు అప్రయత్నంగా స్రవంతివైపు మళ్ళినాయి. వాటిల్లో చిరులీలగా కృత తొణికిసలాడింది. మళ్ళీ అంతలోనే మొహమాటంగా చూపులు మర కున్నాడు.

"హౌ ఆర్ యూ ఫీలింగ్ నౌ?" అడిగాడు డాక్టర్.

"ఫైన్ డాక్టర్!" అన్నాడు.

"మీరు డ్రగ్స్ మానేయటానికి ప్రయత్నించండి. మానేయాలనే పట్టు మీకు మీరే తెచ్చుకోవాలి" చెప్పి వెళ్ళిపోయాడతను. రోహిత్ ముఖం కిటికీలోనుంచి బైటకి చూడసాగాడు.

"డాక్టర్‌గారు ఏమన్నారో తెలుసా?" నాయర్ అడిగాడు.

"తెలుసు."



"ఏమన్నారు?"

"డ్రగ్స్ మానేయమన్నారు. మీరు నన్ను బ్రతికించింది మరో నరకంలో తోయటానికి కాదుగా?" రోహిత్ చూపులు నాయర్‌గారి ముఖంమీద తీవ్రంగా నిల్చినాయి.

"కాదు."

"నన్ను డ్రగ్స్ మానేయమని అడగకండి. నేను ఏం లేకపోయినా వుండ గలను కానీ అవి లేకపోతే మాత్రం."

స్రవంతి పళ్ళరసం నిండిన గ్లాసు తీసుకుని దగ్గరకి వచ్చింది.

"అంకుల్! ఇప్పుడు ఆ మాటలు ఎందుకు?" అంది మందలింపుగా.

"నిజమేనమ్మా!" అన్నారాయన అంగీకరిస్తూ.

"నాకు రసం వద్దు" రోహిత్ తిరస్కరించాడు.

"తాగండి. మళ్ళీ మందులు వేసుకోవాలి" అంది స్రవంతి.

అతను కాదనలేకపోయాడు. చెయ్యి చాచి గ్లాసు అందుకున్నాడు. దాన్ని పెదవులకి ఆనించుకుని తాగుతుంటే చేయి గడగడా వణకసాగింది. నాయర్‌గారు దూరంగా నిలబడి సిగరెట్ వెలిగించుకుంటున్నారు.

స్రవంతి వణికిపోతూ గ్లాసు కదిలిపోతున్న రోహిత్ చేతిమీద చేయివేసి గ్లాసుని పట్టుకుంది.

అతను ఒక్కసారిగా తాగలేకపోయాడు. ఆగి ఆగి, బలవంతంగా మెల్లగా తాగాడు. స్రవంతి ఓపికగా చూస్తోంది. స్రవంతి గ్లాసు తీసుకుంటుంటే "ఐయామ్ సారీ" అన్నాడు అస్పష్టంగా.

"ఎందుకు?" అంది.

"మీకు... మీకు, నాయర్‌గారికి చాలా, చాలా కష్టం కలిగించాను" అతను ఆ మాటలు చెప్పటానికి, ఆగి, ఆగి ఊపిరి తీసుకోవాల్సి వస్తోంది.

"కష్టమా! మాకేం కష్టం? మీకు తగ్గినందుకు మాకెంత ఆనందంగా వుందో తెలుసా?" అంది.

"అలా చెప్పమ్మా!" అన్నారాయన.

స్రవంతి అతని పెదవులు తుడిచింది. పక్కఅంచులు సరిచేసి, కప్పిన దుప్పటి సరిగ్గా చేసింది. బాత్‌రూమ్‌లోకి వెళ్ళి గ్లాసు కడిగితెచ్చి బోర్లించింది.

"మంచినీళ్ళు లేవా అమ్మా!" అన్నారాయన.

"ఇప్పుడే తెస్తాను అంకుల్!" స్రవంతి కూజా తీసుకుని వెళ్ళింది. పట్టి వరండాలోనుంచి వస్తుంటే వెనకనుంచి "ఎక్స్‌క్యూజ్‌మీ" విన్పించింది.

స్రవంతి తిరిగి చూసింది.

ఎదురుగా జగదీష్‌చంద్రప్రసాద్!

స్రవంతిని చూడగానే అతను హాయిగా నవ్వేశాడు.

"మీరు అవునా కాదా అని మధనపడ్తున్నాను. మొదట ఈ అమ్మా ఎవరో స్రవంతిలా వుందే అనుకున్నాను. తీరా చూస్తే మీరే అనే సందే వచ్చింది. చూస్తే మీరే!" అన్నాడు నవ్వుతూ. "అసలు మీరు ఇక్కడున్నారేమిటి అని ప్రశ్నించాడు.

"మాకు తెలిసినతనికి సుస్తీగా వుంది."

"ఓ! అలాగా? అదా సంగతి? 'ఆసరా'కి ఫోన్ చేస్తే ఎప్పుడు అడిగి రాలేదు అంటున్నారు. నాకు అర్థంగాలేదు. మీకు సుస్తీ చేసిందా అనుకున్నా గాభరా అన్పించింది. మీ ఇంటికి వద్దామా అంటే, అడ్రస్ చెప్పలేదేమి అంజమ్మని అడిగితే తెలియదని బుకాయించింది. ఆఫ్‌కోర్స్... అంజ దాస్తోంది అని నాకు తెలుస్తూనే వుందనుకోండి! ఎనీవే! గుడ్‌లక్ అనుకోకుండా మిమ్మల్ని చూశాను. మా అమ్మమ్మ ఎప్పుడూ చెబు వుండేది... మనం మనస్ఫూర్తిగా ఎవరిని చూడాలని అనుకుంటామో, వా మనకి కనిపిస్తారట. ఆవిడకి కృష్ణుడు కన్పించేవాడట."

"అంటే ఇప్పుడు నేను కృష్ణుడిని అంటారా?" అంది నవ్వుతూ.

"ఆఫ్‌కోర్స్!"

"మా గది ఇదే! రండి లోపలికి" పిల్చింది స్రవంతి.

"వద్దులెండి. మీవాళ్ళు..." నసిగాడు.

"రండి ఫర్వాలేదు. మా అంకుల్ వున్నారు..." అంటూ దారి తీసింది.

జగదీష్‌చంద్ర తప్పనిసరిగా అనుసరించాడు.

గదిలో అడుగుపెట్టగానే స్రవంతి నాయర్‌గారికి "అంకుల్! వీరు..." అంటూ పరిచయం చేసింది.



ఆయన ప్రసన్నంగా నవ్వుతూ, కరచాలనం చేస్తూ, "మా స్రవంతి మీ గురించి చెబుతూ వుంటుంది" అన్నారు.

"ఇతను రోహిత్" అంటూ పరిచయం చేసింది.

జగదీష్‌చంద్రప్రసాద్ బెడ్‌దగ్గరకి వెళ్ళాడు. రోహిత్ పేపర్ చూస్తున్నాడు.

"గ్లాడ్ టు మీట్ యూ!" అంటూ కరచాలనం చేశాడు.

రోహిత్ వెంటనే అందివ్వలేదు. బలహీనంగా వున్న అతని చెయ్యి అనుమానంగా బైటకి వచ్చింది. చిక్కి శల్యం అయి, బొమికల పోగులా వున్న అతని చేతిని పట్టుకుని కరచాలనం చేశాడు జగదీష్‌చంద్ర. రోహిత్ ఏమీ అనలేదు.

జగదీష్‌చంద్ర "ఏమిటి సుస్తీ?" అని అడిగాడు.

నాయర్‌గారు చప్పున కల్పించుకుని, "యాక్సిడెంట్ అయ్యింది. దెబ్బలు తగిలాయి" అని అన్నారు వెంటనే.

రోహిత్ చూపులు పేపర్‌మీదకి మళ్ళినాయి.

జగదీష్‌చంద్రకి సంభాషణ పెంచాలని, కాసేపు అక్కడ నిలబడాలని ఉత్సాహంగా వుంది. కానీ అక్కడ నాయర్‌గారు కానీ, రోహిత్‌కానీ ఇలాంటి ఉత్సాహం ప్రదర్శించే వాతావరణం కన్పించలేదు.

"ఓ.కె. వస్తాను" అన్నాడు.

స్రవంతి అతని వెంటే బైటకి వచ్చింది.

జగదీష్‌చంద్ర అన్నాడు. "స్రవంతిగారూ! ఇది చాలా అన్యాయం. నా గురించి మీ ఇంట్లో అంత చెప్పినవారు, మీ ఇంట్లోవాళ్ళగురించి నాకు కాస్త కూడా చెప్పలేదు. ఆయన మీ అంకుల్! ఆసరాకి అప్పుడప్పుడూ ఫోన్ చేస్తుంటారు. వారు తెలుసు. కానీ అతను..."

"అంకుల్‌కి పెంపుడు కొడుకు" అంది స్రవంతి.

"మీరు ఎప్పుడూ చెప్పనేలేదు" అన్నాడు.

"సందర్భం రాలేదుగా..." అంది చిరునవ్వుతో. "ఇంతకీ మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అంది.

"శ్రీదేవికి ఒంట్లో బాగాలేదు. చేర్పించాం."

"అయ్యో! అలాగా! పదండి. నేనూ చూసి వస్తాను."

"నో! నో! శ్రమ ఎందుకు? వద్దు. తను నిద్రపోతున్నట్టుగా వు
ఇంకోసారి వద్దురుగాని."

స్రవంతి ఆగిపోయింది. "అలాగే" అంది.

"బేబీ గురించే నాకు ఆదుర్దాగా వుంది. నిన్న కూడా అన్నం విసిరేసింది
అంజమ్మ చెప్పింది."

"రేపు మేం ఇంటికి వెళతాం. రేపు నేను 'ఆసరా'కి వెళ్తానులెండి."

"థ్యాంక్ యూ! వస్తాను" అతను వెళ్ళిపోయాడు.

స్రవంతి గదిలోకి తిరిగి వచ్చింది.

"నేను టీ తీసుకొని వస్తానమ్మా!" నాయర్‌గారు ఫ్లాస్క్ భుజ
తగిలించుకుని వెళుతూ ఎదురయ్యారు.

"అలాగే అంకుల్" అంది.

స్రవంతి లోపలికి వచ్చింది. రోహిత్ మంచంమీద కూర్చున్నాడు.
ఒంటినిండా చెమటలు దిగజారుతున్నాయి.

స్రవంతి వెంటనే ఇది చూడగానే ఫ్యాన్ వేసింది.

అతనికి చెమటలు ఇంకా కారుతూనే వున్నాయి.

స్రవంతి అతని దగ్గరకి వచ్చింది. నుదురుమీద చేయివేస్తూ "ఎలా వుం
అంది.

"ఏమిటో గాభరాగా వుంది. గుండెలు దడదడలాడుతున్నాయి."

స్రవంతి వెంటనే వెళ్ళి గ్లూకోజ్ కలిపి తెచ్చి అతనిచేత తాగించి
మళ్ళీ గ్లాసు పట్టుకుంది.

అతను తాగి వెనక్కి వాలాడు.

స్రవంతి అతని చెమటలు కొంగుతో తుడిచింది. పేపర్‌తో విసరసా

"ఈరోజు కొత్తమందు ఇచ్చారు డాక్టర్‌గారు. ఆ కాప్సిల్ వేసుకున్న
ఇలా నీరసంగా వుంటుందని చెప్పారు. గాభరా పడవద్దు. కాసేపటికి
తగ్గుతుంది" ఎంతో అనునయంగా చెప్పింది.

అతను స్రవంతి చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

కాస్త ఆగి అన్నాడు "థ్యాంక్ యూ! థ్యాంక్ యూ వెరీమచ్. ఇ
డాక్టర్‌గారు చెప్పారు" అస్పష్టంగా అన్నాడు.



"నాకు థ్యాంక్స్ చెబుతున్నారా మీరు" అంది.

"అవును. మెనీ మెనీ."

స్రవంతి చిరునవ్వుతో అంది. "అలా అన్నీ ఒక్కసారే వద్దండీ! మన ఇంటికి వెళ్ళిపోతాంగా! అప్పుడు రోజులో ఒక్కసారి చొప్పున కొంచెం కొంచెం చెబుదురుగాని, అప్పుడు నాకు చాలా గర్వంగా, సంతోషంగా వుంటుంది. చాలా రోజులు గుర్తుంటుంది. ఏమంటారు?"

ఎండి పగిలిన అతని పెదవులమీద చిరుహాసరేఖ కదిలి అంతలోనే మాయం అయింది.

"రేపు ఇంటికి వెళ్ళిపోతాంగా! మన ఇంట్లో అయితే హాయిగా వుంటుంది" అంది అనునయంగా.

"మన ఇల్లా? మన యి...ల్లు" అతను గొణిగాడు.

స్రవంతి ఇది వింది. ఇంకా దృఢమైన స్వరంతో అంది.

"ఊ! మన ఇల్లే...! ఆ ఇంట్లో నాకూ, అంకుల్‌కి ఎంత స్వతంత్రం, అధికారం వున్నాయో మీకూ వున్నాయి."

"నాకు ఇల్లు అనేది లేదు!" అతని కంఠంలో ఆవేశం వస్తోంది.

"ఉంది."

"నేను అనాథని...!"

"అది హాస్పిటల్‌కి రాకముందు మాట. ఇప్పుడు మీరు అనాథకారు. నేనూ, అంకుల్ మీ వాళ్ళం. మీవాళ్లం కాకపోతే మేం ఇంతగా మీకోసం పాకులాడతామా చెప్పండి" అతను బలహీనంగా వున్న చేతులు జోడించాడు. అతని చిక్కిన కళ్ళలో లీలగా తడి, స్రవంతి ఈ చేతులని విడదీసింది.

"అలాంటి పిచ్చిపనులు చేయకండి. మేం మీ వాళ్లం... మమ్మల్ని వదిలేసి వెళ్ళాలని మీరు ఎప్పుడూ అనుకోకండి..." స్రవంతి ఒకసారి గుమ్మంవైపు చూసి ఇటు తిరిగి చెప్పింది. అంకుల్ లేరు. ఆయన మనసు మీకు చెప్పేస్తున్నాను. ఆయన మనల్ని కన్నబిడ్డలకంటే ఎక్కువగా అనుకుంటున్నారు. ఈ ఆరురోజులనుంచీ ఆయన మీకోసం పడుతున్న గాభరా మీరు చూస్తున్నారు కదా. అంకుల్‌ని మీ నిర్లిప్తతతో ఇకముందయినా బాధపెట్టకండి. దయవుంచి అది ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకోండి. మీరు వదిలి వెళ్ళిపోతే ఆయన గుండెలు

బ్రద్దలయిపోతాయి. అది ఒక్కటే మీరు నాకు చూపాల్సిన కృతజ్ఞత. అంకుల్ వస్తున్నారు..." స్రవంతి లేచి అవతలికి వెళ్ళింది. నాయర్ ఆయన చేతిలో ఫ్లాస్క్‌తో పాటు, పళ్ళబుట్ట, హార్లిక్స్, రోహిత్‌కి అయిన పుస్తకాలు వున్నాయి.

"నాయర్‌గారూ! మీరిలా నిరుత్సాహపడితే ఎలాగండీ? నేను చెప్పా ఈ డ్రగ్స్ అనేవాటిని అలవాటు చేసుకోవడం మనిషికి ఎంత సు మానుకోవటం అంత కష్టం అని! ఇది ఒక్కనాటితో అయ్యేపని కా డాక్టర్ మహదేవన్ నచ్చచెబుతున్నట్టుగా అన్నారు.

ఆయనకి ఎదురుగా నాయర్‌గారు, ఆయన ప్రక్కన స్రవంతి కూ వున్నారు.

"నేను ఓపిక పడుతూనే వున్నాను డాక్టర్‌గారూ! మీ దగ్గర వైద్యం మొ అప్పుడే నాలుగునెలలు అవుతోంది. ఈ మధ్య కాస్త మీరు చెప్పిన విధం డోస్ తగ్గించేస్తూ దారికి వచ్చేశాడు. ఇంతలో ఏమైందో ఆ సంగ దక్కనీయకుండా మళ్ళీ మొదలుపెట్టాడు. ట్రీట్‌మెంట్ మళ్ళీ మొద వచ్చింది. ఇలా అయితే ఎలాగండీ, అదీ నా బాధ."

"మీరు ఒకటి మర్చిపోతున్నారు. పేషెంట్‌కి మనం ఛాన్స్ ఇవ్వా ఇది ఒకనాటితో అయ్యేది కాదనీ, డబ్బు ఖర్చుతో కూడిన వ్యవహారం నేను ముందే చెప్పాను మీకు."

"అబ్బెబ్బె...! డబ్బుమాట కానేకాదండీ బాబూ! మీరలా నన్ను అ చేసుకుంటే, నన్ను నేను షూట్ చేసుకోవాల్సి వస్తుంది. డబ్బు ఎంతైనా నేను వెనుకాడను. నా దగ్గరున్న సర్వస్వం అమ్మి అయినా సరే, పైసావరకు రోహిత్‌కోసం ఖర్చుచేస్తాను. నా ఉద్దేశం అదికాదు."

"ఇంకేమిటండీ మరి? మీకు అతనిపట్ల ఓపిక, నమ్మకం చాలా వుండా కూడా నేను మొదటే చెప్పాను."

"చెప్పారనుకోండి" నసిగారాయన.

"చూడండి నాయర్‌గారూ! మీరు ఇంత త్వరగా రిజల్ట్‌కోసం తహ లాడిపోతే పని జరగదు. ఇక్కడ పేషెంట్ మనస్తత్వం చిత్రంగా వుంటు ఒకసారి మానేద్దామా అని అనిపించి ప్రయత్నం ప్రారంభించవచ్చు. కా



'మానేయటానికి' అవసరమైన 'శక్తి' మానసికంగా కాని, శారీరకంగాకాని అతనికి వుండకపోవచ్చు. ఒక్కోసారి తన 'గతం' ఏదైనా గుర్తుకువచ్చి, ఆ ఆలోచనలు పీడిస్తే, అది తట్టుకోలేక మళ్ళీ ప్రారంభం చేయవచ్చు. మరోసారి, డ్రగ్స్‌కి అలవాటు అయిన సాటి స్నేహితులు బలవంతంచేసి ఇవ్వవచ్చు. పేషెంట్ మళ్ళీ మామూలు జీవితానికి రావడానికి వాళ్ళు ఎదుర్కొనే సమస్యలు యిన్ని వున్నాయి. ఇది మనకి చాలా సాధారణమైన విషయంగా కన్పించవచ్చు. కానీ శారీరకంగా, మానసికంగా బలహీనంగా వున్నవాళ్ళకి యిది ఒక 'యజ్ఞం' లాటిది అని మనం అర్థం చేసుకోవాలి. పేషెంట్‌పట్ల నిజంగా ఆపేక్ష వున్నవారు, అతనివెంట తోడుగా వుండి, తనుపడే యీ యాతనని ఓర్పుతో భరించాలేతప్ప కించిత్తుకూడా ఆవేశపడకూడదు. ముఖ్యంగా మన దారికి వాళ్ళని తెస్తున్నాం అనే భావం మీలో ఏమాత్రం కన్పించినా, వాళ్ళు దూరంగా పారిపోతారు. ఈ వ్యసనంనుంచి తప్పించుకుని మామూలు మనిషి అవటం, 'ఇది నీకోసమే మా కోసం కాదుసుమా!' అనేట్టు ఆసరా యివ్వాలి. మీకు మరోసారి మళ్ళీ హెచ్చరికగా చెబుతున్నాను సరిగ్గా వినండి. రోహిత్‌కి మీరు అండగా వున్నారు అనే భావం రావాలి కాని, మీరు 'బలవంతం చేస్తున్నారు' అనే వత్తిడి ఏమాత్రం అనిపించకూడదు. ఇది బాగా గుర్తుపెట్టుకోండి."

మాధవ్‌నాయర్ శ్రద్ధగా విన్నారు. చేతిలో కళ్ళజోడు అటూ, ఇటూ తిప్పుతూ, "ఏమిటో! అతను మారాలని ఎంతగానో వుంది. అది జరుగుతుందో జరగదో! దేవేచ్ఛ ఎలా వుందో?" అన్నారు.

"మీరు మిలట్రిలో పనిచేసినవారు. మీరు దైవేచ్ఛ అంటారేమిటండీ!" అన్నారాయన.

"వైనాట్! ఏం? మిలట్రీలో పనిచేసినవాళ్ళు మనుష్యులు కాదనా మీ వుద్దేశ్యం? యుద్ధం జరిగేటప్పుడు, శత్రువులు విసిరిన బాంబ్ సరిగ్గా వచ్చి మనకి దగ్గర్లో నలుగురి మీదపడి ధ్వంసంచేసి, వారి శరీరాలు పేలిపోయి, మనకి ఏమీ కాకపోతే ఎప్పుడు నమ్మినా, నమ్మకపోయినా ఆ క్షణంలో దైవేచ్ఛని నమ్ముతారండీ! కనీసం నేను వుత్తప్పుడు నమ్మనని అందరితో బుకాయించి, బీరాలు పలికినా, ఇలాంటి నాకు అత్యంత కష్టం అయిన సమయాలలో ఖచ్చితంగా నమ్ముతాను" అన్నారాయన.

డాక్టర్‌గారు ఫకాలున నవ్వారు. "యు ఆర్ ఎ బిగ్ రోగ్ దెన్" అన్నా మహదేవన్ సిగరెట్ తీసి నోట్లో పెట్టుకుంటూ.

"యస్. సర్టెన్లీ అయామ్" నాయర్‌గారు వెంటనే, లైటర్ తీసి ఆ సిగరెట్ వెలిగిస్తూ అన్నారు. ఆయనలో ఒక మంచి అలవాటు వు ఎంతసేపూ ఎదుటవారి అవసరాలని గమనిస్తూ, తనకి చేతనైన సా చేస్తుంటారు. బహుశా అందువల్లనేనేమో, పరిచయం అయిన కొద్దిసేపటి అవతలవారికి స్నేహపాత్రుడు అయిపోతాడు.

డాక్టర్ మహదేవన్‌గారు, మాధవ్‌నాయర్‌గారు ఐదారు విజిట్ల మిత్రులయిపోయారు. నాయర్‌గారు వస్తానని అప్పాయింట్‌మెంట్ అడి మహదేవన్‌గారు పేషెంట్స్ అందరినీ పంపేసి తర్వాత ఆఖరివ్యక్తిగా యిస్తా

"ఇక వస్తాం డాక్టర్‌గారూ!" నాయరుగారు లేవబోతుంటే...

"షటప్, సిడౌన్! బాయ్‌ని కాఫీ తెమ్మనమని పంపాను. తీసుకువస్తా అన్నారు.

"అమ్మో. మీ కుర్రాడా... ఈ లోపల రోడ్డుమీద కొత్తసినిమా పో కన్పిస్తే ఎవరినైనా అడిగి దాని కథంతా తెలుసుకునేవరకూ రాడు. రో ఇంటికి వస్తాడేమో, స్రవంతికూడా ఇక్కడే వుంది" అన్నారాయన ఆదుర్దా

డాక్టర్ కసిరారు. "అదుగో! ఆ ఆదుర్దాయే వద్దన్నాను. రోహిత్ వస్తాడే వచ్చేసరికి నేను వుండకపోతే వెళ్ళిపోతాడేమో, అనే ఆ భయాలే వద్దంటు మీరు వచ్చేవరకూ అతను అక్కడ వుండాలి."

"అదెలా సాధ్యం?"

"ఎందుకు కాదు? ప్రతిమనిషికి మానసికంగా "వీళ్ళు నా వాళ్ళు ఒక సెక్యూరిటీ కావాలి. అదిమనం అవతల మనిషిలో క్రియేట్ చేయగలి నప్పుడే, అంతకంటే బలీయమైన బంధం ఇంకేదీ వుండదు. మీరేకా ప్రతివాళ్ళూ, నేను చూస్తూనే వున్నాను కదా! తల్లిదండ్రులు పిల్లలపట్ల, భార్య భర్తలపట్ల, యజమానులు నౌకర్లపట్ల యీ భావం ఏర్పరచలేక, వారిని సంబంధ బాంధవ్యాలు పాడుచేసుకుంటారు. ఆ తర్వాత అనుమానా అబద్ధాలూ, బుజువులూ, ద్వేషాలు, నానా సిద్ధాంతాలు! రాద్ధాంతాలు!

చివరికి ఫలితం ఏడుపులు! పెడబొబ్బలు! ఎవరికి వారికి జీవితం " ఒంటరితనపు సమాధి" అవుతుంది. మిష్టర్ నాయర్! ప్రతిమనిషికి



కావాలీ అని కోరుకునే మనిషిపట్ల "ప్రగాఢమైన విశ్వాసం" వుండాలి. అది లేనప్పుడు, ఆ వ్యక్తినుంచి సుదూరంగా వెళ్ళిపోవాలి. అంతేగాని, అనుమానాలతో ఆత్మీయత పెంచుకోవాలని చూడకూడదు. "అనుమానం" అనేది మనిషి మనిషికి మధ్యగల అనుబంధానికి చీడపురుగులాంటిది. ఇది విపరీతమైన మనోవ్యథని కలిగిస్తుంది. ఏమంటారు?"

"ఉండండి! ఉండండి! మీరు చాలా సీరియస్ అయిన జీవితసత్యాలు చెబుతున్నారు. అవి జీర్ణించుకుని అర్థం చేసుకోవాలి అంటే, నేను వెంట వెంట రెండు సిగరెట్లు తాగాలి" అన్నారు నాయర్‌గారు. ఆ మాట వినగానే డాక్టర్‌గారు తన సిగరెట్ పాకెట్ తీసి అందించారు. స్రవంతిని చూస్తూ మహదేవన్‌గారు, "ఏమిటమ్మా స్రవంతీ! అంత మౌనంగా వున్నావు? ఏమిటి ఆలోచిస్తున్నావు?" అడిగారు.

"అదికాదు డాక్టర్‌గారూ! అసలు ఈ మత్తుమందులు మనుష్యులకి ఎలా అలవాటు అవుతాయా అని ఆలోచిస్తున్నాను. ఈ డ్రగ్స్ అలవాటు కూడా ఒకరకమైన "ఆత్మాహుతే" కదా!"

"కరెక్ట్‌గా చెప్పావమ్మా! ఎలా అలవాటు అవుతాయి అంటే చెప్పలేం! వాటికి చాలా కారణాలున్నాయి. ఆ "డ్రగ్స్" అలవాటు అయిన వ్యక్తిని ముఖ్యంగా, ఆ పేషెంట్ తాలూకు కుటుంబసభ్యులని "కౌన్సిలింగ్" చేస్తేగానీ, మనకి పూర్తిగా అర్థంగాదు.

"వెస్ట్‌లో చూస్తే, స్టాటిస్టిక్స్‌లో పిల్లల్లో అలవాటు అవటానికి ముఖ్యకారణం వారి కుటుంబవ్యవస్థ! వారి కుటుంబవ్యవస్థలో విచ్ఛిత్తి ఎక్కువ. తల్లిదండ్రులు విడిపోతారు. పిల్లలకి "నా యిల్లు, నా చోటు, నా వాళ్ళు' అనే ఎమోషనల్ సెక్యూరిటీ వుండదు. ఒకవేళ ఫ్యామిలీ సరిగ్గా వున్నా, వారి ఆర్థిక స్వాతంత్ర్యం అనే విధానం మూలంగా, పిల్లలు టీనేజ్ వస్తూనే ఇంటినుంచి దూరం అయిపోతారు. ఆ వయసుకి కష్టపడితే ఆర్థిక స్వాతంత్ర్యం రావచ్చుగానీ, మానసికమైన పరిపక్వత రాదు. మనసులో పసితనం పోదు! ఆ ఎమోషనల్ సెక్యూరిటీకోసం 'ప్రేమ'ని గాఢంగా విశ్వసిస్తారు! కానీ కొద్దిరోజుల్లో అదికూడా 'వయసు వేడి'గానే ఆవిరి అయి చల్లారిపోతుంది. మళ్ళీ ఒంటరితనం! ఈ రకంగా మొదలవుతుంది దేనినుంచయినా యీ మానసిక వ్యథని వదిలించు

కోవాలీ అనే ఆరాటం! అలాంటివారికి యీ 'మత్తుమందు' ఒక వరం అన్పిస్తుంది. ఈ 'డ్రగ్స్' మెదడులో నరాలని బలవంతంగా నిద్రబుచ్చి ఒక 'అలౌకిక ఆనందం' అనే భ్రమలోకి తీసుకువెళతాయి. అక్కడంతా హా శాంతి కన్పిస్తుంది. మొదట మొదట యిది బాగానే వుంటుంది. పా చిన్న చిన్న డోసులతోనే ప్రారంభం చేస్తారు. కానీ, రాను రాను రా 'పరిమాణం సరిపోదు! మూడురోజులకి ఒక ఇంజక్షన్, ఒక పౌడర్ పొట్లా ఒక పంచదార గుళికలాంటిదో సరిపోయేది. రానురాను అవసరం పె దానికోసం తహతహ ఎక్కువై, చివరికి రోజుకి రెండు ఇంజక్షన్ల వర వెళతారు. అంతవరకూ వెళ్ళినవారిని వెనక్కి తీసుకురావటం అనేది చా కష్టం. ఆ శరీరం సగం పైగా శిథిలం అయిపోయినట్టే! ఇప్పుడు కొత్త ఇంకోటి వచ్చింది. స్నేక్ బైట్! పాముని పెంచి దానిచేత పెదవిమీద కా వేయించుకుంటారు. ఇప్పుడు లేటెస్ట్ కిక్ అది. కాటు వేయగానే చచ్చిపోతుంది..." ఇది వినగానే స్రవంతి గగుర్పాటుగా, ఏవగింపు జుగుప్సగా చూసింది.

"కొంతమంది పాపం తెలియకుండా యిందులో చిక్కడిపోతారు. వీ ముఖ్య కారణం... ఎక్కువగా ధనవంతులుగా వుండటమే! పిల్లల పరం చూస్తే, కాలేజీల్లో, యూనివర్శిటీల్లో యీ సంఖ్య ఎక్కువగా కన్పిస్తో బాగా ఐశ్వర్యంకల కుటుంబంలో పిల్లల్ని ప్రసిద్ధి చెందిన కాలేజీల్లో చేర్పిం పిల్లల్ని హాస్టల్లో వుంచటం తమ పరపతికి కొలమానం అనుకుంటారు కొంద మా పిల్లాడు ఫలాన 'పబ్లిక్ స్కూలు" లో చదువుతున్నాడు అని సొసైటీ గొప్పగా చెప్పుకోవాలీ అనే తాపత్రయమే తప్ప ఆ వయసులో పిల్ల తల్లిదండ్రుల "ఆసరా" మానసిక ఎదుగుదలకి ఎంతో అవసరం అ అర్థంచేసుకోరు. అదేమంటే అక్కడ 'బెస్ట్ ఎడ్యుకేషన్' దొరుకుతుంది అంటా నేను అది నమ్మను. వీధిదీపం వెలుగులో చదివినా బ్రిలియంట్ అయి స్టూడెంట్స్ ఎంతోమంది వున్నారు. ఈ పిచ్చి 'ఆక్స్‌ఫర్డ్‌లో చదివినవా గొప్పవాడు" అనటంలాంటిది. ఏం! ఆక్స్‌ఫర్డ్‌లో చదవనివాళ్ళు ఎంతమం గొప్పవాళ్ళు లేరు?

నీకు తెలుసా స్రవంతీ! తల్లిదండ్రుల్లో యింకో మహా పిచ్చివాళ్ళు వున్నారు పిల్లలు స్వతహాగా బాగా చదివితే సరే! కానీ యీ మహాపిచ్చివాళ్ళు వున్నా



వాళ్ళు పిల్లల్ని "ఫస్ట్ రావాలి" "ఫస్టన రావాలి" అంటూ పందెపు గుర్రాన్ని నడిపే "జాకీల్లా" తరుముతూ వుంటారు. ఫస్ట్ మార్కులు రాకపోతే ఆ పిల్లవాడు యిక పనికిమాలినవాడు అనే వూహ వీరిది! సరిగ్గా అన్నంకూడా పెట్టరు. పిల్లవాడు జీవితంలో బ్రిలియంట్‌గా ఎదగడకపోవటానికి కారణాలు అనేకం వుంటాయి. అవి ఏమిటా అని పెద్దవాళ్ళుగా బాధ్యతతో ఆరా తీయకుండా, అసలుకారణం తెలుసుకోకుండా, ఆ పసి మనసుల్ని హింసిస్తారు. వీరు మరలుగా మారి, పిల్లల మనసులుకూడా ఆ మూసలోకి రావాలంటారు. 45 సంవత్సరాల క్రిందట తమ బాల్యంలో వుండే పరిస్థితులు వేరు, ఇప్పుడు వేరు అనుకుని అర్థం చేసుకోరు! వాళ్ళ "పెద్ద ప్రపంచంలో వారికి ఎన్ని సమస్యలు, పోటీలు, బాధలు వుంటాయో పిల్లల "చిన్న ప్రపంచంలో" కూడా అన్ని వుంటాయని ఆలోచించరు. పిల్లలకి కూడా జీవితం కష్టంగా వుంటుంది.

ఇంట్లో ఒకరకమైన వాతావరణం!

బైట స్కూలుకి వెళితే మరో రకమైన వాతావరణం!

ఇంట్లో వాతావరణానికి ప్రాముఖ్యత యిచ్చి బైట బుద్ధిగా వుంటే, బైట పిల్లలు గేలిచేస్తారు. బైట వాతావరణానికి ప్రాముఖ్యం ఇచ్చి ఇంట్లో చూపిస్తే ఇంట్లోవాళ్ళు చెడిపోయారు అంటూ చచ్చేట్టే చివాట్లు వేస్తారు. ఏడుపులు! గోల. పెద్దవాళ్ళు బంధువులు దగ్గర యాగీ! ఆ చిన్నమనసు పడే యాతనలో చదువుమీద ధ్యాస తగ్గవచ్చు.

ఉన్నవాళ్ళ కుటుంబాల్లో పిల్లలు స్నేహితులతో పార్టీల పేరుతో చేరినప్పుడు, స్నేహితుల మూలంగా యీ డ్రగ్ అలవాటు అవటం చాలా మామూలు విషయం.

అక్కడ డ్రగ్ఎడిక్ట్ అయిన వ్యక్తి పాపం వీళ్ళకి తెలియకుండా అలవాటు చేస్తారు. దానితో అతని పని యిక సరి!

ముఖ్యంగా, యీ రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల్ని కాలేజీలకి పంపగానే, డబ్బుపోసి సీట్లు కొనగానే, కోరిన బట్టలు కుట్టించగానే, అడిగిన డబ్బులు వారికి యివ్వటంతోనే, తమ బాధ్యత అయిపోయింది అని అనుకోకూడదు! కుటుంబంలో తల్లిదండ్రులకి ఎలాంటి వృత్తులు, ప్రవృత్తులూ వున్నా రోజూ ఒక అరగంటో, వారానికి ఒక పూటో, తప్పనిసరిగా పిల్లల్తో కలిసి గడపాలి. వారితో స్నేహపూర్వకంగా మెలగాలి. వారి బాధలు, యిబ్బందులు ఏమైనా

వున్నాయేమో బుజ్జగించి మాటలద్వారా అడిగి మనమే తెలుసుకోవాలి. పి పట్ల సాధారణంగా అందరూ అనే యీ మాటకి జీవితంలో ఎప్పుడో రూపంగా వాళ్ళే మూల్యం చెల్లించాల్సి వస్తుంది. పిల్లలు మన జీవిత ఒక ముఖ్యమైన భాగం అనుకోవాలి!

బైట ప్రపంచంలో పెద్దలకి, పిల్లలకి కూడా ఎన్నో విషసర్పాలలా ఆపదలు పొంచివున్న కాలం యిది! నా దగ్గరకి వచ్చే ఒక పేషెంట్ వుం పేరు సావిత్రి అనుకుందాం. బ్యాంక్‌లో పనిచేస్తోంది. ఆమెకి వివా అయింది. ఇద్దరుపిల్లలు. భర్తతో కాపురం సరిగ్గాలేదు. బ్యాంక్‌లో పని వత్తి ఎప్పుడూ ఆ వర్రీతో, తలనొప్పితో సతమతం అయేది. ఒకసారి స్నేహితు అన్న తలనొప్పికి నా దగ్గర మందువుంది అని 'బ్రవున్‌షుగర్" చాలా మైల్డ్ యిచ్చాడు. ఆమెకి అది వేసుకోగానే, తలనొప్పి పోయినట్లుగా చాలా హాయి వెర్రిసంతోషంగా, అత్యంత ఉత్సాహంగా, శరీరం గాలిలో తేలిపోతున్నట్లు అన్పించింది. ఆఫీసులో పని ఎక్కువచేసే శక్తి వచ్చినట్టు అన్పించింది. కా 26 గంటల తర్వాత మళ్ళీ తీవ్రమైన తలనొప్పి వచ్చింది. ఆ రమేష్ దగ్గ పరిగెత్తింది. అతను చాలా సానుభూతి మాటలుచెప్పి మళ్లీ ఇచ్చాడు. రా రాను సావిత్రికి మందు అలవాటయిపోయింది. అతను డబ్బు అడగసాగా ఖరీదు పెరిగిపోయింది అన్నాడు. దొరకటంలేదు బ్లాకులో కొనాలి అన్నా సావిత్రి డబ్బు యిచ్చేయసాగింది. జీతంలో సగభాగం యివ్వసాగింది. భ ఆరడిచేస్తే, రమేష్‌కి లొంగిపోయింది. సావిత్రిమీద ఇష్టం పోయిన తర్వా అతను వదిలేశాడు. సావిత్రి మందు లేకుండా వుండలేదు. ఇంకో అత ఫ్రెండ్ అయాడు. అతనికి డబ్బు అవసరం వుంది. సావిత్రి నగ యిచ్చేయటం ప్రారంభించింది. చివరికి తల్లి దగ్గరకి వెళ్ళినప్పుడు ఆమె నగలు కొట్టేసేవరకూ వచ్చింది. పిల్లలకి పాలు, పళ్ళు తగ్గించేసింది. ఇంట్లో సామాను తీసుకురాదు. బంధువులు సావిత్రిని ఇంటికి రానీయకుం చేసేవరకూ వచ్చింది.

సావిత్రి తల్లిదండ్రులకి విషయం అర్థంఅయిది. నా దగ్గరకి తీసుకవచ్చా పాపం! సావిత్రి ఒకటే ఏడుపు! ఇల్లు, సంసారం, పిల్లలు అన్నీ పోయినా సావిత్రిలాంటి వాళ్ళకి ఇలా మత్తుమందు అలవాటు అవడం చాల యాక్సిడెంటల్. అది చాలా దురదృష్టం!



"ఇది మనవాళ్ళలో కూడా ఎక్కువగా వుందా సర్?" నాయర్‌గారు అడిగారు.

"మనకి తక్కువే అని చెప్పాలి. ఎందుకంటే, మన "కుటుంబవ్యవస్థ" చాలా పటిష్ఠమైనది. ఇప్పుడిప్పుడే "వెస్ట్" గాలులు తీవ్రంగా వీస్తున్నా, యింకా ఈ వ్యవస్థని కూకటివేళ్ళతో కదిలించే స్థితికి రాలేదు. ఇప్పుడిప్పుడే మనకి కూడా "డైవోర్స్" రేట్ పెరుగుతోందని అంటున్నారు. తండ్రి వదిలేసినా, తల్లి పిల్లల్ని వదలదు. అతి ముఖ్యం రెండో కారణం, మన దేశంలో స్టాటిస్టిక్స్ ప్రకారం ఎక్కువగా డబ్బున్నవాళ్ళే సులభంగా వీటికి అలవాటు పడ్తున్నారు. ఎందుకంటే యీ ఖర్చుని వారే భరించగలరు. కానీ కేవలం డబ్బున్నవాళ్ళకే ఇది పరిమితం అనుకోవడం కూడా అపోహ. రిక్షావాళ్ళు, ఆటోవాళ్ళు కూడా డ్రగ్‌ఎడిక్ట్స్ అయిన వాళ్ళున్నారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, ఏ కారణంగానైనా ఎవరైనా ముఖ్యంగా పిల్లలు డ్రగ్‌ఎడిక్ట్స్ అయితే వారిని తిట్టకండి, అసహ్యించుకోకండి. ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగింది. అందులోనుంచి వారిని తప్పించాలి అని సాటివారు ప్రయత్నం చేయాలి. మనుష్యులకి జ్వరంవస్తే మనం అసహ్యించుకోం కదా! యాక్సిడెంట్ అయితే అలాగే వదిలేయం కదా! ఇదికూడా అలాంటిదే అనుకోవాలి.

వారి దగ్గరవాళ్ళు, వారికి సహస్రవిధాల రెట్టింపు ఆత్మీయతని, మనో నిబ్బరాన్ని ఇవ్వాలి. మానసికంగా, శారీరకంగా బలహీనమైన వారిని ఓర్పుతో అర్థంచేసుకుని సాయం చేయాలి! వారు మనకి కావాలీ అంటే ఈ ప్రయత్నం చేయక తప్పదు. అవసరం లేదు అనుకుంటే అది వేరే సంగతి.

స్రవంతి బుగ్గన చేయి పెట్టుకొని అత్యంత శ్రద్ధగా డాక్టరుగారు చెప్పే మాటలని వింటోంది. స్రవంతి కళ్ళముందు ఆ క్షణంలో రోహిత్ కన్పిస్తున్నాడు.

బాయ్ ఇంతలో కాఫీ తెచ్చి ఇచ్చాడు.

డాక్టరుగారు కాఫీ తాగుతూ చెప్పారు. "అందుకే నేను రోహిత్ విషయంలో మీకంటే స్రవంతి ఎక్కువ పని చేయగలుగుతుంది అని ఆమెని కూడా ప్రయత్నం చేయమన్నాను. ఎందుకంటే, స్రవంతి 'ఆసరా'లో అంగవైకల్యం గల ఆ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించే పద్ధతి నేను చూశాను. ఆమెలో ఓర్పూ, నేర్పూ వున్నాయి. షి ఈజ్ ది కరెక్ట్ పర్సన్ టు హెల్ప్ హిమ్."

"నాకు తెలుసు డాక్టర్‌గారు" అన్నారు నాయర్‌గారు స్రవంతి వాత్సల్యంగా చూస్తూ.

"నాకు చేతనైనంత తప్పక చేస్తాను డాక్టర్‌గారూ" అంది స్రవంతి.

"మీ ఆసరాకి ప్రోత్సాహం ఇచ్చే సూర్యకాంతంగారు లేరూ. ఆమెది పెద్దసమస్య" అన్నారాయన.

"ఎందుకు? వారు బాగానే వుంటారుగా?"

"పైకి అలాగే వుంటారు చాలామంది. ఆ ముసుగులు తీస్తే ఒక్కొక్క ముఖంలో ఒక్కొక్క ఆవేదన, అశాంతి. ఆమె కూతురు రమ్య తల్లిదండ్రులు చెప్పినమాట వినదు. తల్లి అంటే ఈసడింపు. లక్ష్యపెట్టదు. ఆవిడకి ఆ వేదన. సూర్యకాంతంగారు కూడా నా పేషంటే. సమస్య వుంటే తగ్గించుకోలేపోయి, ఆతురతతో ఎక్కువ చేసుకుంటారు కొంతమంది. కానీ డాక్టరు వున్నారని వున్నారు. ఆమెకూడా అంతే. డాక్టరుగా ఆమెని అందరూ దైవంలా చూస్తారు. ఇంట్లో భర్త, పిల్లలతో అశాంతి. తనని అర్థం చేసుకోవటంలేదని ఈమె బాధపడ్తుంది. ఈవిడ తమని సరిగ్గా లక్ష్యపెట్టదని వారంటారు. అందరినీ కూచోపెట్టి మాట్లాడిస్తే చివరికి తేలిన విషయాలు చిన్నవి. మనస్సుల్లో పెట్టుకోవడంవల్ల పెద్దవి అయినాయి. ఒక్కొక్కసారి చాలా చిన్నవే జీవితంలో పెద్ద గాలిదుమారాలు అవుతాయి. వీటిని పసిగట్టే నేర్పు వుంటే మనిషి జాగరూకతతో ఆ ప్రమాదంనుంచి బైట పడ్తాడు.

"హలో డాక్టర్!" గుమ్మంలో వినిపించింది.

నాయర్‌గారు, స్రవంతి తిరిగిచూశారు.

గుమ్మంలో సుశీలాదేవి నిలబడి వున్నారు.

స్రవంతి చప్పున లేచి నమస్కరించింది.

"మీ రోహిత్ ఎలా వున్నాడు?" ఆవిడ భుజం తడుతూ అడిగింది.

"ఇప్పుడే కాస్త దారిలోకి వచ్చి మళ్ళీ వెనక్కి పరుగెత్తుతున్నాడు" అన్నారు డాక్టర్‌గారు.

నాయర్‌గారు, స్రవంతి లేచారు.

"వెళ్ళివస్తాం డాక్టర్! థ్యాంక్‌యూ!" అంటూ వీడ్కోలు చెబుతూ నాయర్‌గారు కరచాలనం చేశారు.



## 13

స్రవంతి మధ్యగదిలో కూర్చుని దిండు గలీబులమీద ఎంబ్రాయిడరీ చేస్తోంది. అంకుల్ దిండు కవరుమీద గుడ్‌నైట్ కుట్టాలని మొదలుపెట్టి ఎన్నిరోజులో అయింది. అది ప్రారంభం అయింతర్వాత ఏవేవో ఇబ్బందులు, క్షణం తీరికలేనట్లుగా అది కుట్టటానికే వీలుకాలేదు. ఈరోజు 'ఆసరా'కి సెలవు. కుక్కపిల్ల దారపువుండతో ఆడుతోంది. అంకుల్ కోర్టు పనిమీద పొద్దుటనగా భోజనంచేసి వెళ్ళారు. ఇంతవరకూ రాలేదు. ఆయన వెళుతూ "మనవాడు గదిలోనే వున్నాడు. ఆ వెధవలు ఎవరైనా వస్తారేమో ఒక కన్ను వేసి వుంచమ్మా" అని కంఠం ఎక్కించి బిగ్గరగా, "నేను వెళుతున్నానమ్మా, ఇంట్లో ఒంటరిగా వుంటావేమో! అయినా నీకేం భయం లేదులే. రోహిత్ ఇంట్లో వున్నాడుగా" అని కేకపెట్టి రోహిత్ గదిదగ్గరకి వెళ్ళి "నేను కోర్టుకి వెళ్ళివస్తాను" అని చెప్పి వెళ్ళిపోయాడు.

వారంరోజులక్రితం, రోహిత్ కాస్త దారికి వస్తున్నాడు అనుకుంటే మధ్యాహ్నంవేళ, స్రవంతి ఆసరాకి వెళ్ళింది. నాయర్‌గారు భోజనంచేసి నిద్రపోతున్నారు. ఆయన నిద్రలేచేసరికి రోహిత్ లేడు. పక్కింటి నాగరత్తమ్మ ఎవడో జులపాలకుర్రాడు కిటికీ దగ్గరనుంచి రాయివేసి రోహిత్‌ని పిలిచి తీసుకువెళ్ళాడని చెప్పింది. రోహిత్ ఆ సాయంత్రం వచ్చాడు. హుషారుగా కూనిరాగంతీస్తూ వస్తున్న అతన్ని చూడగానే అతను ఇంజక్షన్ తీసుకున్నాడని అర్థం అయింది. అర్ధరాత్రివేళ రోహిత్ గదిలోనుంచి "ఓ!ఓ!' అని పెద్దగా అరుపులు విన్పించాయి. నాయర్‌గారు, స్రవంతి లేచి పరుగెత్తారు. బల్లి, బల్లి రాకాసిబల్లి, అని అరుస్తూ భయపడ్తున్నాడు. నాయర్‌గారు రోహిత్‌ని దగ్గరకు తీసుకుని చూడగా గోడమీద చిన్న బల్లిపిల్ల వుంది. నాయర్‌గారు దాన్ని తరిమేశారు. రోహిత్‌ని ఆయన బుజ్జగించి నిద్రపుచ్చారు. తర్వాత డాక్టరుగారిని అడిగితే ఆయన డ్రగ్ఎడిక్ట్ వారికి అవి అలాగే కన్పిస్తాయని చెప్పారు. మూడోరోజున రోహిత్‌కోసం మళ్ళీ జులపాల అతను వచ్చేసరికి, నాయర్‌గారు తుపాకీ తీసుకొని, "దొంగరాస్కెల్! మళ్ళీ కంటికి కన్పించావా కాల్చిపారేస్తాను" అంటూ వెంటపడి వీధి చివరివరకూ తరిమి వచ్చారు.

"ఈ ఛాయలకి ఎవరైనా వచ్చారా మిమ్మల్నందరినీ షూట్ చేస్తాను బెదిరించారని సత్యం తర్వాత చెప్పాడు.

అప్పటినుంచీ స్రవంతీ, ఆయనా ఇద్దరూ డ్యూటీ వేసుకున్న జవానుల్లా రోహిత్‌కి కాపలా వుంటున్నారు.

రోహిత్ ఇప్పుడిప్పుడే కాస్త భోజనం తింటున్నాడు. టీ తాగుతున్నా అతని కడుపులో పడిన ఆహారం వాంతిగా వెళ్ళిపోవటంలేదు.

మూడుగంటలు అవుతుండగా రోహిత్ ఇప్పుడు గదిలోనుంచి వచ్చాడు.

"హలో!" అంది స్రవంతి తనే. డాక్టరుగారు చెప్పినప్పటినుంచీ అతనితో చాలా చనువుగా కల్పించుకుని మాట్లాడుతోంది! స్నేహ వుంటోంది! చీటికీ, మాటికీ ఏదో మాట తెచ్చి అతనితో సంభాషణ ప్రా స్తోంది! వంటయింట్లో వంట చేస్తూ "రోహిత్! కాస్త ఆ గిన్నె ఇవ్వు. ఈ ఇవ్వు" అంటూ ఫన్లు పురమాయించి చెబుతుంది. అతను మాట్లాడడు స్రవంతి చెప్పిన పనులుచేస్తాడు. హాస్పిటల్లో వుండగా తనకోసం వారు సేవ అతను మర్చిపోలేదు.

"హలో!" అన్నాడతను. అతని వాలకం చూస్తే బైటికి వెళ్ళాలి అన్న ఇవతల గదిలోకి వచ్చిన అతను, అక్కడే కూర్చుని వున్న స్రవంతిని వెనక్కి వెళ్ళబోయి, ఆగి అక్కడే తచ్చట్లాడసాగాడు.

"ఈరోజు నువ్వు నాకు థాంక్స్ చెప్పలేదు..." అంది హాస్పిటల్‌నుంచి వచ్చిన తర్వాతనుండీ ప్రతిరోజూ అతను ఏదో "థ్యాంక్స్" అనాలి.

"పొద్దుట మీరు బిజీగా వున్నారు. ఆ మంగమ్మగారు వచ్చిందిగా" "లైమ్‌జ్యూస్ చేసి పెట్టారుగా!"

"నిజమే!" ఒప్పుకుంది. "చూడు! ఈరోజు థ్యాంక్స్! ఒట్టినే కాదు. ఒక పనిచేసి చూపించాలి."

"ఎలా?" అనుమానంగా చూశాడు.

"ఈరోజు ఎక్కడికీ వెళ్ళకుండా వుండటమే నాకు థ్యాంక్స్ అన్నమాట."



అతను చిరాగ్గా చూశాడు. తల విదిలించాడు. బైటికి వెళ్ళబోయాడు.

వెనకనుంచి స్రవంతి అంది. "అయితే థ్యాంక్స్ చెప్పడం అంటే నిజంగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేయడం లేదన్నమాట! ఒట్టిగా నోటితో యాంత్రికంగానా?"

రోహిత్ కాళ్ళు గుమ్మం దగ్గర ఆగిపోయినాయి!

తిరిగి వచ్చేసి లోపల అక్కడ స్టూలుమీద కూర్చున్నాడు.

అతని ముఖం మహా చిరాగ్గా వుంది!

"గుడ్! నేనిప్పుడు ఒక కప్పు టీ ఇచ్చి నీకు థ్యాంక్స్ చెబుతాను" అంటూ లోపలికి వెళ్ళింది. కుక్కపిల్ల కూడా వెంటే వెళ్ళింది. అతన్ని అలా కావాలనే వదిలేసి వెళ్ళింది.

డాక్టరుగారు చెప్పిన మాటలు అన్నీ శ్రద్ధగా గుర్తుపెట్టుకుని, ఒక్కొక్కటీ అమలు పరుస్తోంది. ఆయన ఏమన్నారు? వుంటాడా, వుండడా అని ఆదుర్దాపడడంగానీ, కాపలా కాయటంగానీ చేయవద్దన్నారు. వుండాలి అనే భావం అతనిలో స్వయంగా వచ్చేటట్టు కలిగించాలి.

టీ కలుపుతున్నా స్రవంతి చెవులు అతని పాదాల అలికిడి కోసమే వింటున్నాయి! స్రవంతి ఈ మధ్య రోహిత్‌కోసం బ్లాక్‌టీ కలపటం నేర్చుకుంది. టీ డికాషన్‌లో మిరియాలపొడి పంచదారవేసి, నిమ్మకాయ పిండేయటం. అది రోహిత్‌కి యిష్టం. మొదటిసారి తాగగానే "బాగుంది" అన్నాడు.

స్రవంతి రెండు కప్పులతో టీ పుచ్చుకుని ఇవతల గదిలోకి వచ్చింది. అక్కడ స్టూల్‌మీద రోహిత్ లేడు. వీధితలుపులు దగ్గరకి వేసివున్నాయి.

స్రవంతి ముఖంలోకి ఒక్కసారి ఆశాభంగం వచ్చేసింది. తనెంత పిచ్చిపని చేసింది? అంకుల్ చెప్పినట్టు అతన్ని యింకా అలా వదిలేస్థితి రాలేదు అని నమ్మాల్సింది.

"నేను ఒక ఫూల్‌ని!" అనుకుంటూ వంట యింట్లోకి టీ కప్పు పెట్టటానికి ఇటు తిరిగింది. అక్కడ పెరటిగుమ్మం దగ్గర గుమ్మానికి భుజం ఆనించి, చేతులు కట్టుకుని ఎటో చూస్తూ సీరియస్‌గా ఆలోచిస్తూ రోహిత్ నిలబడి వున్నాడు.

స్రవంతి కళ్ళలో ఒక్కసారిగా ఉత్సాహం వచ్చేసింది.

"అరే! మీరిక్కడ వున్నారా" అంది ఒక్క అంగలో వచ్చినట్టు అతని దగ్గ వస్తూ "మీరు వెళ్ళిపోయారనుకున్నాను. అంకుల్‌చేత నాకు తిట్లు తప్ప అనుకున్నాను" అంది టీ అందిస్తూ.

"వెళ్ళిపోదామనే అనుకున్నాను. కానీ..." అతను అర్థోక్తిలో ఆగిపోయా

"మరి ఏది ఆపింది?"

"మీరు కృతజ్ఞత అంటూ ఒకటి నానెత్తిమీద పెట్టారుగా" టీ క తీసుకుంటూ అన్నాడు.

స్రవంతికి చాలా ఆనందం కలిగింది. అతను కాస్త ఇప్పుడి మామూలు మనిషిలా మాట్లాడుతున్నాడు.

"నన్ను నేను ఒక ఫూల్‌ని అని తిట్టుకున్నాను" అంది.

"నేను విన్నాను."

"మీరు విన్నారా! మైగాడ్!" ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవైనాయి. ఆ వె ఫక్కుమని నవ్వేసింది. "మనల్ని మనం తిట్టుకోవటం ఎవరైనా వింటే గ సిల్లీగా వుంటుంది కదూ!" అంది.

"ఏమీ వుండదు."

"ఎలా చెబుతున్నారు."

"నన్ను నేను ఎప్పుడూ తిట్టుకుంటూనే వుంటాను."

"ఓ! అదా! స్రవంతి మళ్ళీ హాయిగా నవ్వేసింది. అతను అవకాశం వె వెళ్ళిపోలేదు. ఇది చాలా సంతోషంగా అన్పిస్తోంది.

"టీ బాగుంది" అన్నాడతను.

"మీకు నేర్పిస్తాను" అంది.

అతని ముఖం ఎందుకో సీరియస్‌గా అయిపోయింది. సగం కా కప్పు అక్కడ పెట్టేసి, గదిలోకి వెళ్ళిపోయి తలుపులు మూసేసుకున్నా

స్రవంతి ఆశ్చర్యపోయింది.

"రోహిత్! రోహిత్" తలుపు తడ్తూ పిలిచింది. కుక్కపిల్లకూడా ఎగురు తలుపు గీరసాగింది.

"ఊ" పలికాడు. అతని కంఠం మామూలుగానే వుంది.

"నేనేమైనా కానిమాట అన్నానా?"



"లేదు."

"మరి ఎందుకు తలుపులు బిగించుకోవటం?"

సమాధానం రాలేదు.

స్రవంతి గదిలో అటూఇటూ పచార్లుచేస్తూ తిరిగింది. ఏమిటో! అంతా బాగానే వుంది. అంతలో మూడ్ పాడయిపోయింది.

మళ్ళీ వెళ్ళి తలుపు తట్టింది. "రోహిత్!! రోహిత్!!" పిలిచింది. సమాధానం రాలేదు.

స్రవంతి తలుపు బాదింది.

"రోహిత్!"

జవాబు రాలేదు. అతను మళ్ళీ ఇంజక్షన్ చేసుకుంటున్నాడా? దొడ్లోంచి పరుగెత్తి కిటికీలోంచి తొంగిచూసింది. బుజ్జికూడా వెంట పరుగెత్తింది. అతను మంచంమీద వున్నాడు. వెల్లకిలా పడుకుని చేతులు తలక్రింద పెట్టుకుని పైకప్పుకేసి చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

స్రవంతికి హమ్మయ్య అనిపించింది.

"రోహిత్" మళ్ళీ పిల్చింది.

"ఏమిటి?" ఇటు తిరగకుండానే అడిగాడు.

"నాకు భయం వేస్తోంది. తలుపులు తియ్" అంది.

రోహిత్ వచ్చి తలుపులు తీసివెళ్ళి మంచంమీద పడుకున్నాడు.

స్రవంతి మళ్ళీ కూర్చుని కుట్టుకోసాగింది. బుజ్జి కాళ్ళదగ్గర పడుకుంది. "టీ కలపటం నేర్పుతాను" అనగానే అతనికి అంతకోపం ఎందుకు వచ్చింది అని ఆలోచించసాగింది.

## 14

స్రవంతి 'ఆసరా' ఆఫీసురూమ్‌లో కూర్చుని ఉత్తరం వ్రాస్తోంది. డెన్మార్క్‌లో వున్న ఒక సంస్థ ప్రపంచవ్యాప్తంగా వున్న వికలాంగుల కేంద్రాలకి ఆర్థికసాయం చేస్తోంది. ఈ భవనం పాడుపడినట్టుగా వుంది. పిల్లలు ఆహ్లాదంగా వున్న వాతావరణంలో పెరిగితే, వారి మనసులు ఆనందంగా వుంటాయని స్రవంతి నమ్మకం. సుశీలాదేవి "నేనేం చేయను? మనకి ఫండ్స్ లేవు" అంటుంది.

రాజేశ్వరీదేవి ఒక అడ్రస్ ఇచ్చి ఆ సంస్థకి ఉత్తరం వ్రాయమని, తను రికమెండ్ చేస్తానని చెప్పారు.

స్రవంతి ఆ డెన్మార్క్‌లో వున్న సంస్థకి 'ఆసరా' గురించి, అందులో వికలాంగుల వివరాలు, వారి ప్రతిభ గురించి, వారికి కావాల్సిన అవ గురించి హృదయాన్ని తాకే మాటలతో, జాగ్రత్తగా ఆలోచించి పొంది ఉత్తరం వ్రాస్తోంది. ఉత్తరం వ్రాస్తూ మధ్యమధ్యలో తలతిప్పి కిటికీలో చూస్తోంది. పిల్లలు ఆడుతున్నారు. వాళ్ళు కూడా కిటికీలోంచి, 'అక్కా' పిలిచి చేయి ఎత్తి వూపుతున్నారు. స్రవంతికి వాళ్ళని చూస్తే వారి ము ఆ ఉత్సాహమే ఒక కళగా అన్పిస్తుంది. స్రవంతి ఏ పని చేస్తు అనుకోకుండా రోహిత్ గుర్తుకువస్తాడు. ఇంటి దగ్గర అతను ఏం చేస్తు అన్పిస్తుంది. మళ్ళా తలవంచి ఉత్తరం వ్రాస్తుంటే గుమ్మంలో అలికిడి అయి

శేషు తడుముకుంటూ కర్రతో గదిగుమ్మం చూస్తూ వస్తున్నాడు.

లోపలికి రాగానే 'అక్కా' అని పిల్చాడు.

"ఏమిటి శేషూ?"

"నీతో మాట్లాడాలక్కా!"

"రా! కూర్చో, చెప్పు" శేషు వచ్చి కూర్చున్నాడు.

"మా అమ్మ నాకు సంబంధం చూసింది. పెళ్ళి ఖాయం చేస్తోంది."

"అలాగా! అయితే మా అందరికీ విందుభోజనం వుందన్నమాట."

"అక్కా!" సందేహంగా ఆగాడు.

"ఏమిటి శేషూ? చెప్పు."

"పెళ్ళి అయితే నన్ను నా భార్య సరిగ్గా చూస్తుందంటావా?"

"ఎందుకు చూడదు?"

"తను చూసినా, అందరూ గుడ్డివాడి భార్య అంటే బాధపడ్తుందే నాకు పెళ్ళి వద్దంటే అమ్మ వినడంలేదు."

"అలా భయపడకు శేషూ! నేను మీ అమ్మతో చెప్పి ఆ అమ్మా పిలిపిస్తాను. నువ్వు ఒకసారి ఆ అమ్మాయితో విడిగా మాట్లాడు. నీకు ధై అనిపిస్తేనే పెళ్ళిచేసుకో! నువ్వంటే యిష్టం వున్న అమ్మాయి అయితే నీ సంసారం సుఖంగానే వుంటుంది."



"నా యిష్టం ప్రసక్తి కాదక్కా. ఆ అమ్మాయి సంగతి తెలియాలి."

"ఏమనీ?"

"పెద్దవాళ్ళ బలవంతంమీద ఒప్పుకోవడంలేదని."

"అలాగా! అయితే మీ అమ్మని పిలిచి మాట్లాడుతాను. నువ్వు భడపడకు. నీకు ఏదైనా అనుమానం వుంటే మీ అమ్మకి చెబుతాను. నా మాట వింటుందిలే."

శేషు చేతులు జోడించాడు. "నా ధైర్యం అదే అక్కా!"

ఇంతలో ఫోన్ మోగింది.

స్రవంతి తీసింది. "హలో!" అంది.

అవతలనుంచి కంఠస్వరం విన్పించింది.

స్రవంతి ప్రసన్నంగా, "బాగానే వున్నాను. బేబీని పిలవనా" అంది.

"వద్దు. మిమ్మల్ని అడిగితే మీరు చెబితే బేబీ ఎలా వుందీ తెలుస్తుంది. నేను సాయంత్రం వస్తాను" అన్నాడు జగదీష్‌చంద్ర.

అతను ఊరువెళ్ళి 15రోజులు పైగా అయింది. నిన్ననే వచ్చాడుట. స్రవంతి బేబీ వివరాలు అతను అడక్కుండానే చెప్పింది. 'ఉంటాను' అని ఫోన్ పెట్టేసింది.

సాయంత్రం అయింది. జగదీష్‌చంద్ర వచ్చాడు. బేబీకి, తోటివారికి బొమ్మలు, చాక్‌లెట్లు యిచ్చాడు. స్రవంతికి ఒక వాచీ యిస్తూ "ఇది మీకు బహుమతి" అన్నాడు.

"నాకా?" మొహమాటంగా అంది.

"అవును. మీ చేతికి యిది చాలా బాగుంటుంది."

"మేం ఇలా బహుమతులు తీసుకోకూడదు. ఇది 'ఆసరా' రూల్స్‌కి వ్యతిరేకం."

"చచ్చాం...! యిది లంచం క్రింద వస్తుందా ఏమిటి?" అతను నవ్వాడు.

"తప్పకుండా అంతే అవుతుంది" అంది.

"అయితే యివ్వను" జగదీష్‌చంద్ర వాచీ జేబులో పెట్టేసుకున్నాడు.

అతను, స్రవంతి అక్కడ కాసేపు బేబీతో కలిసి తిరుగుతూ కబుర్లు చెప్పుకున్నారు. అతని వ్యాపారం బాంబేలో కూడా బ్రాంచ్ తెరుస్తున్నారుట.

'ఆసరా' బ్రాంచ్ ఒకటి అక్కడ తెరవాలని వుందట. అతనికి తెలిసో, తెలి
అప్రయత్నంగా ఒకసారి చేయి తగిలింది.

స్రవంతి ఆ చర్యకి అపార్థం చేసుకోలేదు. ఆనందించనూ లేదు.
ఒక అనాలోచిత చర్యగా పట్టించుకోలేదు. జగదీష్‌చంద్ర వెళ్ళిపోయాడు.

సాయంత్రం ఆరుగంటల ముప్పై నిముషాలు అయింది.

స్రవంతి ఆఫీసు తలుపులుమూసి పిల్లలకి చెప్పి, అంజమ్మకి తాళం చె
ఇచ్చి ఇంటికి బైలుదేరింది.

బైటికి వచ్చి బస్‌స్టాప్‌లో నిలబడి బస్సుకోసం ఎదురుచూడసాగి
సరిగ్గా 5 నిముషాలు తక్కువ 7 గంటలకి వస్తుంది బస్సు. స్రవంతి
చూసుకుంది. ఇంకా ఐదు నిముషాలు టైముంది. వాచీ చూడగానే జ
చంద్ర మాటలు గుర్తుకువచ్చాయి.

అలా బహుమతులు తీసుకోవడం స్రవంతి స్వభావానికి విరు
బహుమతి యివ్వాలన్నా, పుచ్చుకోవాలన్నా ముందు ఆ పరిచయానికి
అర్థం వుండాలి. ఆ బహుమతి తీసుకున్నప్పటినుంచీ వారిపట్ల ప్ర
వినయం, శ్రద్ధ కన్పరచాలి.

ఇంతలో పక్కన ఏదో ఆగిన శబ్దం అయింది.

స్రవంతి తిరిగిచూసింది.

ఎదురుగా కారులో జగదీష్‌చంద్ర ప్రసాద్!

"రండి. డ్రాప్ చేస్తాను" అన్నాడు డోర్ తెరుస్తూ.

"నో! థ్యాంక్స్! బస్సు వచ్చేస్తుంది" అంది నమ్రతగానే.

"మరీ పిరికివారిలా ప్రవర్తించకండి. నేను మిమ్మల్ని ఎత్తుకుపోను
అన్నాడు చిరునవ్వుతో.

చుట్టుపక్కలవాళ్ళు ఆసక్తిగా చూస్తున్నారు.

అతను కాదంటే వెళ్ళేటట్టు లేదు.

స్రవంతి తప్పనిసరిగా కారులో కూర్చుంది.

కారు నిదానంగా, వ్యాహ్యాళికి వచ్చినట్టుగా వెళుతోంది.

"మీరు ఇక్కడ యీ సమయానికి వుంటారని తెలుసు! ఒక ఫ్రె
దగ్గరున్నాను. టైమ్ చూసుకుని బైలుదేరదామంటే అతను వదలలే
వదిలించుకునేసరికి, సరిగ్గా 5 నిముషాలు టైమ్ వుంది. నా అదృష్టం చె



చేసుకుంటూ ఆఘమేఘాలమీద వచ్చాను. మీరు కన్పించారు. నేను అదృష్టవంతుడినే అనుకున్నాను" అతను డ్రైవ్‌చేస్తూనే కాలర్ వెనక్కి జరుపుకున్నాడు.

స్రవంతి మాట్లాడలేదు. అతని చనువు, ఆ ధోరణి ఎలా కూడదని చెప్పాలా అని ఆలోచిస్తోంది.

"అసలు నేను మిమ్మల్ని బస్‌స్టాప్‌లో ఎందుకు పట్టుకోవాలని అనుకున్నానో తెలుసా?"

"ఎందుకు?" బైట వచ్చే పోయే జనాన్ని చూస్తూ నిరాసక్తంగా అడిగింది.

"ఈ వాచీ యివ్వటానికి" జేబులోనుంచి వాచీ తీశాడు.

"ఆసరాలోనయితే తీసుకోకూడదు! యిక్కడ తీసుకోవచ్చుగా."

స్రవంతికి కాస్త చిరాకు కలిగింది. అతని ధోరణి ఎలా వేరేదోవకి మళ్ళించాలా అని చూస్తోంది. నిర్మొహమాటంగా తిరస్కరిస్తే అతన్ని చిన్నబుచ్చినట్టు అవుతుంది. ఇంత గుర్తుపెట్టుకుని ప్రత్యేకంగా తెస్తే నన్ను కాదంటావా అని అతని అహం దెబ్బతినవచ్చు. అవును అనటానికి వీలుకాని సంగతి.

"తీసుకో స్రవంతీ!" అతను ఏకవచనంతో సంబోధిస్తూ అన్నాడు.

ఇంకా ఆ వాచీ తను తీసుకోలేదు. అప్పుడే ఏకవచన ప్రయోగం. తీసుకుంటే యింక ఎలా వుంటుందో?

స్రవంతి చాలా యిబ్బందిగా, అసలు యీ కారు నేను ఎందుకు ఎక్కానురా దేవుడా అన్నట్లుగా పెదవి నములుతూ బైటికి చూస్తోంది.

యింతలో పేవ్‌మెంట్‌మీద తలదించుకుని నడిచి గబగబా వెళుతూ రోహిత్ కన్పించాడు.

స్రవంతి వెంటనే చేయి బైటికి పెట్టి "రోహిత్! రోహిత్!" అని కేకపెట్టి పిల్చింది. "కాస్త కారు ఆపండి" అంది బిగ్గరగా.

జగదీష్‌చంద్రకి అర్థంకాలేదు. అప్రయత్నంగా కారు స్లో చేశాడు.

స్రవంతి గభాలున డోర్ తెరుచుకుని దిగేసింది. పరుగెత్తుకు వెళ్ళి రోహిత్ చెయ్యి గట్టిగా పట్టుకొంది. చుట్టూ వున్న ప్రపంచంతో తనకి ఏ మాత్రం నిమిత్తం లేనట్టు తన ధోరణిలో తను నడిచి వెళ్తున్నట్టున్న అతను గభాల్న ఎవరో ఆడపిల్ల చెయ్యి పట్టుకోగానే కోపంగా తలతిప్పి చూశాడు. ఎదురుగా స్రవంతి!

"ఎక్కడనుండి వస్తున్నావు?" అంది.

అతను సమాధానం చెప్పలేదు.

జగదీష్‌చంద్ర కారుదిగి వచ్చాడు.

"ఇతనెవరు?" అన్నాడు.

"రోహిత్! ఆరోజు మీరు హాస్పిటల్లో చూశారే ఇతనే" అంది.

జగదీష్‌చంద్ర రోహిత్‌ని కనుబొమ్మ చిట్లించి చూశాడు. ఆరోజు అస్థిపంజరంలాంటి ఆ వ్యక్తికి, ఇతనికీ చాలా తేడా వుంది. యితను అప్పటిలా లేడు. కాస్త ఒళ్ళుచేశాడు. చిక్కిన బుగ్గలు పూడినాయి. కళ్ళలో, ముఖంలో అంత అనారోగ్యం లేదు. శరీరఛాయ కూడా మారింది.

"రండి, డ్రాప్ చేస్తాను" అన్నాడు జగదీష్‌చంద్ర.

అతను రానన్నట్టు తల వూపాడు.

"రోహిత్ రాడట! నేనూ రానండి. మాకు కాస్త ఇక్కడ పనివుంది థ్యాంక్‌యూ వెరీమచ్" చక్కటి చిరునవ్వుతో అంది స్రవంతి.

జగదీష్‌చంద్ర ఏమీ అనలేకపోయాడు. అతని కారు వెళ్ళిపోయింది.

"రోహిత్! ఎక్కడినుంచి వస్తున్నావు?" అంది స్రవంతి.

"ఎక్కడినుంచో అక్కడనుంచి. నీకెందుకు?"

స్రవంతి తలతిప్పి అతన్ని చూసింది.

మళ్ళా ఏమైందో! అతను చాలా చిరాకుగా వున్నాడు.

అతన్ని ఇక రెట్టించలేదు. అతని చేయిపట్టుకొని మాత్రం వదల్లేదు. ఇద్దరూ నడవసాగారు.

గబగబా నడుస్తున్న స్రవంతి ఆయాసపడ్తూ "కాస్త మెల్లగా నడువు బాబూ నీకు పుణ్యం వుంటుంది. నడకలరేస్‌లో పాల్గొన్నవారిలా ఏమిటా పరుగులాంటి నడక?" అంది. అతను పెద్దపెద్ద అంగలు వేయడం ఏమాత్రం మానలేదు.

## 15

ఇద్దరూ ఇంటికి వచ్చారు. బుజ్జి ఎదురువచ్చింది.

నాయర్‌గారు స్నానంచేస్తూ బాత్‌రూమ్‌లో వున్నారు. మళయాళంలో ఆయన పెద్దగా పాట పాడేస్తున్నారు. అది ఆయన అలవాటు.



"అబ్బా! దాహం వేస్తోంది" అంటూ వంట ఇంటివైపు వెళ్ళబోతున్న స్రవంతి ఎందుకో అనుమానం వచ్చి ఇటు తిరిగింది. రోహిత్ గదిగుమ్మంలో అడుగు పెట్టి, తలుపులు మూయడానికి వాటిమీద చేతులు వేస్తున్నాడు.

స్రవంతి మెరుపులా అతని దగ్గరకి పరుగెత్తింది. బుజ్జికూడా వేగంగా పరుగెత్తుతూ వచ్చింది. అతను స్రవంతిని తోసేసి తలుపులు మూయాలని చూశాడు. కానీ సాధ్యంగాలేదు. స్రవంతి అత్యంత ప్రయత్నం మీద అతనితోపాటు గదిలోకి వచ్చింది.

"రోహిత్! ఏమైంది?" అంది.

"షటప్! గెటవుట్!"

స్రవంతికి అనుమానం వచ్చేసింది. అతన్ని పట్టుకుని, అతను తోస్తున్నా వదలకుండా మీదపడి, అతని జేబులు వెతికి, అందులో నుంచి "మత్తుమందు" తీసింది.

"అంకుల్, అంకుల్!" అరిచి కేకలుపెట్టింది.

పంపు తిప్పి స్నానం చేస్తున్న ఆయనకి ఆ కేకలు విన్పించలేదు. స్రవంతి రోహిత్ నుంచి తప్పించుకుని, కిటికీలోనుంచి విసురుగా బలం అంతా ఉపయోగించి వాటిని బైటకి గిరాటు కొట్టేసింది. వెళ్ళి చెత్తకుండీలో పడినాయి. రోహిత్ స్రవంతిని వదలి, వీధివైపు పరుగెత్తబోయాడు. స్రవంతి అతన్ని పట్టుకొని వదలలేదు. స్రవంతిని అతను పిచ్చి ఆగ్రహంతో గుద్దులు వేశాడు. తోశాడు. తలని గోడకేసి కొట్టాడు. కంఠం పిసకబోతూ "యూ! డెవిల్..." పళ్ళు బిగించి అంటున్నాడు. బుజ్జి అరుస్తూ అతని మీదకి ఎగరబోతే అతను ఒక్కతన్ను తన్నాడు. కుఁయ్‌మంటూ అవతలకి పడి, దూరంనుంచే అరుస్తూ గోల చేయసాగింది. ఇంతలో మాధవ్‌నాయర్ తల తుడుచుకుంటూ కూనిరాగం తీస్తూ అక్కడికి వచ్చారు.

ఆయన ఈ దృశ్యం చూసి ఒక్కసారి విభ్రాంతి చెందారు.

"రోహిత్! ఏమిటది? ఏమిటది?" అంటూ పరుగెత్తుకువచ్చి స్రవంతిని అతని చేతుల్లోంచి అతికష్టంమీద విడిపించారు.

"స్రవంతీ! ఏమైంది అసలు?"

ఆయన అంటుండగానే రోహిత్ బాణంలా గుమ్మంవైపు దూసుకు వెళుతుంటే, స్రవంతి అంతకంటే వేగంగా పరుగెత్తుకు వెళ్ళి అతని నడుంచుట్టూ

చేతులువేసి బంధించి, "అంకుల్! మళ్ళా మందు తెచ్చాడు. నేను చూసి
చెత్తకుండీలో పారేశాను. వెళ్ళిపోతున్నాడు... పట్టుకోండి" అంటూ అరిచి

మాధవ్‌నాయర్ పరుగెత్తుకు వచ్చి రోహిత్‌ని పట్టుకొచ్చాడు. బుజ్జి ఆయన వెంట ధైర్యంగా పరుగెత్తుకు వచ్చింది. అతను పోట్లగిత్తలా వు ఆయనని పొట్టలో తలతో కుమ్మాడు. కాళ్ళమీద కాళ్ళతో తన్నాడు.

"వదులు... వదులు" అరిచాడు. "చంపేస్తా వదులు" అన్నా మాధవ్‌నాయర్ "స్రవంతీ! చప్పున ఆ తాడు తీసుకురా" అరిచారు.

స్రవంతి అక్కడవున్న బెడ్డింగ్‌తాడు తెచ్చింది. ఆయన రోహిత్‌ని కదలకు బంధించేసి, చేతులు అందిస్తూ "కట్టేయమ్మా! కట్టేయి" అని ఆజ్ఞాపించా

స్రవంతి వెంటనే కట్టేసింది.

మాధవ్‌నాయర్ అక్కడ బట్టలు ఆరవేయటానికి కట్టిన ప్లాస్టిక్ వూడలాగి, దాన్ని రోహిత్ కాళ్ళు కదలకుండా కట్టేసి ముడేశారు! ఆ తీసుకువచ్చి కిటికీకి ముడేశారు. అతనా క్షణంలో బంధితుడు అయిపోయా

పగ్గాలతో బంధించిన పొగరుబోతు సింహంలా అతను పెనుగులాడా చివరికి అలసట వచ్చేసింది. వంటినిండా చెమటలు దిగకారుతున్నా

మాధవ్‌నాయర్ వెళ్ళి వీధి తలుపులు గడియపెట్టి వచ్చారు.

"నన్ను వదులు. నిన్ను చంపేస్తాను" అతను కంఠందగ్గర నరం అదిరే అరిచాడు.

"రోహిత్! ప్లీజ్!" మాధవ్‌నాయర్ బ్రతిమలాడారు.

అతను బంధితుడయి వున్నాడు.

స్రవంతి లోపలికి వెళ్ళి మంచినీళ్ళు తాగి వచ్చింది. స్రవంతికి పె యుద్ధంచేసి అలిసిపోయినట్లుగా, ఒళ్ళంతా విరక్కొట్టినట్టుగా వుంది.

రోహిత్ మొదట పెద్దగా అందరినీ తిట్టాడు! అరిచాడు! తనని తి కున్నాడు. ఈ ప్రపంచాన్ని తిట్టాడు. అరచి, అరచి, నిస్త్రాణగా అలాగే నిలబ పోయాడు.

స్రవంతికి ఎందుకో అతన్ని చూస్తుంటే దుఃఖం వచ్చేస్తోంది. అత గుండెల్లో దాచేసుకుని ప్రేమగా ఏమైనా చెప్పి అతని బాధని శాంతి పరచా పిస్తోంది.

గంటకి పైగా అయింది.



"డోంట్ టార్చెర్ మీ లైక్ దిస్! స్రవంతీ! నేనిది భరించలేను. మిస్టర్ నాయర్! కిల్‌మీ! ఐ డోంట్ వాంట్ దిస్ బ్లడీ లైఫ్! ప్లీజ్... షూట్‌మీ! ఐ బెగ్‌యూ! ఐ బెగ్ యూ ఐసే!" రోహిత్ పాదాలు, చేతులూ కదలటానికి వీలులేకుండా కట్టేసి వుండటంతో, కటకటాల మధ్య బంధింపబడిన సింహంలా అతని కేకలు ఆ గదిలో ప్రతిధ్వనిస్తున్నాయి.

అక్కడికి కాస్త దూరంలో స్రవంతి, ఆమెపక్కన మాధవ్‌నాయర్ నిలబడి వున్నారు. ముందుకు వెళ్ళబోతున్న స్రవంతిని ఆయన ఆపుచేస్తున్నారు. ఆమె వేళ్ళగోళ్ళు తెల్లగా, రక్తం లేనట్టు పాలిపోయేటంత గట్టిగా, కుర్చీని పట్టుకుని నిలబడింది. ఉద్విగ్నత బలవంతంగా దిగమింగుతున్నట్టుగా ఆమె కంఠం దగ్గర నరం అదురుతోంది!

"ఆల్‌రైట్! మీరు నన్ను చంపరు. నన్ను స్వేచ్ఛగా నా ఇష్టం వచ్చినట్టు బ్రతకనీయరు!" అతను హఠాత్తుగా తలని గోడకేసి బలంగా కొట్టుకోసాగాడు.

మాధవ్‌నాయర్ చేతిని విదిలించేసి, ఒక్కంగలో స్రవంతి అతని దగ్గరకి పరుగెత్తింది. అతని తలని దగ్గరకు తీసుకుని, గుండెలకి బలంగా హత్తుకుంటూ "రోహిత్! నువ్వు బ్రతకాలి. నా కోసం... మనిద్దరి కోసం నువ్వు పునర్జన్మ ఎత్తాలి..." ఆవేశంగా అంటుండగానే ఆమె కళ్ళనుంచి నీళ్ళు జలజల రాలినాయి.

"స్రవంతీ! నేను ఈ నరకం పడలేను" అతను అన్నాడు.

నాయర్‌గారు డాక్టరుకోసం పరుగెత్తాడు. బుజ్జికూడా అతన్ని ఓదారుస్తున్నట్టు కాళ్ళెత్తి అతని మీదపెట్టి కుఁయ్ కుఁయ్ మంటోంది.

## 16

మూడు రోజుల తర్వాత...

చిమ్మచీకటి నిండిన ఆ గదిలో స్విచ్ నొక్కిన చప్పుడు అయింది. వెంటనే చిన్న బెడ్‌లైట్ కాంతి వెలిగింది. గదిలో నేలమీద పడుకున్న రోహిత్ వెంటనే ఆ కాంతిని భరించలేనట్టు మోచేతులు ముఖంమీద కప్పుకున్నాడు.

"వద్దు! లైట్ తీసేయ్!"

"ఎన్నాళ్ళు ఈ చీకటి గుహలో వుంటావు?" స్రవంతి అడిగింది.

అతను సమాధానం చెప్పలేదు. చెప్పే శక్తి లేనివాడిలా, ముడుచు పోతున్నాడు. అతని శరీరం ఆ దీపపు వెలుతురు నుండి పారిపోవటా లోలోపలికి ముడుచుకుపోతున్నట్టుగా వుంది.

"ముందు ఆ లైట్ తీసేయ్!" ఆ కంఠం ఆర్తనాదంలా వుంది.

స్రవంతికి అతని బాధని చూస్తుంటే కళ్ళల్లో కన్నీటి చెలమలు పెల్లు సాగాయి.

అతని బాధ చూడలేనిదానిలా లైటు తీసేసింది. కిటికీలో నుంచి వస్తు గుడ్డివెన్నెల అతనిమీద పడసాగింది.

స్రవంతి వచ్చి అతని దగ్గర నేలమీద కూర్చుంది. అతని భుజంమీ చేయి వేసింది. అతను ముఖంమీదనుంచి మోచేతులు తీశాడు. అతని కళ్ చీకటిగుహలో తిరుగాడే జంతువులా ఇప్పుడిప్పుడే కాస్త ఆ వెన్నెల చూడగలుగుతున్నాడు.

"రోహిత్! నువ్వు.. నువ్వు ప్రయత్నంచేస్తే ఈ యమకూపంలో ను బైటకి రాగలవు.." అనునయంగా అంది. ఆమె కంఠంలో ఆత్మీయతో, ఆ చేతి స్పర్శలో అనురాగమో కానీ, అతను వెంటనే ఆమె ఒడిలోకి ఒదిగిపో ఆమె గుండెలకి తల ఆనించుకున్నాడు. "స్రవంతీ! నాకు తెలుసు.. ఈ ప్రపంచంలో వెన్నెలకాంతి ఎంత అందంగా వుంటుందో, సూర్యోదయ ఎంత అద్భుతంగా వుంటుందో! కానీ, కానీ, ఆ అందచందా ఆనందించేందుకు నేను ఆ రోహిత్‌ని కాను! నేను... నేను... ఒక జీవచ్ఛవా

అతను హఠాత్తుగా ఏడ్చేశాడు. "ఐ వాంట్ టు డై! ఐ వాంట్ టు డై!" అతని దుఃఖం ఉప్పెనలా అతని శరీరాన్ని కదిల్చివేస్తోంది. స్రవంతిచెయ్యి అతని తల నిమరసాగింది. ఆ కోమలమైన స్పర్శ అఘాతంలో వున్న అతనికి చే అందిస్తున్నట్టుగా వుంది.

"రోహిత్!" అనురాగం నిండిన ఆమెపిలుపు, చీకటి కూపంలో ప అతని పీడితఆత్మకి 'చిరుదీపం'లా, వెలుగుని చూపిస్తున్నట్లుగా, దోవ తెలు తున్నట్టుగా వుంది. "రోహిత్!" మళ్ళా పిల్చింది.

అతను దీనంగా అన్నాడు. "స్రవంతీ! నాకు ఇందులోనుంచి బైట పడా వుంది. కానీ... కానీ... నావల్ల కావటంలేదు! నేను తట్టుకోలేకపోతున్నా



అటు ఆ మందులు వదలటం సాధ్యంగావటంలేదు. ఇటు మిమ్మల్ని, నాకోసం ఇంత చేస్తున్న మిమ్మల్ని బాధపెట్టలేకపోతున్నాను. నా పని త్రిశంకుస్వర్గంగా వుంది."

స్రవంతి ముఖానికి ముఖం దగ్గరగా పెట్టి చెవి దగ్గరగా మెల్లని స్వరంతో "రోహిత్!! నువ్వు కాస్త... కాస్త ఓపిక పట్టగలిగితే చాలు... డాక్టరుగారు చెప్పలేదూ! ఈ బాధ ఇలాగే వుంటుందని. ఇది ఓర్చుకుంటే, కొద్దిసేపటికి ఈ తపన తగ్గుతుందని."

"కొద్దిసేపా...?! ఎన్ని గంటలనుంచీ ఈ నరకం భరిస్తున్నాను నేను."

"అవును రోహిత్! నిజమే! నువ్వు భరించావు! నేను చూస్తూనే వున్నాను. అసలు నేనే చూడలేకపోతున్నాను. అయినా, ఒక్కటి బాగా మననం చేసుకో!ఆ బాధని తట్టుకుంటే, ఆ తర్వాత వచ్చే ఆనందం గురించి ఆలోచించు. నువ్వు మెల్లమెల్లగా మామూలు మనిషి అవటానికి అవకాశం వస్తోంది. ఈ అలవాటు ఒక్కనాటిది కాదుగా. దీన్ని వదిలించుకోవాలంటే, నువ్వు చాలా భరించాలి. కానీ ఇది మృత్యుముఖంలోకి వెళ్ళటంకాదు! అందులోనుంచి బైటకి రావడం. ఇది బాగా గుర్తుపెట్టుకో!"

"స్రవంతీ! నన్ను వదులు, చూడు నాకు ఎక్కిళ్ళు వస్తున్నాయి. నా శరీరంలో నరనరం గుంజేస్తోంది. నీకు తెలియదు నేనెంత చిత్రహింస అనుభవిస్తున్నానో!"

"నాకు తెలుసు రోహిత్" లేవబోతున్న అతన్ని స్రవంతి చేతులు బిగించి కదలకుండా చేసింది.

"వదులు నన్ను"

"వదలను."

"స్రవంతీ! చెబుతున్నాను. నావల్లకాదు."

స్రవంతి మాట్లాడలేదు. అతన్ని బిగియారా కౌగిలింతలో బిగించేసింది. అతను పెనుగులాడుతుంటే, హఠాత్తుగా స్రవంతి అతని నుదురుమీద ముద్దు పెట్టుకుంది. "మంచివాడివి కదూ! రోహిత్ చాలా మంచివాడు. స్రవంతి చెప్పిన మాట వింటాడు. బాధని భరిస్తాడు. అది రోహిత్‌కోసం కాదు, స్రవంతి కోసం. ఎందుకంటే రోహిత్, స్రవంతి మంచి స్నేహితులు. స్నేహితులైనవాళ్ళు

స్నేహితులకోసం అడిగింది చేయాలికదా" స్రవంతి నోటికి వచ్చినట్లు ఏదో మాట్లాడేస్తూ అతనిముఖం అంతా ముద్దులతో నింపేయసాగింది.

రోహిత్ హఠాత్తుగా నిశ్శబ్దంగా అయ్యాడు. అతని శరీరంలో ఆరాటం, పోరాటం, క్రమంగా స్రవంతి పెదవుల శక్తిముందు నిస్సహాయం అయి తగ్గిపోయాయి.

"రోహిత్! ఇది మనకి పెద్ద పరీక్ష. ఈ పరీక్షలో మనిద్దరం నెగ్గాలి. నేను నీకు తోడుగా వున్నాను రోహిత్. మనిద్దరం ఒకటి. నువ్వు ఇది భరించగలవు. ఆ శక్తి నీకుంది నాకు తెలుసు" అంటూ రోహిత్ తలని గుండెలకి అదుముకుని ముఖంతో అతని ముఖం కప్పేసింది.

రోహిత్ చిత్రంగా శాంతించాడు. అతని శరీరంలో ఆరాటం తగ్గి పసిపిల్లాడిలా, సొమ్మసిల్లినట్లుగా, ఆమె గుండెల్లో తల దాచుకున్నాడు. అతనికి ఎక్కిళ్ళు వస్తున్నాయి. ఈసారి అతను తను భరించలేనని ఫిర్యాదు చేయలేదు. ఆ బాధని భరించే శక్తి ఏదో అతనికి లభ్యం అయినవాడిలా ఆ యమయాతన పడుతున్న శరీరం తనది కాదన్నట్లుగా చూస్తుండిపోయాడు.

స్రవంతి తను కదలితే అతను ఎక్కడ మామూలుగా మళ్ళా గొడవ చేస్తాడోనని అలాగే కూర్చుండిపోయింది.

"స్రవంతి! నాకు... యిలా చాలా హాయిగా వుంది" అస్పష్టంగా అన్నాడతను.

"అయితే కదలకు మరి, ఇలాగే వుండు. నిద్రపోవటానికి ప్రయత్నించు. నీ మనసులో డ్రగ్ తీసుకోలేదనే ఆలోచన మానేసి ఇంకేదైనా ఆలోచించు."

"ఊహు! ఏమీ ఆలోచించాలని అనిపించటంలేదు."

"అయితే ఇలాగే వుండు మరి!" అతని తల నిమురుతూ అంది. వెచ్చని ఆమె గుండెల్లో, ఆమె చేతిస్పర్శ, ఆమె మృదుమధురమైన లాలింపు మాటలు రోహిత్‌కి తెలియని బలం చేకూర్చసాగాయి. అతనిలో నిరంతరం మండుతూ అశాంతి పాలుచేసే మహాగ్ని ఏదో ఆమె సమక్షంలో, ఆమె ఒడిలో ఆరి చల్లారిపోతున్నట్లుగా అనిపించసాగింది. అక్కడంతా నిశ్శబ్దం! ఆ నిశ్శబ్దంలో నుంచి ఆమె స్పర్శ ఒక ఆసరాగా వుంది. రోహిత్ ఆమె నడుంచుట్టూ చేయివేసి గట్టిగా బిగించి పట్టుకున్నాడు.

ఇద్దరూ చాలాసేపు అలాగే వుండిపోయారు.



# 17

రెండు రోజుల తర్వాత...

ఆరోజు హోలీ పండుగ. వీధిలో పిల్లలంతా వచ్చి స్రవంతిమీద, పక్కిల్లమీద రంగులు గుమ్మరించి వెళ్ళారు. వాళ్ళు వెళుతుండగా, బైటనుంచి ఇంట్లోకి వస్తున్న రోహిత్ ఎదురయ్యాడు. అతన్నికూడా పట్టుకుని రంగులు గుమ్మరించేశారు. అతను వద్దువద్దన్నా వినలేదు. వాళ్ళు నవ్వుతూ, కేరింతలు కొడుతూ, అరుస్తూ వెళ్ళిపోయారు.

స్రవంతి చీరచెంగుతో ముఖం తుడుచుకుంటోంది.

రోహిత్‌ని చూసి నవ్వుతూ, "చెప్పినా వినరు వాళ్ళు" అంది.

మొన్నరాత్రి ఆ సంఘటన జరిగిన తర్వాత రోహిత్ మర్నాడు స్రవంతి టీ తెచ్చి యిస్తుంటే చాలా మొహమాటంగా, ఆమెముఖం చూడలేనట్టుగా, తప్పు చేసినట్లుగా తల తిప్పేసుకున్నాడు. భోజనానికి పిలిస్తే రాలేదు.

"ఎందుకని?" స్రవంతి వచ్చి అడిగింది.

"ఆకలి లేదు."

స్రవంతి అతని దగ్గరకి వచ్చింది. అతను కుర్చీలో ముఖం అరచేతుల్లోకి వంచుకుని కూర్చున్నాడు.

"రోహిత్! భోజనానికిరా."

అతను మాట్లాడలేదు.

స్రవంతి అతని చెయ్యిపట్టుకుని చనువుగా లేవదీస్తూ "నువ్వు చేయకపోతే నేనూ తినను. నిజంగా చెబుతున్నాను" అంది.

అతను తల ఎత్తి చూశాడు.

అతని కళ్ళు చూసి స్రవంతి ఉలిక్కిపడింది. వర్ణించనలవిగాని వేదనామయంగా వున్నాయి.

"ఏమైంది?" అతని కళ్ళలోకి వెతుకుతున్నట్టు చూస్తూ అంది.

"నేను, నేనంటే అసహ్యం వేయటంలేదూ?" అతను చాలా తగ్గుస్వరంతో అడిగాడు.

"అసహ్యమా! ఎందుకు?"

"ఏమో! నాకు తెలియదు. నేనంటే ఎవరికీ ఇష్టం వుండదు" అ మళ్ళా తల దించుకున్నాడు.

స్రవంతి అతని తలమీద చేయివేసింది.

"ఎందుకలా అనుకుంటున్నావు? ఒక్కసారి గుర్తుచేసుకో. నువ్వంటే ఇ లేకపోతే అంకుల్ నీకోసం అంత తాపత్రయపడతారా! నువ్వంటే ఇ లేకపోతే నేను ఇలా స్నేహంగా వుంటానా! ఒక్కసారి నువ్వు ఆలోచించు

అతను మాట్లాడలేదు.

స్రవంతి చెయ్యిపట్టి లాగింది. "రోహిత్! భోజనానికిరా. ప్లీజ్ నీకోసం కూర్చున్నాను. ఆకలి వేస్తోంది."

అతను లేచి వచ్చాడు. మౌనంగా వంటయింట్లోకి వచ్చి, డైనింగ్ టేబిల్ ప్లేట్స్ పెట్టి, గ్లాసులతో మంచినీళ్ళు పెట్టసాగాడు. నాయర్‌గారు చేసిన అతను చేస్తున్నాడు. స్రవంతి అతన్ని గమనిస్తోంది. ప్లేట్స్ కడగటంలో, గ్లా శుభ్రంగా తుడిచిపెట్టడంలో అతనికి అవి అలవాటు అయిన ప వున్నాయి. బహుశా ఇతను ఏ హోటల్లోనో సర్వర్‌గా చేసి వుండవచ్చు. సర్వర్ చేసే పని యాంత్రికంగా వుంటుంది. రోహిత్ చేసేపని మ నాయర్‌లా "తన పని తను చేసే విధంగా" వుంది.

ఇద్దరూ కూర్చుని భోజనం చేస్తున్నారు. "అహహ! బంగాళదుంపల వద్దు, ఇది నీకు" అంది.

స్రవంతి అతనికోసం తేలికగా జీర్ణం అయ్యేవి శ్రద్ధగా కూరలు తెస్తుంది. ఆకుకూర రోజూ తప్పనిసరిగా వండుతుంది.

అతనికి ఇప్పుడిప్పుడే కొంచెం తిన్న అన్నం వంటపడుతోంది. కలుగుతోంది. స్రవంతి రెండురోజులు తనంతట తానే మాట్లాడి బిడియం పోగొట్టింది. రోహిత్ మామూలుగా అయ్యాడు.

"ఏమిటలా చూస్తున్నావు?" అంది రెట్టిస్తున్నట్లుగా.

"మనిషి ముఖానికి లోకం రంగుపూసి ఎంత వికృతం చేయగలదో ఆలోచిస్తున్నాను."

స్రవంతి కనుబొమ్మలెత్తింది. "అరె! అంకుల్ కాని యిక్కడ వుంటే, చప్ప కొట్టేవారు. హియర్, హియర్" అంటూ తనే కొట్టేసింది. "బుజ్జీ! నువ్వు



రోహిత్‌కి శాల్యూట్ చెయ్యి" అంది పక్కకి తిరుగుతూ. బుజ్జి ముఖంనిండా రంగులు నిండివున్నాయి. కళ్ళల్లో రంగులు పడడంతో కాలు ఎత్తి ముఖం గీరుకుంటోంది. స్రవంతి దాన్నిచూసి ఫక్కున నవ్వింది.

"శాల్యూట్ చెయ్యి బుజ్జీ" అంది.

"ఏం చేస్తుంది పాపం! దాని బాధలో అది వుంది" రోహిత్ బాత్‌రూమ్‌వైపు స్నానానికి వెళ్ళిపోయాడు.

అతను స్నానంచేసి వచ్చేసరికి అక్కడ అతని మంచంమీద కొత్తబట్టలు ప్యాంట్, షర్ట్ పెట్టివున్నాయి.

"ఇదేమిటి! ఇవి ఎక్కడివి?" అన్నాడు.

"అంకుల్ కుట్టించారు. అవేగాదు ఇదిగో" అల్మైరా తలుపు తెరిచి హేంగర్స్‌కి వేసినవి చూపించింది.

"అబ్బా! నామీద యింత డబ్బు ఎందుకు ఖర్చుపెట్టడం?" అన్నాడతను విరాగ్గా.

"అది ఆయన ఆనందం కోసమే" స్రవంతి చెంప అటూ యిటూ తిప్పి చూపిస్తూ "చూడు రోహిత్! అంకుల్ నిన్న నాకు యీ చెవుల కమ్మలు తెచ్చారు. నేను వద్దనలేదు. ఆనందంగా పెట్టుకున్నాను. ఎందుకో తెలుసా! ఆయన మనల్ని ఒక తండ్రిలా చూస్తున్నారు. మనం తీసుకోవటంలో తప్పులేదు. ఆయనని మనం కూడా బిడ్డల్లా ప్రేమగా చూస్తే చాలు. ఆయన అదికూడా కావాలని కోరరు. మనమే తెలుసుకుని యివ్వాలి" అల్మైరావైపు తిరిగి అక్కడ పెట్టిన తన బట్టలు తీసుకుంటూ, "రోహిత్! నీకు తెలుసో లేదో గాని, నాకు బాగా అర్థంఅయింది ఏమిటంటే, అంకుల్‌లాంటి మంచి మనసుగల మనిషి మనల్ని కావాలని అనుకోవటం, అదే నిజంగా మన అదృష్టంగా భావించాలి మనం. నువ్వు అనుకుంటావో లేదో కానీ నేనుమాత్రం అలాగే అనుకుంటాను" స్రవంతి బట్టలు తీసుకొని వెళ్ళిపోయింది. ఆ ఇంట్లో వున్నది ఒకే అల్మైరా. అందులోనే స్రవంతివి, నాయర్‌గారివి, రోహిత్ బట్టలు పెట్టి వున్నాయి.

స్రవంతి వెళ్ళిపోయింతర్వాత రోహిత్ ఒక్కక్షణం దీర్ఘంగా ఆలోచిస్తూ వుండిపోయాడు. తర్వాత ఏమనుకున్నాడో ఏమో ఆ బట్టలు తీసుకొని వేసుకున్నాడు. కాస్త వదులుగా వున్నాయి తప్ప బాగానే కుట్టి వున్నాయి.

గంట తర్వాత నాయర్‌గారు వచ్చారు. స్రవంతికూడా అప్పటికే స్నాన తల ఆరబెట్టుకుంటోంది. బుజ్జికి నీళ్ళుపోసింది. బుజ్జి ఎండలో పడు శరీరం ఆరబెట్టుకుంటోంది.

"వంట చేస్తాను అంకుల్. ఈ పిల్లలు వచ్చి నన్ను, ఇంటినీ రంగుల ముంచెత్తేశారు. ఇల్లు శుభ్రంచేసి, నేను స్నానంచేసేసరికి ఈ టైమ్ అయింది వంట ఇంట్లోకి వెళుతూ అంది.

రోహిత్ గదిలోనుంచి వచ్చాడు.

నాయర్ కొత్తబట్టలు వేసుకొని నీట్‌గా వున్న అతన్ని చూసి ఒక్క ఆనందాశ్చర్యాలతో అలాగే నిలబడిపోయాడు.

తలకి స్నానంచేసి, నీట్‌గా వున్న బట్టలతో శుభ్రంగా వున్న ఈ రోహి ఆ బవిరిగడ్డంతో, చిరిగినబట్టలతో వున్న రోహిత్‌కి పోలిక లేదు. అనారోగ్య వంగిపోయిన అతని భుజాలు యిప్పుడిప్పుడే కాస్త ఆరోగ్యం చక్కబడి ఒక బరువు పెరగడంతో నిటారుగా అయినాయి.

"గుడ్‌మార్నింగ్ అంకుల్" అన్నాడతను.

"గుడ్‌మార్నింగ్. వెరీ వెరీ గుడ్‌మార్నింగ్ రోహిత్."

ఆయన దగ్గరకి వచ్చి సంబరంతో రోహిత్ చెయ్యి పట్టుకుని కరచాల చేస్తూ వూపేశారు.

"థ్యాంక్‌యూ" అన్నాడు రోహిత్.

"దేనికి?" ఆశ్చర్యంగా అడిగారు.

"ఇవి నాకు తెచ్చినందుకు" బట్టలు చూపిస్తూ అన్నాడు.

"అరెరె! ఇదేమిటి! దానికి థ్యాంక్స్ చెప్పటమా! నువ్వేమైనా నా పరాయివాడివా? రోహిత్! నన్ను పరాయివాడిగా చూడకు. తెలిసిందా! నా ఎప్పుడైనా థ్యాంక్స్ చెప్పావంటే, నేను అది 'ఇన్సల్ట్' క్రింద నా చెంప నువ్వు ఈడ్చికొట్టినట్టుగా తీసుకుంటాను."

నువ్వు ఇంకా నాకు అది కావాలి, ఇది కావాలి అంటే చాలా సంతోషం అన్పిస్తుంది.

స్రవంతి అక్కడికి వచ్చింది. ఆయనకి బి.పి. వుండటంవల్ల, సంతో వచ్చినా, బాధ వచ్చినా ఉద్రేకం వచ్చేస్తుంది.



ఆయన్ని అలాంటి సమయంలో ఏదో ఒకటి చెప్పి శాంతపరుస్తుంది.

"అంకుల్, ఈరోజు భోజనంలోకి స్పెషల్ ఏదైనా చేయనా? ఏంకావాలి చెప్పండి" అంది.

"రోహిత్‌ని అడుగు" అన్నారాయన. మళ్ళా అంతలోనే యింకా ఆ సంతోషంలోనే ఉత్సాహంగా "నో! ఈరోజు మనం ఇన్‌డోర్ వద్దు. అవుట్‌డోర్‌కి వెళ్దాం. వంట చేయనవసరంలేదు. హోటల్‌కి వెళ్ళి భోజనం చేద్దాం" అన్నారాయన.

"ఎందుకు అంకుల్! క్షణంలో చేసేస్తాను నేను" అనబోతుంటే, ఆయన చూపుడువేలును చూపించాడు. "నో! ఎ బిగ్ నో!మనం హోటల్‌కి వెళ్ళి సెలబ్రేట్ చేసుకోవాల్సిందే."

"సెలబ్రేషనా?"

"అవును."

"దేనికి?"

"నేను చాలా ఆనందంగా వున్నాను" ఆయన రోహిత్ భుజంచుట్టూ చేయి వేస్తూ అన్నారు.

"అంకుల్! నేను ముందే చెబుతున్నా! నాకు ఐస్‌క్రీం కావాలి."

"మీరిద్దరూ ఏది కావాలంటే అది. పదండి!" అన్నారాయన ఆనందంగా.

## 18

ముగ్గురూ హోటల్ "నయాగరా'కి వచ్చారు.

స్రవంతి, రోహిత్ ఇద్దరినీ చెరోవక్కా కూర్చోపెట్టుకుని భోజనం చేశారాయన. ఈరోజు ఎందుకోగానీ, ఆయన జీవితంలో ఈ భోజనం చాలా తృప్తిగా, ఆనందంగా అన్పించసాగింది. భోజనం చేస్తున్నంతసేపూ, తన మిలట్రీ జీవితంలో ఎదురైన సంఘటనలు, జోక్స్ కొన్ని చెబుతూ వాళ్ళిద్దరినీ నవ్విస్తున్నారు.

ఇంతలో బిలబిలలాడుతూ, ఐదారుగురు అమ్మాయిలు అక్కడికి వచ్చారు. "రమ్యా! మన ఫేవరేట్ స్పాట్ ఇది. మనం యిక్కడే కూర్చుందాం" అంది ఒక అమ్మాయి. "ఓ.కె. యార్" అంది రమ్య. వాళ్ళందరూ ఒకరికిమించి

ఒకరు పోటీపడినట్టుగా డ్రెస్‌లు, జుట్టు అలంకరణలు, నగల ధారణ
పక్క టేబిల్స్ దగ్గర వున్న వాళ్ళందరూ వాళ్ళ వాళ్ళ మాటలు మరిచి
వీళ్ళవైపే చూసేలా వున్నారు వాళ్ళు.

"రాత్రి పార్టీలో లేటయిందని మా మమ్మీ బాగా తిట్టింది రమ్యా"
అమ్మాయి ఫిర్యాదు చేసింది.

"రూపా! నువ్వు ఒట్టి ఇడియట్‌వి! మీ మమ్మీని నీ జీవితం ఆలా
చేయనిస్తావేమిటి? నేనయితేనా! మా మమ్మీని ఒక్కదాంట్లో కూడా
అడగను. నేను అసలు మా ఇంట్లో ఎవరికీ ఆన్సరబుల్ కానేకాను
కాకుండా చూసుకుంటాను. మా మమ్మీకి నేనంటే హడల్. ఏమైనా
ఇంట్లో అన్నం మానేస్తానని భయం" అంది రమ్య. "బేరర్" అంటూ
అందరికీ ఐస్‌క్రీం ఆర్డర్ ఇచ్చింది.

"చాల్లే తల్లీ! మీ మమ్మీసంగతి నాకు చెప్పకు. మా ఇళ్ళకి ఫోన్లు చే
అమ్మలతో గొడవపెట్టి, మేమేదో నిన్ను పాడుచేసేస్తున్నాం అని మావా
మమ్మల్ని తిట్టిస్తుంది. నీ ఎదురుగానేమో అమ్మా, తల్లీ అంటుంది."

"ఆవిడ ట్రిక్ నాకు తెలుసు యార్. అందుకే నాకు బోర్. ఐ హేట్
అందుకే ఆవిడంటే అసలు నాకు పడదు" అది రమ్య.

"రమ్యా! నీకేంతల్లీ! నువ్వు ఎన్నయినా చెప్పు. మీ మమ్మీ, డాడీ
ఎదురు చెప్పరు. నీకిష్టంలేని పని చేయటానికి సాహసించరు. మా
డాడీ వున్నారే. అబ్బ! వాళ్ళతో చెడ్డ కష్టం. నాకు తెలియకుండా
కొడుకుతో సంబంధం సెటిల్ చేసేస్తున్నారు. ఇది తెలిసి, నానా గొడ
అప్పుడు మానారు."

"అది నీ తప్పు యార్! అసలు పెళ్ళి చేసుకునేది మనమా?
అతను అంత నచ్చితే వెళ్ళి ఆవిడని చేసుకోమను. పెళ్ళి అంటే,
మొద్దుల్లా, పెద్దవాళ్ళు కట్టబెట్టిన వెధవలని కట్టుకోవటానికి మనం
ఎడ్యుకేషన్ లేని బ్రూట్స్ అనుకుంటారేమో!" అంది రమ్య తీవ్రంగా.

రమ్యని చూస్తుంటే ఆ అమ్మాయి మాట్లాడే ధోరణీ, మిగతా అ
ఆసక్తిగా, శ్రద్ధగా వినే ఆ తీరు, ఆ గ్రూప్‌కి రమ్య లీడర్ అని తెలు

ఇంకో అమ్మాయి అంది. "మా ఇంట్లో కూడా ఇదే గొడవ. నన్ను
వాడు దొరికితేనే చేసుకుంటాను. కాకపోతే నాకసలు పెళ్ళేవద్దు.



కుంటాను. ఆ మాట చెప్పేశాను. మా అమ్మమ్మ ఒకటే గోల. పెళ్ళి చేసు
కోకుండా యిలాగే వుండిపోతావా అని. ఆవిడకి 12వ ఏట పెళ్ళి అయింది.
పదిమంది పిల్లల్ని కంది. నేనుకూడా అలా చేయాలని ఆవిడ తాపత్రయం.
'ఆడదానికి పెళ్ళి, పిల్లలు ముఖ్యమే అమ్మా' అంటూ నా వెంట పడుతుంది"
రూప అన్న ఆ తీరుకి అందరూ ఘొల్లున నవ్వారు.

"నా ఇష్టం వచ్చిన అతన్ని ఎవరికీ చెప్పకుండా చేసుకుని మా ఇంట్లో
వాళ్ళందరికీ షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వదలచుకున్నాను" అంది రమ్య.

"మాకు కూడా చెప్పవా?" అంది కళ్యాణి.

"రమ్య చెప్పాలా? మనకు తెలియదా ఏమిటి? ఆ గై ప్రదీపే కదా!"

"ఈ మధ్య రాజేష్‌కూడా చాలా ఇష్టపడుతున్నాడుకదా!" అంది ఇంకో
అమ్మాయి.

'అయితే ఇంత స్నేహితులు అయివుండీ మనకి కూడా సస్పెన్స్ అన్నమాట'
అంది రూప. అందరూ మళ్ళీ నవ్వారు. బేరర్ భోజనం తెచ్చాడు.

రోహిత్, స్రవంతి, నాయర్‌గారి భోజనం అయిపోయింది. స్రవంతి వెంటనే
బాగ్ తెరిచి, రోహిత్ మందులు తీసి ఇచ్చింది.

ఇది చూసి నాయర్‌గారు సంతోషపడ్డారు. "చూశావా రోహిత్! నేను
సంతోషం వచ్చినా, కోపం వచ్చినా నేను చేయాల్సిన పన్లు మర్చిపోతాను.
స్రవంతి అలాకాదు" అన్నారు ప్రశంసగా.

రోహిత్ బుద్ధిమంతుడిలా, స్రవంతి యిచ్చిన మందు వేసేసుకున్నాడు.

నాయర్‌గారు బేరర్‌ని బిల్లు తెమ్మని చెప్పారు.

రోహిత్ లేచి బైటకి వెళ్ళాడు.

నాయర్‌గారు ఆదుర్దాగా చూస్తుంటే స్రవంతి "భయపడకండి అంకుల్!
రోహిత్ ఎక్కడికీ వెళ్ళడనే అనుకుంటున్నాను" అంది.

ప్రక్కటేబిల్ దగ్గర రమ్యావాళ్ళు మళ్ళీ ఏదేదో తల్లులగురించి కామెంట్
చేస్తున్నారు. నాయర్‌గారు స్రవంతితో మెల్లనిస్వరంతో. "వీళ్ళకి తల్లులగురించి
తప్ప వేరే టాపిక్ లేనట్టుందే. చూడమ్మా! ఆ వేషభాషల్లోనే మార్పు! మనుసుల్లో
లేదు. ఒట్టి అమ్మలక్కలు, ఈ వయసునుంచి ఒకరిని గురించి చెప్పుకోవటం,
అందులో సంతోషం పొందటం ప్రారంభం అవుతుంది. అటు పెద్దవాళ్ళని
చూస్తే వాళ్ళు సాంప్రదాయపు చాదస్తాలతో, ఇటు చిన్నవాళ్ళని చూస్తే, వీళ్ళు

అధునాతనపు మోజుతో! మొత్తానికి పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అం గుడ్డివాళ్ళలా వెళుతున్నారే తప్ప అటు సాంప్రదాయంలో మంచిని స్వీకరించి, ఇటు అధునాతనంలో వసతిని, సౌలభ్యాన్ని గమనించి, ఫ చేసుకుని జీవితం సుఖంగా గడపటానికి ప్రయత్నిస్తున్నవారు తక్కువమంది కన్పిస్తున్నారు. చూడమ్మా! ఆ నీలంగళ్ళ షర్ట్ అమ్మాయి మా విన్నావుగా! తనని ఇష్టపడేవాడు దొరికితేనే పెళ్ళిచేసుకుంటుందట వయసులో అలాగే అన్పిస్తుంది. ఒక 50 ఏళ్ళు వచ్చింతర్వాత ఏదో పెళ్ళి అయినా ఎందుకు చేసుకోలేదు అని బాధపడే సమయం వ నేనుకూడా ఒకప్పుడు ఆ అమ్మాయిలాగా అప్పుడప్పుడు అనుకునే అసలు పాపం ఈ పిల్లల తప్పేంలేదమ్మా! దీనికంతటికీ అసలు మూలకా ఈ పెద్దవాళ్ళే! తల్లితండ్రులు ఈ రోజుల్లో చాలామంది ఏం చేస్తున్నా పిల్లల మీద వాళ్ళకి వున్న ప్రేమ చూపిస్తున్నాం అనుకుంటూ చేస్తుంటారు. అసలు జీవితం అంటే ఏమిటో తెలియకుండా పిల్లల్ని 'స్వర్గం' లాంటి సుఖం ఏర్పరచి అందులో వుంచాలని తాపత్రయపడ జీవితంలో కష్టసుఖాలు గమనించే ఛాన్స్ ఇవ్వరు. ఎంతసేపూ పిల్లలకే పిల్లలకీ కూడా తామే భవిష్యత్ నిర్ణయం చేసేసి, రాచబాటలు వేశామం అదేమంటే, మా రక్తమాంసాలు మీకు ధారబోస్తున్నాంకదా, ఇంతకంటే కావాలీ అంటారు. పంచభక్ష్య పరమాన్నాలు ఎంత గొప్పవైనవి అ కావచ్చు. అవి రోజూ బంగారు పళ్ళెంలోపెట్టి అందిస్తే అవంటే వె పుడ్తుందే తప్ప ఇష్టం పెరగదు. ఆలోచిస్తే ఈ చిన్నవాళ్ళు స్వతంత్రం, స్వతం అంటూ గోలపెట్టేది అసలు ఇందుకేనేమో అన్పిస్తుంది. తల్లితండ్రులు సంపాయించి ఇచ్చినా, తమంతట తాము కష్టపడి సంపాయిస్తేనే అం వచ్చే థ్రిల్, ఆ కిక్ ఇందులో రాదు. అది ఈ పెద్దవాళ్ళు మర్చిపో మేమింత చేసినా, వీళ్ళు ఎందుకిలా చేస్తారు అని వాపోతారు. ఫారి హిప్పీ కల్చర్ ఇలాగే మొదలయింది. మిలియనీర్ కొడుకు వచ్చి గో ఒక గుడిసెలో వుంటూ, ఇది చాలా ఆనందంగా వుంది అనుకుంటా డాక్టరుగారు చెప్పింది ఎంతో నిజం. పిల్లల్ని వారి భవిష్యత్ వారు నిర్ణ కోవటంలో పెద్దవాళ్ళు సాయపడాలే తప్ప మేం పనిచేస్తాం అనకూ



ప్రతి మనిషి శరీరంలో "శక్తి" అనేది "శ్రమ"గా ఖర్చు అయిపోవాలి. అలా కాకుండా ఆ శక్తి పేరుకుపోతే అదీ ప్రమాదమే!" ఆయన చెబ్తూనే వున్నారు కానీ, మధ్యమధ్యలో రోహిత్ కోసం ఆదుర్దాగా చూస్తున్నారు.

బేరర్ బిల్ తెచ్చాడు. నాయర్‌గారు చాలా ఉదారంగానే అతనికి టిప్ వదిలారు.

రమ్యా వాళ్ళు కూడా లేచారు. బిలబిలలాడుతూ బైటకి వెళ్ళిపోయారు.

స్రవంతి, నాయర్‌గారు బైటకి వచ్చారు.

అక్కడ రోహిత్ స్థంభానికి భుజం ఆనించి, చేతులు పాంట్‌జేబుల్లో పెట్టుకుని నిలబడి వున్నాడు.

అక్కడ మాలి చెట్లని కత్తిరిస్తుంటే, తదేకంగా చూస్తున్నాడు.

"రోహిత్!" నాయర్‌గారు దగ్గరకు వచ్చి భుజంమీద తట్టాడు.

"ఆ?!!" అతను ఉలికిపాటుగా తిరిగి చూశాడు.

"ఏ లోకంలో వున్నావు? అంత ఉలిక్కిపడ్డావు?" అన్నారు.

"ఏంలేదు."

రమ్య అక్కడ స్కూటర్ స్టార్ట్ చేస్తోంది. అది స్టార్ట్ కావడంలేదు. రూప వెంటనే అక్కడ మెట్లమీద ఉస్సురని కూలబడి బాగ్ నెత్తిమీద పెట్టేసుకుని, "అయిందీ! నీ బండి మొండికేసిందీ. మనం ఇక సినిమాకి వెళ్ళినట్టే" అంది నిరుత్సాహంగా. మిగతా అమ్మాయిలు టి.వి.యస్‌లు, లూనాలు ఆపుకుని కూర్చున్నారు.

"ఏమైంది యార్?" ఒక అమ్మాయి దగ్గరకి వచ్చింది.

"ఈరోజు మనకి సినిమాలేదు" అంది రూప.

"అపశకునాలు పలికావంటే చంపేస్తా" అంది రమ్య ఎగిరెగిరి కాలితో కిక్ యిస్తూ. అది బర్రుమనలేదు.

నాయర్‌గారు, రోహిత్, స్రవంతి వెళ్తున్నారు.

"అతన్ని అడుగుదామా?" రూప కన్నుగీటింది.

రమ్య కొంటెగా నవ్వుతూ తలూపింది.

రూప అతని వెనక పరుగెత్తింది. "సర్! సర్! ప్లీజ్! కాస్త హెల్ప్ చేయరూ?"

ముగ్గురూ వెనక్కి తిరిగారు.

"స్కూటర్ ఆగిపోయిందండీ. కాస్త..."

నాయర్‌గారు వెంటనే ఇబ్బందిగా చూస్తూ "నాకు స్కూటర్ నడపటం వచ్చుగానీ, ఆగిపోతే బాగుచేయటం రాదమ్మా!" ఎంతో నిజాయితీగా అసమర్థతని ఒప్పుకుంటూ చెప్పేశారు.

"సర్! మీరు?" రోహిత్‌ని అడిగింది.

అతను చూస్తున్నాడు.

"ప్లీజ్!" అంది.

స్రవంతి "అతనికి రాదు" అని చెప్పబోతోంది.

రోహిత్ స్కూటర్‌వైపు వెళ్ళసాగాడు. స్రవంతి మాటలు నోటిలో ఆగిపోయినాయి. ఆశ్చర్యంగా నాయర్‌వైపు చూసింది.

అప్పటికే ఆయన రెట్టింపు ఆశ్చర్యంతో స్రవంతివైపు ప్రశ్నార్థకంగా చూస్తున్నారు.

రోహిత్ దగ్గరకి రాగానే రమ్య స్కూటర్ వదిలేసి పక్కకి నిలబడింది.

అతను దాన్ని చూశాడు. స్టార్ట్ చేయబోయాడు. కాలేదు. వైర్లు సరిచేశాడు. మళ్ళీ స్టార్ట్ చేయటానికి హాండిల్ పట్టుకున్నాడు. రమ్య అతని చేయి చూసింది. కుడిచేతికి మధ్యవేలు క్రింద పెద్ద పుట్టుమచ్చ.

రమ్య ఆశ్చర్యంగా అతని చేతిమీద ఆ పుట్టుమచ్చని, అతని ముఖాన్ని మార్చిమార్చి చూసింది.

అతను రమ్యని చూడటంలేదు. స్కూటర్ స్టార్ట్ చేశాడు. అది వెంటనే స్టార్ట్ అయింది. చుట్టూ నిలబడి మూగివున్న అమ్మాయిలు అందరు సంతోషంగా చప్పట్లు కొట్టేశారు.

"థ్యాంక్యూ సర్!" అంది రూప. అతను వెళ్ళిపోతున్నాడు. రమ్య ఇంకా తికమకగా అతనివైపే చూస్తోంది.

రోహిత్ వెళుతూంటే అమ్మాయిలందరూ కోరస్‌గా గొంతెత్తి "థ్యాంక్యూ సర్!" అన్నారు.

రోహిత్ ఆ అరుపులని, చిలిపి చేష్టలని కించిత్తు కూడా లక్ష్యపెట్టలేదు.

స్రవంతి, నాయర్‌గారు ఆనందాశ్చర్యాలతో చూస్తున్నారు. రోహిత్ దగ్గరికి రాగానే ఆయన భుజంమీద తట్టారు. వాళ్ళు వెళ్ళిపోతుంటే, రమ్య ఇంకా కన్నార్పకుండా ఆశ్చర్యంగా, నమ్మలేనట్టుగా అటే చూస్తోంది.

"ఏమిటే అలా చూస్తున్నావు?" కళ్యాణి రమ్య కళ్ళముందు చేతివేళ్ళు ఆడించింది.



రమ్య ఇంకా అలాగే చూస్తూ అంది. "కళ్యాణి! శరీరంమీద ఒకేచోట, ఒకే ఆకారంగా, యిద్దరు మనుష్యులకి పుట్టుమచ్చ వుండటం సాధ్యం అంటావా?"

"అంటే ఏమిటీ?" అంది.

"నేను చెప్పానే అప్పుడు! మా క్వారీనుంచి వస్తుంటే ఒకతను..."

"ఆ! ఆ! క్లింట్ యీస్ట్‌వుడ్..." అందరూ యీ పేరు వినగానే చుట్టూ మూగారు.

"అతని చేతిమీద అచ్చు ఇలాగే, పుట్టుమచ్చ వుంది."

"ఆ! నిజంగానా! కానీ ఇతను ఇలా వున్నాడేమిటి? అతను అచ్చు క్లింట్ ఈస్ట్‌వుడ్‌లా వున్నాడన్నావుగా."

రమ్య నాలిక కొరుక్కుంది.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను."

"బహుశా వీళ్ళిద్దరూ కవలపిల్లలేమో" అంది రూప.

"అయివుండవచ్చు. నాకూ అలాగే అన్పిస్తోంది. ఇతని ముఖంకూడా కాస్త పొడుగ్గానే వుంది. ముక్కు కొంచెం అలాగే వుంది."

"అరెరె, మొదటే చెప్పివుంటే, అతన్ని పట్టుకుని అతని బ్రదర్ వివరాలు అడిగి వుండేవాళ్ళమే!" ఇంకో అమ్మాయి చాలా బాధపడింది.

ఒక అమ్మాయి గేటువరకూ పరిగెత్తి నిరాశగా తిరిగివస్తూ, "బ్యాడ్‌లక్ యార్. వాళ్ళు లేరు. వెళ్ళిపోయారు" అంది.

"ఎలాగైనా సరే! ఇతని అడ్రస్ తెలుసుకోవాల్సిందే..." అంది రూప.

అందరూ తల వూపారు. రమ్య ముఖంలో ఉత్సాహం వచ్చింది. 'తెలుసుకోండి. తెలుసుకోండి' మనసులో, లోలోపల అనుకుంది. వాళ్ళని ఫూల్స్ చేశాననే ఆనందం ఆమెకళ్ళలో నాట్యం చేస్తోంది.

స్కూటర్లు వరసగా సినిమాహాలుకి బైలుదేరాయి.

## 19

సత్యంగారి మరదలి పెళ్ళి ఖాయం అయింది. పెళ్ళి రెండురోజుల్లోకి వచ్చేసింది. ఆ వీధిలో ఎవరింట్లో ఏ శుభకార్యం అయినా, అందరూ తలో ఒక పని సాయం చేస్తారు.

స్రవంతి సత్యంగార్కి పెళ్ళిపందిరినిండా అలంకరించేదుకు, రంగుకాగితాల దండలు తయారుచేసి ఇస్తానని చెప్పింది.

'ఆసరా' నుంచి శేషు, అంజమ్మ సాయం చేయటానికి వచ్చారు. ని
నుంచీ అదే పని.

స్రవంతి పెరట్లో బాదంచెట్టు క్రింద చాపవేసి రంగుకాగితాలు కత్తి
పోస్తోంది. అంజమ్మ, శేషు వాటిని అంటిస్తున్నారు. కళ్ళు కనబడకపోయి
శేషు ఆ పనిని ఎంత సులభంగా చకచకా చేసేస్తున్నాడో!

కుక్కపిల్ల వారికి దగ్గర్లో కూర్చుని, చిరిగిపోతే పడేసిన రంగుకాగితా
నోటితో పీకుతూ ఆడుతోంది.

స్రవంతి లేచి ఇంట్లోకి వచ్చింది. ముందుగదిలో రోహిత్ వున్నాడు. అ
సిగరెట్ లైటర్‌తో ఏవో కాగితాలు అంటించి మంటపెడుతున్నాడు. 'ఏమి
చప్పున దగ్గరకొచ్చింది. ఆ కాగితాలు చూసిన స్రవంతి నిశ్చేష్టురాలైంది

అవి మాధవ్‌నాయర్‌గారు కొద్దిరోజులక్రితం లైబ్రరీనుంచి తెచ్చి
పుస్తకాలు. 'డ్రగ్‌ఎడిక్ట్, అతని పూర్వాపరాలు' అనే అంశంమీద రెండు
మంచి పుస్తకాలు. ఒకసారి రాత్రివేళ ఆయన టేబిల్‌లైట్ దగ్గర కూ
శ్రద్ధగా వాటిని ముందేసుకుని ఈ లోకమే మర్చిపోయినట్టుగా, వాటి
మునిగిపోయి చదువుతుంటే, స్రవంతి "ఏమిటి ఆ పుస్తకం" అంటూ ద
వచ్చి అడిగింది.

అది డ్రగ్‌ఎడిక్ట్ గురించి పుస్తకం. అసలు ఈ డ్రగ్స్ ఎన్నెన్ని రకాలున్నా
అవి ఎక్కడెక్కడ ఏ దేశాల్లో విరివిగా వ్యాప్తిలో వున్నాయో, మనదేశ
ఎక్కడ సులభంగా దొరుకుతున్నాయో, అన్ని వివరాలు వాటి పుట్టుపూ
రాలు, వాటిని వాడిన ఆ పేషెంట్స్ గురించిన లక్షణాలూ వున్నాయి.

"ఈ పుస్తకాలు ఎక్కడివి మీకు?" అని అడిగింది స్రవంతి.

"లైబ్రరీలో, వెతికి వెతికి తెచ్చానమ్మా. రామ్మా ఇలా కూర్చో" అం
స్రవంతిని కూర్చోపెట్టి అక్కడక్కడా వివరాలు చదివి విన్పించారు. కొ
ఆసక్తిగానే వున్నా కొన్ని బోర్‌గా అన్పించినాయి. స్రవంతి ఆవులింతలు
వెళ్ళి నిద్రపోయింది. మధ్యలో మెలకువ వచ్చి చూస్తే ఆయన ఇంకా టేబి
దగ్గర అవే చదువుతూ కన్పించారు. కానీ అవి రోహిత్ కంటబడకు
ఆయన దాచేసేవారు.

ఈ రోజు తనే రంగుకాగితాలు కత్తిరించటానికి కత్తెరకోసం వెతకు
డ్రాయర్‌లో వున్న వాటిని తీసి బైటపెట్టి మర్చిపోయి పెరట్లోకి వెళ్ళి



అవి లైబ్రరీ పుస్తకాలు.

స్రవంతికి కోపం, ఆవేశం వచ్చేసినాయి. "రోహిత్! ఏమిటిది?" చప్పున
ఆర్పబోతుంటే, తను స్రవంతిని రెక్కపట్టుకుని ఇవతలికి లాగేశాడు. స్రవంతిని
అతను కదలనీయలేదు. అతన్నుంచి విడిపించుకోవడం సాధ్యంగాలేదు.

స్రవంతికి కోపం వచ్చింది. "నీకసలు బుద్ధుందా? వాటి ఖరీదు ఎంతో
తెలుసా? సత్యంగారి కార్డ్‌మీద బ్రిటిష్ లైబ్రరీనుంచి తెచ్చినవి. ఇప్పుడెలా?
ఎంత డబ్బు కట్టాలో ఏమిటో? అయినా నీ సొమ్మేం పోయింది? డబ్బు
కష్టపడి నిన్ను తెచ్చి ఇమ్మంటే అప్పుడు తెలిసివస్తుంది" అంటూ అరిచేసింది.

స్రవంతి జబ్బమీద వున్న అతని చేతివేళ్ళు కోపంగా మరింత గట్టిగా
బిగిసినాయి. "డబ్బు నేను యిస్తానులే" అన్నాడు.

"ఆ! ఇస్తావు. ఎక్కడనుంచి తెచ్చి! కార్ల వెంటబడి అడుక్కునా? ఇళ్ళలోపడి
దొంగతనం చేసా?" తీవ్రంగా అడిగింది. అతని కళ్ళు క్షణం రెపరెప
లాడినాయి.

స్రవంతి జబ్బమీద వున్న అతని చేతివేళ్ళు మెల్లగా వదులు అయినాయి.
అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

స్రవంతి పరుగెత్తి వాటిని చూసింది. దాదాపు అన్నీ కాలి బూడిద
అయిపోయినాయి.

"అయ్యయ్యో" మొత్తుకుంది.

రాత్రి తొమ్మిది గంటలు అయింది. రోహిత్ ఇంటికి రాలేదు.
మాధవ్‌నాయర్‌గారు చేతులు వెనక్కి కట్టుకుని, వరండాలో అటూ ఇటూ
కాలుగాలిన పిల్లిలా పచార్లు చేస్తున్నారు.

ఆయన సాయంత్రం ఇంటికి రాగానే స్రవంతి ఎదురు వచ్చేసి 'అంకుల్'
అంటూ జరిగినదంతా చెప్పేసింది. ఆయన వెంటనే పుస్తకాల ధర ఎంత
వుంటుందా అని భయపడుతూ అంచనా వేయలేదు.

"రోహిత్ వెళ్ళి ఎంతసేపయింది?" అని అడిగారు.

స్రవంతి చెప్పింది. మూడుగంటలకి వెళ్ళినవాడు తొమ్మిది గంటలు
అవుతున్నా ఇంటికి రాలేదు. ఆయన అప్పటికప్పుడు వెళ్ళి వెతికి వెతికి
తిరిగి వచ్చారు.

"రోహిత్ ఎక్కడా కనిపించలేదమ్మా! ఆ డ్రగ్ ఫ్రెండ్స్ దగ్గర లేదు. కార్డ్స్ లేదు. మామూలుగా వుండే చోటులన్నీ వెతికి వచ్చాను" అన్నారు. ఆయ ముఖం చూస్తుంటే, స్రవంతికి తనెంత పొరపాటు చేసిందో అర్థం కాసాగిం

రోహిత్ ఇంకా మామూలు కాలేదా! తనే తొందరపడి ఆవేశంలో ఏదే అనేసింది. తను అన్నమాటలు దాచకుండా అంకుల్‌కి చెప్పేసింది.

"అలా అనకుండా వుండాల్సిందమ్మా" అన్నారాయన.

ఆయన భోజనం చేయలేదు. తిరిగి తిరిగి వచ్చారేమో అలసటగా వున్నార ఎప్పుడూ జోక్స్ వేస్తూ నవ్వుతూ వుండే ఆయన ఎప్పుడూ వుండనం సీరియస్‌గా వున్నారు. బట్టలు మార్చుకుని మళ్ళా వరండాలో పచా చేయసాగారు.

స్రవంతి అక్కడికి వచ్చింది.

గుమ్మం పట్టుకుని నిలబడి "అంకుల్" అంటూ పిల్చింది.

"ఏమిటమ్మా?" అన్నారాయన.

"క్షమించండి అంకుల్! నేను తొందరపడ్డాను..." బాధగా అంది. కళ్ళ నీళ్ళు తిరుగుతున్నాయి.

"అబ్బే! అదేమిటి? అలా అనుకోవద్దు" అన్నారాయన. కాస్త ఆగి "మన కావాలి అనుకుంటే రోహిత్ తిరిగి వస్తాడు... అవసరంలేదు అనుకుం రాడు. ఆ నిబ్బరం నేను తెచ్చుకుంటున్నాను" అన్నారు.

రాత్రి పదకొండు గంటలు అవుతుండగా రోహిత్ వచ్చాడు.

మాధవ్‌నాయర్ సంతోషంగా ఎదురెళ్ళబోయి, తమాయించుకుని కుర్చీలో వుండిపోయారు.

అతను లోపలికి వచ్చి సరాసరి పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కు వచ్చాడు.

వెళ్ళి పడుకుంటుంటే నాయర్‌గారు పిల్చారు.

"రోహిత్! అన్నం తిందాంరా!"

"న్నాకు ఆకలి లేదు."

"స్రవంతి నాకు అంతా చెప్పింది. పుస్తకాలగురించి నువ్వు బాధ పెట్ట కోవద్దు. నీకిష్టంలేదు తగలపెట్టేవు. అంతే!"



అతనేం మాట్లాడలేదు.

నాయర్‌గారు తర్కించలేదు.

తర్కిస్తే మాటకి మాట పెరిగి ఏం గొడవ అవుతుందో అని ఆయన భయం. ఇంటికి వచ్చాడు. కంటికెదురుగా వున్నాడు. అంతేచాలు.

ఆ పూట ఎవ్వరూ భోజనం చేయలేదు.

❖ ❖ ❖

మూడు రోజుల తర్వాత...

స్రవంతి టేబిల్ దగ్గర కూర్చుని ఉత్తరం వ్రాస్తోంది.

టేబిల్‌మీద ఎదురుగా సడన్‌గా వచ్చి వందరూపాయల కాగితాలు నాలుగు రెల్లాచెదురుగా పడ్డాయి. తలెత్తి చూసింది.

ఎదురుగా రోహిత్ నిలబడి వున్నాడు. అతన్ని, డబ్బుని మార్చిమార్చి చూసింది.

"ఏమిటిది?"

"పుస్తకాలకి డబ్బు."

స్రవంతి ఏదో అనబోయి, పెదవులు కదిలి అంతలోనే మాట గొంతులోకి మింగేసింది.

"భయపడకు! నేను ఈ డబ్బు ఏ కార్లదగ్గర అడుక్కుని తీసుకురాలేదు. ఏ ఇంట్లోనూ దొంగతనం చేసి తేలేదు."

స్రవంతి కళ్ళల్లో చివ్వున నీళ్ళు చిమ్ముకుని వచ్చినాయి.

అతను ఆ మాటే కాస్త స్నేహంగా చెప్పివుంటే ఎంత బాగుండేది! వెంటనే అతన్ని క్షమార్పణ కోరేది. తను ఎంత క్షోభపడుతోందో చెప్పేసేది. స్రవంతి ఏం తర్కించలేదు. మౌనంగా ఆ డబ్బు తీసి డ్రాయర్‌లో పెట్టి, మళ్ళా వ్రాసుకోసాగింది.

అతను వెళ్ళి బట్టలు మార్చుకుని, బాత్‌రూమ్‌లోకి వెళ్ళి స్నానంచేసి వచ్చాడు. స్రవంతి ఇంకా వ్రాసుకుంటూనే వుంది.

"నాకు అన్నం వుందా ఇంట్లో?" అడిగాడు.

మూడురోజుల నుంచీ అతను ఇంట్లో భోజనం చేయటంలేదు. స్రవంతి

కాగితాలు తీసి ప్రక్కన పెట్టి లేచి వంటఇంట్లోకి వెళ్ళింది. గిన్నెలు తెచ్చి టేబిల్‌మీద పెడ్తుంటే, అతను రాక్‌లో వున్న ప్లేట్స్ తెచ్చిపెట్టాడు. మంచినీళ్ళు తెచ్చి పెట్టుకున్నాడు.

స్రవంతికి కూడా అతను ప్లేట్స్ పెట్టటం చూసి, "నేను తిన్నాను" అంది.

"ప్రొద్దుట ఎప్పుడోగా తిన్నది. మళ్ళా నాతో కాస్త తినవచ్చు" అన్నాడు తనే ఇద్దరికీ వడ్డిస్తూ.

స్రవంతి కూర్చుంది. మౌనంగా తినసాగింది.

అతను జేబులోనుంచి ఇంకో వందతీసి స్రవంతి పక్కన పెట్టాడు. "ఇంటి ఖర్చులో ఇది నా షేర్. ఇప్పటికి ఇంతే వుంది. ముందు, ముందు ఇంకా ఎక్కువ ఇవ్వటానికి ప్రయత్నిస్తాను."

స్రవంతి మాట్లాడలేదు. వూరుకుంది.

"ఏదైనా అనకుండా ఏమిటా మౌనవ్రతం?" అతను తీవ్రంగా అడిగాడు.

"ఏమనమంటావో చెప్పు! నీకు నేనెలా మాట్లాడితే బాగుంటుందో చెబితే అలాగే మాట్లాడతాను."

"నాకు నచ్చినట్టు మాట్లాడనవసరంలేదు. నువ్వు నువ్వుగా వుంటే చాలు సంతోషిస్తాను" బిగ్గరగా అన్నాడు.

"నువ్వు కూడా నన్ను బాధపెట్టకుండా వుంటే నేనుకూడా సంతోషిస్తాను" స్రవంతికూడా బిగ్గరగానే అంది. మూడురోజులనుంచీ పడుతున్న బాధ ఆవేశంగా కట్టలు తెంచుకున్నట్టుగా ఉబికి వచ్చేస్తోంది.

అతను హఠాత్తుగా మౌనం అయిపోయాడు.

స్రవంతివైపు అలాగే చూస్తుండిపోయాడు. అతని కళ్ళల్లో అతని గుండెల్ని నిలువునా కత్తితో చీల్చేస్తుంటే పడే నరకయాతన కన్పిస్తోంది.

అతను చటుక్కున గ్లాసునీళ్ళు కంచంలో చేయిమీద పోసుకోబోయాడు. స్రవంతి వేగంగా, గట్టిగా అతని చేయి పట్టుకుని ఆపేసింది.

అతను తలని కుడిమోచేతి ఒంపులోకి దించేసుకున్నాడు.

"రోహిత్!" పిలిచింది స్రవంతి.

అతను మౌన పాషాణంలా వుండిపోయాడు.

"రోహిత్!" మళ్ళీ పిల్చింది.



"నేను మీవాడిని అనుకున్నాను. కాదని ఇప్పుడు తెలిసింది" అతని కంఠం ఎక్కడినుంచో మాట్లాడుతున్నట్టుగా వుంది.

స్రవంతి కుర్చీలోనుంచి లేచి అతని పక్కకి వచ్చింది.

"నన్ను బ్రతకటానికి ఆశ కల్పిస్తారు! మళ్ళీ యిలా చంపేస్తారు."

"రోహిత్!" చప్పున అతని తలమీద చెయ్యివేసింది. "అలా అనుకోకు. ఈ మూడురోజులనుంచీ నువ్వు ఇంట్లో కాఫీ తాగడంలేదని, అన్నం తినడం లేదని నేను, అంకుల్ ఎంత బాధపడుతున్నామో నీకు తెలియదు" స్రవంతి రోహిత్ తల పొట్టదగ్గరకి తీసుకుంది. "నిజం చెబుతున్నాను. ఆరోజు నుంచీ నేను ఎంత నరకం అనుభవిస్తున్నానో తెలుసా? నేనేదో వాగానని అనుకో! నా చెంపమీద నువ్వు కొట్టి బదులు తీర్చుకోవాల్సింది. నువ్వు అలా చేసివుంటే, నేను చాలా సంతోషపడేదాన్ని. ఒకటి బాగా గుర్తుపెట్టుకో! జరిగిన దానికి నీకంటే నేను ఎక్కువ సిగ్గుపడుతున్నాను! నిన్ను అవమానిస్తే నన్ను నేను అవమానించుకున్నట్టే. డబ్బు కావాలంటే నువ్వు మళ్ళీ అవే పనులు చేస్తావేమో అన్పించింది. ఐయామ్ సారీ రోహిత్! నిజంగా చెబుతున్నాను. ,నన్ను నమ్ముతావో నమ్మవో నీ ఇష్టం మరి."

రోహిత్ హఠాత్తుగా స్రవంతి నడుంచుట్టూ చేతులు పెనవేసి, ఒడిలో వాల్చిపెట్టుకుని, గుండెల్లో ముఖం దాచుకున్నాడు. అతని నోటితో సారీ అనలేదు కానీ, అతను కూడా జరిగినదానికి పశ్చాత్తాపపడుతున్నాడని తెలుస్తూనే వున్నది. "అన్నం పెడతాను రా!" స్రవంతి అతని ఒడిలో కూర్చునే ప్లేట్లో అన్నంతీసి అతని నోటికి అందిస్తూ తినిపించసాగింది. అతనుకూడా స్రవంతికి తినిపించాడు.

నాయర్‌గారు వచ్చేసరికి, ఇద్దరూ నవ్వుతూ క్యారంబోర్డు ఆడుతున్నారు. ఆయన యీ వాతావరణం చూసి ఆశ్చర్యపోయారు. మబ్బులు విడిపోయి సూర్యరశ్మి వచ్చిన ఇల్లులా వుంది ఇప్పుడు.

ఆయన పడుకోబోతుండగా స్రవంతి మంచినీళ్ళు దగ్గర పెడ్తూ తగ్గు స్వరంలో రోహిత్ డబ్బు ఇచ్చిన వైనం చెప్పింది. డ్రాయర్ సొరుగులాగి డబ్బుతెచ్చి ఆయన చేతికిచ్చింది. ఇంటి ఖర్చులో భాగంగా వందరూపాయలు ఇచ్చిన సంగతి కూడా చెప్పింది. ఆయన పెదవి నములుతూ ఆలోచనగా

వుండిపోయాడు. రోహిత్‌కి ఒక్కసారి ఇంత డబ్బు ఎక్కడినించి వచ్చిం పోలీసులు అయినా వచ్చి ఏ క్షణంలోనైనా తలుపు తట్టరు కదా! అని అడిగితే ఏం బాధపడ్తాడో!

ఆ మర్నాడు ఉదయం ఆయన కాఫీ తాగుతుండగా అన్నారు.

"చూడు రోహిత్! మనకి డబ్బు చాలా వుంది. ఇన్నాళ్ళూ నా దాచింది వుంది. రిటైర్ అయిన డబ్బు వచ్చింది. ఇన్స్యూరెన్స్ ప్రీమియం వచ్చింది. మనకి డబ్బు ఎలా ఖర్చుపెట్టాలా అని చూడాలి నసిగారు.

షర్ట్‌వేసుకుని ఎక్కడికో వెళ్ళటానికి తయారు అవుతున్న రోహిత్ గుండీలు పెట్టుకుంటూ, "డబ్బు మీ దగ్గర వుందని తెలుసు కానీ, సంపాయించడంలో థ్రిల్ నన్నుకూడా అనుభవించనీయండి డాడీ!" అ

ఆయన రోహిత్‌వైపు అలాగే చూస్తున్నారు.

స్రవంతికి చాలా సంతోషం వేసింది. తను నిన్నటినుంచీ పో ఈరోజు చెప్పే థ్యాంక్స్ నాయర్‌గారిని యిలా 'డాడీ!' అని పిలవటం చెప్పి అతనిచేత అనిపించింది.

రోహిత్ వెళ్ళిపోయాడు.

నాయర్‌గారు వెంటనే "స్రవంతీ! స్రవంతీ!" అని కేకలు పెట్టి పి

"రోహిత్ ఏమని పిల్చాడో విన్నావా?" అన్నారు సంబరంగా.

"విన్నాను అంకుల్!" అంది చిరునవ్వుతో.

ఆయన ముఖంలో ఆనందం స్రవంతికి చూడముచ్చట వేసింది.

ఆ సాయంత్రం ఆయన వాకిట్లోంచే "స్రవంతీ! స్రవంతీ!" అని పిలుస్తూ వచ్చారు. ఆసరానుంచి అప్పుడే వచ్చి వంట ప్రయత్నంలో స్రవంతి "ఏమిటి అంకుల్?" అంది.

"నీకు తెలుసా?" ఆయన ఆయాసంగా అడిగాడు.

"ఏమిటి?" ఖంగారుగా చూసింది.

"రోహిత్! మన రోహిత్!"

"రోహిత్! ఊ! ఏమిటి?" బియ్యంచేట క్రింద పెట్టేస్తూ అంది.

"మెయిన్‌రోడ్డుమీద చిట్టచివర జలీల్ మోటార్ సర్వీసు లేదూ, అ చేస్తున్నాడు."



"ఏమిటీ?" స్రవంతి నమ్మలేనట్టు చూసింది.

"అవునమ్మా! నేను అక్కడ స్కూటర్ పెట్రోల్ పోయించుకుంటుంటే, కార్‌ని వాటర్‌పైపుతో కడుగుతున్న కుర్రాడిని చూపిస్తూ మా కొత్తకుర్రాడు, ఏదో అంటూ నవ్వాడు. జలీల్‌కి నేనూ తెలుసుగా. రోహిత్ నవ్వాడు. జలీల్ భయంగా చూస్తూ "సర్! ఉద్యోగం అడిగాడు అబ్బాయి. మీరు తుపాకి తెస్తారేమోనని భయపడ్డాను. అదేం వుండదనీ, ఉద్యోగం చాలా అవసరం అనీ అన్నాడు. అందుకని యిచ్చాను సుమా!" భయంగా చెప్పాడు.

నేనుకూడా నవ్వాను. "ఉద్యోగం ఇవ్వకపోయినట్టయితే నిజంగా తుపాకి పుచ్చుకు వచ్చేవాడిని. మా అబ్బాయి అడగటం, నువ్వు కాదనటమా!" అన్నాను.

"నిజంగానా అంకుల్?"

"అడ్వాన్స్ అడిగి తీసుకున్నాడట. అక్కడికే పొద్దుటే వెళుతున్నాడు."

"అలాగా!" స్రవంతి వెళ్ళి డ్రాయర్ తెరచి డబ్బు చూసింది.

"అయితే ఇది అతని కష్టార్జితం అన్నమాట" అంది.

"ఆహా! ఇక నువ్వు నిశ్చింతగా వాడవచ్చు ఆ డబ్బు..." అన్నారాయన.

స్రవంతి రోహిత్ ఇచ్చినా కూడా ఆ డబ్బు వాడలేదు. మళ్ళీ తిరిగి ఇవ్వాల్సి వస్తుందేమోనని అలాగే వుంచింది.

## 20

స్రవంతి అద్దంలో చూసుకుంటూ బొట్టు పెట్టుకుంటోంది. వంటపని అయిపోయింది. రేపు 'ఆసరా'లో ఎకౌంట్స్ చూడటానికి ఆడిట్ పార్టీ వస్తోంది. పొద్దుటే తను వెళ్ళిపోవాలి. కూరలుకొని తెచ్చిపెట్టుకుంటే ఐదుగంటలకే లేచి వంట చేయవచ్చు.

"ఒక్కరోజుకి వంట లేకపోతే ఏమౌతుందమ్మా? బైట హోటల్లో తెచ్చేస్తాంలే. శ్రమపడకు" అని నాయర్‌గారు అన్నా, స్రవంతి వినదు. తనుండగా అంకుల్‌కి ఆ అవసరం ఏమిటి అనుకుంటుంది.

బైట మబ్బుపట్టి గాలి వీస్తోంది.

వర్షం వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి.

స్రవంతి పెరట్లో ఆరేసిన బట్టలు తెచ్చి మడతపెడుతోంది.

ఇంతలో కిటికీ దగ్గర బైట రోడ్డుమీద నుంచి 'పిప్... పిప్... స్కూటర్ హారన్ విన్పించింది.

ఒక్కసారి కాదు! రెండు మూడుసార్లు!

స్రవంతికి ఒళ్ళు మండింది.

ఎవరో రౌడీకుర్రాడు అయివుంటాడు. పోకిరీ వెధవలు హారన్ మో ఎవరా అని వచ్చి చూస్తే పళ్ళికిలించటం, లేకపోతే కన్నుగీటటం.

ఇంకా ఆగకుండా "పిప్ పిప్!'మని వినిపిస్తూనే వుంది.

స్రవంతి గభాల్న వచ్చి కిటికీ తలుపులు మూయబోతూ "సిగ్గులే." అంటున్న స్రవంతి పెదవులు హఠాత్తుగా ఆగిపోయినాయి.

బైట స్కూటర్మీద రోహిత్ కూర్చుని వున్నాడు.

అతనే హారన్ మోగిస్తున్నాడు.

అది మాధవ్‌నాయర్‌గారి స్కూటర్. పాడయితే మెకానిక్ దగ్గర చాలారోజులు అయింది. మెకానిక్, "ఇది పాతబండి అయిపోయింది మీరు ఎంత బాగుచేయించినా డబ్బు దండగే! మళ్ళీ రిపేరు వస్తుంది. కొ కొనేయండి సర్!" అనేవాడు. ఆయనకి దానిని రిపేరు చేయించి, చేయి విసుగువచ్చి మెకానిక్ దగ్గర పడేశాడు.

"హార్నీ! ఈ గుర్రం బాగయిందా ఏమిటీ?" ఆనందాశ్చర్యాలతో అ రోహిత్ మాట వినగానే బుజ్జికూడా కాళ్ళు కిటికీలోపెట్టి ఎగిరెగిరి చ 'కుఁయ్' అంటూ పలకరిస్తోంది.

"గుర్రం బాగవటమా! ఆఘమేఘాలమీద పరుగెత్తుతుంటే..." రో స్కూటర్‌ని వీధిలో రఁయ్‌న అటూ ఇటూ పోనిస్తూ వచ్చేపోయేవాళ్ళ పక్క రివ్వున దూసుకువెళుతూ, కట్స్ కొడుతూ వాళ్ళని హడలగొడ్తూ తిరిగి కిటికీ దగ్గర ఆపాడు. అందరూ చోద్యంగా చూడసాగారు.

"ఎలా వుంది?" అని అడిగాడు.

"బ్రహ్మాండంగా వుంది" అంది.

"ఏమిటి భుజానికి బాగ్? ఎక్కడికి వెళుతున్నావు?"

"కూరలు కొనాలి. ఇంట్లో టీపొడి, సోప్స్ అయిపోయినాయి. బజా వెళుతున్నాను."



"రా! నేను తీసుకువెళ్తాను."

"ఇప్పుడే వస్తున్నా!" స్రవంతి గబగబా తలుపులు మూసేసి బైటతలుపు ళం వేయబోతుంటే, బుజ్జికూడా అప్పటికే బైటికి వచ్చేసింది. స్రవంతి తలుపులు తీసి, దాన్ని లోపలికి తొయ్యబోయింది. బుజ్జి నారలా సాగిందే ప్ప లోపలికి వెళ్ళలేదు. స్రవంతి చెప్పులు వేసుకుంటే చాలు, ఎక్కడికో తుందని దానికి తెలుసు.

"దాన్ని ఏడిపించకు స్రవంతీ! తీసుకురా" అన్నాడు.

స్రవంతి బాగ్ తీసుకుని వచ్చి, బుజ్జిని ఒడిలో పెట్టుకుని అతని వెనక ర్చుంది.

స్కూటర్ రఁయ్‌మని వెళ్ళసాగింది.

సాయంత్రం వేళేమో! వీధులు జనంతో రద్దీగా వున్నాయి. స్కూటర్ ఘమేఘాలమీద వెళుతున్నట్టుగా, ఆటోలని తప్పించుకుంటూ, కారుల రుల మధ్యనుంచి దూసుకుంటూ, స్రవంతి 'అవ్!' ఓవ్!' అని అంటుంటే, లా దూసుకువెళుతూనే వుంది.

ఒక ఎర్ర మారుతీకారు జోరుగా వెళుతోంది!

స్కూటర్‌ని ఓవర్‌టేక్ చేసి వెళ్ళింది.

పట్టుదలగా రోహిత్ ఓవర్‌టేక్ చేశాడు.

"ఏమిటిది? పరుగుపందెంలా?" స్రవంతి అరిచింది.

"పందెం నాకిష్టం" అన్నాడతను.

బుజ్జి స్రవంతి ఒడిలో పిల్లికూనలా ముడుచుకుపోయి కూర్చుంది.

షాపుదగ్గిర ఆగి కావాల్సిన కూరలు, సోప్స్ కొనుక్కున్నారు.

"అంకుల్‌కి, నీకూ షేవింగ్‌క్రీమ్, షాంపూ అయిపోయినాయి" అంది.

హిత్ అవికూడా తీసుకుని అన్నింటికీ డబ్బు తనే చెల్లించాడు. బుజ్జికి స్కెట్‌పాకెట్ తీసుకున్నాడు.

"ఏమిట్రా బుజ్జిగా! భయపడతున్నావా?" దాన్ని నెత్తిన ఒకటి మొట్టి న్నాడు రోహిత్.

"నేేం భయపడలేదు" అంది స్రవంతి గొప్పగా.

"అయితే నువ్వు పంతానికి థ్రిల్ ఫీలవుతావన్నమాట..." అన్నాడు.

మళ్ళీ స్కూటర్ ఎక్కారు.

"ఇటెక్కడికి?" అంది స్రవంతి.

"అప్పుడే ఇంటికా?" అన్నాడు.

రోహిత్ స్కూటర్‌ని పబ్లిక్‌గార్డెన్‌లోకి తీసుకువచ్చాడు. రంయ్ రంయ్ అక్కడంతా తిరిగారు. అక్కడినుండి మళ్ళీ రోడ్డుమీదకి వచ్చారు. వా మొదలైంది. బుజ్జినెత్తిన చీరకొంగు కప్పింది స్రవంతి.

వాన జోరుగా వస్తూనే వుంది. మళ్ళీ రోడ్డుమీదకి వచ్చారు. వా కూడా రోహిత్ నడుపుతున్న స్కూటర్ స్పీడ్‌గా వెళ్తోంది. టాంక్‌బండ్ మీదుగా వెళుతుంటే, "రోహిత్! వానగా వుంది జాగ్రత్త..." అని అరిచింది.

"నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు. సరేనా?" అన్నాడు.

ఇద్దరూ పూర్తిగా తడిసిపోయారు.

వానజల్లు, నీటి తోరణాల్లా పడుతుంటే, వాటి మధ్యనుంచి రివ్వున వెళ్ళట అదొక అనుభూతి!

చీకటిపడింది. వాన ఉధృతం కాస్త తగ్గింది. లైట్లు వెలిగినాయి. వా తడిసిన రోడ్లు, రంగురంగుల లైట్లకాంతి పడి మెరుస్తున్నాయి. ఆ స్కూటర్‌మీద వేగంగా, దేన్నీ లక్ష్యపెట్టకుండా వెళ్ళటం స్రవంతికి అద్భుతమై అనుభూతి!

అంకుల్‌తో చాలాసార్లు వెళ్ళింది. కానీ ఆయన జాగ్రత్తగా, నిదానం వెళుతుంటారు. ఈ థ్రిల్ వుండదు.

ఇద్దరూ తిరిగి ఇంటికి వచ్చేసరికి నాయర్‌గారు తాళంవేసిన ఇంటిముం వరండాలో నిలబడి ఎదురు చూస్తున్నారు.

స్కూటర్‌మీద దిగిన యీ యిద్దరినీ ఆశ్చర్యంగా చూశారు.

"మీకు ప్లెజెంట్ సర్ప్రయిజ్ ఇవ్వాలని నేను ముందుగా ఇది బా చేస్తున్నట్టు చెప్పలేదు" అన్నాడు.

నాయర్‌గారికి స్కూటర్ మళ్ళా ఇంత కండిషన్‌లో వుండి కన్పించట చాలా ఆనందంగా అనిపించింది.

స్రవంతి బుజ్జిని తుడిచి, తను బట్టలు మార్చుకుని, తల తుడు కుంటుంటే, రోహిత్ 'హాచ్! హాచ్' అని తుమ్మటం విన్పించింది.



స్రవంతి కూడా కావాలని అతన్ని అనుకరిస్తూ 'హాచ్! హాచ్!' అంది.

ఇద్దరూ ఫక్కున నవ్వారు.

ఆ నవ్వుతూన్న ఇద్దరినీ చూస్తుంటే, నాయర్‌గార్కి తన ఇంట్లో వేయి దీపతోరణాలు మిలమిలలాడుతున్నంత కళగా ఆనందంగా అన్పించింది.

ముగ్గురూ కలిసి భోజనం చేశారు.

బుజ్జి గుమ్మం బయట వెచ్చని పాలుతాగి మూతి నాక్కుంటూ విశ్రాంతిగా పడుకుని, పల్టీలు కొడుతోంది.

నాయర్‌గారు కొసరి కొసరి వడ్డించి తినిపించారు.

స్రవంతి, రోహిత్ స్కూటర్‌ని పందెపుగుర్రంలా ఎలా నడిపాడో వర్ణించి వర్ణించి చెప్పసాగింది!

భోజనాలు అయినాయి. నాయర్‌గారు ప్లేట్స్ తీస్తుంటే రోహిత్ వారించాడు.

"అంకుల్! అది నాపని. వదిలేయండి మీరు."

"ఫర్వాలేదు రోహిత్."

"ఊహు! నా పని మీరు చేయవద్దు. మీకు ఇక రెస్ట్" అంటూ తనే ముగ్గురి ప్లేట్స్ తీసి సింక్‌లో వేసి పంపుక్రింద కడిగేశాడు.

❖ ❖ ❖

స్రవంతి అతనికి పడుకోబోయేటప్పుడు, విక్స్ ఇచ్చి గుండెలకి రాసుకోమంది.

నాయర్‌గారు నిద్రపోయారు.

"నేను రాసుకోను" అన్నాడు.

"జలుబు ఎక్కువ అవుతుంది."

"అవనీ!"

"ఎందుకు రాసుకోవు?"

అతను మాట్లాడలేదు. లాల్చీగుండీలు విడివడి రోమమయం అయిన అతని ఛాతీ కన్పిస్తోంది.

స్రవంతి మొహమాటంగా వెళ్ళిపోబోయింది.

"కాసేపు నా దగ్గర కూర్చోకూడదా?" అడిగాడు.

స్రవంతి తిరిగి చూసింది. అతని కళ్ళల్లో చిలిపిదనం కానీ, పడ
పడగ విప్పుతున్న కోర్కెగానీ లేదు.

'నువ్వు నా దగ్గర కూర్చుంటే నాకు చాలా హాయిగా వుంటుంది స్రవ
అనే అభ్యర్థనలా, అర్థింపుగా వుంది.

స్రవంతి వచ్చి అతని మంచంమీద కూర్చుంది.

అతను స్రవంతి చేయి అందుకుని, కళ్ళమీద పెట్టుకుని కళ్ళు మూ
కున్నాడు.

కొద్దిసేపు అయిన తర్వాత అన్నాడు. "స్రవంతీ! ఈ సాయంత్రం గు
వస్తే నేనేనా అన్పిస్తోంది."

"ఎందుకా అనుమానం?"

"నాలో ఇంకా అంతశక్తి వుందా అని!" అతను ఆశ్చర్యంగా తనలో
అనుకుంటున్నట్టుగా అన్నాడు.

స్రవంతికి క్షణంక్రితం అతనికి దగ్గరగా రావటానికి కలిగిన బె
బిడియం తొలిగిపోయినాయి.

"నువ్వు... నువ్వు తలుచుకుంటే ఇలా ఇంకా చాలా పనులు చేయగ
నీ మనసుకా శక్తివుంది రోహిత్! అంకుల్ ఏమంటున్నారో తెలుసా!
ఏదైనా బిజినెస్ పెట్టిస్తారుట! డాక్టరుగారు నీ గురించి ఎంత సంతోష
తున్నారో" స్రవంతి చేతితో సీసాలో విక్స్ తీసి, అతని ఛాతీకి రాయసా
అది చాలా మామూలు దినచర్యలా వుంది.

"నేను నీకు కృతజ్ఞతలు చెప్పాలి."

"ఎందుకట?"

"నా యీ శక్తికి నువ్వే కారణం. మళ్ళీ జీవితం అంటే ఉత్సా
ఏర్పడింది."

"చాలించు పొగడ్తలు! అయితే నేను వెళ్ళిపోతాను..."

స్రవంతి లేవబోయింది. అతను చేయిపట్టి ఆపాడు. కూర్చుండిపో
స్రవంతిని అతను దగ్గరగా లాక్కున్నాడు. అతని చేయి స్రవంతి మెడమ
పడింది. ఆమెముఖం దగ్గరగా వచ్చి అతని ముఖానికి ఆనింది. నన్ను వ
ఎప్పుడూ వెళ్ళద్దు స్రవంతీ! నిజం చెబుతున్నాను. నేను బ్రతకలేను" అన్నా



అతని వెచ్చటి వూపిరి ఆమెముఖానికి తగులుతోంది! అతను చేతులు చాచి స్రవంతి శరీరాన్ని కాదు, మనసుని దగ్గరకు తీసుకుంటున్నట్టుగా వుంది.

## 21

స్రవంతి రోహిత్ శరీరం బాగా దారుఢ్యంగా అవటానికి అనేక జాగ్రత్తలు తీసుకునేది. నాగరత్తమ్మగారు చెప్పిన సలహాప్రకారం రోజూ రాత్రివేళ ఆవిరిమీద కుడుంవేసి ప్రొద్దుటే రోహిత్‌చేత తినిపించేది.

ఒక్కొక్కరోజు రోహిత్ విసుక్కునేవాడు.

"అబ్బా! స్రవంతీ! ఇది తిని తిని విసుగుపుడుతోంది."

"మంచివాడివి కదూ! ఇంకొక్క నెలరోజులు తింటే ఇంకా నీ ఆరోగ్యం బాగుంటుంది."

"ఇప్పుడు నాకేమైంది? బాగానే వున్నానుగా?"

"బాగానే వున్నావులే! కానీ డాక్టరుగారేమన్నారు? నువ్వు ఇంకా వెయిట్ పెరగాలని చెప్పలేదూ?"

"అబ్బా! ఆయన ఒకరు" విసుక్కోబోయాడు.

"అదుగో..." కళ్ళు పెద్దవి చేసింది.

"ఓ.కె.! ఓ.కె!" రోహిత్ స్రవంతికి దణ్ణం పెట్టాడు.

స్రవంతి ప్లేట్‌లో అందించిన ఆవిరికుడుం తినసాగాడు. తింటూ అడిగాడు.

"అవునూ! నేను ఇంత బలం పెంచుకుని ఏం చెయ్యాలి?"

"లోకంలో చెయ్యటానికి చాలా మంచి పన్లున్నాయి! మనకి చేయాలనే ఇచ్ఛా, ఒంట్లో శక్తి వుండాలిగాని."

"ఉదాహరణకి..."

"మా 'ఆసరా' వుంది చూడు. పిల్లలకి ఆవరణలో పార్కు వేయిస్తానని చెప్పానుగా."

అతను అవునన్నట్టుగా తలూపాడు.

స్రవంతి వెళుతుంటే పిలిచాడు.

"అవునూ! ఎప్పుడు విన్నా నీ ఆలోచనలు ఎవరో ఒకరికోసమే వుంటాయి! నీకుగా నీవు ఏమీ ఆలోచించవా ఏమిటి?"

"నాకా!" స్రవంతి మధురంగా నవ్వింది. "నాకు అంకుల్ వున్నారు. నువ్వు వున్నావు. నాకు కావల్సినదంతా మీ దగ్గర లభిస్తోంది. నాకు ఏం లోటుంది చెప్పు! భగవంతుడు నాకు ఇంత అదృష్టమిచ్చాడు. నేను సుఖంగా, శాంతంగా వున్నాను" అని వెళ్ళిపోయింది.

రోహిత్ సాయంత్రంవేళ ఎప్పుడైనా ఒకసారి తనకి పని అంతగా లేనప్పుడు, స్కూటర్‌మీద 'ఆసరా'కి వచ్చి స్రవంతిని తీసుకు వెళుతుంటాడు.

మొదటిసారి అతను రాగానే, స్రవంతి పిల్లలందరినీ పరిచయం చేసింది. బేబీ, రవీ, గోపీ చేసిన చేతిపనులు చూపించింది. శేషు అయితే చెప్పనవసరం లేదు. కళ్ళు కన్పించవుగాని, అతను చేయని పనిలేదు.

అంజమ్మ రోహిత్‌ని చూసి ఆశ్చర్యంగా బుగ్గలు నొక్కుకుంటూ, "ఓరి ఓర్నీ! ఆ ఎముకల గూడయ్యేనా ఈ దొరబాబు! నేనసలు గుర్తుపట్టనేలేదు! ఓలమ్మో! ఎంత మంచిరంగో! బంగారంలా మెరిసిపోతున్నాడు!" అంటూ మెచ్చుకుంది.

స్రవంతి సుశీలాదేవికి కూడా రోహిత్‌ని పరిచయం చేసింది! "రోహిత్! స్రవంతి ఎప్పుడూ మీ గురించి చెబుతూనే వుంటుంది! మేం పెద్దవాళ్ళం అయ్యాం. మా చేతనైనది చేశాం. మీలాంటి చిన్నవాళ్ళుకూడా మా స్రవంతిలాగా ఇలాటి కార్యక్రమాల్లో పాల్గొని చేయగలిగినది ప్రోత్సహించి చేయాలి" అంటూ ప్రోత్సహించింది. ఇంతలో అక్కడికి రూప వచ్చింది. బాగ్‌తెరిచి, ఆవిడముందు కూర్చుని సుశీలాదేవికి డబ్బు ఇస్తూ "మేడమ్! మా అమ్మ ఇది పంపారు ఇప్పటికి. టికెట్లు అమ్మితే ఇంత వసూలు అయింది" అంది.

"మేం వెళతాం మేడమ్" స్రవంతీ, రోహిత్ లేచారు.

రూప తిరిగిచూసింది. ఆశ్చర్యపోయింది. వాళ్ళు వెళుతున్నారు.

రూప సుశీలాదేవిని ఆత్రంగా అడిగింది.

"ఇతను ఎవరు మేడమ్?"

"ఎవరేమిటి? స్రవంతి వాళ్ళ కజిన్. హి ఈజ్ ఏ నైస్ బాయ్" ఆవిడ మాట పూర్తికాకుండానే రూప చటుక్కున లేచి కారిడార్‌లో స్రవంతివాళ్ళ దగ్గరకి పరుగెత్తుకు వచ్చింది.



"హాయ్!" అంది.

రోహిత్ తెల్లబోయి చూశాడు.

"సర్, మీ పేరు?"

అతను ప్రశ్నార్థకంగా చూశాడేతప్ప జవాబు ఇవ్వలేదు.

"రోహిత్!" స్రవంతి తనే జవాబు చెప్పింది.

రూప వెంటనే చేయిచాచి అతని చేయి అందుకొని గట్టిగా కరచాలనం చేసి వూపేస్తూ ఉత్సాహంగా "గ్లాడ్ టు మీట్ యూ సర్! ఐయామ్ వెరీ వెరీ హ్యాపీ" అంటూ అతని చేతిమీద పుట్టుమచ్చని చూసింది.

రోహిత్ చేయి విడిపించుకున్నట్టే వదిలించుకున్నాడు.

"ఎందుకు! కారణం ఏమిటి?" స్రవంతి అడిగింది.

"దానికో పెద్దకథ వుందిలెండి" అని అతనివైపు తిరిగి "సర్, మీరెక్కడుంటారు?" అంది.

దానికి అతను జవాబు ఇవ్వలేదు. వెళ్ళిపోతూనే వున్నాడు.

"మేమా! శివాజీపార్కు పక్కసందు..." స్రవంతి మాట్లాడుతుంటే రోహిత్ ఆమెచెయ్యి పట్టుకుని లాక్కుపోయాడు.

"శివాజీపార్కు పక్కసందు" రూప కంఠోపాఠం చేసుకుంది. ఇద్దరూ స్కూటర్‌మీద వస్తుంటే–

స్రవంతి "ఆ అమ్మాయి ఎవరు?" అని అడిగింది.

"అదే నేనూ నిన్ను అడగబోతున్నాను" అన్నాడు.

"నీకు తెలియదా?" అంది స్రవంతి.

"తెలిస్తే తెలియనట్టు నాటకం చేస్తానా...?" అతను కోపంగా అన్నాడు. ఇంతలో ఒక స్కూటర్ అతను దాటివెళ్ళాడు. రోహిత్ రయ్యిన అతన్ని ఓవర్‌టేక్ చేశాడు. "అదుగో, అదుగో చాలాసార్లు చూశాను. ఎందుకలా చేస్తావ్?" "నా అలవాటు" అన్నాడు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా అతను కోపంగానే వున్నాడు.

స్రవంతి టీ కలిపి తెచ్చియిస్తే "నన్ను అవమానించేవాళ్ళు నాకేం టీ ఇవ్వనవసరంలేదు" అన్నాడు.

"సారీ అన్నానుగా!" అంది స్రవంతి చిరునవ్వుతో.

"ఊ! ఇంకెప్పుడూ అనకు" అన్నాడతను తీసుకుంటూ. ఆ రాత్రి భో అయింతర్వాత "ఆ కుంటి, గుడ్డి పిల్లల్ని చూస్తుంటే నీకు జుగు అనిపించదా?" స్రవంతి చదువుకుంటుంటే అడిగాడు.

"ఉహు, వాళ్ళని చూస్తే నాకు సంతోషం వేస్తుంది" అంది.

"ఎందుకని?" అడిగాడు.

"వాళ్ళని భగవంతుడు ఏదో రకంగా, శరీరనిర్మాణంలో లోపం ఏ అవిటివాళ్ళని చేశాడు. అయినాసరే వాళ్ళు ఆ లోపం చూసుకుని దిగాలు తాము దురదృష్టవంతులం అంటూ తిట్టుకుంటూ కూర్చోరు. చచ్చిపో అని ఆత్మహత్యా ప్రయత్నం చేయరు! వున్న శక్తితోనే, తమకి వచ్చిన అమోఘమైన శక్తిని ప్రదర్శించటానికి ప్రయత్నిస్తూ బ్రతకటానికి కల్పించుకుంటున్నారు. సంతోషంగా వుంటున్నారు! వారి ప్రయత్నం మెచ్చుకోతగినది. వారు శారీరకంగా బలహీనులుకావచ్చు కానీ, మానసి బలవంతులు! భగవంతుడిమీద వారికి కసిలేదు. తమని తాము తిట్టుకు అందంగా వున్నవారిని ద్వేషిస్తూ జీవితం వృథా చేసుకోరు! జీవి వున్నంతలో ఏ విధంగా ఆనందంగా గడుపుదామా అని చూస్తారు. ఆ నిర్మాణలోపం వారి జీవితంలో ఒక భాగంగా సర్దుకుంటారు. ఈ దృక్ప వుందే అది చాలా మెచ్చుకోవాల్సింది.

రోహిత్! నేను వారినీ చూస్తున్నాను! నా చుట్టుప్రక్కల వుండే ఈ మహా మనుష్యులనీ చూస్తున్నాను! వీరు శారీరకంగా ఎలాంటి లోపం లేని ఆరోగ్యవంతులు, అందగాళ్ళూ కావచ్చు! కానీ మానసికంగా కురూపులు! పక్కవారిని చూస్తే ఈర్ష్య, ద్వేషం. ఎంతసేపూ తమ మాత్రమే చూసుకునే స్వార్థం. తమకి వున్నదాంతో సంతోషపడకుండా వాటికోసం ఎప్పుడూ అర్రులు చాస్తూ, ఆశాభంగాలు పడుతూ అశాంతి అవుతూ, వారి బ్రతుకు నరకం చేసుకుని, చుట్టూ వుండేవారి జీవి వ్యథామయం చేస్తారు. వీరి కోర్కెలకి అంతేవుండదు! ఎన్ని వున్నా లేదనే అసంతృప్తి అనే కార్చిచ్చు వారి మనసుల్లో వారే రగుల్చుకుం మనకి వున్నది ఒకే ఒక జీవితం! దీన్ని వీలయినంత శాంతిగా బ్రతుకుదామా అని అనుకోరు...! ఎప్పుడూ దేనికో ఆరాటం. దేనికో వేట! మనలో నూటికి ఎనభైమంది ఇలాగే జీవితాన్ని వ్యర్థం చేసేసుకుం నాకు వాళ్ళని చూస్తే జాలేస్తుంది."



పుస్తకం పట్టుకున్న రోహిత్ లేచి స్రవంతి కుర్చీ వెనకగా వచ్చాడు. స్రవంతి కుర్చీమీద చేయి ఆనిస్తూ, "నువ్వు చెప్పింది నిజమే స్రవంతీ! నాకు అర్థంగానిదేమిటంటే, నీకు ఇంత వివరంగా ఆలోచించగల శక్తి ఎలా లభించిందా అని."

"చిన్నప్పుడే చాలా బాధలుపడ్డాను."

"బాధలు పడిన మనిషి నెగిటివ్ థాట్‌కి వెళతారే!" అన్నాడు.

"కాదు! బహుశా డాడీ నాకు అంతా వివరించి చెప్పటం వల్లనేమో. అవును రోహిత్! డాడీ చాలా చక్కగా చిన్నప్పుడు చెప్పేవారు. తర్వాత తర్వాత నాకు ఇంకా వివరంగా ఆలోచించటం అభ్యాసం అయిపోయింది."

"అలాంటి తండ్రి వుండటం ఎంత అదృష్టం?"

"అవును! నాకు మా అమ్మ తెలియదు. నేను పుట్టిన 12వ రోజునే పోయిందట! డాడీయే నాకు అమ్మ అన్నట్టు పెంచారు."

"నువ్వు చాలా అదృష్టవంతురాలివి."

స్రవంతి తల ఎత్తి తన వెనక నిలబడిన అతన్ని చూస్తూ "నువ్వు. కాదంటావా?" అంది.

అతను కుర్చీమీదకి వంగి స్రవంతి కళ్ళలోనికి చూశాడు. చాలా తగ్గు స్వరంతో "ఇదివరకు అలా అనుకునేవాడిని. ఇప్పుడు కాదు."

"ఎందుకు? ఏమిటి కారణం?"

అతను చూపుడువేలుతో స్రవంతి పాపిట్లో రాస్తూ "ఇప్పుడు నాకు స్రవంతి అనే స్నేహితురాలు దొరికింది కాబట్టి" అన్నాడు. అతని కళ్ళు ఆ మాటని ఎంతో అపురూపంగా చెబుతున్నట్లు చూస్తున్నాయి.

## 22

రోహిత్ ఆ నెల మామూలుగా యిచ్చే దానికంటే ఎక్కువ డబ్బు యిచ్చాడు.

"ఇదేమిటి?" అంది స్రవంతి ఆశ్చర్యంగా! 'డబ్బు ఎక్కువ వుందేమిటి?' అనుకుంటూ మళ్ళీ లెక్కపెట్టింది. కానీ మళ్ళీ అంతే వుంది.

"ఖంగారుపడకు. నేను ఎక్కువ ఇచ్చాను" అన్నాడు షర్ట్ విప్పి హేంగర్‌కి తగిలిస్తూ.

"జీతం పెంచారేమిటి?" ఆనందంగా అడిగింది.

"ఉహు."

"మరి?"

"సాయంత్రం 4 గంటలనుంచీ రాత్రి 8 గంటలవరకూ సింగ్ పెట్టు పెట్టుకున్న మోటార్ డ్రైవింగ్ స్కూలులో డ్రైవింగ్ నేర్పటానికి చేరాను."

"ఎందుకు? అవసరం ఏమిటి? మనకిప్పుడు డబ్బు చాలడంలేదా ఏమిటి? నీకు చెప్పానుగా! నెలకు 300రూ. మిగిల్చి బ్యాంక్‌లో వేస్తున్నానని" అంది స్రవంతి.

"నువ్వు ఇంటికి వచ్చేసరికి ఎంతలేదన్నా ఎనిమిది గంటలు అవుతుంది. అప్పటివరకూ నేనేం చేయాలి? ఐదుగంటలకి ఇంటికి వచ్చి కూర్చుంటే బోర్ కొడ్తోంది. అంకుల్ తొమ్మిది గంటలవరకూ వీడియో లైబ్రరీనుంచి రారు."

"ఏం చెయ్యను రోహిత్! పిల్లలకి భోజనాలు పెట్టమంటే వంటవాళ్ళు వంటంతా మింగి వాళ్ళ కడుపులు కాలుస్తున్నారు. అంజమ్మ చెప్పినా వినటంలేదు. అందుకని ఏడుగంటలకి వారి భోజనాల సంగతి చూసి వస్తున్నాను" అంది స్రవంతి.

"రేపు పెళ్ళి అయితే ఏం చేస్తావు స్రవంతీ?" అన్నాడు నవ్వుతూ.

"పెళ్ళి అయితేనా?" స్రవంతికళ్ళు ఆలోచనగా చూశాయి. "ఉహు! నన్ను అర్థంచేసుకుని 'ఆసరా'లో పనిచేయటానికి యిష్టపడే వ్యక్తినే చేసుకుంటాను. ముందే చెప్పేస్తాను. 'ఆసరా' నా శరీరంలో కాళ్లూ చేతుల్లా నా జీవితంలో ఒక ముఖ్యభాగం అని" అంది. రోహిత్ నవ్వాడు.

"వచ్చిన అతను ఒప్పుకోకపోతే?"

"ఒప్పుకున్న వ్యక్తినే చేసుకుంటాను."

స్రవంతి డబ్బు బీరువాలో పెడ్తుంటే రోహిత్ వెనకనుంచి చెప్పాడు. "ఆ డబ్బు బ్యాంక్‌లో వేయవద్దు."

"మరేం చెయ్యను?"

"అంకుల్‌కీ, నీకూ ఏదైనా కొనాలి."

"నాకేం అవసరంలేదు. అంకుల్‌కి..." స్రవంతి ఆలోచనగా చూసింది.



"ఆ! అంకుల్‌కి పాపం ఆ పడక్కుర్చీ సరిగ్గా లేదు. అవస్థ పడ్తున్నారు. నర్సాపురం టైప్ పడక్కుర్చీ వెడల్పుగా, వెనక్కిజారి పడుకోవటానికి వీలుగా, హాయిగా వుంటుంది" అంది.

"బజారు వెళ్దాం పద!" అన్నాడు అతను వెంటనే.

పదినిముషాల్లో రెడీ అయి యిద్దరూ బజారు వచ్చారు. ఆ టైప్ కుర్చీ ఏ షాపులోనూ దొరకలేదు. సగంమంది షాపువాళ్ళకి ఆ కుర్చీ ఎలా వుంటుందో అర్థంగానేలేదు. చివరికి ఒక పాత చెక్కసామాను అమ్మే కార్పెంటర్ దగ్గర దొరికింది. అదృష్టవశాత్తూ అది కొత్తదే! ఒక డాక్టరుగారు చేయమని ఆర్డర్ యిచ్చి, కొడుకుల దగ్గరకి స్టేట్స్ వెళ్ళిపోయాడుట. షాపు అతను ధర ఎక్కువే చెప్పాడు.

స్రవంతి బేరం ఆడబోతుంటే, రోహిత్ కళ్ళతోనే కసిరాడు. అక్కడ పక్కన డ్రెస్సింగ్‌టేబుల్ వుంది. దానికి దూరంగా పక్కపక్కగా స్రవంతి, రోహిత్‌ల ప్రతిబింబాలు కన్పించాయి.

స్రవంతి, రోహిత్ ప్రతిబింబంవైపు చూస్తూ వెక్కిరించింది. అతని పెదవుల మీద హాస్యరేఖ మెరిసింది. పడక్కుర్చీని ఇంటికి పంపమని రోహిత్ అడ్రస్ ఇచ్చాడు. ఇద్దరూ ఇంటికి వచ్చేశారు.

రాత్రి ఎనిమిది గంటలు అయింది. స్రవంతి వంటచేస్తోంది. ముందుగదిలో మనుషుల మాటలు విన్పించాయి.

"ఎవరు?" అంది.

"పడక్కుర్చీ వచ్చింది" అన్నాడు.

స్రవంతి ఆనందంగా బైటికి వచ్చింది.

పడక్కుర్చీని కిటికీ దగ్గరగా గాలి చక్కగా వచ్చేచోట వేసింది. దానిపక్కనే చిన్నస్టూలు వేసింది. అంకుల్ పైప్ కాలుస్తూ పక్కన పెట్టటానికి, పుస్తకాలు వుంచటానికి, ట్రాన్సిస్టర్ పెట్టుకోవటానికి అది పనికివస్తుంది.

ఇంట్లోకి మనుష్యులు డ్రెస్సింగ్‌టేబుల్ పట్టుకువస్తున్నారు.

"ఇదేమిటి?" ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవిచేస్తూ అంది.

"దీన్ని డ్రెస్సింగ్‌టేబుల్ అంటారు" అన్నాడు రోహిత్ చిరునవ్వుతో.

డ్రెస్సింగ్‌టేబిల్ గదిలో పెట్టి వచ్చినవాళ్ళు వెళ్ళిపోయారు.

స్రవంతి ఇంకా ఆశ్చర్యంగా ముందుగదిలో నిలబడి చూస్తోంది.

రోహిత్ వీధి తలుపులు వేసి వచ్చాడు. స్రవంతిని చెయ్యిపట్టుకుని గదిలోకి తీసుకువెళ్ళాడు. వెనకనుంచి భుజాలమీద చేతులువేసి డ్రెస్సింగ్‌టేబుల్ ఎదురుగా నిలబెట్టి "ఇది షాపులో చూడగానే ఇది నీకు బహుమతి అనుకొన్నాను" అన్నాడు.

స్రవంతి ఇంకా ఆశ్చర్యంగా చూస్తోంది. "ఇదెప్పుడు కొన్నావు?" అంది.

"నువ్వు ఆ ఫర్నిచర్‌ని చూస్తుంటే షాపు అతనితో మాట్లాడేశాను."

"డబ్బు."

"దాని సంగతి నువ్వు వర్రీ అవకు. ఎలావుంది చెప్పు?"

"చాలాబాగుంది రోహిత్! దీని ఖరీదు" ఆదుర్దాగా అంది.

రోహిత్ స్రవంతి పక్కకి వచ్చి నిలబడి మెడచుట్టూ చేయివేసి "ఖరీదు గురించి వర్రీ అవద్దు అని చెప్పానా?" అన్నాడు.

స్రవంతి అద్దంలో రోహిత్ ముఖం చూస్తోంది.

"హలో!" అతను స్రవంతి ప్రతిబింబాన్ని పలకరించాడు.

"నమస్కారం రోహిత్‌గారూ!" అంది స్రవంతి చేతులు జోడిస్తూ అతని ప్రతిబింబంతో. అతను నవ్వాడు ముఖంఎత్తి బిగ్గరగా! ఫకాలుమని నవ్వగానే కాంతివంతంగా అయి, అతని ముఖం చూడముచ్చటగా వుంది.

స్రవంతికూడా నవ్వుతోంది.

"థ్యాంక్స్ రోహిత్!" అది స్రవంతి.

"ఎందుకు?"

"ఇది నాకు యిచ్చినందుకు" అద్దం చూపిస్తూ అంది.

"నువ్వు నాకు థ్యాంక్స్ చెప్పటమా! నేనే నీకు బ్రతికి వున్నన్ని రోజులూ చెప్పాలి. ఇదివరకు నాకోసం ఏదో ఒకటి చేస్తూ థ్యాంక్స్ చెప్పడం అలవాటు చేశావుగా. అదే యిక కొనసాగుతుంది. ఈరోజుకి యీ అద్దం నేను నీకు చెప్పే థ్యాంక్స్" అన్నాడు డ్రెస్సింగ్‌టేబుల్‌మీద కూర్చుంటూ.

"బాబోయ్! వద్దు వద్దు. నీ థ్యాంక్స్ చెప్పెయ్యటం ఎప్పుడో అయిపోయింది" అంది గాభరాగా.



"ఏం అయిపోలేదు. నిజం చెప్పాలంటే అసలు ఇప్పుడే మొదలయింది కూడా."

"రోహిత్! వద్దన్నానా?" కోపం తెచ్చుకుంటూ అంది. ఇలాంటి బహుమానాలా? ఇంకేమైనా వుందా?"

"వద్దనటానికి హక్కులేదు డియర్!"

"మైగాడ్! నా మాటనే నాకు ఎదురు తిప్పుతున్నావా?"

"ఊ!" సీరియస్‌గా అనబోయి స్రవంతిముఖం చూసి ఫక్కున నవ్వేశాడు.

"ఊ! రోహిత్!" బుంగమూతి పెట్టింది.

"నన్ను చూసి నవ్వుతున్నావు. నాకు కోపం వస్తోంది. నేను వెళ్ళిపోతాను..." స్రవంతి వెళ్ళిపోబోయింది.

అతను చటుక్కున అపాడు. విసురుగా ఆ లాగడంలో ఆమె అతని దగ్గరగా వచ్చేసింది.

స్రవంతి దూరంగా జరగబోతుంటే అతని ఎడమచెయ్యి ఆమె నడుంచుట్టూ పడింది. అతను ఆమెగుండెల్లో ముఖం దాచుకున్నాడు. "ఉహూ! కదలకు" అన్నాడు ఆర్తిగా.

స్రవంతి అద్దంలో ఇద్దరి ప్రతిబింబాలు చూస్తోంది.

తనకే ఆశ్చర్యంగా వుంది. ఇద్దరూ యింత చనువుగా ఎప్పుడు అయ్యారు? ఇద్దరిమధ్యా బిడియాలు, మొహమాటాలు ఎప్పుడు పోయాయి?

అతను హఠాత్తుగా ముఖంఎత్తి స్రవంతి తలని వంచి, పెదవుల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

❖ ❖ ❖

నాయర్‌గారు రాగానే పడక్కుర్చీ చూసి, రోహిత్ తెచ్చాడని విని చాలా ముచ్చట పడిపోయారు.

"అరెరె! ఇంత డబ్బు ఎందుకు ఖర్చుపెట్టారు?" అన్నారు.

"అంకుల్! మీరు ఆ మాటంటే రోహిత్ ఎగిరిపడ్తాడు. తనకి కోపం వస్తుంది" అంది స్రవంతి బెదిరిస్తూ.

"అబ్బెబ్బె! ఊరికే అన్నాను. ఇది చాలా బాగుంది" అన్నారాయన.

స్రవంతి డ్రెస్సింగ్‌టేబుల్ చూపించింది.

ఆయన ఇంకా ఆనందించారు. "ఇది చాలా అవసరం."

ఆయన నెత్తిమీద కొట్టుకుంటూ "చూశావా! ఇది నాకు తట్టనే లే" అన్నారు.

"లేదు అంకుల్! ఇది నాకోసం మీరు మిగిల్చినట్టుగా వుంది" అన్నా రోహిత్. అతను స్రవంతివైపు చూశాడు. స్రవంతికి గంటక్రితం అద్దం జరిగిన సంఘటన గుర్తుకువచ్చింది. అది ఒక తియ్యటి జ్ఞాపకం! వె అక్కడనుంచి వెళ్ళిపోయింది.

"రోహిత్! నన్ను ఎంత ఆశ్చర్యపరిచావు ఈ రోజు! చాలా సుఖం ఆనందంగా కూడా వుంది!" అన్నారు నాయర్‌గారు పడక్కుర్చీలో పడు పైప్ వెలిగిస్తూ.

"మిమ్మల్ని ఆశ్చర్యపరచడం నాకు థ్రిల్‌గా వుంది అంకుల్" అన్నా రోహిత్.

స్రవంతి పక్క సర్దుతుంటే, రోహిత్ కుర్చీలో కూర్చుని వెనక్కి వాలి క మూసుకొని రేడియోలో పంకజ్‌ఉధాస్ గజల్ వింటున్నాడు. పడక్కుర్చీ పడుకొని, హుక్కా కాలుస్తూ, నాయర్‌గారికి జీవితం ఎన్నడూ లేనంత సుఖం ఆనందంగా, నిర్విచారంగా అన్పిస్తోంది.

మనసునిండా తృప్తి! శాంతి! పాడు ప్రపంచంతోగాని, తనతో తనకిగా ఎలాటి యుద్ధంలేదు! వార్ జరిగిన తర్వాత శాంతి వాతావరణంలో వు సైనికుడి మనసులా వుంది.

అయన మంచినీళ్ళు తెచ్చి తన మంచందగ్గర పెడ్తున్న స్రవంతి చూస్తున్నారు. రోహిత్‌ని చూస్తున్నారు. ఎక్కడ రోహిత్! ఎక్కడ స్రవంతి ఎక్కడ తను! జీవన తుఫానులో కొట్టుకువచ్చి ఒక కొమ్మకి చేరి, ఒక్క గూడు తగిలించుకున్నారు. ఐకమత్యంతో ఒకరికిఒకరు కావాలనే ఆత్మీయత ఒంటరితనాన్ని, దుఃఖాన్ని తరిమికొట్టేసి ఆనందంగా బ్రతుకుతున్నా ఒకరిపట్ల ఒకరికి నమ్మకం! స్నేహం! ఆత్మీయత!

ఈ మూడు లోపించటం వల్లనేమో, మామూలు కుటుంబాల్లో అంతా రణరంగం తారాస్థాయిలో జరుగుతూంటుంది. మనిషికి మనిషి తోడు అ సత్యం విస్మరించి అహంభావం పోయి, వున్న శాంతిని చిన్నాభిన్నం చే



ఉంటారు. చివరికి మిగిలేదేమిటి బ్లడ్‌ప్రెషర్, హార్ట్ ఎటాక్స్‌లాంటి రోగాలు! లేకపోతే ఆత్మహత్యలు, లేకపోతే పిచ్చాసుపత్రులు! అవును. నిజంగా పిచ్చివాళ్ళే! జీవితం విలువ, కుటుంబం విలువ, సాటిమనిషి విలువ తెలియని ప్రతి మనిషీ పిచ్చివాడే!

## 22

నెలరోజుల తర్వాత.

స్రవంతి 'ఆసరా' ఆఫీసునుంచి బైటకివచ్చి, బస్‌స్టాండ్‌వైపు వెళ్ళబోతుంటే, గేట్‌బైటనే, రోహిత్ స్కూటర్‌మీద ఎదురుచూస్తూ కన్పించాడు.

"ఇదేమిటి? సాయంత్రం డ్రైవింగ్ కారులో వెళ్ళలేదా?" అంది దగ్గరకు వస్తూ.

ఉదయం లేవగానే, అతనికి కాఫీ ఇస్తుంది. అతని స్నానానికి ఏర్పాట్లు చేస్తుంది. వంట చేస్తున్నంతసేపూ అతను ఏదో ఒకటి సాయంచేస్తూ స్రవంతి వెంటే వుంటాడు. ఇద్దరూ కలిసి భోజనంచేస్తారు. ఎవరి పనికి వారు బైలుదేరుతారు. మధ్యాహ్నమో లేక ఏ సాయంత్రమో, ఏదో ఒక సమయంలో అతను ఎక్కడినుంచో అక్కడినుంచి, ఎంత పనివున్నాసరే ఎలాగో అలా వీలు కల్పించుకుని స్రవంతికి 'ఆసరా'కి ఫోన్ చేస్తాడు.

సాయంత్రం ఇంటికి వెళ్ళిన అరగంటలో రానే వస్తాడు. అయినా సరే! ఒకగంట తర్వాత అతన్ని చూస్తే స్రవంతికి ఎంతోసేపు తర్వాతనో చూసినట్టుగా అన్పిస్తుంది. 'ఆసరా'లో అతను పిల్లలచేత గార్డెన్ వేయించాడు. గార్డెన్ మధ్య ఉయ్యాల ఒకటి కట్టించాడు. అదంతా పిల్లల్ని, శేషుని, అంజమ్మని కలుపుకుని తనే చేశాడు. పచ్చగా వున్న ఆ వాతావరణం చూస్తుంటే స్రవంతికి అక్కడ రోహిత్‌ని చూస్తున్నట్టే వుంటుంది. అంజమ్మకి, శేషుకి అతనంటే ప్రత్యేకమైన ఇష్టం. బేబీ, రవి అయితే మరీను. అతను రాగానే, కంఠం విన్పించగానే ఎక్కడున్నా పరుగెత్తుకు వస్తారు. అతను ఇప్పుడు వారిలో ఒకభాగం అయిపోయాడు. "రోహిత్ చాలా మంచివాడు, కష్టజీవి" అంటూ సుశీలాదేవి కూడా ప్రశంసిస్తూంటుంది. ఒకటికి రెండుసార్లు జగదీష్‌చంద్రప్రసాద్ వచ్చాడు.

అతను, స్రవంతి, బేబీ కబుర్లు చెప్పుకుంటూ చెట్ల నీడలక్రింద నవ్వు
న్నారు. అతను బొంబాయిలో తను తెరిచిన ఆఫీసు భవనం ఎంత బాగుం
దానిలోగల ఫర్నిచర్, ఫోన్ల రంగులు, కిటికీలు తెరిస్తే కన్పించే సముద్ర
రాత్రివేళ మిలమిలలాడే లైట్లు వర్ణించి చెబుతుంటే, స్రవంతి ఊ కొడ్తే
వున్నా, మధ్య మధ్యలో కళ్ళు దూరంగా చెట్ల దగ్గర పిల్లల్తో పనిచేస్తు
రోహిత్‌వైపే మళ్ళుతూ వుండటం గమనించిన జగదీష్‌చంద్ర "మీరు వినట
లేదు. నా కంఠశోష మాత్రమే" అంటూంటే, ఉలికిపాటుగా వింటున్నా
అంది.

రోహిత్ గెరాజ్‌లో పనిచేస్తున్నాడని తెలిసి జగదీష్‌చంద్ర "మీ కజి
నేను అంతకంటే మంచి ఉద్యోగం ఇప్పించగలను" అన్నాడు. స్రవంతి ఆ
ఆ మాటే రోహిత్‌తో అనలేదు. రోహిత్ ఉద్యోగం చేసేచోట ఆనందంగా
వున్నాడు. సింగ్ అతనిని ప్రాణసమానంగా చూస్తున్నాడు. జీతం పెంచా
అదీగాకుండా, ముఖ్యంగా ఆ గెరాజ్ తమ ఇంటినుంచి 'ఆసరా'కి వ
దోవలో వుంది. అది చాలా సుఖం.

రోహిత్ ఈరోజు ఉదయం కాఫీ తాగగానే, పనుంది అంటూ వె
పోయాడు.

స్రవంతి 'ఆసరా'కి వస్తూ త్రోవలో గెరాజ్ దగ్గర ఆగి, అతనికి క్యారియ
యిచ్చింది.

అతను తీసుకుంటున్నాడు. సరిగ్గా అదే సమయంలో రమ్య ఎర
మారుతీకారులో ప్రదీప్‌తో అక్కడికి వచ్చింది. రమ్య రోహిత్‌ని చూడగా
"హల్లో" అంటూ పలకరించింది. స్రవంతిని చూడగానే ముఖం మార్చు
స్రవంతి అనే వ్యక్తి తెలియనట్లుగా వీపు ఆమెవైపు తిప్పి, "రోహిత్‌గా
గుర్తున్నానా? నా స్కూటర్ రెండుసార్లు బాగుచేశారు" అంది.

"రెండుసార్లుకాదు, ఒక్కసారే! హోటల్ నయాగరా దగ్గర" అన్నాడు
రమ్య ప్రదీప్‌ని పరిచయం చేసింది.

ప్రదీప్ చాలా స్టయిల్‌గా కారుని ఆనుకుని, ఉన్నవాళ్ళ అబ్బాయిగా
హుందాతనం ప్రకటిస్తూ నిలబడి మాట్లాడుతున్నాడు. ఇంకో రెండు
వచ్చాయి. స్రవంతి వెళ్ళిపోయింది. వెళ్తూ "వెళుతున్నాను రోహిత్!" అ
అతను ఇటు తిరిగి చూడలేదు. "ఊ!" అన్నాడు.



వంతి 'ఆసరా'కి వచ్చేసింది. రోహిత్ మామూలుగా ఫోన్ చేయలేదు.
దుత్రం కూడా చేయలేదు. ఏ ఫోన్ మోగినా రోహిత్ అనుకుని ఎంతో
త్సుకంగా "హలో" అనే స్రవంతికి అవతలవారు ఇంకెవరో కావటంతో
భంగం కలిగేది. భోజనం చేశాడో లేదో అనుకోసాగింది.
లాంటిది ఇప్పుడు హఠాత్తుగా ప్రత్యక్షం అయేసరికి చాలా సంతోషంగా
పించింది. వచ్చి అతని వెనక స్కూటర్‌మీద కూర్చుంది.
"భోజనం చేశావా?"
"ఆ"
వంతి సీట్‌ని పట్టుకుని కూర్చుంది.
"నా నడుంచుట్టూ చేయివేసి పట్టుకో" అన్నాడతను.
వంతి అతని భుజంమీద చేయి వేసింది.
"ఎక్కడికి?" అంది. స్కూటర్ ఇంటిదారివైపు వెళ్ళటంలేదు. "నీతో ఒక
విషయం చెప్పాలి" అన్నాడు.
"ఏమిటది?" భుజంమీదనుంచి ఆసక్తిగా అడిగింది.
"వినబోతూ రుచి అడగటం దేనికి?"
"ఇంటి దగ్గర చెప్పకూడదా?" మళ్ళీ అడిగింది.
"ఊహూ!" ఖచ్చితంగా వచ్చింది సమాధానం.
స్కూటర్ సరాసరి వచ్చి బిర్లాటెంపుల్ దగ్గర ఆగింది.
వంతి దిగింది.
అతను మౌనంగా మెట్లు ఎక్కాడు. స్రవంతి అనుసరించింది.
అతను మధ్యలో స్రవంతి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.
"ఇలా మనిద్దరం జీవితంలో కూడా చాలా మెట్లు ఎక్కాలి" అన్నాడు.
వంతి ఫక్కున నవ్వింది.
"ఎందుకు నవ్వుతావు?"
"నీ గొణుగుడు చూస్తే నాను నవ్వు వస్తోంది."
"గొణిగానా?"
"లేకపోతే ఏమిటీ? చేయాలనుకున్నవి చేయాలిగాని, దానికి ఉపోద్ఘాతాలూ,
ందుమాటలూ, భవిష్యత్‌వాణిలు ఎందుకుట?"

అతను గాలికి ఎగురుతున్న క్రాఫ్‌ని మునివేళ్ళతో సరిచేసుకున్నా

"నువ్వు మరీ ప్రాక్టికల్‌గా మాట్లాడుతున్నావు సుమా!" అన్నాడు.

ఇద్దరూ మెట్లెక్కి పైకి వచ్చారు. జనంతో కలసి నడుస్తున్నారు. స్రవ లోలోపల ఆలోచిస్తోంది. అతను చెబుతానన్న ఆ ముఖ్యమైన విషయం ఏమి వుంటుంది? ఇంకేం వుంటుంది? ఆ ఊహ రాగానే స్రవంతి చెం కెంజాయలు అలుముకోసాగినాయి. గుండెలు గుబగుబలాడుతున్నాయి. తను ఊహించలేని విషయం ఏమీకాదు. అయినాసరే! ఎలాగో అన్పిస్తు తన తెలివి, ప్రాపంచిక విషయాలని చాలా నిర్వికారంగా తీసుకునే స్వభా ఎక్కడికి పోయినాయో!

ఒక మామూలు అమ్మాయిలా మనసు స్పందిస్తోంది.

ఇద్దరూ లోపలికి వెళ్ళి దేవుడిని చూసి, దణ్ణం పెట్టుకుని బైటికి వ టాంక్‌బండ్‌వైపుకి, అందరూ కూర్చునే చోటుగాకుండా ఎడమవైపు మండ దగ్గర కూర్చున్నారు.

స్రవంతి చుట్టూ పరిసరాలని చూస్తోంది.

అతనూ చూస్తున్నాడు.

ఇద్దరిమధ్యా మౌనం! ఆ మౌనం ఇద్దరి హృదయాల్లో భావాన్ని వ చేయాలని ప్రయత్నిస్తున్నట్లుగా వుంది.

"స్రవంతీ!" అతను పిల్చాడు. అతని కంఠం చాలా జంకుగా మం స్థాయిలో వుంది.

"ఊ!" ఎటో చూస్తూనే అంది.

"నేను... నేను" అతను ఆగిపోయాడు.

"ఊ! ఏమిటీ?" అతన్ని ప్రోత్సహిస్తున్నట్టుగా అంది. ఎంత చనువు వు ఇలాంటివి మాట్లాడటం కష్టమేనని యిప్పుడు తెలుస్తోంది.

"నేను. చాలా... ముఖ్యమైన విషయం చెప్పబోతున్నాను."

"కమాన్. షూటిట్" అచ్చు అంకుల్ అన్నట్లే అంది.

"నువ్వు యిటు చూడు."

ఎటో చూస్తున్న స్రవంతి తలతిప్పి అతనివైపు చూసింది. కళ్ళు అతని నిల్చాయి.



"నువ్వు నన్ను తిట్టవు కదా?" అర్థింపుగా అన్నాడు.

తిట్టటమా! లోలోపల ఆశ్చర్యపోయింది. ఇష్టమైన అబ్బాయి వచ్చి "నిన్ను చేసుకుంటాను" అంటే, ఈ ప్రపంచంలో ఏ ఆడపిల్లయినా అసలు దుందా? అందులో తను! ఏమిటీ పిచ్చి అనుమానాలు అతనికి? స్రవంతి లో వెన్నెల వెలుగులు మెరుస్తున్నాయి. ఆ సాయంసంధ్యలో ఆ బంగారు ం మరింత వన్నెతో మెరిసిపోతోంది.

"నేను" అతను ఆగాడు.

స్రవంతి చెంపలు కెంపులు అవుతుండగా, సృష్టిలో అందం, ఆనందం ా ఆమెముఖంలోకి వచ్చి చేరినట్టుగా చూస్తోంది.

"ఊ! నువ్వు."

"నేను వచ్చేనెలలో జరగబోయే మోటార్ ర్యాలీలో పాల్గొనాలని అనుకుంటు ను స్రవంతీ!"

స్రవంతి ముఖంలో చిరునవ్వు అలాగే వుంది. కానీ కళ్ళలో కాంతి రించిపోయింది.

"ఏమిటీ?" అంది.

"వచ్చేనెలలో, మన సిటీలో జరుగుతున్న చార్మినార్ ఛాలెంజ్ మోటార్ లో మోటారిస్ట్‌గా పాల్గొంటున్నాను."

"ఏమిటీ?" నుదురు సన్నగా చిట్లిస్తూ ప్రశ్నార్థకంగా చూసింది.

ఒక సుందర ప్రపంచంలోకి రెక్కలు చాచుకుంటూ, విహంగంలా పోయిన స్రవంతి మనసు, పగ్గంవేసి యదార్థంలోకి లాగినట్టు మెల్లమెల్లగా లోకంలోకి వస్తోంది. స్రవంతికి ఒక మెట్టు దిగువున కూర్చుని వున్న ష్ స్రవంతి చేతిని తన చేతుల్లోకి తీసుకుని గట్టిగా పట్టుకుని చెప్ప గాడు.

"సింగ్ తన తమ్ముడి ఫియట్‌కారు యిస్తానని అన్నాడు. ఇప్పుడప్పుడే కీ చెప్పదల్చుకోలేదు. ముఖ్యంగా అంకుల్‌కి. ఆయన మోటారుర్యాలీ లే రిస్క్ వుంటుందని భయపడతారు. నన్ను వద్దంటారు. అందుకని, ందుగా నేను పాల్గొంటానని చెప్పలేదు. సింగ్ కొడుకుని తర్ఫీదు చేస్తానని చెప్పాను."

"అంకుల్‌తో అబద్ధమా?" ప్రవంతి అది జరగని పని అన్నట్లు

"ఇది ఆయనకి అబద్ధం చెప్పటం కాని, మోసపుచ్చటంకానీ ఆయనకి చెప్పకుండా మనిద్దరం వెళ్ళి పడక్కుర్చీ తీసుకువచ్చి లేదూ! ఇదికూడా అలాగే. అంకుల్‌కి లాస్ట్‌మినిట్ వరకూ నేను పాల్గొంటానని తెలియకూడదు. దీనికి నీ సాయం కావాలి."

"కానీ..." ప్రవంతి తీవ్రంగా అభ్యంతరం చెప్పబోయింది.

మోటారు వాహనాల పోటీగురించి పూర్తిగా కాకపోయినా, బాగానే తెలుసు. సుశీలాదేవిగారి అబ్బాయి ప్రదీప్ పాల్గొంటాడు. ఎప్పుడూ మొత్తుకుంటూ వుంటుంది. కానీ అదెంతో ప్రమాదం.

రోహిత్ ఆరోగ్యం యిప్పుడే బాగుపడింది.

అతను దృఢంగా, ఆరోగ్యంగా వున్నాడు.

"ప్రవంతీ! ప్లీజ్" రోహిత్ అర్థిస్తున్నట్లుగా, తన చేతుల్లో వున్న నొక్కాడు. "నువ్వు కాదనవద్దు. నువ్వు కాదంటే నేను వెళ్ళను. ఆలోచనే విరమించుకుంటాను. శారీరకంగా, మానసికంగా, నేను పూర్తిగా అయ్యానో లేదో నన్ను నేను టెస్ట్ చేసుకోవటానికి అవకాశం. ప్రవంతీ! ప్లీజ్!" అర్థిస్తున్నట్లు చూస్తున్న అతని కళ్ళలోని తదేకంగా చూస్తోంది. అతను అంతగా కోరుకుంటున్నదాన్ని కాదంటే, అతను మానేసినా, మనసులో ఆశాభంగం మెదులుతూనే వుంటుంది. ఏం చేయటం? కాదనటానికి నోరు రావటంలేదు. అవును అనటానికి మనసు ఒప్పుకోవటంలేదు.

"ఏమంటావు?" అడిగాడు.

"కానీ రోహిత్! నాకు భయం వేస్తోంది."

"నీకేం భయంవద్దు. నేను అన్ని సంగతులూ జాగ్రత్తపడతాను" ప్రవంతి అరచేతుల్లో చేయి ఆనిస్తూ అన్నాడు.

గాలికి అతని జుట్టు సన్నగా రెపరెపలాడుతోంది.

అతని కళ్ళల్లో ఒక దీక్షా, పట్టుదలా కన్పిస్తున్నాయి.

అతను ఆ పని చేయాలని అంత కోర్కెగా వున్నప్పుడు తను నుంచి దూరంగా లాగికూడా లాభంలేదేమో!



కానీ అంకుల్‌కి చెప్పకపోవటం...

ప్రవంతి మనసుని చదివేసినట్టే అన్నాడతను. "అంకుల్‌కి చిట్టచివర రోజున చెబతాను ప్రవంతీ! అంతవరకూ యిది మనిద్దరిమధ్యా వుండే రహస్యం! అంకుల్ ఏమీ అనరు. నీకు తెలుసుగా ప్రవంతీ! అంకుల్ హఠాత్తుగా ఎదురయ్యే ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని మహా యిష్టపడతారు. అనుకోనివి ఎదురవటంలోనే జీవితంలో థ్రిల్ వుందంటారు. ఆయన యీ ఆశ్చర్యం చాలా ఎంజాయ్ చేస్తారు. కావాలంటే నేను నీతో బెట్ కడతాను. ముందే చెప్పేస్తాననుకో! అఫ్‌కోర్స్! ముందు వద్దు అని గొడవచేసినా, నేను మొండిపట్టు పడితే ఒప్పుకుంటారు. ఆయనని నేను ఎలాగో అలా ఒప్పించగలను. కానీ, యిప్పటినుంచే ఆయన దాన్ని గురించి ఒకటే ఆలోచిస్తూ ఆదుర్దాపడుతూ, వర్రీ అవుతుంటారు. అసలే బ్లడ్‌ప్రెషర్ మనిషి, అందువల్ల నాకిష్టంలేదు. ఆయనకి ఏదైనా కాస్త తేడా చేసినా, నాకు యీ ర్యాలీమీద ఇంటరెస్ట్ పోతుంది. ఏకాగ్రత తగ్గుతుంది."

"అంకుల్‌ని మనం మోసం చేయటం అవదా యిది?" మళ్ళీ అడిగింది.

"ఊహు! చెప్పానుగా. ఇదికూడా చెప్పకుండా పడక్కుర్చీ తీసుకురావటం లాంటిదే ఆయనకి. మత్తుమందు వ్యసనం వున్నప్పుడు నేను ఎంత తలవంపులు తెచ్చాను? ఆయన కాస్తకూడా విసుక్కోలేదు. సహించారు. ఆయనకి అత్యంత గౌరవప్రతిష్టలు తెచ్చేపని ఏదైనా చేయాలని నాకు చాలా తపనగా వుంది! ఇదీ ఒక్కటే నాకు చేతనయిన మార్గం అన్పించింది. నేనేగాదు నా వెంట నిన్నుకూడా కారులో తీసుకువెళతాను" అన్నాడు.

"నేనా?" ఆశ్చర్యంగా అంది.

"అవును నువ్వే! నేను కారు డ్రైవ్ చేస్తాను. నువ్వు నేవిగేటర్‌గా నావెంట వుంటావు."

"అంటే?" అర్థంకానట్టు అడిగింది.

"నేవిగేటర్ అంటే, కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తికి పక్కనేవుండి, రోడ్డుమీద కన్పించే గుర్తులు చూస్తూ, 'రోడ్‌బుక్' దగ్గర పెట్టుకుని ఎప్పటికప్పుడు, ఎంత దూరంలో ఏం వుందో, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్చరికలు చేస్తూ వుండే

వ్యక్తి. నిజం చెప్పాలంటే డ్రైవర్ గెలవటం అనేది, సగభాగం యీ 'నేవిగేటర్' అనే వ్యక్తిమీదనే ఆధారపడి వుంటుంది."

"నేనా?! నేను!! నాకసలే కారుగురించి ఓనమాలు కూడా తెలియవు" బిక్కముఖంతో చూస్తూ అంది.

అతను చేతిమీద తన అరచేత్తో తట్టాడు. "భయపడకు, కావాల్సినంత టైముంది. నేను ముందు నిన్ను ట్రైన్ చేస్తాను."

"నాకు రాదు రోహిత్."

"నీకు వస్తుంది బెట్. నీలో గ్రహింపు, జ్ఞాపకం చాలా వుంది. అది చాలు."

తను అరగంటపైగా ఆ మోటార్ర్యాలీ గురించే చెప్పాడు. స్రవంతి వింటోంది. ఆశ్చర్యంగా! ఆనందంగా!

అతను టైమ్ చూసుకున్నాడు.

"ఇక వెళదామా! అంకుల్ వచ్చి వుంటారు" అన్నాడు.

స్రవంతి లేచింది. అరే! చీకటిపడటంగాని, లైట్లు వెలగటంకాని తామిద్దరూ గమనించనేలేదు.

స్రవంతీ, రోహిత్ ఇద్దరూ చెయ్యి, చెయ్యీ పట్టుకుని లైట్ల వెలుతుర్లో బిర్లామందిర్ మెట్లు దిగి వస్తున్నారు.

ఇద్దరి ముఖాల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది! ఒక గొప్ప పనిని, ఇద్దరూ కలిసి చేయబోతున్నట్లుగా! అది ఒక రహస్యంలా, దోవ పొడుగునా కార్ర్యాలీ గురించే సంభాషణ జరిగింది.

ఇంటికి వచ్చారు. నాయర్‌గారు అప్పటికే వచ్చివున్నారు. కిలకిలలాడుతున్నట్లు, కూల్‌గా నవ్వుతూ లోపలికి వచ్చిన ఇద్దరూ ఆయనని చూడగానే ఒక్కసారి ఆగిపోయారు.

ఆయన యిద్దరినీ చూశారు!

ఇద్దరి ముఖాల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

కళ్ళలో కోటి కాంతిపుంజాలు వెలుగులీనుతున్నాయి!

"ఏమిటర్రా? ఏమైనా విశేషం వుందా? ఏమైనా నాకు చెప్పాలని అనుకుంటున్నారా?" అన్నారాయన.



"అంకుల్!" అంది స్రవంతి.

రోహిత్ మెల్లగా చెయ్యి గిల్లాడు.

"ఏంలేదు" అంది వెంటనే.

భోజనాలు అయినాయి. ఇద్దరూ వంటయింట్లో పనిచూస్తూ ఒకటే గుసగుసలు!

ఆయన మంచినీళ్ళకోసం గుమ్మం దగ్గరకి వచ్చారు.

గుసగుసలు ఆగిపోయినాయి.

ఇద్దరూ సీరియస్‌గా పనిచేస్తున్నారు.

నాయర్‌గారు పదిగంటలు అవగానే నిద్ర ముసుకురాగా, లైట్ తీసేసి పడుకున్నారు. స్రవంతి పుస్తకం చదువుతోంది. మధ్యమధ్యలో తనవైపు చూస్తోంది. అది గమనించిన ఆయన ఆవలిస్తూ లైటు తీసేసి పడుకున్నారు. ఆయనకి నిద్రపట్టింది.

గంట తర్వాత చెమటపోసి మెలకువ వచ్చింది.

టేబి బెడ్‌లైట్ వేశారు.

గోడవారగా మంచం ఖాళీగా వుంది. అక్కడ స్రవంతిలేదు! ఆయన రోహిత్ గదివైపు చూశారు! ఆ గది తలుపులు బార్లా తెరిచి వున్నాయి! లోపల లైటు వెలుగుతోంది!

ఎక్కడినుంచో తగ్గుకంఠంలో మాటలు వినిపిస్తున్నాయి.

ఆయన లేచి చూశారు.

పెరట్లో చాప వేసుకుని కూర్చుని యిద్దరూ ఏదో సీరియస్‌గా మాట్లాడుకుంటున్నారు. పెరట్లో లైటు వెలుగుతోంది. రోహిత్ స్రవంతిని కూర్చోపెట్టి ఏదో చెబుతున్నాడు. స్రవంతి మోకాళ్ళమీద గడ్డం ఆనించుకుని కూర్చుని శ్రద్ధగా అతను చెప్పేది వింటోంది! దూరంగా వుండటం, వాళ్ళు మెల్లగా మాట్లాడడంతో ఆయన చెవులు రిక్కించి విన్నా, వారి మాటలు అర్థంగాలేదు. ఏమిటో తెలియలేదు.

ఆయన వచ్చి పడుకున్నారు.

రోహిత్ పూర్తి ఆరోగ్యవంతుడు అయ్యాడు!

డాక్టర్ అతనికి వివాహం చేయవచ్చునని చెప్పాడు.

నాయర్‌గారు ఆ విషయమే ఆలోచిస్తున్నాడు. వారిద్దరికీ పెళ్ళి అయి
తన భవిష్యత్ యిక సీల్ వేసినట్టే. తన అదృష్టం! పిల్లలిద్దరూ చాలా మం
వాళ్ళు!

"అంకుల్! ఈరోజు సాయంత్రం సినిమాకి వెళతాం" స్రవంతి అడిగి
"అలాగేనమ్మా!" సంతోషంగా అన్నారాయన. జేబులోనుంచి డబ్బు
యిస్తూ "చూడండి. ఆటోలో వెళ్ళి ఆటోలో రండి. డబ్బు పొదుపు చేయా
అనుకోవద్దు" అన్నారు నాయర్‌గారు.

ఆయనకి వారంరోజుల క్రిందట ఆ రోజు ఉదయం కాఫీ తాగుతుం
రోహిత్ దగ్గరకి వచ్చి, "అంకుల్! నేను సింగ్ అబ్బాయికి మోటార్‌సైక
పొల్గొనటానికి తర్ఫీదు యిస్తున్నాను. ఇంటికి రావటం అప్పుడప్పుడూ ఆల
అవుతుంటుంది. మీరేం ఖంగారు పడకండి" అన్నాడు.

"అలాగే! ఈ మాట నాకుకాదు. స్రవంతికి చెప్పు" అన్నారాయన. ఆ
నుంచి రోహిత్ సరిగ్గా ఇంటిపట్టున వుండనే వుండటం లేదు. స్రవ
ఒకరోజు "అంకుల్! నాకేం తోచటంలేదు. నేనుకూడా రోహిత్ ద
వెళ్ళనా?" అని అడిగింది.

"వెళ్ళమ్మా! పద. నేను దించి వస్తాను" ఆయన వెంటనే షర్టు వేసుకు
స్రవంతిని గెరాజ్ దగ్గర దించి వచ్చారు. రోహిత్ కారుకి ఏదో చేస్తున్నా
ఆయనకి ఇంటికివస్తే అన్పించింది. లాభంలేదు. రోహిత్‌ని మందలించా
స్రవంతిని వదిలేసి పని పని అంటున్నాడు. ఆ మర్నాడు ఆయనే స్రవం
వెంట తీసుకువెళ్ళమని రోహిత్‌కి పురమాయించారు. ఒకరోజు ఆలస్య
ఇంటికి వస్తానని 'ఆసరా'కి మధ్యాహ్నం ఫోన్‌చేస్తే "స్రవంతి లేదు. వె
పోయింది" అన్నారు. ఇంటికి వస్తే స్రవంతి ఇంకా రాలేదు.

కొద్దిసేపయిన తర్వాత రోహిత్, స్రవంతి ఇద్దరూ కలిసి వచ్చారు.
ఇద్దరి ముఖాలు చాలా అలసటగా వున్నాయి.

"ఏమిటి అలా వున్నారు? పోట్లాడుకున్నారా ఏమిటి?" అనుకున్నారా
ఆరోజు రూప వచ్చింది స్నేహితురాళ్ళతో

"నాకు డ్రైవింగ్ నేర్పాలి. డబ్బు ఎంతైనా యిస్తాను!" అంది.

"అదిగో! మీ శిష్యురాలు వచ్చింది" స్రవంతి స్నానంచేస్తున్న రోహి
బాత్‌రూమ్ తలుపు తట్టి చెప్పింది.



"ఎవరు?" అన్నాడు రోహిత్ అర్థంగాక.

"మీ శిష్యురాలు."

రోహిత్ స్నానంచేసి తల తుడుచుకుంటూ బైటకి వచ్చాడు.

అక్కడ రూప, ఫ్రెండ్స్ కూర్చుని వున్నారు.

"హాయ్" అంటూ లేచి ఎంతో ఆనందంగా పలకరించారు.

"డ్రైవింగ్ నేర్చుకుంటానండి. మీరు నేర్పాలి" అంది రూప.

"నేను ప్రత్యేకంగా ఎవరికీ నేర్పను. మీరు ఇంకోసారి యిలా ఇంటికి రావద్దు. డ్రైవింగ్ నేర్చుకోవాలంటే సింగ్ దగ్గర మాట్లాడాల్సిందే" ఖచ్చితంగా చెప్పేశాడు.

రూపా వాళ్ళ ముఖాలు వెలవెల పోయినాయి. వాళ్ళు వెళ్ళిపోయారు.

"అదేమిటి? మరీ అలా మొరటుగా చెప్పావు?" అంది స్రవంతి.

"వాళ్ళ పద్ధతి నాకు తెలుసు. అనవసరమైన చనువు చాలా తీసుకుంటారు. ఈరోజు ఇంటికి వచ్చారు. రేపు వంట యింట్లో దూరి కాఫీలు కలిపేస్తారు. బజారులో కన్పిస్తే "హాయ్" అంటూ పలకరిస్తారు. నువ్వది విన్నావంటే నేనేదో వాళ్ళని ఉత్సాహపరిచానని అనుకోగలవు. ఎందుకు వచ్చిన బాధ" అన్నాడు.

"నేనేదైనా అంటానని వాళ్ళని రావద్దన్నావా?"

"నాకు వెంటనే తోచిన ఆలోచన అదే మరి."

"చాల్లే. సిల్లీగా మాట్లాడకు. నేనేం అంత తెలుసుకోకుండా అనను. అసలు నేను అన్నా, అనకపోయినా నువ్వు అలా నాకోసం అని వాళ్ళతో అంత నిర్మొహమాటంగా మాట్లాడకూడదు."

"ఎందుకని?"

"అలా ప్రతిదీ నన్ను మెప్పించటానికి చేస్తే తర్వాత నీకే ఇబ్బంది ఎదురవుతుంది."

"ఎలా?"

"తర్వాత నేను ప్రతి చిన్నదానికీ శాసించటానికి అలవాటు అవుతాను. మగవాళ్ళు చాలామంది ఇలాగే, "ఆడవాళ్ళని సంతోషపరుస్తున్నాం" అనే యావతో, మొదట్లో ఆవిడకి పట్టాభిషేకం చేసినట్టు కనుసన్నల్లో మెలిగినట్టు

చేస్తారు. కొంతకాలం అయింతర్వాత చేయలేరు. విసుగుపుట్టో, ఇబ్బందివల్లో చేయలేకపోతారు. దానితో సింహాసనం ఎక్కిన ఆవిడగారు దిగదు. పైనుంచి "నేనంటే నీకు ఇష్టం పోయింది" అంటూ నస మొదలుపెడుతుంది. దానితో గొడవలు మొదలవుతాయి. కాబట్టి నువ్వు నన్ను అలా "మహారాణి"లా చేయనక్కరలేదు."

అతను స్రవంతి వైపు తిరిగాడు. "నీకు ఇన్ని సంగతులు ఎలా తెలుసు నమ్మా?" ఆశ్చర్యంగా చూశాడు.

"మన చుట్టూ వున్న ప్రపంచాన్ని గమనిస్తే చాలా తెలుస్తాయబ్బా" అంది చిలిపిగా.

## 24

రోహిత్ కారులో స్రవంతిని పేరేడ్ గ్రౌండ్‌కి తీసుకువెళ్ళి ముందు కారు గురించి, అందులో ఏఏ భాగం ఎలా పనిచేస్తుందో క్షుణ్ణంగా చెప్పాడు. తర్వాత డ్రైవింగ్ నేర్పసాగాడు. మొదట రోహిత్ క్లచ్, బ్రేక్, గేర్స్ వేయటం అంతా తన కంట్రోల్‌లోనే వుంచుకుని, స్రవంతిపక్కన కూర్చుని, కేవలం స్టీరింగ్ మాత్రమే యిచ్చాడు.

మర్నాడు స్రవంతిని డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని కారు స్టార్ట్ చేయమన్నాడు.

"అమ్మో... ఏదయినా విరక్కొట్టేస్తానేమో..." అంది భయంగా.

"ఆ భయమే వుండకూడదు. మనసులో టెన్షన్ వుంటే, మనసు డ్రైవింగ్ మీద ఏకాగ్రతతో నిలవదు. ఏది విరిగినా ఏం ఫర్వాలేదు. నేను బాగు చేయిస్తానుగా..." అంటూ రోహిత్ హామీ ఇవ్వటంతో, స్రవంతికి ధైర్యం వచ్చింది. భయం వేస్తున్నా క్రమంగా ధైర్యం రాసాగింది. కారుడ్రైవింగ్ చేస్తుంటే, చెప్పలేనంత ఆనందం వేసింది.

"ఏదో ఘనకార్యం తను చేసేస్తున్నట్టే మనసు తేలిపోతోంది. రోహిత్ కారుకి యల్‌బోర్డు తగిలించాడు. ఆ మర్నాడు రోడ్డుమీదకి తీసుకు వచ్చేశాడు.

"అమ్మో! నాకు భయం" అంది.

"భయం గియం ఏమీ వుండదు. నేను చెప్పినట్టు ఏకాగ్రత అలవరుచుకో. డ్రైవింగ్ సీటులో కూర్చుని స్టీరింగ్ పట్టుకోగానే, మనసు రోడ్డుమీద లగ్నం



అవటం మనకి మనమే ట్రైనింగ్ యిచ్చేసుకోవాలి. జాగ్రత్తగా వెళ్లటం, ఎదుటివారిని గమనించటం అలవాటు చేసుకోవటం చాలా ముఖ్యం. చూడు! నువ్వు ఇంట్లో వంట చేయమన్నా, మీ 'ఆసరా'లో ఎకౌంట్స్ వ్రాయమన్నా చిటికెలో అత్యంత సులభంగా చేసేస్తావు కదా. అవి నీకు ఎలా అభ్యాసం అయినాయి? ప్రాక్టీసుతో- కేవలం ప్రాక్టీసుతో.... ఇంకో విద్య అయినా అంతే! ఈ కారు డ్రైవింగ్ మాత్రమేకాదు. అదుగో ఆకాశంలో వెళుతున్న ప్లేన్ నడపటం అయినా అంతే! ట్యూటర్ చెప్పింది శ్రద్ధగా వినడం, ప్రాక్టీస్ చేయటం. ప్రాక్టీస్ మేక్స్ మాన్ పరఫెక్ట్" ఆ జాగ్రత్త! లారీ చూడు."

స్రవంతి చప్పున పక్కకి తిప్పింది కారు.

"ఈ ప్రక్క రిక్షాని చూసుకోవేమిటి?" గయ్‌న కసిరాడు.

"ఈపాటికి వాడిని చంపేసి వుండేదానివి."

"అమ్మో! అయితే నాకు ఉరిశిక్ష పడేదా?"

"అంతేకదా మరి! అది బాగా గుర్తుపెట్టుకో! ఈ డ్రైవింగ్‌లో నీలాంటి వాళ్ళు రెండే రెండు గుర్తుపెట్టుకోవాలి. మొదట ఎవరినైనా మనం గుద్దేస్తే, వాళ్ళు చచ్చిపతే మనకి జైలుశిక్ష, ఉరి! రెండోది ఎదుటవాళ్ళు తప్పుచేసి మన మీదకి వచ్చేస్తే మనకి యాక్సిడెంట్. మన ప్రాణం హుష్‌కాకి."

"ఎదుటివారి తప్పులకి మనం ఏం చేస్తాం?" అంది చిరుకోపంగా.

"ఎదుటివారికి డ్రైవింగ్ రాదనుకొని, మనమే జాగ్రత్తగా వెళుతుండాలి."

"అసలు ఇంత ఇరుకురోడ్లు ఏమిటి?"

"మున్సిపల్ కమీషనర్‌గార్కి, ముఖ్యమంతిగార్కి, ప్రధానమంత్రిగార్కి ఉత్తరాలు వ్రాసేద్దువుగాని."

"అబ్బా! జనం చాలా ఎక్కువగా వున్నారు. మన దేశంలో డబ్బు లేదంటారేమిటి? ఇంతమందికి స్కూటర్లు, కార్లు వుంటే."

"ఇవి కొనుక్కొన్నా ఇంకా డబ్బు మిగలాలనీ వాళ్ళ ఉద్దేశ్యం అయి వుంటుంది."

"రోహిత్! ఈ రోడ్డు చాలా రష్‌గా వుంది. వేరే రోడ్డుకి వెళ్దాం" బ్రతిమ లాడింది.

"మనకోసం ప్రత్యేక రోడ్డు వుండదుగా? ఈ జనంమధ్యలోనుంచే వెళ్ళాలి. అసలు మన హైదరాబాద్ రోడ్డుమీద డ్రైవింగ్ చేయగలిగితే, ఈ ప్రపంచంలో యింకెక్కడైనా సరే, కళ్ళు మూసుకుని చేసేయవచ్చు."

"మన వీధిలోని డాక్టర్‌గారికి ప్రాక్టీసు ఎందుకు పెరిగిందో నాకు ఇప్పుడు అర్థం అవుతుంది" అంది స్రవంతి.

"ఎందుకట? లెఫ్టుకి కట్‌చెయ్యి" అరిచాడు.

స్రవంతి మెరుపులా లెఫ్టుకి కట్ చేసింది. ఒక బస్సు మీదకి వచ్చేసినట్టే అన్పించింది.

"అబ్బా...! గుండెలు అదిరిపోతున్నాయి రోహిత్! యీ బస్సులు అంటే నాకు భయం! రోజూ పేపర్లో బ్రేకులుతప్పి, ఎంతమంది మీదకో వెళ్ళిపోయింది అని వార్త."

"అలాంటి వార్తలు స్టీరింగ్‌ముందు కూర్చున్నప్పుడు గుర్తుచేసుకోకూడదు. ఒకవేళ గుర్తుకు వచ్చినా మనం ఇంకా జాగ్రత్తగా వెళ్ళాలిగాని, పిరికితనం పోకూడదు."

"రోహిత్! వెనక మారుతీ సైడ్ అడుగుతుంది. ఇవ్వనా?"

"వద్దు."

"పాపం! యిస్తా."

"సరిగ్గా చూడు. అందులో అమ్మాయి వుంది."

స్రవంతి చూసింది. "ఇవ్వనులే..." అంది.

రోహిత్ ముఖం ఎత్తి నవ్వాడు.

"నిన్ను నవ్వించడానికి అలా అన్నాను" స్రవంతి సైడ్ యిస్తూ అంది.

పబ్లిక్ గార్డెన్‌లో హెల్త్ మ్యూజియం వెనక బెంచీమీద రోహిత్, స్రవంతి యిద్దరూ కూర్చున్నారు. రోహిత్ ఒడిలో ఒక పుస్తకం వుంది. అందులో అడ్డంగా గీతలు గీసి, వాటిమధ్య గుర్తులున్నాయి. రోహిత్ స్రవంతికి వాటిని చూపిస్తూ చెబుతున్నాడు.

"ఇలావుంటే చెక్‌పోస్ట్! ఇలావుంటే అప్‌హిల్. ఇలా వుంటే జన సముదాయం. అంటే ఊరు అన్నమాట... ఇది రైల్వే లెవిల్ క్రాసింగ్, ఇది బ్రిడ్జి..." అతను పుస్తకం మూసేసి చెప్పసాగాడు.



"నేను ర్యాలీలో వెళ్ళేటప్పుడు, నేవిగేటర్ సాయం చాలా వుంటుంది. డ్రైవ్ చేసేవ్యక్తి ఏకాగ్రత స్పీడ్‌మీదనే వుంటుంది. ఈ గుర్తులు గమనించి, క్షణాల ముందే నేవిగేటర్ రాబోయే గుర్తుని హెచ్చరించాలి. రేపు మనం ఆ రోడ్డుమీద వెళదాం" అన్నాడు.

స్రవంతికి ఇప్పుడు భయం వేయడంలేదు. మొదట్లో వున్న బెరుకు, భయం సరిగ్గా చేయగలనా అనే భావం పోయినాయి. అత్యంత ఉత్సాహంగా వుంది! రోహిత్ వెంట వుండటం, అనుక్షణం అతని ఆలోచనలు పంచుకోవటం, ఆ ర్యాలీ గురించే తర్కించుకోవటం, తన మనసు దానిగురించే ఆలోచించటం అలవాటయిపోయింది.

స్రవంతికి ఇంతకుముందు ఎన్నడూ ఇంత ఉత్సాహం, ఆనందం తెలియనే తెలియవు! ఆకాశంలోకి ఎగురుతున్నట్టుగా, మంటల మీదనుంచి దూకాలి అన్నంత ఆదుర్దాగా, నరనరంలోనూ తెలియని ఉత్సాహం ఉరకలు వేస్తోంది! ఒక్కసారి రోహిత్ నామీద ఇంత బాధ్యత పెట్టాడు! నాపట్ల ఇంత నమ్మకం పెంచుకున్నాడు... అతని నమ్మకం నిలబెట్టుకోగలనా? అతను నాకు అప్పగించిన బాధ్యత నేను సక్రమంగా నెరవేర్చగలనా? అని బేలగా అన్పించేది. మరుక్షణంలోనే, నేనెందుకు చేయలేను? నాకు కూడా ఇది ఒక పరీక్ష! రోహిత్‌తో కలిసి యీ పరుగుపందెంలో పాల్గొనటం ఎంత అద్భుతంగా వుంది! అతనికి తోడుగా వుండటం అనేది వర్ణించనలవికాని ఆనందం. ఇది నేను పోగొట్టుకోలేను అంటూ పట్టుదల వస్తుంది. స్రవంతిలో ఎంత ఉత్సాహం! ఆమె పట్టుదలతో రోహిత్ చెప్పేవి ఒక్కమాట బీరుపోకుండా, అతనితో మరోసారి చెప్పించుకోకుండా, అతనికి విసుగు రాకుండా జాగ్రత్త పడుతుంది. తను ఏకాగ్రతతో వుంటే అసలు నేర్చుకోలేనిదేముంది! ఈ ర్యాలీలో పాల్గొనాలనే ప్రయత్నం యిద్దరిమధ్యా వున్న, మొహమాటాన్ని చెరిపేసింది.

ఇద్దరూ ఇప్పుడు ప్రాణ స్నేహితులకంటే ఎక్కువగా అయిపోయారు.

ఇద్దరిదీ ఒకటే ధ్యేయం! ర్యాలీ!

ఇద్దరిదీ ఒకటే ఏకాగ్రత! ర్యాలీ!

ఇద్దరి ఆలోచనలూ ఒకేవైపు! ర్యాలీ!

ఒక్కోసారి సాయంత్రంవేళ బిర్లామందిర్‌కి వెళ్ళిపోయి పైన కూర్చుని, రోహిత్ ర్యాలీగురించి పాఠంలా చెబుతుంటే, స్రవంతి బుగ్గన చెయ్యి పెట్టుకుని

"మనకోసం ప్రత్యేక రోడ్డు వుండదుగా? ఈ జనంమధ్యలోనుంచే వెళ్ళాలి. అసలు మన హైదరాబాద్ రోడ్డుమీద డ్రైవింగ్ చేయగలిగితే, ఈ ప్రపంచంలో యింకెక్కడైనా సరే, కళ్ళు మూసుకుని చేసేయవచ్చు."

"మన వీధిలోని డాక్టర్‌గారికి ప్రాక్టీసు ఎందుకు పెరిగిందో నాకు ఇప్పుడు అర్థం అవుతుంది" అంది స్రవంతి.

"ఎందుకట? లెఫ్టుకి కట్‌చెయ్యి" అరిచాడు.

స్రవంతి మెరుపులా లెఫ్టుకి కట్ చేసింది. ఒక బస్సు మీదకి వచ్చేసినట్లే అన్పించింది.

"అబ్బా...! గుండెలు అదిరిపోతున్నాయి రోహిత్! యీ బస్సులు అంటే నాకు భయం! రోజూ పేపర్లో బ్రేకులుతప్పి, ఎంతమంది మీదకో వెళ్ళిపోయింది అని వార్త."

"అలాంటి వార్తలు స్టీరింగ్‌ముందు కూర్చున్నప్పుడు గుర్తుచేసుకోకూడదు. ఒకవేళ గుర్తుకు వచ్చినా మనం ఇంకా జాగ్రత్తగా వెళ్ళాలిగాని, పిరికితనం పోకూడదు."

"రోహిత్! వెనక మారుతీ సైడ్ అడుగుతుంది. ఇవ్వనా?"

"వద్దు."

"పాపం! యిస్తా."

"సరిగ్గా చూడు. అందులో అమ్మాయి వుంది."

స్రవంతి చూసింది. "ఇవ్వనులే..." అంది.

రోహిత్ ముఖం ఎత్తి నవ్వాడు.

"నిన్ను నవ్వించడానికి అలా అన్నాను" స్రవంతి సైడ్ యిస్తూ అంది.

పబ్లిక్ గార్డెన్‌లో హెల్త్ మ్యూజియం వెనక బెంచీమీద రోహిత్, స్రవంతి యిద్దరూ కూర్చున్నారు. రోహిత్ ఒడిలో ఒక పుస్తకం వుంది. అందులో అడ్డంగా గీతలు గీసి, వాటిమధ్య గుర్తులున్నాయి. రోహిత్ స్రవంతికి వాటిని చూపిస్తూ చెబుతున్నాడు.

"ఇలావుంటే చెక్‌పోస్ట్! ఇలావుంటే అప్‌హిల్. ఇలా వుంటే జన సముదాయం. అంటే ఊరు అన్నమాట... ఇది రైల్వే లెవిల్ క్రాసింగ్, ఇది బ్రిడ్జి..." అతను పుస్తకం మూసేసి చెప్పసాగాడు.



"నేను ర్యాలీలో వెళ్ళేటప్పుడు, నేవిగేటర్ సాయం చాలా వుంటుంది. డ్రైవ్ చేసేవ్యక్తి ఏకాగ్రత స్పీడ్‌మీదనే వుంటుంది. ఈ గుర్తులు గమనించి, క్షణాల ముందే నేవిగేటర్ రాబోయే గుర్తుని హెచ్చరించాలి. రేపు మనం రోడ్డుమీద వెళదాం" అన్నాడు.

స్రవంతికి ఇప్పుడు భయం వేయడంలేదు. మొదట్లో వున్న బెరుకు, భయం ఏది చేయగలనా అనే భావం పోయినాయి. అత్యంత ఉత్సాహంగా వుంది! రోహిత్ వెంట వుండటం, అనుక్షణం అతని ఆలోచనలు పంచుకోవటం, ఆ ర్యాలీ గురించే తర్కించుకోవటం, తన మనసు దానిగురించే ఆలోచించటం అలవాటయిపోయింది.

స్రవంతికి ఇంతకుముందు ఎన్నడూ ఇంత ఉత్సాహం, ఆనందం తెలియనే తెలియవు! ఆకాశంలోకి ఎగురుతున్నట్టుగా, మంటల మీదనుంచి దూకాలి అన్నంత ఆదుర్దాగా, నరనరంలోనూ తెలియని ఉత్సాహం ఉరకలు వేస్తోంది! ఒక్కసారి రోహిత్ నామీద ఇంత బాధ్యత పెట్టాడు! నాపట్ల ఇంత నమ్మకం ఏర్పరచుకున్నాడు... అతని నమ్మకం నిలబెట్టుకోగలనా? అతను నాకు అప్పగించిన బాధ్యత నేను సక్రమంగా నెరవేర్చగలనా? అని బేలగా అన్పించేది. మరుక్షణంలోనే, నేనెందుకు చేయలేను? నాకు కూడా ఇది ఒక పరీక్ష! రోహిత్‌తో కలిసి యీ పరుగుపందెంలో పాల్గొనటం ఎంత అద్భుతంగా వుంది! అతనికి తోడుగా వుండటం అనేది వర్ణించనలవికాని ఆనందం. ఇది నేను పోగొట్టుకోలేను అంటూ పట్టుదల వస్తుంది. స్రవంతిలో ఎంత ఉత్సాహం! ఆమె పట్టుదలతో రోహిత్ చెప్పేవి ఒక్కమాట బీరుపోకుండా, అతనితో మరోసారి చెప్పించుకోకుండా, అతనికి విసుగు రాకుండా జాగ్రత్త పడుతుంది. తను ఏకాగ్రతతో వుంటే అసలు నేర్చుకోలేనిదేముంది! ఈ ర్యాలీలో పాల్గొనాలనే ప్రయత్నం యిద్దరిమధ్యా వున్న, మొహమాటాన్ని చెరిపేసింది.

ఇద్దరూ ఇప్పుడు ప్రాణ స్నేహితులకంటే ఎక్కువగా అయిపోయారు.

ఇద్దరిదీ ఒకటే ధ్యేయం! ర్యాలీ!

ఇద్దరిదీ ఒకటే ఏకాగ్రత! ర్యాలీ!

ఇద్దరి ఆలోచనలూ ఒకేవైపు! ర్యాలీ!

ఒక్కోసారి సాయంత్రంవేళ బిర్లామందిర్‌కి వెళ్ళిపోయి పైన కూర్చుని, రోహిత్ ర్యాలీగురించి పాఠంలా చెబుతుంటే, స్రవంతి బుగ్గన చెయ్యి పెట్టుకుని

శ్రద్ధగా వింటుంది. మధ్యమధ్యలో కాగితంమీద వ్రాసుకుంటుంది. వ
వచ్చేవారు, వెళ్ళేవారు తమ లోకంలో తాము వున్న యీ జంటని విచిత్ర
ఆసక్తిగా తలతిప్పి చూస్తూ వెళుతుంటారే కానీ అది వీరికి పట్టనే పట్ట
సాయంత్రం చిరుగాలులకి ఆమె పమిటకొంగు రెపరెపలాడ్తుంటే, అ
జుట్టు సన్నగా కదులుతుంటే, ఇద్దరూ ఒకే చిత్రంలో వ్యక్తుల్లా క
వుంటారు.

స్రవంతి 'ఆసరా'లో తీరిక చిక్కినప్పుడు, రాత్రివేళ నిద్రపట్టనప్పుడు
గురించే ఆలోచిస్తుంది. అనుమానాలు వస్తే కాగితంమీద వ్రాసుకుం
మళ్ళా సాయంత్రం వేళ రోహిత్ తనని తీసుకువెళ్ళినప్పుడు, గుర్తుపెట్టి
అడుగుతుంది. అతను శ్రద్ధగా విని జవాబు చెబుతూ, దాని వివ
బోధిస్తాడు.

## 26

రోహిత్ గదిలో అద్దంముందు నిలబడి తల దువ్వుకుంటున్నాడు. ఎ
ఎన్నడూ లేనిది ఈరోజు హుషారుగా కూనిరాగం తీస్తున్నాడు.

స్రవంతి ఆ గదిలోకి వచ్చింది.

"రోహిత్! కళ్ళు మూసుకో!" అంది.

"ఏమిటి విశేషం?" అన్నాడు.

"కళ్ళు మూసుకోమంటుంటే"

అతను మంచంమీద కూర్చుని కళ్ళు మూసుకున్నాడు.

"పూర్తిగా మూసుకున్నావా?"

"ఆ!"

స్రవంతి చేతులు అతని మెడలో ఏదో ముడి వేసినాయి.

"ఇప్పుడు కళ్ళు తెరు" అంది.

"ఏమిటిది?" మెడలో వేళ్ళాడుతున్న నల్లటి తాడుని చూసుకున్నా
దానికి నయాపైసంత హనుమంతుడి బొమ్మ వేళ్ళాడుతుంది.

"నాగరత్తమ్మగారు చెప్పింది. ఇది వేసుకుంటే దిష్టి తగలదుట. చా
మంచిదట."



"హనుమంతుడి బొమ్మా?" అతను వెంటనే బుగ్గలు పూరించి, పిడికిళ్లు బిగించి "ఊ!" అంటూ చూపాడు. "ఓ.కె. ఈ బిళ్ళలో చాలా మహత్యం వుంది. నాకప్పుడే ఆరడుగుల పైన తేలిపోతున్నట్లుగా వుంది. కొండని అరచేత్తో ...సేయగలను అన్పిస్తోంది."

అతని ముఖం చూసి ఫక్కున నవ్వింది. "రోహిత్... నవ్వకు" అతని ...మీద చేయి ఆనిస్తూ అంది.

రోహిత్ ఆ చేయి పట్టుకున్నాడు. స్రవంతి వెళ్ళబోతుంటే ఆపి దగ్గరకి తీసుకున్నాడు. నడుంచుట్టూ చేతులు పెనవేసి, స్రవంతి కళ్ళలోకి చూస్తుండి పోయాడు.

"ఏమిటలా చూస్తున్నావు?"

"నిన్నే"

"నీ ఎదురుగా నిలబడింది నేనేనని తెలుసులే. ఏమిటా ఆలోచన?" ...ేసినట్లు అడిగింది.

"స్రవంతీ! ఒక్కసారి హాస్పిటల్లో ఆ మాటలు చెప్పవూ!"

"ఏ మాటలు?"

"అదే! నేను సుస్తీ పడినప్పుడు నువ్వు ఖంగారు పడినప్పటి మాటలు."

"అదా! ఇప్పుడెందుకు? మనం హాయిగా, సంతోషంగా వున్నప్పుడు అలాంటి సంగతులు ఎందుకు? గుర్తుచేసుకోకూడదు. అంకుల్ ఏమని చెప్పారు... ఎంత విలువైనదికాని, బాధపెట్టేది కానీ గతించినది గుర్తుతెచ్చుకొని నెమరువేయకూడదు."

"నువ్వు చెబుతావా లేదా?" అతను సీరియస్‌గా చూశాడు.

"ఉహూ! చెప్పను."

"చెప్పవా?"

ఒక్క నిముషం అతను తదేకంగా చూశాడు. ఆ వెంటనే మంచంమీదనుంచి లేచాడు. స్రవంతిని అమాంతం ఎత్తేసి మేకపిల్లలా మెడమీద వేసుకున్నాడు.

"చెబుతావా? లేదా?"

"వద్దు వద్దు. వదులు. దింపు" అరిచింది.

అతను ఆ అరుపులు లక్ష్యపెట్టలేదు. స్రవంతిని అలా మెడమీద వేసుకొని గదంతా తిప్పుతూనే వున్నాడు. "చెప్పేవరకూ దింపను."

"రోహిత్ ప్లీజ్!"

"రోహిత్ అడిగింది చెప్తేనే దింపుతాడు" ఖచ్చితంగా చెప్పాడు.

"సరేలే, దించు" తప్పనిసరిగా అంది.

అతను దింపాడు. స్రవంతి గదిలోనుంచి తుర్రుమనబోయింది. అది పసిగట్టినట్లే అతను నడుంచుట్టూ చేతులు పెనవేసి ఆపేశాడు.

"మొండి" వెక్కిరిస్తూ అంది.

"ఒట్టి మొండి కాదు, శతమొండి, జగమొండి" ఒప్పుకుంటూ అన్నాడు.

"నువ్వు అనుకున్నది అవాల్సిందే."

"అది నా అలవాటు. నేనేం చెయ్యను? రా" బుద్ధిమంతుడిలా తీసుకుని మంచంమీద కూర్చున్నాడు.

"రోహిత్! అవతల చాలా పనుంది" బ్రతిమలాడుతూ అంది.

"నేను సాయం చేస్తాగా. వర్రీ అవకు."

"ప్లీజ్ రోహిత్!" గడ్డం పట్టుకుని బ్రతిమాలింది.

"ప్లీజ్ స్రవంతి!" అతను అంతకంటే రెట్టింపు బ్రతిమాలాడుతున్నట్టు చూశాడు.

"తప్పదా?" నిస్సహాయంగా అడిగింది.

"తప్పదని ఇప్పటికైనా తెలుసుకో."

స్రవంతి గొంతు సవరించుకుంది. అభినయం చేస్తున్నట్టు చెప్పింది.

"హాస్పిటల్! ఎమర్జన్సీ వార్డ్! అక్కడంతా రోగులు సీరియస్ కండీషన్లో వున్నారు. ఒక బెడ్ దగ్గర ఒకబ్బాయి ప్రాణంలేనట్టే పడివున్నాడు. ఒక అమ్మాయి కూర్చుని వుంది. ఇంతలో డాక్టర్ వచ్చాడు.

"మీ పెద్దవాళ్ళెవరూ లేరా?" డాక్టర్ని అనుకరించడానికి ప్రయత్నిస్తూ అంది.

"మాకు... మాకెవరూ లేరండీ. మా అంకుల్ ఊరు వెళ్ళారు."

స్రవంతి చాలా నిస్సంకోచ స్వరంతో చెప్పింది.

ఒక్క నిముషం ఆగింది. "డాక్టర్‌గారు వెళ్ళిపోతున్నారు."

డ్రామాలోలాగా గొంతుపెట్టి చెప్పింది. వెంటనే చేయిఎత్తి అక్కడ సీట్లో డాక్టర్ వెళ్ళిపోతుంటే అతన్ని ఉద్దేశించి "డాక్టర్!" ఆదుర్దాగా పిల్చింది.



మళ్ళీ డాక్టర్లా తనే వెనక్కి తిరిగి ఖంగారుగా గొంతుపెట్టి "ప్రమాదం ఇంకా దాటలేదు" సీరియస్‌గా చూడబోయిన స్రవంతి విరగబడి ఫక్కున నవ్వేసింది.

"రోహిత్! నన్ను చంపకు. ఆ ఆదుర్దా, భయం యిప్పుడెలా వస్తాయి?" అంది నవ్వుతూ.

రోహిత్ మంచంమీద వెనక్కి వాలిపోయాడు. అతని చేతులు ఆమె నడుంని వదలకుండా బిగించి పట్టుకుని తనతో లాగటంతో, స్రవంతి అతని మీదకి తప్పిపడింది. స్రవంతి వెంటనే లేవబోతుంటే, అతను ఆ పని సాధ్యంగాకుండా మరింత బంధిస్తూ, "ఊ! యిప్పుడు చెప్పు" అన్నాడు. ఆ చెప్పు అనటంలో అతని కంఠంలో అభ్యర్ధనో, అతని కళ్ళలో ఆ గతం వినాలి అనే కోరికో ఏదో తెలియదుగానీ, స్రవంతి కాదనలేకపోయింది.

అతను గుండెలమీద పడుకోబెట్టుకుని, ఆమెచేత చెప్పించుకుంటున్నాడు.

స్రవంతి ఈసారి సీరియస్‌గా చెప్పసాగింది. "రోహిత్! నువ్వు అనాధవి కావు! ఇప్పుడు నువ్వు చచ్చిపోతున్నప్పుడు కానేకాదు. నేను... నీకు... నీ దగ్గరగా వుండి నీకు వీడ్కోలు చెబుతున్నాను. స్నేహితురాలిగా, నీకోసం నా ప్రాణం తపిస్తోంది" రోహిత్ స్రవంతి తలని గుండెలకి అదుముకున్నాడు. అతని దవడ ఎముక బిగిసింది.

"ఊ! చెప్పు" జీరపోయిన కంఠంతో అన్నాడు.

స్రవంతి అతని గుండెల్లో ముఖం ఒదిగిపోగా చెబుతోంది. స్రవంతి కంఠంలో కూడా ఏదో అడ్డుపడ్డట్టే అయింది అలా చెబుతుంటే రానురాను మనసు గతంలోకి వెళ్ళిపోయి, ఆ విషయం ఇప్పుడు జరుగుతున్నట్టుగా అనిపిస్తోంది.

"రోహిత్! నువ్వు ఏ రోడ్డుపక్కనో, ఏ తుప్పల్లోనో, వైద్యసహాయం లేకుండా, నా అనే దిక్కు లేకుండా, ఈ ప్రపంచంలోనుంచి ఏ చెత్తకాగితమో విసిరేసినట్టుగా వెళ్ళటంలేదు. ఒక స్నేహితురాలు చేతుల్లో పొదివిపట్టుకుని, 'మృత్యువు' అనే మరో మిత్రుడికి పదిలంగా అప్పచెబుతున్నట్టుగా వెళుతున్నావు. నిన్ను దక్కించుకోవాలని నేను ఎంతగానో తపిస్తున్నాను. నా వల్ల కావటంలేదు. బహుశ నువ్వు చచ్చిపోవటమే మంచిదేమో!

ఎందుకంటే... ఎందుకంటే... ఈ మత్తుమందు అనే భయంకరమైన వ్యసనంలోనుంచి ఎలాగూ బైటపడలేవు" రోహిత్ హఠాత్తుగా స్రవంతి ముఖం రెండుచేతులతోనూ దగ్గరకు తీసుకుని నుదురుమీద, కళ్ళమీద ఆవేశంగా ముఖం అంతా, అందినచోటల్లా ముద్దులతో ముంచెత్తాడు.

స్రవంతి హఠాత్తుగా బిగ్గరగా ఏడ్చేసింది.

"స్రవంతీ! ఏమిటిది? ఎందుకు? ఎందుకు?" ఆదుర్దాగా అడిగాడు.

"అదే కల! పీడకల! ఇది యదార్థం! చూడు! ఒక్కసారి కళ్ళుతెరిచి చూడు. నేను నీ ఎదురుగా వున్నాను. ఆరోగ్యంగా వున్నాను. అందరి మనుష్యుల్లా ఆనందంగా వున్నాను" స్రవంతి ముఖంఎత్తి మళ్ళీ పెదవులమీద గాఢంగా ముద్దుపెట్టుకుంటూ అన్నాడు. స్రవంతికి చెదిరి ముఖంమీదకి పడిన జుట్టుని చెవి వెనక్కితోస్తూ, "స్రవంతీ! నువ్వు మృత్యువుని కూడా మంచి చేసుకున్నావు. అందుకే మృత్యువు నిన్ను బాధపెట్టటం ఇష్టంలేక నన్ను వదిలేసి వెళ్ళి పోయిందేమో."

స్రవంతి ఇంకా గతంలో నుంచి బైటకి రాలేనట్టు ఆ మాటనే చెబుతోంది.

"అంకుల్ ఇది వింటే కుప్పలా కూలిపోతారు. ఉయ్ లవ్ యూ రోహిత్! ఉయ్ లవ్ యూ...!" అతని గుండెల్లో తలదాచుకుంటూ చెప్పింది.

"ఏదీ! మళ్ళీ ఆ మాట చెప్పు" అతని కంఠం ఉద్విగ్నతతో పలికింది.

స్రవంతి చెప్పింది.

అతను స్రవంతిని గుండెలకి అదుముకున్నాడు. హఠాత్తుగా భుజాలు గుచ్చిపట్టుకుని లేవనెత్తి... "మనం పెళ్ళి ఎప్పుడు చేసుకుందాం?" అన్నాడు.

స్రవంతి చెబుతున్న సంగతి మర్చిపోయినట్టుగా విస్మయంగా అతనివైపే చూస్తోంది.

"చెప్పు. మనం పెళ్ళి ఎప్పుడు చేసుకుందాం?"

స్రవంతి సమాధానం చెప్పలేనట్టు, ఇంకా విప్పారిత నేత్రాలతో అలాగే చూస్తోంది.

"స్రవంతీ...! నేను నిన్ను అడిగేశాను. నువ్వు ఒప్పుకుంటే మామూలు వివాహం! నువ్వు ఒప్పుకోకపోతే నిన్నెత్తుకుపోయి రాక్షసవివాహం చేసు



కుంటాను. నాకు కూడా, నా యీ జీవితం నిజమేనా, లేక కలా అని ఒక్కొక్క సారి అన్పిస్తుంది. ఆ క్షణంలో వెంటనే వచ్చేసి నీ గుండెల్లో తలదాచుకుని, నీచేత "ఇది నిజం" అని చెప్పించుకోవాలనిపిస్తుంది. చెప్పు స్రవంతీ! మనం వివాహం చేసుకుందాం అంటున్నాను. నువ్వేమంటావు? ఆగమంటే జీవితాంతం ఆగుతాను" స్రవంతి చప్పున అతని నోటిమీద చెయ్యి ఆనించింది.

"వద్దు రోహిత్! వద్దు! ఒక్కరోజుకూడా ఆగవద్దు. నేను అంకుల్‌కి చెబుతాను" అంది.

"ఉహు! నేను చెబుతాను" అన్నాడతను.

"నేను చెప్పలేక నిన్ను ముందుకు తోశానని అనుకుంటారేమో అంకుల్! ఆయనకి పిరికితనం పోకడ ఒళ్ళు మండుతుంది" సందేహించింది.

"ఉహు! నువ్వు చెబితే, నేను నిన్ను వలలో వేసుకున్నానని అనుకుంటారేమో?" అతను భడపడ్డాడు.

"అయితే ఒక పని చేద్దాం! ఇద్దరం కలిసి చెబుదాం" అంది.

"ఎలా? ఒకేసారి వెళ్ళి కోరస్‌గా, మేం పెళ్ళిచేసుకుంటాం అనా?"

"ఛీ! అలాకాదు."

"మరి ఏ విధంగా?"

"ఆయన భోజనంచేసి పైప్ కాలుస్తూ, రిలాక్స్ అయిన మూడ్‌లో పడక్కుర్చీలో కూర్చుంటారే అప్పుడు. "అంకుల్!" అంటూ నేను దగ్గరకి వెళ్ళి "రోహిత్, నేనూ..." అంటాను. నువ్వు వెంటనే నేనూ, స్రవంతీ పెళ్ళి చేసుకుంటాం" అను.

"అమ్మో! ఇంకేమైనా వుందా? ఒకవేళ నీ మాట వినగానే ఆయన ఒళ్ళుమండి వెంటనే తుపాకి తీసుకుని నా వెంటపడితే?"

"అలా చేయరు."

"ఏమో! నీ పెళ్ళిగురించి ఆయనకి ఏం గొప్ప ఆశలు వున్నాయో! నాలాటి అనామకుడికి, అనాథకి యివ్వరేమో!"

"ఆయన నా ఇష్టానికి వ్యతిరేకంగా ఏదీ చేయరు. అసలు నామాట కాదని అనరు"

"పోనీ! ఒకపని చేద్దామా?" అన్నాడతను.

"ఏమిటది?"

"ఇద్దరం కలిసి ఆయనకి ఒక ఉత్తరం వ్రాద్దాం" అన్నాడు.

"వండర్‌ఫుల్ ఐడియా" అంది.

రోహిత్ స్రవంతిని పట్టుకుని లేపి ఎత్తుకుని, డ్రాయరు దగ్గరకి తీసుకెళ్ళి తను కూర్చొని, ఒడిలో కూర్చోపెట్టుకున్నాడు. డ్రాయర్ సొరుగులాగి కాగితం కలం తీసి యిచ్చాడు.

"ఊ! వ్రాయి!" అన్నాడు.

"ఏం వ్రాయను? నాకు భయంగా వుంది" అంది నిస్సహాయంగా.

"నేను చెబుతాను. నువ్వు వ్రాయి" అన్నాడు.

స్రవంతి అతని వీపుమీద పుస్తకం ఒత్తుపెట్టి, దానిమీద కాగితం పెట్టి "ఊ!" అంది.

అతను చెప్పసాగాడు.

"ప్రియమైన అంకుల్‌కి..."

స్రవంతి వ్రాస్తోంది. "మేమిద్దరం పెళ్ళి చేసుకోవటానికి నిశ్చయించుకున్నాం. మీరు ఆశీర్వదించవలెను."

"ఛట్! ఇది బాగాలేదు. కోర్టు వారంట్‌లా–"

"మేం ఇల్లు జప్తు చేస్తున్నాం. మీరు ఇంట్లోంచి వెళ్ళండి" అన్నట్టుంది.

"ఎలా వుండాలి మరి?"

"ఎలాగంటే... ఆయన మనసులో ఏ కాస్త వ్యతిరేకత అనేది వున్నా అది మనం వ్రాసే పద్ధతిమూలంగా పోవాలి."

రోహిత్ క్షణం ఆలోచించాడు. స్రవంతిని పక్కకిలాగి. "పెన్ ఇలా ఇవ్వు" అంటూ టేబిల్‌మీదపెట్టి తనే వ్రాయసాగాడు. అతని భుజంచుట్టూ చేయివేసి స్రవంతి అతను వ్రాసే అక్షరాలని గమనిస్తోంది.

డియర్ అంకుల్!

నమస్తే! ఈరోజు స్రవంతి, నేనూ మేమిద్దరం కలిసి మీకు ఒక షాకింగ్ న్యూస్ చెప్పబోతున్నాం. మేమిద్దరం వివాహం చేసుకోవటానికి నిశ్చయించుకున్నాం. మాకు అంగీకారం కుదిరింది. కానీ మీ అంగీకారం కూడా లభించితేనే ఈ వివాహం జరుగుతుంది. లేకపోతే జరగదు. మేం తొందరపడి నిర్ణయం తీసుకున్నామని మీకు అన్పిస్తే మీరు మమ్మల్ని మన్నించగలరు. మీ నిర్ణయంమీద మా ఇద్దరికీ అపారమైన గురి, గౌరవం వున్నాయి.



ఇట్లు
మీ రోహిత్

ప్రక్కనే స్రవంతి! అని తనుకూడా సంతకం పెట్టేసింది.

"ఉత్తరం ఆయనకి ఎప్పుడు ఇవ్వాలి?" అనుమానం వచ్చింది.

"ఆయన ఆఫీసుకి వెళ్ళిపోయేటప్పుడు, కోటుజేబులో పెట్టేస్తాను" అంది స్రవంతి.

"అదే నయం. సాయంత్రంవరకూ మనకి టైం వుంటుంది" అన్నాడతను నిట్టూరుస్తూ. ఈ చిన్న వుత్తరం అతని జీవన గమ్యం నిర్ణయించబోతోంది.

"ఒకవేళ అంకుల్ వద్దంటే?" అతను అడిగాడు. స్రవంతి వెంటనే సమాధానం చెప్పలేదు. కాస్త ఆగి "నేను చేసుకోను" అంది. అతను కాస్త ఆగి అన్నాడు. "నేనూ నీకంటికి మళ్ళీ కన్పించను. ఇదే మన ఆఖరి కలయిక" అంటూ దగ్గరకి తీసుకున్నాడు. ఇద్దరూ అలాగే కూర్చుండిపోయారు.

## 27

నాయర్‌గారు వీడియోపార్లర్‌లో కూర్చుని పేపరు చూస్తున్నారు. ఇంతలో ఒక యాభై సంవత్సరాల ఆయన పంచె, లాల్చీ ధరించి, గొడుగు చంకన పెట్టుకుని వచ్చాడు. అతని నడక, వాలకం, ఆ చూపులు, సంత్సరాల తరబడి ఒకే వినయం ప్రదర్శించే వృత్తిలో బ్రతికినవాడిలా అన్పిస్తున్నాడు. ముఖాన కనుబొమల మధ్యనున్న బొట్టు ఆయన ఒక భక్తుడిగా తెలియజేస్తోంది. టేబిల్ దగ్గరకివచ్చి "నమస్కారం నాయర్‌గారు" అన్నాడు. నాయర్‌గారు పేపర్‌తీసి చూశారు. వచ్చినవ్యక్తిని చూడగానే ఆయన ముఖం ఆనందంతో వికసించింది.

"మీరా అప్పారావుగారూ! రండి రండి. నేనే మీ దగ్గరకి వద్దామని అనుకుంటున్నాను. ఏమిటీ? గురువారం అనగా వస్తానని, ఏ కబురూ చెబుతానని అంతగా చెప్పినవారు మళ్ళీ గురువారం వస్తున్నా కంటికి కనిపించకుండా అటేపోయారు" అన్నారు.

అప్పారావు నాయర్‌గారికి 'నమస్కరించి' ఎదురుగా కుర్చీలో కూర్చు గొడుగు పక్కనపెడుతూ, "చంటిదానికి జ్వరం అండీ బాబూ! అదీగాకుం చెప్పానుగా! మా అమ్మగారు చాలా బిజీ అని. ఇదుగో రమ్మంటుంది. నేను పూజకూడా మానేసి, చచ్చీచెడి వెళితే, ఎవరో రావటమో, ఏ ఫోన్‌లో మాట్లాడటమో చేస్తుంటుంది. అలాగే పడిగాపులుపడి కూర్చుంటాను. తాగండి, టిఫిన్ తినండి అంటుంది. ఏ మాత్రం లోటు రానీయదు. గొప్పమనసులెండి! మేం ఆవిడ దగ్గర చెరువులో చేపల్లా హాయిగా, నిశ్చింత వుంటాం. రెండుసార్లు వెళ్ళాను. కాఫీ భోజనాలు అయినాయి కానీ అమ్మగారితో మాట్లాడే అవకాశం మాత్రంకాలేదు. చెప్పానుగా! అదేదో అనాథ ఆశ్రమం కట్టిస్తున్నారుట. అదేనా! ఎక్కడినుంచో విదేశాలనుండి డబ్బుతెచ్చి "బెగ్గర్ హోమ్" కట్టిస్తున్నారుట. దానికి స్థలం కొనటం, అందులో ఆ భవనానికి ప్రారంభోత్సవానికి గవర్నర్‌గారిని రమ్మనటం, ఆ తిరుగుడులో వూపిరి ఆడటం లేదు. ఇంటినిండా ఎప్పుడూ, ఏదో పనిమీద వచ్చినవాళ్ళు కప్పుల్లా బెకబెకలాడుతూ వుంటారులెండి."

"ఆవిడ గొప్ప సోషల్ వర్కర్ అని చెప్పారుకదూ మీరు!

"అయ్యో! ఒక్క సోషల్ వర్కరేనాండీ. ఆవిడ ఎంతమందికి ఉద్యోగాలు ఇప్పించింది! ఎంతమందికి పెళ్ళిళ్ళు చేయించింది! మహానుభావురాలులెండి" చేతులెత్తి దణ్ణం పెట్టాడు. "ఆవిడ ఇల్లే ఒక స్వర్గం అనుకోండి. కళలంటే ఆవిడకి మహా ఇష్టం. పాటపాడేవారన్నా, పెయింటింగ్ వేసేవారన్నా ఇట్టే గొప్పగా అభిమానిస్తుంది."

"ఏదీ! ఆమెగారిని మీరు చూపిస్తా చూపిస్తానంటారు తప్ప ఎప్పుడూ కుదరటం లేదయ్యో" అన్నారు నాయర్‌గారు.

అంత గొప్ప మనసుగల స్త్రీని కళ్ళారా చూడాలని ఆయన మనసు ఎంతగానో వువ్విళ్ళూరుతోంది.

"ఇంతకీ మన సంగతేం చేశారు?" అన్నాడు.

"అమ్మగారితో ఫోన్‌లో మాట్లాడానులెండి. అమ్మ, నావల్ల కావటం లేదు ఈ ఇల్లు పాతది. రిపేర్లు ఎక్కువ అయిపోతున్నాయి అన్నారు."

అమ్మేద్దాం. ఎవరైనా కొంటారేమో బేరమాడు అంది. ఆ పి.ఎ. వున్నాడు చూశారా! ఆ వెధవ గౌరీశంకర్! వాడొక చుప్పనాతి వెధవ! మమ్మల్ని ఎప్పుడూ



...దరిదాపులకి రానీయకుండా చేస్తున్నాడు. ఏం లేదు, అమ్మగారి దగ్గర ...పిల్లలుగలవాడిని అంటూ, ఏదో నెపంపెట్టి డబ్బు జలగలా పీల్చేస్తున్నాడు. ...అమ్మగారు అసలు ఆ ఇల్లు నా పేరిట వ్రాసేస్తానంది. లాయర్‌గార్కి ...చెప్పింది. కాగితాలు వ్రాయటం వరకూ వచ్చింది. మళ్ళా ఏమైందో! ...కుంది. తర్వాత నేను రిపేర్లు అంటే, "అమ్మేద్దాం" అంది. ఈ ...శంకర్‌గాడు వున్నాడే..."

"అబ్బబ్బ! ఆయన పేరుతో నా నెత్తిమీద సుత్తిలా బాదకయ్యా! అసలు ...కి రా! ఇంతకీ బేరం గురించి, నేను చెప్పిన మొత్తం చెప్పావా?"

"ఆ! చెప్పానండీ!"

"ఏమన్నారు? ఇష్టపడ్డారా?"

"ఇష్టపడ్డారండి. కానీ ఇంకా పదిహేనువేలు హెచ్చు అన్నారు."

"ఇంకా పదిహేనువేలా! ఏమిటయ్యా ఇది? మొన్న పదివేలు అన్నారు, ...న్నారు. ఇప్పుడు మళ్ళీ పదిహేనువేలా? నాకవసరం లేదులే వెళ్ళు. ఏం పూరయ్యా ఇది? రూపాయి వస్తువుకి ఇంకో రూపాయి చెపితే, ఏదోలే ...కుంటాం. పదిరూపాయలు ఎక్కువ చెబితే దురాశ అనుకుంటాం. వంద రూపాయలు ఎక్కువ చెబుతూ మా చర్మం వలుచుకుని తినేస్తారు రాబందుల్లా!"

"మీరు అలా అంటే ఎలా! వారి ఉద్దేశ్యం చెప్పాను."

"నువ్వు అపాయింట్‌మెంట్ ఫిక్స్ చెయ్యి. నేను డైరెక్ట్‌గా ఆమెతో మాట్లాడుతాను. పాత ఇల్లు! ఇంకా మేం బోలెడంత రిపేర్ చేయించుకోవాలి. ...కోసం ఒక పాతికవేలు పైగా అవుతుంది. ఏదో కాస్త ఎత్తుమీద వుంది. గాలి బాగా వస్తుంది. చుట్టూ జాగావుంది. మా అమ్మాయికి మొక్కలంటే ప్రాణంకదా అని యిష్టపడ్డాను. నువ్వు నన్ను దారిని కాసే దోపిడీదొంగలా ...చేస్తానంటే వూరుకుంటాననుకున్నావా?" ఆయన గండుపిల్లిలా గుర్రుమని ...రిచేశారు.

"అమ్మమ్మ! ఎంతమాట! పోనీ ఒక పదివేలు."

"పదిపైసలు కూడా ఇవ్వను. అసలు ఆ వైరింగ్‌కూడా పాతది. మళ్ళా ...చేయించుకోవాలి. అసలు కొత్త ఇల్లు కట్టినంత ఖర్చు."

"సరే! ఐదువేలు."

"ఐదు పైసలు కూడా లేదు."

"కానీండి రెండు వేలు."

"లేదు..."

"ఇంక నామాట కాదనద్దు" అప్పారావు ధైర్యంచేసి ఆయన రెండు చేతులా పట్టుకున్నాడు.

"మీ అమ్మగారితో నేను మాట్లాడుతానయ్యా!"

"నేనూ అదే ప్రయత్నంమీద వున్నానండీ!" అన్నాడు.

"వారంరోజుల్లోపల సెటిల్ చేయించకపోయావంటే, నేను వేరే ఇల్లు కొనుక్కుంటాను."

"అమ్మమ్మ అంతమాట అనద్దు. ఈ ఇల్లు మీరు యిక కొనేసినట్టే అనుకోండి. నేను వస్తాను మరి."

"వారం రోజులే టైమ్!" హెచ్చరించారాయన.

"అలాగే సార్! అలాగే. నాకూ చాలా త్వరగా అవ్వాలని తొందరగా వుంది" అనుకుంటూ వెళ్ళిపోయాడు.

నాయర్‌గారు ఆయనని గుమ్మంవరకూ పంపి మరోసారి హెచ్చరించి తిరిగి వచ్చారు. నెలరోజుల క్రితం ఆయన అప్పారావు చెప్పిన ఇల్లు చూసి వచ్చారు. ఇల్లు బాగానేవుంది. గాలి, వెలుతురు వస్తుంది. పైన ఒక పెద్ద గదివేస్తే బాగుంటుంది. రంగులు వేయించి, చిన్నచిన్న మార్పులు చేయిస్తే కొత్తదిలాగానే వుంటుంది. ఇప్పుడున్న యీ ఇల్లు బొత్తిగా సరిపోవటంలేదు.

ఆయన టైమ్ చూసుకున్నారు.

పదకొండూ ఇరవై అయిదు కావస్తోంది. బహుశా స్రవంతి ఈపాటికి తను స్రవంతి బాగ్‌లో పెట్టిన చీటీ చూస్తుందేమో? రోహిత్ పాంట్‌జేబులో కూడా చీటీ పెట్టాడు. పిల్లలిద్దరికీ ఈరోజు తన మనసు తెలియచేశాడు. ఇద్దరూ ఏమంటారో! ఆయన కోటుజేబులో చేయి పోనిచ్చి సిగరెట్ పాకెట్ కోసం తీసుకుంటుంటే, కాగితంలాటిది తగిలింది. ఆయన జేబులోనుంచి చేయి తీశారు. చేతిలోకి సిగరెట్ పాకెట్‌తోపాటు ఒక కాగితం మడత కూడా వచ్చింది. ఆయన దాన్ని ప్రశ్నార్థకంగా చూశారు.

కాగితపు మడత తీసి చూశాడు. అది ఒక ఉత్తరం. టేబిల్ అంచున కూర్చుని చదువుకోసాగాడు.



'అంకుల్! నమస్తే" చదువుతుంటే అక్షరాల బారుల వెంట కళ్ళు పరుగులు తీసకొద్దీ ఆయనముఖంలో ఆనందాశ్చర్యాలు ముప్పిరికొనసాగినాయి. "ఓరి! ట్వీ!" అనుకోసాగారు.

❖ ❖ ❖

అంజమ్మ కూరగాయల లిస్ట్ వ్రాయలని వచ్చింది.

స్రవంతి పెన్‌కోసం బ్యాగ్ తెరిచింది. అందులోనుంచి పెన్ తీస్తుంటే దానితోపాటు ఒక కాగితం వచ్చింది.

స్రవంతికి అర్థంగాలేదు. కాగితం మడత విప్పి చూసింది. అంకుల్ వ్రాశారు. అందులో ఇలా వుంది.

ప్రియమైన స్రవంతి-రోహిత్‌లకి,

నేను దాదాపు నెల రోజులనుంచీ ఈ మాట మీకు ఎలా చెప్పాలా అని సతమతం అవుతున్నాను! మీ ఇద్దరూ కలిసి సినిమాలకీ, షికార్లకీ తిరుగుతుంటే, నాకు చూడముచ్చట అయిన జంటని చూస్తున్నట్టు కన్నులపండుగగా వుంది. ఎవరో ఏదో అంటారని, నేనేం భయపడటంలేదు. మిమ్మల్ని మందలించ లేకపోవటంలేదు. జీవితాంతం మీ ఇద్దరినీ ఇలా కళ్ళారా చూసుకునే భాగ్యం నాకు కలగచేయవలసిందిగా అర్థిస్తున్నాను. ఇందులో నా స్వార్థం చాలావుంది. ఎందుకంటే నా శేషజీవితం మీ దగ్గర నిశ్చింతగా గడపాలని అన్పిస్తోంది. నేను నా విషయం స్వార్థంగా ఆలోచించినట్టే, మీరిద్దరూ కూడా మీ గురించి నిర్మొహమాటంగా ఆలోచించుకోండి. మీరు అసలు ఒకరిపట్ల ఒకరికి ఎలాంటి అభిప్రాయం వుందో ఒకరిని ఒకరు అడిగి తెలుసుకోండి. నాకు తెలియ చేయండి. నేను తొందరపడి ఈ ఉత్తరం వ్రాసినట్టు మీకు అనిపిస్తే, పెద్దవాడి చాదస్తంగా క్షమించి వదిలేసేయండి. నాకు మీరిద్దరూ ప్రాణం. ఇదిమాత్రం అర్థం చేసుకోండి. మీ ఇష్టాన్ని, ఆలోచనని నేను ఏమాత్రం వ్యతిరేకించను. ఈ వయసులో మీ నీడగా బ్రతకాలని ఆశిస్తున్నానే. మన ముగ్గురం ఎక్కడ వున్నా, ఎలా వున్నా ఒకే కుటుంబం! అది మీరు మర్చిపోకండి. మీ రాకతో నా జీవితం నేను అదృష్టవంతుడిని అనేట్లు అయింది.

ఆశీస్సులతో

అంకుల్.

స్రవంతి ముఖంలో రకరకాల భావాలు ముప్పిరిగొన్నాయి. మధ్య మధ్య జేబురుమాలు తీసి ముక్కుచీదింది. కళ్ళలో సుళ్ళుతిరిగిన నీళ్ళు అక్షరాలు కనిపించకుండా అల్లుకుపోయినట్లు అయినాయి.

"ఏమిటమ్మా... ఏమయింది? అందరూ క్షేమమేనా?" అంజమ్మ ఆదుర్దాగా అడిగింది.

స్రవంతి ఏమీలేదు అన్నట్టు నవ్వింది.

ఆ నవ్వు చాలా మనోహరంగా నవ్వింది.

ఇది వెంటనే రోహిత్‌కి చెప్పాలి అన్పించింది. స్రవంతి కళ్ళు తుడుచుకుంటూనే తీయబోయింది.

ఇంతలో ఫోన్ ఒక్కసారిగా గణగణ మోగింది. స్రవంతి ఉలిక్కిపడింది. వెంటనే వచ్చి ఫోన్ తీసింది.

"హలో!" ఎగబీలుస్తూ అంది.

"హలో!" అవతలనుంచి రోహిత్ కంఠం విన్పించింది.

"రోహిత్! నేను..." గట్టిగా అంది.

"స్రవంతి! ఒకమాట అర్జెంట్‌గా చెప్పాలి" అన్నాడతను.

"ఉండు, ఒకమాట చెప్పేయనీ నన్ను."

"లేదు స్రవంతీ! ఫెంటాస్టిక్ అనిపించే సంగతి ఏమిటంటే."

"ప్లీజ్ రోహిత్! నా మాట విను."

"లేదు స్రవంతీ!" అతను చెప్పబోయాడు.

"రోహిత్! అంకుల్ నా బ్యాగ్‌లో చీటీ పెట్టారు" అంది.

"అరె! నిజంగానా? నా పాంటుజేబులో కూడా వుంది. ఇదిగో."

"నిజంగానా? ఉండు, నేను మొదట చదువుతాను" స్రవంతి ఆగకుండా చదివేసింది.

"అరే! నా దగ్గర ఉత్తరానికి అది కాపీ" అన్నాడు ఆనందంగా.

"రోహిత్! మన ఉత్తరం కూడా అంకుల్ చదివి వుంటారు ఈపాటికి."

"మైగాడ్!" అన్నాడతను.

"రోహిత్!" స్రవంతి కంఠం గద్గదికంగా అయింది.



"స్రవంతీ! సంతోషంగా అన్పిస్తోందా?" అతని కంఠం కూడా ఎలాగో ఏది. వారి మనసులమీద నిన్నిటినుంచీ మోస్తున్న అనుమానపు పర్వతం ఏదో ఆవిరి అయిపోయి తెలిమబ్బులా తేలిపోయినట్లుగా వుంది. హృదయాలు తేలికపడడమేకాదు, పురివిప్పిన నెమళ్ళులా నాట్యం చేస్తున్నాయి."

"సంతోషంగానే! చెప్పలేకపోతున్నాను రోహిత్. నేనింత అదృష్టవంతు...నా అన్పిస్తోంది."

"నాకంటే ఎక్కువేం కాదు. స్రవంతి! నేనిప్పుడే వచ్చేస్తున్నాను. మనం ఎక్కడికైనా వెళదాం."

"త్వరగా రా!" అంది.

అంజమ్మ ఎవరో పిలిస్తే వెళ్ళింది.

ఎప్పుడు వచ్చిందో బేబీ వచ్చి ఒడిలో తలపెట్టుకుని నిలబడింది.

స్రవంతి బేబీ తలమీద గట్టిగా ముద్దు పెట్టుకుంది.

స్రవంతి వస్తుంటే రవి ఎదురయ్యాడు. అతని బుగ్గ గిల్లింది.

"వెళుతున్నావా అక్కా, ఎందుకని?" అడిగాడు శ్రీను.

"పనుంది శేషు. కొంచెం చూస్తుండమ్మ పిల్లల్ని."

"అలాగే అక్కా. నువ్వు నిశ్చింతగా వెళ్ళిరా" అన్నాడు శేషు స్రవంతివైపు కృతజ్ఞతగా చూస్తూ.

పదినిముషాల్లో రోహిత్ ఎక్కిన స్కూటర్ "ఆసరా" ముందు వచ్చి ఆగింది.

స్రవంతి గేటు బైటనే నిలబడి ఎదురు చూస్తోంది.

స్కూటర్ ఆపి ఇంజన్ ఆపకుండా, భూమిమీద ఒకపాదం మోపి ఆపి నిలబడిన అతడు స్రవంతినే చూస్తున్నాడు.

స్రవంతికూడా తల కాస్త పక్కకి వంచి ఎండ ముఖంమీద పడుతుంటే, కళ్ళు గట్టిగా చిట్లించి అతనివైపే చూస్తోంది.

ఇద్దరి ముఖాల్లో అనంత సముద్రంలాంటి ఆనంద కెరటాలు. ఇద్దరి కళ్ళలో కాంతిపుంజాలు.

"ఆలస్యం అయిందా?" అడిగాడతను.

"అవును. కోటి సంవత్సరాలు యిక్కడ నిలబడి నీకోసం ఎదురు చూస్తున్నట్లుగా అన్పించింది."

"రా!" అన్నాడు.

స్రవంతి కలలోలోగా నడిచివచ్చి అతని వెనక కూర్చుంది. అతని నడుం చుట్టూ చేయి వేసింది.

ఆ గట్టిగా పట్టుకోవటంలోనే ఆమె స్పర్శలో ఆమె పొందుతున్న ఆనందం తెలుస్తోంది రోహిత్‌కి. స్రవంతి మెడచుట్టూ చేతులు పెనవేసి పెదవులపై గాఢంగా ముద్దు పెట్టుకున్నట్టే అన్పించింది.

అతను ఎన్నడూ లేంది, స్కూటర్ నిదానంగా నడుపుతున్నాడు. అతని స్వభావానికి పూర్తి విరుద్ధంగా అడిగిన ప్రతివారికీ చేయిఊపి సైడ్ ఇచ్చేస్తున్నాడు. రాజ్‌భవన్ రోడ్డుమీద స్కూటర్ వెళుతుంటే స్రవంతి ముఖాన్ని అతని వీపుకి ఆనించి కళ్ళు మూసుకుంది.

"నిద్ర వస్తోందా?" అడిగాడతను.

"ఊఁ... మత్తుగా వుంది ఏమిటో! చాలా చెప్పలేనంత హాయిగా వుంది!" అంది.

రోహిత్ స్కూటర్ వెళుతుంటే, అతని వీపుకి ముఖం ఆనించి నిద్ర పోతున్నట్లు మత్తుగా కూర్చుని వున్న స్రవంతిని వచ్చేపోయే జనం వింతగా చూస్తున్నారు.

రోహిత్ స్కూటర్‌ని ఇందిరాపార్కుకి తీసుకువచ్చి ఆపాడు. అక్కడ అదే అంతగా జనసంచారం వుండదు. అతను, స్రవంతి మొక్కలదగ్గర, నీళ్ల ఒడ్డున నడుస్తున్నారు.

అతని చెయ్యి ఆమె నడుంచుట్టూ వుంది.

ఆమె తల అతని భుజానికి దిగువున ఛాతీకి తగులుతూ ఆనింది.

"ఏమిటీ... మరీ అంత మూగ అమ్మాయిలా అయిపోయావు?" అన్నాడతను.

స్రవంతి అతన్ని వదిలి అక్కడ గడ్డిలో, అల్లిబిల్లిగా చేతులు చాచి తిప్పుతూ, "రోహిత్! నాకేమిటోగా వుంది. శరీరం దూదిపింజెలా ఎంతో తేలికగా అన్పిస్తోంది. అలా అలా గాలిలో కలిసి ఆకాశంలోకి తేలిపోవాలనిపిస్తోంది. నేలమీదకి వంగిపోయి, ఈ భూమిని ముద్దాడాలి అన్పిస్తోంది. ఈ గాలి, ఈ భూమి, ఈ నీరు నాకు ఈ జీవితాన్ని యిచ్చాయి. ఈ జీవితానికి నిన్ను



ఇచ్చినాయి. అయామ్ లక్కీ రోహిత్! ఐయామ్ వెరీ వెరీ లక్కీ. అంకుల్ ఎంత మంచివారు! నిన్ను అసలు నా కోసమే యింటికి తెచ్చినట్టున్నారు. బహుశ, అంతే అయివుంటుంది. మోకాళ్ళమీద కూలబడి, నవ్వుతూ అంటున్న స్రవంతికి, అంతలోనే హఠాత్తుగా కళ్ళవెంట నీళ్ళు జలజలా రాలినాయి.

రోహిత్ చప్పున తను కూడా గడ్డిలో కూర్చుని స్రవంతిని దగ్గరకు తీసుకున్నాడు. స్రవంతి అతని గుండెల్లో ఒదిగిపోయింది.

"నిజం స్రవంతీ! ఉయ్ ఆర్ లక్కీ! వెరీ వెరీ లక్కీ" అన్నాడు. అతని ముఖం స్రవంతి తలమీదకి వంగిపోయింది. ఇద్దరూ మౌనంగా ఒక అనిర్వచనీయమైన ఆనందం, నిశ్శబ్దంగా పంచుకుంటున్నవారిలా వుండిపోయారు.

## 28

"చార్మినార్ ఛాలెంజ్ కారు ర్యాలీ" దగ్గరకు రావటంతో స్రవంతి, రోహిత్ అది అయిపోగానే వివాహం చేసుకోవటానికి నిశ్చయం చేసుకున్నారు.

"అంకుల్ కూడా ఒప్పుకున్నారు. ఇక మనకి భయం ఏమిటి? పెళ్ళి ఎప్పుడు అయితేనేం?" అంది స్రవంతి.

"మనం రిజిస్టర్ మేరేజ్ చేసుకుందాం" అన్నాడు రోహిత్!

కానీ నాయర్‌గారు ససేమిరా ఒప్పుకోలేదు. "అదేం కుదరదు. ఈ వీధివీధంతా పందిరివేసి, ధాం ధూంగా చేయాల్సిందే. పెళ్ళి ఘనంగా చేయకపోతే నాకు తృప్తి వుండదు. నాకు కాస్త టైమ్ యివ్వండి మీరు" అన్నారాయన. ఆయనకి ర్యాలీ గురించి తెలియదు. ఆయన సంతోషంతో ఉప్పొంగిపోతున్నారు.

సత్యంగారితో, పరమేశ్వరంగారితో, నాగరత్తమ్మగారితో, అప్పుడే పెళ్ళెలా చేయాలో, దానికి ఏర్పాట్లకి ఏవేవి కావాలో, ఆ విధానంగురించి క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. వేలుపెట్టి ఆకాశంలోకి చూపిస్తూ "అక్కడవున్న నా ఫ్రెండ్ సంతోషడాలి" అన్నారు.

రోహిత్ ఆయనమాటని కాదనలేకపోయాడు. స్రవంతి రోహిత్‌లు ఎంతో ఆనందంగా వున్నారు. పెళ్ళి అయిపోగానే నెలరోజులపాటు దేశం అంతా తిరగాలని అనుకున్నారు. బుజ్జికి సిల్కు లాగుచొక్కా కుట్టించారు. మెడలో

గొలుసు వేశారు. కాళ్ళకి గజ్జలు కట్టారు. బుజ్జి తనకేదో కొత్త హోదా వచ్చి తిప్పుకుంటూ నడుస్తూ, గజ్జలుమోగిస్తూ నడుస్తూ స్రవంతి కవ్వించినా, రోహి కవ్వించినా మీదమీదకి ఎగురుతూ గారాలు పోతోంది. ఇల్లంతా పండగ సంబరంగా, కళకళలాడిపోతున్నట్టుగా ఉత్సాహంగా వుంది.

"ఆ రోజు రోహిత్‌ని హాస్పిటల్లో చేర్పించటానికి సాయం చేసిన ఆ ఆటో అతనికి, ఆ రాత్రి చూసిన ఆ డాక్టర్‌గార్కి తప్పకుండా మనం కృతజ్ఞత చెప్పాలి" అంది స్రవంతి.

స్రవంతిని ఆరోజే ఆ డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్ళాడు రోహిత్. స్వీట్‌పాకెట్ కొన్నారు. ఒక స్టెత్‌కొని బహుమతిగా తీసుకువెళ్ళారు.

ఆరోగ్యంతో కళకళలాడిపోతూ, ఉత్సాహం ఉరకలు వేస్తుండగా హుషారు ఆనందానికి మారుపేరులా వున్న యీ జంటని మొదట ఆ కుర్రడాక్టర్ వెంట గుర్తుపట్టలేదు. స్రవంతి చెప్పగానే "ఓ!" అంటూ వెంటనే గుర్తుకు వచ్చి వాడిలా విష్ చేశాడు.

ఆరోగ్యంగా, దృఢంగా, యవ్వనపు బిగితో వికాసవంతంగా కోరుకున్న సామ్రాజ్యానికి అధినేత అయినట్టుగా సంతోషంగా, సగర్వంగా, ఠీవిగా వున్న రోహిత్‌ని అతను కళ్ళప్పగించి రెప్పవాల్చటం మర్చిపోయినట్టే చూడసాగాడు. యీ ప్రపంచంతో తనకేం పనిలేనట్టు విరక్తిగా, ఎక్కడో చూస్తున్నట్టుగా వుండే ఆ రోహిత్... ఈ రోహిత్ ఒకే వ్యక్తి అంటే అతను నమ్మలేకపోతున్నాడు.

"థ్యాంక్ యూ డాక్టర్!" అంది స్రవంతి.

"థ్యాంక్స్ ఎలాట్, ఐ మీనిట్" అన్నాడు రోహిత్ కూడా.

కుర్రడాక్టరుగారు భుజాలు కుదిస్తూ "మీరు చాలా అనవసరంగా నాకు గొప్పతనం అంటగట్టేస్తున్నారు. ఇందులో నేను చేసిందేమీ పెద్దగా లేనేలేదు. అసలు క్రెడిట్ యీ స్రవంతికి దక్కుతుంది. ఈ అమ్మాయికి నేను కంగ్రాచ్యు లేషన్స్ చెప్పాలి." అతను స్రవంతిని చూస్తూ "ఇతని విషయంలో మీరు నిజంగా మిరకిల్ చేశారు. నేను యింకా నమ్మలేకపోతున్నాను సుమా. కూర్చోండి. నాకు చాలా సంతోషంగా వుంది" అన్నాడు.

రోహిత్, స్రవంతి కూర్చున్నారు.

"మిస్టర్ రోహిత్! నిజం చెప్పాలంటే మిమ్మల్ని చూస్తుంటే నాకు చాలా ఈర్ష్యగా వుంది. ఇలాంటి అమ్మాయి మీకు లభ్యం కావటం కేవలం నిజంగా



పూర్వజన్మ సుకృతం అని చెప్పాలి. ఈమె మీతోపాటు సమంగా మీ కోసం మృత్యువుతో పోరాడింది" అన్నాడు. "ఈరోజు మిమ్మల్ని చూసి నేను పొందిన ఆనందం వుందే, అది పదివేల రూపాయలు ఫీజు తీసుకున్నా రాదు. డాక్టర్ ఇలా పేషెంట్స్ మామూలుగా అయి, ఆరోగ్యంగా తిరుగుతుంటే, మానసికంగా చాలా తృప్తి. ఆనందం పొందుతాడు" అంటూ చెప్పాడు. వాళ్ళు వద్దంటున్నా వినకుండా కాఫీ తెప్పించి యిప్పించాడు. ఇద్దరూ పెళ్ళి చేసుకోబోతున్నారని విని యింకా సంతోషించాడు. "విష్ యూ ఆల్ ది లక్ ఆఫ్ ది వరల్డ్" అంటూ రోహిత్‌తో కరచాలనం చేస్తూ చెప్పాడు.

స్రవంతి, రోహిత్ అతని దగ్గర వీడ్కోలు తీసుకుని బైటకి వచ్చారు. స్కూటర్ మీద వెళుతుంటే స్రవంతి అంది "ఈరోజు నాకు యీ డాక్టరు దగ్గరకి రావటం చాలా ఆనందంగా వుంది. నేను ఇది కలలో కూడా అనుకోలేదు సుమా" అంది. ముందు ముందు నువ్వు కలలోకూడా అనుకోనివి చాలా జరుగుతాయిలే!" అన్నాడతను.

"ప్చ్! ఆటో అతను దొరకలేదు" అనుకుంది. పాపం... నిజంగా అతనెంత మంచివాడు! ఆ రోజు తనకి ఎంత సాయం చేశాడు! ఆటోకి డబ్బులు తీసుకోకపోగా తనకి పైనుంచి తన డబ్బులతో టీ తెచ్చి యిచ్చాడు. స్రవంతి అతని మంచితనం మర్చిపోలేకపోతుంది. ఆసరాలో అతను చేర్పించిన అమ్మాయి ఇంటికి వెళ్ళిపోయింది. శేషు, అంజమ్మల ద్వారా వాకబు చేయిస్తే వాళ్ళు ఆ ఆటో అతనుగురించి సరిగ్గా చెప్పలేకపోయారు. నేను ఒకటి చెప్పాను. అతని పేరు రహీమ్ అని, ఆటోలో వస్తుంటే ఒకచోట ఆగి పెట్రోల్ పోయించుకుంటుంటే ఇంకో ఆటో అతను "అరే రహీమ్" అని అతన్ని కేకపెట్టి పిల్చి ఏదో మాట్లాడాడు.

స్రవంతి అతని పేరు 'రహీమ్' అని తప్ప ఇంకేం చెప్పలేకపోయింది. అతని ముఖం ఏమాత్రం గుర్తులేదు.

మూడోరోజు మధ్యాహ్నం బేబీచేత బొమ్మలు వేయిస్తూ కూర్చుంటే, ఫోన్ వచ్చిందని అంజమ్మ చెప్పింది. స్రవంతి వెళ్ళి తీసింది. రోహిత్ చేశాడు. అతను ఏదో ఒక టైమ్‌లో చేస్తూనే వుంటాడు.

"భోజనం చేశావా?" అంది.

అతను ఆ మాటే విన్పించుకోలేదు. "నేను పది నిముషాల్లో వస్తున్నా గేట్ బైటకి వచ్చి రెడీగా వుండు" అన్నాడు.

దేనికోసమో చెప్పకుండానే ఫోన్ పెట్టేశాడు.

స్రవంతి అతను వచ్చేసరికి అతను చెప్పినట్టే గేటు బయట వేచి చూస్తోంది.

"ఎక్కడికి?" స్కూటర్‌మీద కూర్చొని అతని భుజంమీద చేయి ఆనించి అడిగింది.

"రహీమ్ అడ్రస్ దొరికింది."

"నిజంగా?"

"ఆ! అతని భార్య ఇద్దరు పిల్లలు, తల్లి తండ్రి వుంటారు."

"అయితే ఇక్కడ ఆగు. పిల్లలకి ఏదైనా కొందాం."

స్రవంతి బొమ్మలషాపు దగ్గర ఆగి పిల్లలకి బొమ్మలు కొంది. స్వీట్‌పాకెట్ తీసుకున్నారు.

చింతల్‌బస్తీలో విజయ్‌మేరీ దగ్గర చాలా ఇరుకుగా వున్న గల్లీలోకి వచ్చింది స్కూటర్?

ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళారు. రోడ్డుమీదనే గుమ్మం వుంది. దానికి ఒక కర్టెన్ వేళ్ళాడుతుంది. ఇంటి బైట ఆటో నిలబెట్టి వుంది.

రోహిత్ దర్వాజామీద వేళ్ళతో తట్టాడు.

ఒక పెద్దాయన వచ్చి తలుపు తీశాడు.

"రహీమ్ ఉన్నారా అండీ?" అడిగాడు రోహిత్.

"ఆ!" అని ఆయన ఇంట్లోకి వెళ్ళి "బేటా" అని పిల్చాడు.

రహీమ్ బైటకి వచ్చాడు. భోజనం అయినట్టుంది. చేయి తుడుచుకుంటూ వచ్చాడు.

స్రవంతిని చూడగానే అతను చప్పున నమస్కరించాడు.

"కూర్చోండమ్మా! ఏమిటిలా వచ్చారు?" చప్పున వెళ్ళి కుర్చీ తెచ్చి వేస్తూ అన్నాడు.

స్రవంతి అతనికి రోహిత్‌ని చూపిస్తూ చెప్పింది.

"ఏమిటీ...?" అతని కళ్ళల్లో రోహిత్‌ని చూస్తుంటే ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొంది.



రోహిత్ రహీమ్ చెయ్యి అందుకుని కరచాలనం చేస్తూ "స్రవంతి చెప్పింది. థాంక్యూ వెరీమచ్" అన్నాడు.

వాళ్ళిద్దరూ పనిగట్టుకుని తనని ఇలా వెతుక్కుంటూ వచ్చారని తెలిసి, రహీమ్ ఆనందంతో తబ్బిబ్బు అయిపోయాడు. అతను మొహమాటంతో సిగ్గుపడిపోయాడు. భార్యని, తల్లిని, పిల్లలనీ పిలిచి పరిచయం చేశాడు. స్రవంతి పిల్లలకి బొమ్మలు యిచ్చింది. రహీమ్ కూర్చోమని బలవంతంచేసి, భార్యని 'చాయ్' చేసి తీసుకురమ్మన్నాడు. రహీమ్ తల్లీ తండ్రి విని చాలా సంతోషించారు. "మా అబ్బాయిని నేనే ఇంత మంచిగా పెంచాను" అన్నారాయన గర్వంగా.

"మా అబ్బాయి చేసింది చాలా తక్కువ. కానీ మీరు యీ కాస్తదానికి మా ప్రత్యేకంగా వెతుక్కుంటూ వచ్చి చెప్పటం, అది మీ మంచితనం" అంది రహీమ్ తల్లి.

భార్య టీ చేసి తెచ్చింది. కప్పులు కాస్త పాతగా వున్నా 'టీ' మసాలావేసి, అంత రుచిగా ఇంకో కప్పు అడిగి తాగుదామా అన్నంత రుచిగా వుంది.

పిల్లలకి తమకి బొమ్మలు తెచ్చిన యీ 'ఆంటీ' అంటే సంబరంగా అనిపించింది.

ఇద్దరూ వెళతాం అని చెప్పి బైటకి వచ్చి స్కూటర్‌మీద కూర్చుంటుంటే, మొత్తం కుటుంబం అంతా బైటకి వచ్చి వీడ్కోలు చెప్పారు.

డాక్టర్‌గారికంటే, రహీమ్‌ని చూసిన తర్వాత స్రవంతికి, రోహిత్‌కి ఇద్దరికీ ఇంకా ఎక్కువ కృతజ్ఞతగా అన్పించింది. ఆటోలకి అయిన 12 రూపాయలు, పైనుంచి ఇంకో రూపాయి టీకి, ఆరోజు మొత్తం 13 రూపాయలు. ఆ కుటుంబం తినాల్సిన అతని కష్టార్జితం తమకి ఖర్చు పెట్టేశాడు. ఆ కుటుంబం ఆ దరిద్ర భయాలూ చూస్తుంటే వారికి పన్నెండు రూపాయలు చాలా ఎక్కువే!

స్రవంతికి, రోహిత్‌కి ఇద్దరికీ ఒకేరకంగా అన్పించింది. "చూద్దాం ఏదైనా చేయగలమేమో!" అన్నాడు రోహిత్.

"వీళ్ళకి మనం యింత కృతజ్ఞతగా అనుకుంటున్నాం. అసలు మనల్ని ఇంత బాగా చూసిన అంకుల్‌కి మనం ఏమి యివ్వాలి?" అంది స్రవంతి.

"అంకుల్‌కా! ఆయన మనలో ఏం కావాలని కోరుకున్నారో అది కాస్తకూడా తక్కుండా లభించేలా చేయాలి" అన్నాడు రోహిత్.

"ఈ వయసులో ఒక కుటుంబంగా మనల్ని స్వంతపిల్లలకంటే ఎక్కువగా చూస్తూ, ఒక యిల్లు, శాంతి, ఆనందం, నిశ్చింత నిండిన వాతావరణం కావాలని ఆయన కోరుకుంటున్నారు. అది మనిద్దరం యివ్వాలి... ముఖ్యంగా ఆయన్ని నిజంగా సంతోషపెట్టాలంటే మనం త్వరగా పెళ్ళి చేసుకొని, ఒకరో యిద్దరో పిల్లల్ని కని, ఆయనకి యివ్వాలి. అదే మనం యిచ్చే కానుక."

"ఫో!" అంది పెదవులు బిగిస్తూ.

"నేను నిజం చెబుతున్నాను" అతను చాలా సీరియస్‌గా అన్నాడు.

"18వ తారీఖున లగ్నం వుందిట. అంటే ఎంత... యింకో రెండువారాలు అంత. ఒక వారంలో 'ర్యాలీ' కూడా అయితే" ముందుగా అంది స్రవంతి

## 29

ర్యాలీ దగ్గరకు వచ్చేస్తోంది!

రోహిత్ మెకానిక్ జలాల్‌తో పాటు రాత్రింబవళ్ళు కారుని రెడీ చేస్తూ ర్యాలీకి దాన్ని సిద్ధం చేస్తున్నాడు.

రోహిత్ వెంట స్రవంతికూడా వుంటోంది. రాత్రివేళ, లైట్ల వెలుగులో జలాల్ కారుక్రింద దూరి, ఏదో ఒకటి కొడుతూనో, బిగిస్తూనో చేస్తూ వుంటాడు.

స్రవంతి అక్కడ స్టూల్‌మీద కూర్చుని వుంది.

రోహిత్ స్రవంతికి ఒకటి చూపిస్తూ "ఇదేమిటి చెప్పు?" అన్నాడు.

"అండర్ షీల్డ్స్" స్రవంతి వెంటనే చెప్పింది.

"ఏం చేస్తాయి ఇవి?" టీచర్ విద్యార్థిని అడిగినట్టు అడిగాడు.

"ఇంజన్ పంప్‌ని ప్రొటెక్ట్ చేస్తాయి. పెట్రోల్‌టాంక్‌ని జాగ్రత్తగా కాపాడతాయి."

"ఇది?" ఇంకోటి చూపించాడు.

"రోల్‌కేజ్."

"ఏం చేస్తుంది?"

"కారు ఓవర్‌టర్న్ అయినప్పుడు డ్రైవర్ శరీరం పొజిషన్ మారి చితికిపోకుండా కాపాడుతుంది."



"ఇవి?"

"సీట్‌బెల్ట్స్. డ్రైవ్ చేసేటప్పుడు డ్రైవర్, నేవిగేటర్ ఇద్దరూ కంపల్సరిగా కట్టుకోవాలి."

"ఇదేమిటి?" ఇంకోటి చూపించి అడిగాడు.

"ఎక్స్‌టింగ్ విషర్"

"ఏం చేస్తుంది?"

"ఫైర్ యాక్సిడెంట్ అయినప్పుడు మంటలని ఆర్పేస్తుంది."

"వెరీగుడ్! ఇది?" ఒక మీటర్ చేతుల్లోకి తీసుకుని చూపిస్తూ అడిగాడు.

"హాల్డాట్విన్ మాస్టర్" వెంటనే చెప్పింది.

"దీని ఉపయోగం..."

ఇంతలో కారుక్రిందనుంచి జలాల్ "సాబ్! ఏక్ మినిట్ ఇదరాయియే!" అంటూ పిల్చాడు.

రోహిత్ మీటర్‌ని స్రవంతి ఒడిలోపెట్టి కారు దగ్గరకు వెళ్ళాడు. షాక్ అబ్జార్బర్ దగ్గర పనిచేస్తున్న జలాల్ ఏదో చెప్పాడు. రోహిత్ వెంటనే నేలమీద పడుకుని కారుక్రిందకి జరిగాడు. ఇద్దరూ దాన్ని గురించి తర్కిస్తున్నారు.

స్రవంతి చేతుల్లోకి మీటర్ తీసుకొని దాన్ని అటుఇటు తిప్పుతూ చూసింది. రోహిత్ స్రవంతికి కారుగురించి, అన్ని భాగాలు ఏవేవి ఏం పనిచేస్తాయో అంతా క్షుణ్ణంగా తెలిసేలా ట్రైనింగ్ యిచ్చాడు.

స్రవంతికి ఇంకా ఏ టేబిల్‌దగ్గరో కూర్చుని అతనితో కారుగురించి సీరియస్‌గా మట్లాడుతున్నట్టు, అతను వివరంగా చెబుతున్నట్టే అన్పిస్తోంది. ఆ మీటర్ చూస్తుంటే అతని మాటలే చెవుల్లో విన్పిస్తున్నాయి. "స్రవంతీ! ఈ హాల్డాట్విన్ మాస్టర్ వుందే! ఇది కారుకి అమరిస్తే, ఎప్పటికి అప్పుడు, ప్రతి 100 గజాల డిస్టెన్స్‌కీ రీడింగ్ చూపిస్తుంది. నేవిగేటర్ దీన్ని చూస్తూ, చేతిలో వున్న రోడ్‌బుక్ చెక్‌చేస్తూ ప్రతి వందగజాలకి ముందుగానే, రాబోయే రోడ్డు ఎలా వుందో తెలుసుకుంటూ, డ్రైవర్‌కి హెచ్చరికలు చేస్తుంటాడు. రాబోయే రోడ్డుమీద దగ్గర్లో బ్రిడ్జి వుందా, లెవిల్ క్రాసింగ్ వుందా? రోడ్డు షార్ప్‌గా ఒంపు తిరుగుతోందా? మనం కుడివైపు వెళ్ళాలా? లేక ఎడమవైపుకి మళ్ళాలా, అంతా ముందుగానే గమనిస్తూ డ్రైవర్‌కి హెచ్చరికలు చేస్తుంటే, డ్రైవర్

దాన్నిబట్టి, స్పీడ్‌ని కంట్రోల్ చేసుకుంటూ వుంటాడు. ఈ మీటర్ తో జీరో, జీరో, జీరో నుంచి స్టార్ట్ అవుతుంది. ఉదాహరణకి నీ ట్యులిప్ రీడింగ్ 1.25 కి.మీ. వుందనుకో! బుక్‌లో 1.25 కి.మీ. వచ్చినప్పుడు రైట్ టర్న్ అని వుంది. ఎడమవైపు పెట్రోల్ సండ్ లాండ్ మార్క్‌క్రింద ఇచ్చారు. అప్పుడు ఈ 1.25 కి.మీ. వచ్చేముందే, అంటే వందగజాలకి ముందే నువ్వు ఎడమవైపుకి తిరగాలి అని హెచ్చరిక చేసెయ్యాలి. తర్వాత కొంచెం దూరం వెళ్ళిన తర్వాత, కాపిటీటివ్ స్టేజ్‌లో, ట్రిపుల్ కాషన్ అంటే మళ్ళీ ఉదాహరణకి 132.15 కి.మీ. దగ్గర షార్ప్ లెఫ్టటర్న్ విత్ లెడిప్ అండ్ బోల్డర్స్ ఆన్ రైట్ సైడ్ ది రోడ్. సో, టేక్ ది లెఫ్ట్ సైడ్ ఆఫ్ దిరోడ్, అండ్ కౌంట్‌డౌన్ యువర్ స్పీడ్" అని వార్నింగ్ ఇవ్వాలి. డ్రైవర్ స్వయంగా ఆ కాషన్స్ అన్నీ చూసుకుంటూ డ్రైవ్ చేయాలంటే కష్టం. అతని ధ్యాస, ఏకాగ్రత అంతా స్పీడ్‌మీదనే వుంటుంది కాబట్టి నేవిగేటర్‌గా వచ్చేవ్యక్తి ట్యులిప్ రీడింగ్‌తో అతనికి అండదండలుగా వుండాలి. నేవిగేటర్ ఏమాత్రం అశ్రద్ధ చేసినా, అజాగ్రత్తగా వున్నా వెంటనే ప్రమాదం జరిగిపోతుంది. లేదా తప్పురోడ్డు వెంట దూసుకువెళ్ళిపోవటం జరుగుతుంది."

రోహిత్ స్రవంతికి ర్యాలీ గురించి క్షుణ్ణంగా విశదీకరించాడు.

"స్రవంతీ! ఈ 'చార్మినార్ ఛాలెంజ్ ర్యాలీ' క్లోవర్ లీఫ్ పాటర్న్‌లో త్రీ లెగ్స్'గా అంటే మూడు విభాగాలుగా వుంటుంది. ఒక లెగ్ పూర్తి అయింతర్వాత మరో లెగ్ ప్రారంభం అవుతుంది. ఒక లెగ్‌కీ, మరో లెగ్‌కీ మధ్యలో షుమారు 8 గంటలు వ్యవధి వుంటుంది. ఈ వ్యవధిలో కారు రిపేర్ చేయటం, మళ్ళా డ్రైవర్ ర్యాలీకి రెడీ అవటం జరుగుతుంది."

"మనం అందరికంటే ముందుగా వచ్చేస్తే" అంది తను వుత్సాహంగా.

"ఉహు! అలా రాకూడదు. టైమ్ కంట్రోల్‌కి ముందుగా వస్తే ఒక నిముషానికి 10 పెనాల్టీ పాయింట్స్ వేస్తారు. ఆలస్యంగా వస్తే ఒక నిముషానికి ఒక పెనాల్టీ పాయింట్ విధిస్తారు. ఒకవేళ మనం ముందుగా వస్తే, 'టైమ్ కంట్రోల్" ముందే కారు ఆపుకుని కూర్చోవాలి.

ఈ విధంగా అతను వివరంగా నూరిపోయటంతో స్రవంతికి ఇప్పుడు ర్యాలీ గురించి ఎక్కడ తప్పులు చేయకూడదో అంతా తెలిసింది.



...లాల్ ప్రాణం అంతా పెట్టినట్టుగా, మిగతా పన్లన్నీ మానేసి కారుని రెడీ చేస్తున్నాడు.

తమ టీమ్‌కి "లవ్ టీమ్" అని పేరు పెట్టుకున్నారు.

ర్యాలీకి దాదాపు 32 కార్లు ఎంట్రీకి వచ్చాయి. వారిలో మిస్టర్ వినాయక్, మాస్టర్ వినాయక్ అని ఇద్దరు తండ్రీకొడుకుల టీమ్! వాళ్ళు హిమాలయన్ ర్యాలీ దగ్గరనుంచి మెడ్రాస్, కూర్గు, కర్ణాటక, ఢిల్లీ ఒకటేమిటి దేశంలోఎక్కడ కార్ ర్యాలీ జరిగినా వాళ్ళు పాల్గొంటారు. ఇంకో జంట మిస్టర్ మిత్రా, మిసెస్ మిత్రా అని భార్యభర్తలు. వాళ్ళది కూడా చాలామంచి టీమ్. ఇంకోజంట అజయ్-ఆనంద్ అని ఇద్దరూ ఫ్రెండ్స్. ప్రదీప్- రమ్యకూడా పాల్గొంటున్నారని నాలుగురోజుల క్రిందటే తెలిసింది. వాళ్ళకి జలాల్‌కి తెలిసిన ముకేష్ అనే మెకానిక్ కారు రెడీ చేస్తున్నాడట. ఈసారి అందరూ అతిరథులే మనవాళ్ళు కాబట్టి పోటీ తీవ్రంగా వుంటుందని అందరూ అంటున్నారు.

రోహిత్ స్రవంతిని ఇలా రాత్రివేళకూడా తనవెంటే అట్టిపెట్టుకుని రాత్రివేళ మేలుకోవడం అలవాటు చేస్తున్నాడు.

ఇంతలో రోహిత్ "స్రవంతీ! అక్కడ రెంచ్ ఇలా యివ్వు" అని కేకపెట్టాడు.

స్రవంతి ఒక్కసారి ఉలికిపాటుగా కళ్ళు తెరిచింది. చెంగ్న లేచి పరుగెత్తుకు వెళ్ళి రెంచ్ తీసుకువచ్చి, మోకాళ్ళమీద కూర్చుని కారు క్రిందనుంచి బైటకి చాపిన రోహిత్ చేతిలో దాన్ని పెట్టింది.

"థ్యాంక్‌యూ డియర్" అని విన్పిస్తుండగా, ఆ చెయ్యి లోపలికి వెళ్ళి పోయింది.

మళ్ళా వచ్చి స్టూలుమీద నిటారుగా కూర్చుంది.

కళ్ళు గట్టిగా మూసుకుని, "శోభన్ సినిమా, విమల్ సినిమా, వెరీ వెరీ సైడ్- బాలానగర్, రోడ్డు నాలుగువందల మీటర్ల వరకూ వెరీబ్యాడ్, లెవిల్ క్రాసింగ్, బేర్ లెఫ్ట్, విలేజ్ కుక్కట్‌పల్లి, మియాపూర్, గంగారామ్..." మనసులో కారులో రయ్‌న దూసుకువెళ్ళిపోతోంది.

ఇంతలో నెత్తిమీద ఒక్క మొట్టికాయ పడింది.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

ఎదురుగా రోహిత్ నిలబడి వున్నాడు. అతని పాంట్, షర్టు అంతా మసిమయం. ముక్కుకి, చెంపలకి, నుదురుమీద, బట్టలకి బాగా మసి అంటింది.

అక్కడున్న కాటన్ వేస్ట్‌తో చేతులు తుడుచుకుంటూ "ఏమిటీ జపం చేస్తున్నావు?" అన్నాడు.

"ఏంలేదు."

"నిజం చెప్పు. ట్యులిప్ రీడింగా?"

స్రవంతి ముఖం ఎత్తి అతని కళ్ళలోకి చూసింది. ఏం లాభం? అబద్ధం చెప్పినా అతనికి తెలిసిపోతుంది. అతని కళ్ళు లేజర్ కిరణాల్లా తను చెప్పే అబద్ధాన్ని చీల్చుకుంటూ నిజంవైపు వచ్చేస్తాయి. అందుకే అంగీకరిస్తు ఔనన్నట్టు తలూపింది.

"ఎక్కడున్నావు ఇప్పుడు? ఏ రోడ్‌బుక్? లెగ్ నంబర్ వన్నా? లెగ్ నంబర్ టూనా? లెగ్ నంబర్ త్రీయా?"

"లెగ్ నంబర్ వన్"

"ఎక్కడున్నావు?"

"జహీరాబాద్ దగ్గర."

"పరీక్షలకి వెళ్లే స్టూడెంట్‌లా ఏమిటీ ఈ రుబ్బుడు కార్యక్రమం?" వెళ్లి దూరంగా వున్న బకెట్‌లో నీళ్ళు తీసుకుని కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చాడు.

"అసలు నీకు ఇంత భయం అయితే ఎలా?" కర్చీఫ్ తీసి ముఖం తుడుచుకుంటూ అడిగాడు.

"నాకేం భయంలేదు."

"భయంలేదా! ముఖం చూస్తేనే అర్థం అయిపోతోంది. అసలు ఆ కూర్చోవటంలోనే గాభరా కన్పిస్తోంది. ఎంత నిటారుగా కూర్చున్నావో చూడు. కాస్త ఏమరపాటుగా వుంటే ఏదో ప్రమాదం జరిగిపోతుందన్నట్టుగా."

స్రవంతి ఈ మాట వినగానే సరిగ్గా కూర్చుంది.

"నామీద నమ్మకం లేదా?" అతను దగ్గరగా వచ్చి ఎదురుగా నిలబడి పాంట్ జేబుల్లో చేతులుంచుకుని అడిగాడు.

"బ్రహ్మాండంగా వుంది" అంది.



"నేను నమ్మను. చూడు! నువ్వు నాతో నేవిగేటర్‌గా వస్తున్నావు. నీ మీద నాకు పూర్తిగా నమ్మకం వుంది. అందుకే నాకేం ఖంగారులేదు. నేను నిశ్చింతగా వున్నాను. నా మీద నీకు నమ్మకంలేదు. అందుకే ఇంత ఖంగారు పడుతున్నావు. భయపడిపోతున్నావు."

ఇంతలో జలాల్‌కూడా కారు క్రిందనుండి బైటకి వచ్చాడు. "అమ్మగారికి భయమా! నేను నమ్మను. ఆమె ఎంత జల్దీగా నేర్చేసుకున్నారు? ర్యాలీలో రే కాదు, స్టీరింగ్ ఇస్తే అసలు ఆమే నడిపేస్తారు" అన్నాడు ప్రశంసగా.

"అలా చెప్పు జలాల్" అంది స్కూటరు దిగి వెళుతూ.

అక్కడ ఫ్లాస్క్‌లో వున్న టీ రెండు మగ్స్‌లో పోసి, వాళ్ళిద్దరికి యిచ్చింది. తను ఒక దాంట్లో పోసుకుని తీసుకుంది. వాళ్ళిద్దరూ రాత్రివేళ పొద్దుపోయే వరకూ గంటలతరబడి పనిచేస్తారు. స్రవంతి ఇంటినుంచి వచ్చేటప్పుడు ఫ్లాస్క్‌నిండా టీ, బిస్కెట్స్, యాపిల్స్ తెస్తుంది. పనిమధ్యలో వారిచేత బలవంతంగా తినిపిస్తూ వుంటుంది.

రోహిత్ టీ తాగుతూ టైమ్ చూశాడు. తెల్లవారుఝామున మూడుగంటలు అయింది. "అబ్బా! చాలా టైమయింది" అన్నాడు.

"మీరు కావాలంటే ఒక కునుకు తీయండి సార్. ఇది నేను ఫిట్ చేసేసరికి ఎంత కాదన్నా గంటకి పైగానే పడ్తుంది. పని అవగానే నేనే మిమ్మల్ని లేపుతాను" అంటూ జలాల్ బైటకి వెళ్ళి సిగరెట్ తాగివచ్చి మళ్ళా కారుక్రింద దూరాడు.

స్రవంతి అక్కడ చెక్కపెట్టెలు వేసివుంటే, వెళ్ళి వాటిమీద కూర్చుంది. రోహిత్‌కూడా వచ్చి పక్కన కూర్చున్నాడు.

మోచేతిమీద వెనక్కివాలి, విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా కూర్చున్నాడు.

"అంకుల్‌కి రేపు చెప్పేయాలి" అన్నాడు రోహిత్.

"ఏమంటారో ఏమిటో!" అంది స్రవంతి. అసలు ర్యాలీకంటే ఆయన ఆఖరి నిముషంలో నాకు చెబుతారా మీరు అంటూ ఏం గొడవ చేస్తారో అనే భయమే ఎక్కువగా వుంది.

"మనం డాక్టర్ మహదేవన్‌గార్కి ముందే చెప్పాంకదా. ఆయన కూడా మన అభిప్రాయమే బలపరిచాడు. ఆయన సలహా ప్రకారమే అంకుల్‌కి చివరి రోజున చెబుదామనుకున్నాం అని అనమన్నారుగా" అన్నాడు.

"అవును. ఆయనకి చెప్పి అదొక మంచిపని చేశాం. డాక్టర్‌గారు అలా చేయమన్నారంటే అంకుల్ యిక మనల్ని ఏమీ అనకపోవచ్చు" అంది.

ఇంతలో హఠాత్తుగా కరెంట్ పోయింది.

"అరే! లైట్లు పోయినాయి" స్రవంతి లేవబోయింది. రోహిత్ పట్టుకుని ఆపేశాడు. క్షణంలో అతని పెదవులు, స్రవంతి పెదవుల్ని గాఢంగా వత్తినాయి మరుక్షణంలో వదిలేశాడు.

"సార్! అక్కడ క్యాండిల్స్ వున్నాయి" చెప్పాడు జలాల్.

"తెస్తున్నా" రోహిత్ లేచి చీకట్లోనే వెతికి, కొవ్వొత్తి ఒకటి తీసి వెలిగించాడు జలాల్ కారు క్రిందనుంచి బైటకి వచ్చాడు.

"రోడ్డుమీద కూడా పోయినట్టున్నాయి సార్! అంతా చీకటిమయం" జలాల్ సిగరెట్ వెలిగించుకుంటూ బైటికి వెళ్ళిపోయాడు.

రోహిత్ కొవ్వొత్తి గాలికి రెపరెపలాడకుండా, ఒక విరిగిన రేకుడబ్బా పక్కన పెట్టాడు.

బైట అంతా చీకటి అలుముకోవటంతో, షెడ్ ఏమిటోగా అన్పిస్తోంది రోహిత్ నడుస్తుంటే నీడ పెద్దదిగా గోడమీద కూడా నడిచివస్తోంది.

అతను వచ్చి, స్రవంతి పక్కన మళ్ళా మోచేతిమీద ఆనుకుని కూర్చున్నాడు భయం వేస్తోందా?" అడిగాడు.

"లేదు."

"ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఆ దీపాన్ని చూస్తున్నాను."

"ఏముందీ విశేషం?" అతనుకూడా అటువైపు చూస్తూ అన్నాడు.

"ఇంత మూసుకుపోయిన చీకట్లో ఆ చిన్నదీపం ఎంత వెలుతురుని యిస్తోందా? అని చూస్తున్నాను."

రోహిత్ కూడా దాన్ని క్షణంసేపు తదేకంగా చూశాడు.

"అవును! బాగుంది! 'చీకటిలో చిరుదీపం' అంటే ఇదే కాబోలు."

స్రవంతి ఆ మాటలకి ముగ్ధురాలయినట్టు తలవూపింది.

ఆమెకళ్ళు వెలుగుతున్న ఆ కొవ్వొత్తినే తదేకంగా చూస్తున్నాయి. కానీ రోహిత్ కళ్ళుమాత్రం స్రవంతినే చూస్తున్నాయి. అతను మెల్లగా స్రవంతి



చేతిని తన రెండుచేతుల్లోకి తీసుకున్నాడు. తనుకూడా తలతిప్పి ఆ దీపం చూసాగాడు. కాస్త ఆగి తగ్గుస్వరంతో "ఆ చిన్నదీపం లేకపోతే యీ చీకటి ఎంత భయంకరం కదూ? మనం ఎటు వెళ్తున్నామో, ఏది తగిలి బోర్లా పడతామో, దేనికి ముఖం బద్దలు కొట్టుకుంటామో మనకే తెలియదు."

స్రవంతి వింటోంది.

అప్పుడప్పుడూ అతను అలా చెయ్యి పట్టుకుని ఏదో ఒకటి, తనలో తాను అనుకున్నట్టుగా, స్రవంతికి తన మనసులో ఆలోచన వివరిస్తున్నట్టే అంటూనే వుంటాడు. స్రవంతికి అతని చేతిస్పర్శ, ఈ తగ్గుస్వరంలో పలికే కంఠస్వరం తెలియకుండానే ఇద్దరిమధ్యా ఒక అనుబంధం ఏర్పడేలా చేయటం గమనించింది. అతను ఇలా అన్నమాటలు తర్వాత కూడా చాలాసార్లు మరీమరీ గుర్తుకు వస్తాంటాయి. అతన్ని గురించి ఆలోచించేట్టు చేస్తాయి.

బైట తెల్లవారుఝాము నిశ్శబ్దం, ప్రశాంతంగా వుంది. వాతావరణం చల్లగా, హాయిగా వుంది. ఈ చల్లదనం తెల్లవారుఝాములోని చిరుచలి, ఎక్కడో చెట్టుమీద పిట్ట తెల్లవారిందని లేవబోయి, చీకటిచూసి, రెక్కలు టపటపలాడించి కువకువమని శబ్దంచేసి మళ్ళా పడుకుంది.

చుట్టూ చీకటి నిండిన వాతావరణంలో అతి ప్రశాంతంగా, చలిగా, శరీరం ముడగదీసుకోవాలనిపిస్తున్న ఆ సమయం, ఆ చిన్నదీపం చిరు వెలుతురులో స్రవంతి రోహిత్ దగ్గరగా ఒకరి పక్కన ఒకరు ఆనుకుని కూర్చుని వున్నారు.

"రోహిత్! ఏమిటీ ఆలోచిస్తున్నావు?" తగ్గుస్వరంతో అడిగింది స్రవంతి.

సమాధానంగా రోహిత్, స్రవంతిచేయి తీసుకుని కళ్ళమీద ఆనించుకున్నాడు.

భావోద్విగ్నత అణచుకుంటున్న స్వరంతో చెప్పాడు "స్రవంతీ, నా జీవితంలో 'చీకటిలో చిరుదీపం'లా నువ్వు కూడా ఇలాగే వచ్చావు."

స్రవంతి ఇది వినగానే తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో అంది. "నో! రోహిత్! యీ పొగడ్తలు నేను అంగీకరించను."

"పొగడ్తలు అయితే అంగీకరించకు. నేనే యదార్థం అయితే స్వీకరించక తప్పదుగా! నిజం స్రవంతీ! ఈ క్షణంలో నాకు అలాగే అన్పిస్తోంది" అతని చేయి ఆమె చేతిమీద మరింత బిగిసింది. అతని కంఠస్వరం యింకా

మంద్రస్థాయిలోకి దిగింది "ఆ భయంకర జీవితాన్ని నువ్వు ఒక కలగా వ
జీవితాన్నుంచి నువ్వే నెట్టేశావు. ఆ బలం, ఆ పోరాటం పూర్తిగా నీవే"
అతను స్రవంతి భుజానికి తల ఆనించి కళ్ళుమూసుకున్నాడు. దగ్గుత్తిక నిండి
స్వరంతో అన్నాడు "అనారోగ్యం పాలయిన వాళ్ళకే ఆరోగ్యం యొక్క విలు
తెలుస్తుందేమో! మామూలు మనిషిగా వుండటంలో వుండే ఆనందం, స్వే
ఎంత అపురూపమైనదో అవి పోగొట్టుకున్నవారికి తప్ప అర్థంగాదేమో!"
ఒక్కనిముషం అతను అంతర్మధనపు లోయలోకి, కుత్తుకవరకూ దిగిపోయినట్ల
మౌనంగా వుండిపోయాడు. "ఎంత చిత్రం! ఒకరి చేతులు నిన్ను అఘాతంలోకి
తోస్తే మరొకరి చేతులు నిన్ను అందులోనుంచి లేవనెత్తటానికి ఆసరా
యిస్తాయి."

"ఎవరన్నారు యీ మాటలు?" ఆసక్తిగా అడిగింది.

"నేనే చెబుతున్నాను."

"నువ్వా? నువ్వు కవిత్వం."

"కవిత్వం కాదు. యదార్థమే చెబుతున్నాను" అతని కంఠం, స్రవంతి
మాటలని కట్‌చేస్తూ మధ్యలోనే పలికింది.

"రోహిత్!" అతనివైపు తల తిప్పింది.

అతనుకూడా ఇటు తల తిప్పాడు.

"స్రవంతీ! మనం రేపే పెళ్ళిచేసుకుందాం" ఒక్కక్షణం కూడా ఆలస్యం
చేయద్దు. తెల్లవారగానే యిక్కడనుంచి సరాసరి గుడికి వెళదాం పద" ఆవేశంగా
అన్నాడు.

అతను ఆ మాటలు అన్న ఆ తీరు, ఆ గొంతు పలికిన వైనం వింటుంటే
ఆ పెళ్ళికి అతను ఎంత తొందరపడుతున్నాడో అర్థం అవుతోంది.

"కొద్దిరోజులేగా మనం ఆగటం" అంది.

"నేను నిన్ను సుఖపెట్టగలను అని నీకు నమ్మకం వుందా? లేదా?"

"చాలా వుంది."

స్రవంతి అంటుండగానే ఇంతలో హఠాత్తుగా లైట్లు వెలిగినాయి. ఇద్దరూ
ఒక్కనిముషం తర్వాతగానీ మామూలుగా కాలేకపోయారు. కాసేపటికి జగ్గా
బైటనుంచి వచ్చాడు. "ఛస్! ఈ కరెంట్ ఇలా ఏడిపించకపోతే, యీ పాటికి
నా పని సగం అయేది సార్!" అంటూ మళ్ళా కారుక్రింద దూరాడు. మళ్ళా



టక్‌టక్‌మని కొడుతున్న శబ్దం వినిపించసాగింది. దానితో అంతవరకూ
అక్కడ అలుముకునివున్న అందమైన నిశ్శబ్దం పారిపోయింది.

"నిద్ర వస్తే అలా పడుకో" అన్నాడు రోహిత్.

"ఫర్వాలేదు" అంది స్రవంతి. కానీ పది నిముషాలు తిరగకుండానే
కూర్చున్నట్లుగానే తల వెనక్కి ఆనించి నిద్రపోయింది.

అది చూసిన రోహిత్, స్రవంతి భుజాలుపట్టి సున్నితంగా జరిపి, ఆమెతలని
తన ఒడిలో ఆనేలా చేర్చుకున్నాడు.

సుఖనిద్రలో వున్న స్రవంతి ముఖం చూస్తుంటే అతనికి యీ ప్రపంచంలో
ఎక్కువ అపురూపంగా, ఇష్టంగా అన్పించసాగింది. స్రవంతి లేచినప్పటినుంచీ
ఎంత కష్టపడుతుంది? ఒక్కరోజునకూడా ఎవరికైనా ఏదైనా చేయటం వృథా
శ్రమ అనుకోదా? నాకేం ఒరుగుతుంది అని స్వార్థం చూసుకోదు. ఎదుటి
వారిని తనకి వీలయినంత ఆనందంగా వుంచటమే తన బాధ్యత, అందుకే
పుట్టాను అన్నట్లుగా ప్రవర్తిస్తుంది. చెదిరి ముఖంమీద పడిన ముంగురులను
సవరించాడు. ఆ గులాబి పెదవులమీద చిరునవ్వు నిలపటంకోసం అతను ఏ
స్వప్న సామ్రాజ్యాలకి వెళ్ళాలన్నా వెళ్ళగలడు. అతని మనసులో మళ్ళీ అదే
ఆలోచన వచ్చింది.

"ఒకరి చేతులు నిన్ను అఘాతంలోకి తోస్తే మరొకరి చేతులు నిన్ను
అందులోనుంచి లేవనెత్తటానికి ఆసరా యిస్తాయి."

తన అంధకారమయం అయిన జీవితంలో స్రవంతి అంతే చేసింది.
చీకటిలోనుంచి బైటకి లాగి, కళకళలాడే యీ ప్రపంచంలోకి తనని చేయిపట్టి
తెచ్చింది. మరుభూమిలోనుంచి వచ్చిన తనకి, ఇక్కడ ఆత్మీయత, ప్రేమ,
మమతలాటి సస్యశ్యామలం అయిన భూమి లభించి తనకి శాంతి లభించింది.

తన మనసులో బీదతనం, ఆ కరువు పోయినాయి.

జీవితంలో ఎంతో ఆనందం, అద్భుతం అనే విలువలు తెలుస్తున్నాయి.

అతను స్రవంతి చెంపని నిమిరాడు.

తనకి ప్రాణంపోసి మళ్ళీ పునర్జన్మని ప్రసాదించింది.

ఈ ప్రపంచంలో తనమీద స్రవంతికి తప్ప ఇంకెవ్వరికీ హక్కుగాని,
అధికారంగానీ లేనేలేవు.

అతని కళ్ళకి ఎదురుగా కారు కన్పిస్తోంది. నల్లటి ఆ ఫియట్‌మీద స్రవంతి రంగుడబ్బా పట్టుకుని అందిస్తూ నిలబడితే తనే కుంచెతో 'లవ్‌టీమ్' అని వ్రాశాడు. ఈ టీమ్ పేరు స్రవంతి తనే పెట్టింది. ఆ పేరంటే చాలా ఇష్టం.

రోహిత్‌కి ఆ అక్షరాలు చూస్తుంటే అది తామిద్దరూ కలిసి వ్రాసిన వైనం గుర్తుకి వచ్చింది. జీవితంలో ఇలా చిన్నచిన్న పన్లు కలిసి చేయటంలో ఇంత ఆనందం వుందని అతనికి మొదటిసారిగా అర్థం కాసాగింది.

## 30

ఉదయం పదిగంటలవేళ, ఆ ఇంట్లోంచి పెడబొబ్బలుగా అరుపులు విన్పిస్తున్నాయి! మాధవ్‌నాయర్‌గారు ఇంటికప్పు ఎగిరిపోయేలా అరుస్తున్నారు. సాధారణంగా ఆ ఇంట్లోంచి ఎప్పుడూ అలాటి అరుపులు ఇంతవరకూ ఎవరూ వినలేదు. ఆయనే యిరుగూ, పొరుగూవాళ్ళు ఇళ్ళల్లో పోట్లాడుకుంటుంటే "అలా అరుచుకోకండయ్యా! మీ విషయాలు అందరూ ఎందుకు వినాలి?" అని హితవు చెబుతూ నచ్చచెప్పే ఆయనే, ఆయన స్వభావానికి విరుద్ధంగా రంకెలు వేస్తుంటే అందరూ చేస్తున్న పనులు వదిలేసి పరుగులెత్తుకు వచ్చారు.

ఆయన ఆయాసంతో రొప్పుతూ చేతులు తిప్పుతూ అరుస్తున్నారు. "ఏమిటీ నువ్వు... నువ్వు ర్యాలీలోకి వెళుతున్నావా? స్రవంతినికూడా వెంట తీసుకు వెళుతున్నావా? ఏ స్కౌండ్రల్ నీకు ఈ సలహా యిచ్చాడో చెప్పు. చంపి పాతరేస్తాను. అంతా మీ ఇష్టమేనా? నన్ను అడగక్కర్లేదా? అసలు నేను అనేవాడిని ఇంట్లో ఉన్నానని గుర్తు ఎలా లేదు? అసలూ... అసలూ... మిమ్మల్నిద్దరినీ... ఏదీ నా తుపాకి."

స్రవంతి రివ్వున పరిగెత్తుకువెళ్ళి తుపాకి తెచ్చి ఆయన చేతికి అందించింది. మళ్ళా పరుగెత్తుకువెళ్ళి రోహిత్ పక్కన నిలబడి, "చంపేయండి అంకుల్! చంపేయండి! కమాన్! షూట్ అజ్. మీకు ఆ రైట్ వుంది. మేం చెప్పకపోవటం మా తప్పే! ఒక్కసారిగా ఆశ్చర్యపరుద్దాం అనుకున్నాంగానీ, అంతకంటే వేరే ఉద్దేశ్యం ఏమీలేదు. అదుగో, ఈ పడక్కుర్చీలాగానే చేద్దాం అనుకున్నాం. ఏం రోహిత్?" అంది. అతను వెంటనే అవునన్నట్టు తలవూపాడు.

"షటప్!" ఆయన అరిచాడు.



రోహిత్ ఏం మాట్లాడలేదు. పెదవివిప్పి మాట్లాడకూడని సమయం అది. ఇప్పుడు ఏం మాట్లాడినా ఆయన ఆగ్రహం, ఆవేశం పదిరెట్లు పెరుగుతాయి. వీలయినంతగా ఆయనని నవ్వించే మూడ్‌లో పెట్టి, యీ వార్త తెలియచేయాలని నిర్ణయించుకున్నారు. అయితేనేం! ఆయన వారు వూహించిన విధంగానే అగ్నిపర్వతంలా భళ్ళున బద్దలయ్యారు. ఆయనకి మొదట్లో వాళ్ళు చెప్పేది అర్థంగాలేదు. కారు ర్యాలీ చూడటానికి వెళతానంటున్నారు కాబోలు అనుకున్నారు. విషయం అర్థం అయ్యేసరికి ఆవేశం వచ్చేసింది. యాక్సిడెంట్ గుర్తుకువచ్చి భయం వేసింది. వీళ్ళిద్దరూ కలిసి తనని ఒంటరివాడిని చేసేశారు అని ఏడుపు వచ్చేస్తోంది.

"మీ కాళ్ళు విరక్కొట్టేసి తర్వాత బాగుచేయిస్తాను. ఈ క్షణంనుంచీ మిమ్మల్ని కదలనీయకుండా ఆ గదిలో పడేసి తాళం వేసేస్తాను. ఎక్కడికి పోతారో చూస్తాను" అంటూ అరిచేస్తున్నారాయన.

స్రవంతి ఆయనచేతికి తుపాకి ఇచ్చి రోహిత్ ప్రక్కన నిలబడి ఆయన గురిపెడుతుంటే తండ్రిని చిన్నపిల్ల బ్రతిమాలాడుతున్నట్లు "అంకుల్! ప్లీజ్! మమ్మల్ని చంపేయండి. ఏం ఫరవాలేదు. మీకు చెప్పకుండా తప్పుచేశాం కాబట్టి, మీరు మమ్మల్ని ఏం చేసినా న్యాయమే అవుతుంది. కానీ, అంకుల్! ప్లీజ్... కాల్చేముందు ఒక్కనిముషం ఆగండి. ఎలాగో చంపేవారు ఆ ర్యాలీ అయిపోయింతర్వాత చంపేయండి. అంకుల్! ఈ ర్యాలీ అంటే మాకెంత ఇష్టమో తెలుసా? ఎంతో కష్టపడి నేను రోహిత్ దగ్గర అదంతా నేర్చుకున్నాను. ఒక్క రెండురోజులు... ఆ ర్యాలీ ఎల్లుండే మొదలు..." స్రవంతి చేతులు జోడించి నమస్కరిస్తూ, "అంకుల్! ఎలాగూ మమ్మల్ని చంపేస్తారు. ఆఖరికోర్కెగా అడుగుతున్నాను. ర్యాలీలోకి వెళ్ళి వచ్చింతర్వాత చంపేయండి. ఆ థ్రిల్‌తో చచ్చిపోతాం. అంకుల్ ప్లీజ్!"

ఆయన ముఖం తరిగిన కందగడ్డలా ఎర్రగా వుంది. జంగురుపిల్లి ముఖంలా గుర్రుమంటోంది. ఆయన కళ్ళవెంట నీళ్ళు వచ్చేస్తున్నాయి. హఠాత్తుగా తుపాకీ తనవైపు తిప్పుకున్నారు. "మిమ్మల్ని చంపటానికి నేనెవరిని? నా ముఖంమీద యీడ్చికొట్టినట్లు తెలియచేశారు. నా కళ్ళు తెరిపించారు! మిమ్మల్ని చంపనమ్మా! నేనే చచ్చిపోతాను..."

ఆయన బెదిరించడానికి ఆ మాట అనడంలేదని, నిజంగానే బాధతో, ఆగ్రహంతో అంటున్నారని, అన్నంతపనీ చేస్తారనీ గ్రహించిన రోహిత్ అమాంతం వెళ్ళి ఆయనమీదపడి ఆ తుపాకి లాగేసుకుని తీసుకువెళ్లి పెరటి బావిలో పడేసి వచ్చాడు.

స్రవంతి అయన్ని పట్టుకొని "అంకుల్... అంకుల్!" అంటోంది.

వీధిలో అన్ని ఇళ్ళ జనం ఆ క్షణంలో అక్కడే మూగారు.

"ఏమైంది?" అని ఒకరు.

"అదే నాకూ అర్థంకావటంలేదు" అని యింకొకరు.

"ఏదో జరగరాని ఘోరమే జరిగివుంటుంది" అని మరొకరు.

"పాపం, ఆయన అంత కోప్పడగా, బాధపడగా నేను ఎప్పుడూ చూడలేదు" అని యింకొకరు రకరకాల వ్యాఖ్యానాలు చేయసాగారు.

సత్యం, పరమేశ్వరం ఇద్దరూ "ఏమైంది?" అంటూ పరుగెత్తుకు వచ్చారు. పెరట్లోంచి వస్తున్న రోహిత్‌ని అడిగారు.

రోహిత్ క్లుప్తంగా, త్వరగా చెప్పేశాడు.

"ఓస్! ఇంతేనా?" అన్నారు ఒకరు.

"ఈ కాస్తదానికేనా?" అన్నారు మరొకరు.

"హోర్ని... దీనికే ఇంత హడావుడా? పిల్లలు గొప్పపని చేస్తుంటే సంతోషంతో గర్వపడాల్సిందిపోయి, ఇలా గొంతు చించుకుంటావేమిటయ్యా?" అన్నాడు సత్యం మందలింపుగా.

"నీ పిల్లలిద్దరికీ బాకులు యిచ్చి, నిలువునా చీల్చుకోమను నువ్వు చూస్తుండగా" హుంకరిస్తూ అన్నారాయన. పరమేశ్వరం సర్ది చెప్పాడు.

"నాయర్‌గారు! మీరు ఇలా ఆవేశపడటం ఏమీ బాగాలేదు. చూడండి చెమటలు ఎలా పోస్తున్నాయో! నీళ్ళలా కారుతున్నాయి" ఆయనని పట్టుకుంటూ అన్నాడు.

"స్రవంతీ! డాక్టర్‌గారికి ఫోన్ చేసిరా. చప్పున వెళ్ళు" రోహిత్ తగ్గుస్వరంతో హెచ్చరించాడు. స్రవంతి పరుగెత్తింది. పావుగంటలో డాక్టర్ మహదేవన్‌గారి కారు ఆ ఇంటిముందు ఆగింది.

❖ ❖ ❖



"మిస్టర్ నాయర్! ఆకాశం అంతా విరిగి మీద పడిపోతున్నట్టు ఏమిటి ఈ హడావుడి?" మహదేవన్ మందలిస్తూ అన్నారు.

"మీరు చెప్పండి డాక్టరుగారూ! మేం చెబుతుంటే బొత్తిగా చెవికి ఎక్కించుకోవటంలేదు" అన్నాడు సత్యం.

నాయర్‌గారు మంచంమీద తలకి తువాలు గట్టిగా బిగించి కట్టుకుని కప్పుకేసి చూస్తూ పడుకునా్రరు. మహదేవన్‌గారు క్షణంక్రితమే ఆయనకి ఇంజక్షన్ యిచ్చారు. స్రవంతి హార్లిక్స్ కలిపి తెస్తోంది. రోహిత్ అక్కడికి కాస్త దూరంలో చేతులు కట్టుకుని నిలబడి వున్నాడు.

"డాక్టర్‌గారూ! వీళ్ళిద్దరికీ చేతులారా మా వీధంతా పందిరివేసి పెళ్ళి చేయాలనుకున్నాను. బహుశా యిద్దరినీ నా చేతులమీదుగా స్మశానానికి..."

"ఛీఛీ! ఏమిటండీ ఆ మాటలు?" పరమేశ్వరం చప్పున వారించాడు.

"డాక్టర్‌గారూ!" దీనంగా చూశారాయన.

"ఏమిటండీ?" అడిగాడు మహదేవన్.

"మీరు ఏదైనా హాస్పిటల్లో మూడు బెడ్స్ రిజర్వ్ చేయించి వుంచండి."

"ఎందుకు?"

"ఈ లోపల హార్ట్ ఎటాక్ వచ్చి చచ్చిపోతే నాకు ఒకటి, ర్యాలీలో యాక్సిడెంట్ లాంటివి అయితే ఆ పిల్లలిద్దరికీ..."

"అబ్బబ్బ! చాలించండి మీ భయాలు, అనుమానాలూ!" డాక్టర్‌గారు విసుక్కున్నారు. "మిమ్మల్ని ఇంత బేలగా నేనెప్పుడూ చూడలేదే" ఆయన ఆశ్చర్యపోయారు.

"ఈ పిల్లలిద్దరూ నన్ను అలా చేసేశారండీ! బహుశా రాబోయే దుఃఖం కోసమేనేమో నా జీవితంలో ఈ మూడునాళ్ళ ముచ్చట పండుగలా వచ్చింది."

"మీరు కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకోండి" డాక్టరుగారు కేకవేశారు.

స్రవంతి దగ్గరకి వచ్చి కూర్చుని ఆయన చెయ్యిపట్టుకుంది. "అంకుల్! మేం మానేస్తాం. మీరేం బాధపడకండి" అంది దీనంగా.

డాక్టర్ వెంటనే కసిరారు. "అదిగో! ఆ మాటే అనద్దని అంటున్నాను. ఎందుకు మానెయ్యాలి? మిస్టర్ నాయర్! ఈ పిల్లలిద్దరూ మిమ్మల్ని మోసం ఏమీ చేయలేదు. వాళ్ళు అలాంటివారుకాదని, నాకంటే బాగా తమకే ఎక్కువగా

తెలుసు, వాళ్ళిద్దరూ వచ్చి ముందుగా నాకు చెప్పారు. నేనే ఆ ర్రైజ్ చెప్పవచ్చు. ముందు వద్దు అని సలహా యిచ్చాను. ముందే చెబితే మీరసలే బ్లడ్‌ప్రెషర్ మనిషి! తమ ఒంటికి ఆదుర్దా మంచిదికాదు" ఆయన చేతిపైన తడుతూ "పిల్లలను అర్థంచేసుకో! హఠాత్తుగా చెప్పి నిన్ను సంతోషపెడదాం అనుకున్నారు. అంతేతప్ప ఇంకేం ఉద్దేశ్యం వాళ్ళకి లేదు. నువ్వు ఇంత గలాభా చేస్తావని నేను కూడా అనుకోలేదు. ఇందులో తప్పు వాళ్ళది కాదు సలహా యిచ్చిన నాది. నన్ను షూట్ చేస్తావా చెయ్యి. తుపాకి ఎక్కడ ఇలా పట్టుకురండి" అన్నారాయన.

డాక్టరుగారు మరీ మరీ చెప్పగా సత్యంగారు, పరమేశ్వరంగారు చెరోపక్క కూర్చుని ధైర్యం చెప్పగా, కాసేపటికి ఆయన కాస్త మామూలు మనిషి అయ్యారు.

రోహిత్ కార్‌ర్యాలీలో పాల్గొంటున్నాడనే వార్త ఆ వీధిలో కుర్రాళ్ళందరికీ తెలిసింది. వాళ్ళు వచ్చి అతని చేయి పట్టుకుని గుంజి కంగ్రాచ్యులేషన్స్ చెబుతూ అత్యంత ఉత్సాహంగా ఆ వివరాలు అడుగుతున్నారు. దాన్ని గురించే సంభాషణలు జరుగుతున్నాయి. ఈ వీధిలో వుండే ఒకరిద్దరు పెద్దవాళ్ళు వచ్చి ప్రశంసించారు. "ఎంతైనా మీ పిల్లలు వేరండి. మా వాళ్ళూ వున్నారు. ఎందుకు? మన్నుతిన్న పాముల్లా వుంటారు. ఒక్కవిషయంలో ఉత్సాహం వుండదు. చదువులోగాని, ఆటపాటల్లోగాని చురుకుదనమే వుండదు. అసలు ఈ తల్లులు వున్నారు! వీళ్ళని తన్నాలి. కొంగులు వదిలి వెళ్ళనీయరుకదా!" ఎవరెవరో వస్తూనే వున్నారు.

ఇంటినిండా జనం! ముఖ్యంగా కుర్రాళ్ళు! వాళ్ళు నాయర్‌గార్కి కూడా కంగ్రాచ్యులేషన్స్ చెబుతున్నారు.

మర్నాడు రోహిత్-స్రవంతిలకు అభినందనసభ ఏర్పాటు చేసినట్లుగా కుర్రాళ్ళు వచ్చి చెప్పారు.

మర్నాడు ఆ వీధి వీధంతా ఒక్కసారి ఉత్సాహం వచ్చినట్లు మేల్కొన్నట్లు అయింది. అతనికి విజయం కలిగితే ఆ వీధికే గౌరవప్రతిష్ఠలు. విజయం కలిగినా కలగకపోయినా అసలు యిక్కడనుంచి ఒక వ్యక్తి వెళుతున్నాడు.



...ధిలోనే చిన్న షామియానా వేశారు. సత్యంగారి భార్య టీ కలిపి తెస్తే, ...మేశ్వరంగారి ఇంట్లోంచి పకోడీలు వచ్చాయి. ఇంకొకరు కిళ్ళీలు తెచ్చారు. ...సత్తెమ్మగారు దొడ్లో పూలన్నీ తెంపి రెండుదండలు తయారు చేసింది. ...ళ్ళల్లో కుర్చీలో తెచ్చివేశారు. టేబిల్‌మీద, దానిమీద గాజుగ్లాసులో ఒక ...రెమ్మ పెట్టారు. స్రవంతికి- రోహిత్‌కి సత్యంగారి అమ్మాయిచేత దండలు ...యించారు.

...నాయర్‌గారిని మాట్లాడమని కోరారు. ఆయన మొదట కాదన్నా, అందరూ ...బలవంతం చేయటంతో తప్పనిసరిగా ప్రారంభించారు. మైక్‌లాంటిదేం లేదు. ...ఆ అవసరం కూడా ఏమీలేదు అన్నట్టుగా ఆయన మాట్లాడటం ప్రారంభం ...అయ్యేసరికి అందరూ నిశ్శబ్దం అయిపోయాయి.

...ఆయన అంటున్నారు "పెద్దలందరికీ నమస్కారం, పిన్నలందరికీ ...ఆశీస్సులు. ఇది ఆనందమో, దుఃఖమో నాకు తెలియటంలేదు. ఈ హడావుడి, ...మీ అందరిలో ఉత్సాహం చూస్తే వీళ్ళు చేస్తున్న ఈ పని బాగానే వున్నట్టుగా ...ఉంది. నాకు మళ్ళీ భయం వేస్తోంది. ఒకటిమాత్రం మీ అందరికీ మనవి ...చేసుకుంటున్నాను. ఆయన అందరినీ కలియచూస్తూ రెండు చేతులూ ...జోడించారు. "మీలో పెద్దవాళ్ళంతా, ఈ ఇద్దరూ ర్యాలీలోనుంచి కాళ్ళూ, ...చేతులూ విరక్కొట్టుకోకుండా సలక్షణంగా బైటపడాలని ఆశీర్వదించండి. ...పిల్లవాళ్ళు విష్ చేయండి. అదే నేను మిమ్మల్ని కోరేది" ఆయనముఖం ...జేగురుముద్దలా అయింది. ఆయన కళ్ళలో ఏదో వెరపు, భయం వెన్నాడు ...తున్నాయని తెలుస్తూనే వుంది.

"రోహిత్, స్రవంతి! విష్ యు ఆల్ ది బెస్ట్" కుర్రాళ్ళంతా చేతులెత్తి ...గట్టిగా అరిచారు.

## 31

...వేయికళ్ళతో ఎదురుచూస్తున్నట్టు ఆ రోజు రానే వచ్చింది. స్రవంతి ...మనసులో ఇప్పటికి ఈ రోజుని వందసార్లు, లక్షసార్లు, ర్యాలీలో వెళుతున్నట్టు ...ఊహించుకున్న క్షణాలు నిజంగా వచ్చేసినాయి.

నాయర్‌గారు ఉదయంనుంచీ ఒకటే హడావుడి చేసేస్తున్నారు. వాళ్ళు దోవలో తాగటానికి ప్లాస్టిక్ బాటిల్స్‌తో గ్లూకోజ్ వాటర్ నింపారు. తినటానికి క్యాడ్‌బరీ చాక్‌లెట్స్ తెచ్చి అన్నీ కలిపి బాస్కెట్‌లో సర్ది వెనక సీట్‌లో వుంచారు.

స్పేర్‌పార్ట్స్ అన్నీ కారులో వుంచుకున్నారా లేదా అని మళ్ళీ మళ్ళీ గుర్తుచేసి చెక్ చేయించారు.

సత్యంగారు అన్నారు "ఆహా! ఈ మెషీన్లకి, ఒక స్పేర్‌పార్ట్ పోతే మరో పార్ట్ బజారులో దొరుకుతుంది. మానవ శరీరానికి కష్టం! దొరకవు కదా?"

నాయర్‌గారు వెంటనే రఫీమని సమాధానం చెప్పారు.

"సత్యంగారూ! ఎంత వెర్రివారండీ మీరు! ఒక్కసారి మీ శరీరం మీరు చెక్ చేసుకోండి. అతి ముఖ్యమైన భాగాలు అన్నింటికి భగవంతుడు మన శరీరంలోనే ఒక స్పేర్‌పార్టు అమర్చి మనల్ని పంపాడు. ఒకకన్నుకి ఒక కన్ను, ఒక చెయ్యికి మరో చెయ్యి, కాలుకీ మరో కాలు, చెవికి మరో చెవి, లంగ్‌కీ మరో లంగ్, కిడ్నీకి మరో కిడ్నీ ఇలా పాపం చాలావరకు వెతుక్కోకుండా ఏర్పాటుచేసే వుంచాడు" అందరూ ఈ మాట "నిజమే సుమా" అంటూ నవ్వారు.

నాయర్‌గారు బుట్టతో పళ్ళు ఇంకా ఏవేవో మోసుకువస్తుంటే రోహిత్ వారించాడు. "అంకుల్! ఇవన్నీ తినటానికి టైం ఎక్కడుంటుంది? వద్దు ప్లీజ్!"

"అంతసేపు ఏం తినకుండా ఎట్లా వుంటారయ్యా?" పరమేశ్వరంగారు అన్నారు.

"మీరు దేవుడిపేరుతో రెండేసిరోజులు ఉపవాసాలు చేస్తూ ఏం తినకుండా వుండటంలేదూ? అది మీ పూజ అయితే, యిది మా పూజ అనుకోండి" అన్నాడు.

"లవ్‌టీమ్" బైట నిలబెట్టి సిద్ధంగా వుంది. దానినిండా, స్పాన్సర్ రకరకాలుగా తమ వాణిజ్య సంస్థ పేర్లని పెయింట్ చేశారు. దానితో అది చూడముచ్చటగా సింగారించుకుని రోహిత్ స్రవంతిల రాకకోసం ఎదురు చూస్తున్నట్లుగా వుంది. వీధిలో పిల్లలిద్దరు ముగ్గురు దాన్ని చేత్తో తాకి అరచెయ్యి ముద్దుపెట్టుకుని "అబ్బా! ఎంత బాగుందో!" అంటున్నారు. యువకుల



కందరికి "జీవితంలో అసలు మాకిలాంటి థ్రిల్లింగ్ ఛాన్సు వస్తుందా?" అనిపిస్తోంది.

రోహిత్ కార్‌ర్యాలీ సంగతి వినగానే ఆ వీధిలో అప్పటికే ఐదారుమంది ఉత్సాహంగా, డ్రైవింగ్ కీపర్స్‌కోసం వెళ్ళసాగారు. ఇది కూడా ఒక ఆటలాంటిదే. కాకపోతే ప్రాణాలకు తెగించినట్లు వేగంగా వెళ్ళే అద్భుతమైన ఉత్కంఠ గల ఉత్సాహకరమైన పందెం. కాళ్ళు చేతులూ విరుగుతాయి అని పెద్దవాళ్ళు కసురుతారు. వాళ్ళమొహం, వాళ్ళకేం తెలుస్తుంది ఈ థ్రిల్? ఏ పనీ చేయనీకుండా వెనక్కి లాగుతారు. పదహారేళ్ల కోడెవయసులోనే, కొమ్ములెత్తి జీవితాన్ని పాడవనీయకుండా ముసలివాళ్ళలా మూలన భయంగా పడి వుండమంటారు. ఏక్సిడెంట్ అనేది ముఖాన రాసిపెట్టి వుండాలేగానీ, ఎక్కడ జరగదుట!

ఎదురింటి అబ్బాయి ఎంత జాగ్రత్తగలవాడు? వాళ్ళ బామ్మ కనీసం సైకిల్‌కూడా ముట్టుకోనీయదు. బాత్‌రూమ్‌లోపడి నడుం విరక్కొట్టుకుని మంచం ఎక్కి ఆర్నెల్లు అయింది. అయినా వాళ్ళ చాదస్తంగాని, ర్యాలీకి వెళ్ళిన ప్రతివాళ్ళకీ యాక్సిడెంట్ అవుతుందా ఏమిటి? వీధి చివరన అప్పలాచార్లు వున్నారు. ఆయన ప్రతీమనిషికీ ప్రయాణాలు, దుర్ముహూర్తం, సుముహూర్తం అంటూ జ్యోతిష్యం చెబుతాడు. మొన్న ఆయన ఎక్కిన బస్సు గుంటలో పడగా ఆయన చెయ్యి విరిగింది.

ఆ వీధిలో మధ్యతరగతి వాళ్ళకి, అంతకంటే తక్కువ ఆర్థికస్థితి గలవాళ్ళకి ఈ సంఘటన చెప్పలేనంత అద్భుతంగా వుంది. హార్నీ! ఆడపిల్ల, ఆ స్రవంతి వెళుతోంది. వీధిలో వుండే జయకర్ అంటున్నాడు.

"మనకి కార్లు లేకపోయినా ఫర్వాలేదు. కార్లున్నవాళ్ళనైనా స్నేహం చేసుకోవాలిరా."

ఇలా అందరూ రకరకాలుగా సందడిగా, వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

కారుకి సత్యంగారి భార్య కొబ్బరికాయ కొట్టి హారతి యిచ్చింది. అందరి మధ్యనుంచి దూరి పరిగెత్తి బుజ్జి ఒకటే ఎగురుతోంది. దానికి ఈ హడావుడి ఏమిటో తెలియటంలేదు.

నాయర్‌గారు దాన్ని దొరకపుచ్చుకుని గదిలోవేసి తాళం వేశారు.

రోహిత్ మెకానిక్‌గా జలాల్‌ని వెంట తీసుకువెళదామని అనుకున్నాడు. కానీ, నిన్న సాయంత్రం జలాల్ తమ్ముడికి సుస్తీగా వుందని టెలిగ్రాం రావడంతో అతను ఊరు వెళ్ళాల్సి వచ్చింది.

"నేను మీ వెంట వస్తాను" అన్నారు నాయర్‌గారు.

డాక్టర్ మహదేవ్ వెంటనే గట్టిగా అభ్యంతరం తెలిపారు.

"ఏం వద్దు. ఆ స్పీడ్‌కి అక్కడ దోవలో మీకు ఏదైనా అయితే వాళ్ళు అనసరంగా యిబ్బంది పడ్తారు" అంటూ బలవంతంగా విరమింపచేశారు. రోహిత్, స్రవంతి తిరిగి వచ్చేవరకూ నాయర్‌గారు మహదేవన్ దగ్గరే వుండేట్లు నిర్ణయం అయింది.

స్రవంతి ఇంట్లోంచి బయలుదేరేముందు ఆ హడావుడిలోనే గభాల్న ఒంటరి సమయం చూసి రోహిత్ దగ్గరకి వచ్చింది. కాళ్ళెత్తి చప్పున అతని చెంపమీద ముద్దుపెట్టుకుని "విష్ యూ ఆల్ ది బెస్ట్" అంది. ఇంకా ఏవేవో చెప్పాలని వుందిగాని నోటమాట పెగలడంలేదు. టైమ్ కూడా లేదు. మెరుపులా వెళ్ళిపోతున్న స్రవంతిని రోహిత్ చెయ్యిపట్టి దగ్గరకు లాక్కున్నాడు. నుదురుమీద పెదవులు ఆనించి, "థ్యాంక్‌యూ! సేమ్‌టు యూ!" అన్నాడు. "ఇద్దరం యిలా కలసి వెళ్తున్నాం. మళ్ళీ యిలా మా కాళ్ళూ చేతులూ సవ్యంగా పనిచేస్తుండగా మా అంతట మేం తిరిగి వస్తామా? అన్పిస్తోంది స్రవంతికి.

రోహిత్, స్రవంతి యిద్దరూ రెడీ అయి, నాయర్‌గారి చెరో బుగ్గమీద ముద్దు పెట్టుకున్నారు.

"మే గాడ్‌బ్లెస్ యూ మై చిల్డ్రన్!" ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చేసినాయి ఆ మాటలు.

## 32

**బే**గంపేట పోలీస్‌హాకీ స్టేడియం కళకళలాడిపోతోంది. ర్యాలీలో పాల్గొంటున్న ముప్పైమంది కార్లు వరసలు తీరి నిలబడి వున్నాయి. వాటిల్లో ఫియట్, ఎంబాసిడర్స్, జిప్సీస్, మారుతీ ఎనిమిది వందలు మొదలైన రకరకాల వాహనాలు వరసగా నిలబడి పందానికి సిద్ధంగా వున్నాయి. డ్రైవర్లు కార్లని లాస్ట్‌మినిట్ చెకప్ చేసుకుంటున్నారు. వారివారి స్నేహితులు, కుటుంబసభ్యులు వీడ్కోలు చెబుతున్నారు. రోహిత్ కారు నంబర్ ఇరవై అయిదు.



రమ్య, ప్రదీప్ ఎర్రమారుతీలో అప్పటికే అక్కడికి వచ్చి సిద్ధంగా వున్నారు. వాళ్ళ ఫ్రెండ్స్ చాలామంది వున్నారు. రమ్య కారుని చెకప్ చేస్తున్న రోహిత్‌ని హుషారుగానే దగ్గరకి వచ్చింది. "హాయ్!" అంటూ పలకరించింది.

"హాయ్!" అన్నాడతను ముక్తసరిగా.

"మీరూ వస్తున్నారా? వాటే సర్‌ప్రైజ్?" అంది చేతులుచాచి, భుజాలు ఎగరేస్తూ. స్రవంతిని చూడగానే ముఖం మాడ్చేసి అక్కడినుంచి వెళ్ళిపోయింది.

స్రవంతి రోహిత్‌లకి వీడ్కోలు చెప్పటానికి నాయర్‌గారితో పాటు సత్యంగారు, పరమేశ్వరంగారుకూడా వచ్చారు. దాదాపు ఆ వీధి వీధంతా తరలి కదిలి వచ్చినట్లే వుంది. వాళ్ళలో వాళ్లు రోహిత్, స్రవంతి ఫస్టు వస్తారని కొందరు, సెకండ్ వస్తారని మరికొందరు, అసలు ఏదీరాదు చిత్తుగా ఓడిపోతారు అని ఇంకొందరు బెట్ కట్టుకున్నారు. ఆ విధంగా రోహిత్ స్రవంతిల జయాపజయాలతో తమని కూడా కలుపుకుని ఒక భాగంగా అయ్యారు.

టైమ్ దగ్గరకి వచ్చింది.

గవర్నరుగారు వచ్చారు.

క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతున్నాడు. "ఈ చార్మినార్ ఛాలెంజ్ ర్యాలీ రాను రాను సంవత్సరం సంవత్సరం బాగా పాపులారిటీ సంపాదించుకుంటోంది. ఈ ర్యాలీ రూట్ మొత్తం రెండువేల నాలుగువందలు కి.మీ. వుంది. దీన్ని త్రీ లెగ్స్‌గా విభజించాము. స్టార్ట్ అయి మళ్ళీ పాట్రన్‌లో వుంది. ప్రతి లెగ్ హైదరాబాద్‌నుంచి స్టార్ట్ అయి, మళ్ళీ హైదరాబాద్‌కే వస్తుంది. మేం ఎన్నుకున్న ఈ మార్గం డ్రైవర్ల సామర్థ్యం ఋజువుచేసే విధంగా వుంది. ఇందులో ఎక్కువ భాగం రోడ్డు కాంపిటీటివ్ నేచర్‌కి అనుగుణంగా క్రాస్ కంట్రీ రోడ్స్‌తో వుంది. డర్టీరోడ్స్ ఎక్కువ. ముఖ్యంగా చెప్పాల్సింది సర్వీస్ సెంటర్స్. మారుతీ ప్రీమియర్ ఆటోమొబైల్‌వారు, హిందూస్థాన్ మోటార్ సర్వీస్‌వారు సహృదయంతో సర్వీస్ బాకప్ యిచ్చి ప్రోత్సహిస్తున్నారు.

ఈ సంవత్సరం వచ్చిన, ఈ ముప్పైరెండు ఎంట్రీస్‌లో దేశంలో వున్న బెస్ట్ టీమ్స్ అన్నీ పాల్గొంటూ ఈ ర్యాలీకి ఒక ప్రత్యేకత, ఉత్సాహం తీసుకు వచ్చారని చెప్పటానికి సంతోషిస్తున్నాను" అతను ఇంకా ఏవేవో వివరాలు

చెబుతూనే వున్నాడు. ర్యాలీలో పాల్గొన్న ప్రముఖటీమ్స్‌వారు ఏ ర్యాలీలో పాల్గొన్నారో, ఎన్నిసార్లు విజేతలు అయ్యారో వినిపిస్తున్నాడు.

ఇరవై అయిదోనంబరు వేసిన నల్లటిఫియట్‌లో రోహిత్ పక్కన కూర్చుని వున్న స్రవంతికి ఈ సందడీ, ఈ కార్లు, ఈ జనం పందేనికి ఏ క్షణంలోనైనా బయలుదేరుతుండటం చూస్తుంటే, ఇదంతా యదార్థంగాజరుగుతున్నట్లుగా లేదు. కలలో చూస్తున్నట్టుగా వుంది. శరీరంలో నరనరం బిగించి ముడివేసేసి, మళ్ళీ వాటిని గట్టిగా సాగలాగుతున్నట్లుగా వుంది. మనసులో ఏదో ఆందోళన పెదవులు గాలికి పొడారిపోతున్నాయి.

గవర్నరుగారు ఉపన్యాసం ప్రారంభించారు. "యువకులు, ఉత్సాహం" స్రవంతికి ఆ మాటలు చెవికి ఎక్కటంలేదు. ఎక్కినా అర్థం కావటంలేదు.

"భయం వేస్తోందా?" రోహిత్ అడిగాడు.

"లేదు" చాలా గంభీరంగా అంది.

అతను జేబులోనుంచి ఏదో తీసి చేయి చాచి తీసుకో అన్నాడు. స్రవంతి దాన్ని చూసిన కాసేపటికి గాని అది చూయింగ్‌గమ్ అని అర్థం కాలేదు.

"తీసుకో" అన్నాడు.

స్రవంతి తీసుకుని నోట్లో వేసుకుంది. హమ్మయ్య! శరీరంలో అలా కాస్త ఎక్కడో కండరాలు కదులుతుంటే కాస్త హాయిగా వుంది.

రమ్య, ప్రదీప్ ఫ్రెండ్స్ గొడవగా అరుస్తున్నారు. కేకలు పెడుతున్నారు.

నాయర్‌గారు దూరంగా వున్నారు. స్రవంతి, రోహిత్ అటువైపు తలలు తిప్పగానే, రెండుచేతులు ఎత్తి ఏదో ట్రెన్‌ని పెద్దప్రమాదం నుంచి తప్పించటానికి పట్టాలమధ్య నిలబడిన వ్యక్తిలా అటూ యిటూ వూపేస్తున్నారు. రోహిత్ ఆయనకి చేయి ఊపాడు.

గర్నవరుగారు నీలంరంగు ఫ్లాగ్ పట్టుకున్నారు. కౌంట్‌డౌన్ మొదలైంది. "ఫైవ్... ఫోర్... త్రీ... టూ... వన్... గో."

మొదటి కారు జిప్సీ. తండ్రీకొడుకుల టీమ్ రాంప్‌నుంచి బైటకి వెళ్ళింది. డ్రైవర్లు అంతా రెడీగా స్టీరింగ్‌లమీద చేతులేసి కూర్చున్నారు. తర్వాత భార్యాభర్తల టీమ్ కారు వెళ్ళింది. ఒక కారు వెనక ఒక కారు ఒక నిముషం వ్యవధిలో వచ్చేస్తున్నాయి.



...నంలో కేకలు! ఈలలు! అరుపులు!

...వై అయిదవ కారుగా రోహిత్ స్టార్ట్‌చేసి రాంప్‌మీదకి వస్తుంటే, ...తికి ఒక్కసారి శరీరం తేలిక అయిపోయి, ఆకాశంలో ఎక్కడో శూన్యంలో ...దుతున్నట్టుగా అన్పించసాగింది.

...ల్లో హోరు! చెంపల్లో వెచ్చటి ఆవిరి!

...తిప్పి రోహిత్‌వైపు చూసింది.

అతను మామూలుగానే వున్నాడు.

ముఖం కాస్త సీరియస్‌గా వుంది! దడవ ఎముక మాత్రం ఒకసారి బిగిసి ...గ్గ మామూలుగా అయింది. కార్లు రోడ్డుమీదకి వచ్చేసినాయి. ఇరుప్రక్కలా ...మీద కూడా జనంమూగి చేతుల్లో రంగురంగుల కాగితం జెండాలు ...తున్నారు. సంతోషంగా, ఉత్సాహం ఇస్తున్నట్లుగా కేకలు పెడుతున్నారు. ...తికి జనసముద్రం పాయచీల్చుకు వెళుతున్నట్లుగా వుంది.

## 33

కారు రివ్వున వెళ్ళిపోతూనే వుంది. స్రవంతి మెడలో వేళ్ళాడదీసుకున్న ...యారం చూస్తూ, హోల్డాట్యిస్ మాస్టర్ చూపించే డిస్టెన్స్ గమనిస్తూ ట్యునిప్ ...టింగ్ చేస్తూ, రోహిత్‌కి ఎక్కడకి అక్కడ రోడ్డు గురించి ప్రతి వందగజాలకీ ముందుగానే ఏం రాబోతుందో ప్రాంప్టుగా హెచ్చరికలు చేస్తూనే వుంది.

ఇక్కడ ఇలా వెళుతుంటే కారు ర్యాలీలో వెళుతున్నట్టు అన్పించడంలేదు. రోహిత్ కారు రైడ్ వెళుతున్నట్టే వుంది. ఆ స్పీడ్ అతను అదివరకే అలవాటు ...డు. స్రవంతికి ఇంకేదీ ఆలోచించటానికి వ్యవధేలేదు. మనసులో వుండే ...గతా విషయాల గురించిన ఆలోచనలన్నీ తాత్కాలికంగా మాయం అయిపోయినాయి.

వెనక బైలుదేరిన కార్లు వీరిని దూసుకుని వెళ్ళిపోతున్నాయి.

"అయ్యో!" అన్నీ వెళ్ళిపోతున్నాయి అంది గాభరాగా.

"ఖంగారుపడకు!" అన్నాడు. అతను శంకరపల్లి దాటేవరకూ స్టడీగా ...ట్ చేశాడు. స్రవంతికి ఆశ్చర్యం వేస్తోంది. రోడ్డుమీద వెళుతుంటేనే ఒక్క ...హికల్‌కి సైడ్ ఇవ్వకుండా దూసుకువెళ్ళే అతను యీ ర్యాలీలో ఇలా

చేస్తున్నాడేమిటా అని. జహీరాబాద్ నుంచి అతను స్పీడ్ ఫుల్ స్వింగ్ అందుకుంది.

బసవకళ్యాణం వచ్చేసరికి సగం కార్లని ఓవర్‌టేక్ చేసి వచ్చేసింది.

బందేలా వచ్చేసరికి అతని కారు ఎనిమిదవ కారుగా లీడ్‌లో వుంది. స్రవంతి చాలా సంతోషంగా వుంది. చెప్పలేని ఆనందంలో తమకి ముందు ఇంకా ఎన్నికార్లు వున్నాయా అని లెక్క వేసుకుంటోంది. చిట్‌గుప్పకూడా రివ్వున దాటిపోయాయి. ఇంకెన్ని నాలుగు కార్లు.

"భార్యాభర్తల టీమ్, తండ్రీకొడుకులది, ఇంకో పంజాబీ గడ్డం అతను... ఇంకెవరున్నారు?"

ఇంతలో ఫాట్‌మని శబ్దం అయింది. సడన్‌గా భూమి తలక్రిందులయి పోయింది. స్రవంతి నోట్లోంచి పెద్దగా 'ఆర్తనాదంలా' కెవ్వున కేక వచ్చింది.

ఐదు నిముషాల తర్వాత 'ఓ! హెల్' అని తిట్టుకుంటున్న రోహిత్ స్వరం విన్పించింది. అతను వచ్చి "స్రవంతీ! స్రవంతీ!" అని పిల్చాడు.

స్రవంతి కదిలింది. రోహిత్ మీదకి వంగి పిలుస్తున్నాడు. సీట్‌లో డ్రైవర్ సీట్‌వైపు ఒదిగిపోయినట్టయిన స్రవంతి కళ్ళు తెరిచింది.

'రోహిత్' ఒక్కసారిగా బావురుమంది.

కారు నీళ్ళలో ఒక పక్కకి ఒరిగిపోయి పడవలా వుంది.

"ఏమైంది?" స్రవంతికి అస్సలు అర్థంగాలేదు.

రోహిత్ స్రవంతి వీపుమీద, చెంపలమీద తట్టాడు.

"భడపడకు. మేజర్ యాక్సిడెంట్ ఏం కాలేదు. ఐ థింక్ సో."

అతను స్రవంతి మాట్లాడిన తర్వాత గట్టిగా ఊపిరి పీల్చి వదిలాడు.

సీట్‌బెల్ట్ విడదీసుకుని క్రిందికి దిగాడు.

స్రవంతి కూడా కష్టంమీద దిగివచ్చింది.

ఎదురుగా పెద్దరాయి వుంది. దానికి తగిలినట్లుంది.

'బోనెట్' సొట్ట పోయింది. బంపర్ వంకర తిరిగింది.

"ఏమైంది?" అంది ఖంగారుగా.

అతను రోడ్ బుక్ తీసి చూశాడు. "ఏమైందా? నువ్వు కీప్‌టర్న్ చెప్పలేదు నేను సీదా వచ్చేశాను. ఈ రాయికి గుద్ది, ఈ గుంటలో పడ్డాను. నాకీ రాయి కన్పించింది. బ్రేక్ వేసేసే లోపలే యీ ప్రమాదం జరిగిపోయింది."



"ఇప్పుడెలా?" ఆదుర్దాగా అంది.

అతను విజిల్ వేస్తూ చుట్టూ చూశాడు.

చుట్టుపక్కల ఎక్కడా నరసంచారంలేదు. అక్కడికి కాస్త పక్కనుంచి మట్టిలో బళ్ళు వెళ్ళే చక్రాల చారలు కన్పిస్తున్నాయి.

"నువ్వు ఇక్కడ వుండగలను అంటే, నేను వెళ్ళి దగ్గర్లో ఏదైనా ఊరు వుందేమో చూసివస్తాను" అన్నాడు.

"అమ్మో! నేను ఒక్కదాన్నేనా?" భయంతో కళ్ళు పెద్దవిచేసింది.

"అయితే రా" అన్నాడు.

ఇద్దరూ ఆ మట్టి రోడ్డువెంట నడక సాగించారు. స్రవంతికి సిగ్గుగా వుంది. భయంగాకూడా వుంది. ఎక్కడో ఆలోచిస్తూ తను ట్యునిప్‌రీడింగ్‌లో అశ్రద్ధ చేసింది. ఆ అశ్రద్ధ ఫలితమే యీ యాక్సిడెంట్. తనమూలంగా రోహిత్ గెలవబోయి ఆగిపోయినట్టయింది.

అదృష్టవశాత్తూ ఊరు చాలా దగ్గరలోనే వుంది. ఎదురుగావున్న చెట్లగుంపులో నుంచి అవతలికి వెళితే అక్కడో వూరు వుంది. ఎరుకలవాడ లాంటి ప్రదేశం.

రోహిత్ చెప్పగానే బిలబిలమంటూ ఆడవాళ్ళూ, పిల్లలు, మగవాళ్ళు అందరూ వచ్చేశారు.

దాదాపు గూడెం అంతా సోద్యం చూడటానికి వచ్చినట్టు వచ్చింది.

కారుని గుంటలోనుంచి అందరూ కలిసి బయటికి తీశారు. స్రవంతికి ...ట్‌టీమ్' నువ్వు నన్ను గుంటలో పడేశావు అని గుర్రున చూస్తున్నట్టే వుంది.

రోహిత్ కారు స్టార్ట్ చేసి చూశాడు. వెంటనే స్టార్ట్ అయింది.

పక్కకి ఒరిగిపోయింది తప్ప డామేజ్ ఏం కాలేదు.

"థ్యాంక్యూ" రోహిత్ వాళ్ళందరికీ డబ్బు ఇచ్చేశాడు.

కారు వస్తుంటే, గూడెంవాళ్ళు అందరూ చేతులు వూపారు.

స్రవంతి రోడ్‌బుక్ ఒడిలో పెట్టుకుని నిటారుగా కూర్చుంది.

"ఐయామ్ సారీ రోహిత్" అంది. ఇంతక్రితంనుంచీ స్రవంతికి మనసులో నుంచి దుఃఖం ఉబికి వస్తోంది. తన అశ్రద్ధ మూలంగా యింత దారుణం జరిగిందే అనే వేదన అది.

"దట్సాల్‌రైట్" స్రవంతి చేతిమీద తడుతూ అన్నాడు.

"నువ్వింత మామూలుగా ఎలా వుండగలుగుతున్నావో నాకర్థం గావటం లేదు. నామీద కోపం రావటంలేదా?" అంది.

"ఊహూ."

"నేను నమ్మను" అంది.

"నేను నిజమే చెబుతున్నాను. ఇలాటి సమయాల్లో కోపం తెచ్చుకోకూడదు ఖంగారు పడకూడదు. ఎందుకంటే మొదటి కారణం, యీ రేసుల్లో ఇలాంటి ప్రమాదాలు చాలా సహజం. రెండో కారణం, అది జరిగినప్పుడు ఇంకా కూల్‌గా వుండాలి. లేకపోతే ఏకాగ్రత పోతుంది" అతను చెయ్యి అందుకొని చెంపకి ఆనించుకున్నాడు.

"అందుకని నీకు చెప్పేది కూడా ఏమిటంటే, ఫర్‌గెట్ ఎబౌట్ ది యాక్సిడెంట్. ఇటీజ్ ఏ పార్ట్ ఆఫ్ ది గేమ్ అనుకోవాలి. ఓ.కె!" అతను తలతిప్పి చూశాడు.

స్రవంతి ఇంకా సీరియస్‌గానే వుంది.

"నువ్వు నవ్వుతూ రిలాక్స్‌గా వుండకపోతే నేనసలు డ్రైవ్ చేయను. అప్పటివరకూ మానేస్తాను" కారు స్పీడ్ తగ్గిస్తూ అన్నాడు.

"వద్దు, వద్దు" అంది.

"మరి రిలాక్స్ అయ్యావా, లేదా?"

"అయ్యాను" నవ్వుతూ అంది. కారు మళ్ళా వేగం పుంజుకోసాగింది.

అక్కడ పంజాబీ అతను టైర్ పంక్చర్ అయినట్లుంది. మార్చుకుంటున్నాడు. స్టార్ట్ అయిన కొన్ని కార్లు అసలు కన్పించటంలేదు. హాలిండినుంచి వుద్గురి, వుద్గురి నుంచి ఉస్మాన్ సాగర్, అక్కడనుంచి హైదరాబాద్.

రోహిత్‌కి నలభై అయిదు పెనాలిటీ పాయింట్స్ పడినాయి. ఎవరెవరికి యాక్సిడెంట్స్ అయినాయో, కార్లు ఎక్కడెక్కడ ట్రబుల్ ఇచ్చాయో మాట్లాడుకుంటున్నారు. కారు సర్వీస్ సెంటర్‌లో వదిలేశారు.

కారు, బట్టలు, తల దుమ్ము కొట్టుకుపోయినాయి. నాయర్‌గారు రెడీగా వెయిట్ చేస్తున్నారు. ఇద్దరినీ ఇంటికి తీసుకెళ్ళి స్నానాలు చేస్తుండగానే టేబిల్‌మీద భోజనం సర్దేశారు. వాళ్ళకి పక్కలు వేశారు. అందరూ ఒకటే ప్రశ్నలు. నాయర్‌గారు అందరినీ కసిరి దూరంగా పంపేశారు.

❖ ❖ ❖



సెకెండ్‌లెగ్ మూడుగంటలకి మళ్ళా ప్రారంభం అయింది. రాత్రి జర్నీ; వెన్నెలరోజులు అవటంవల్ల, హాయిగా వుంది. మొదటి లెగ్‌లో జరిగిన అనుభవంతో స్రవంతి ఒక్కసెకనుకూడా ఏమరిపాటుగా వుండటంలేదు.

"అది అలా జరగటమే మంచిది అయింది. యిక మేజర్ యాక్సిడెంట్ కాదు మనకి" అన్నాడు రోహిత్.

స్రవంతి బాగ్‌లో చాక్‌లెట్స్ తీసి అతని నోటికి అందించింది.

అతను తింటూనే డ్రైవ్ చేస్తున్నాడు.

"రైట వెన్నెల చాలా బాగుంది" అన్నాడు రోహిత్.

"చూడనుగాక చూడను. వెన్నెల చూడాలని వుంటే ఇంకెప్పుడైనా మీతో ఎప్పు మామూలుగా వస్తాలే" అంది తల ఎటూ తిప్పకుండా.

రోహిత్ స్రవంతి భయంచూసి నవ్వేశాడు.

"నవ్వుతూ ఎలా వుంటావు? ఆదుర్దాగా అన్పించదా?" అంది.

"ర్యాలీకి వచ్చేటప్పుడే ఆదుర్దా అనేదాన్ని ఇంటిదగ్గర బీరువాలో పెట్టి తాళంవేసి రావాలి. ఆదుర్దా అనే దానివల్ల మనిషికి ఎప్పుడూ నష్టమే తప్ప లాభంలేదు. ఆదుర్దా పడినంతమాత్రాన నీ పరిస్థితులు కాస్తకూడా మారవు."

ప్రదీప్-రమ్యా వీళ్ళకి కాసేపు ముందు, కాసేపు వెనకగా లీడ్‌లో వుంటున్నారు.

తండ్రీ కొడుకుల టీమ్ అందరికంటే ఫస్ట్! ఆ తర్వాత భార్యాభర్తల టీమ్. మిగతా వారందరిలో ఒకరు ముందు అని స్టడీగా చెప్పే స్థితి రాను రాను తగ్గిపోతోంది.

❖ ❖ ❖

ర్యాలీలో ఆఖరిభాగం అయిన మూడవ లెగ్ ప్రారంభం అయింది. స్రవంతికి ఈ స్పీడ్, టైమ్ సెన్స్ బాగా అలవాటు అయిపోయినట్టుగా వుంది.

ర్యాలీ ప్రారంభం అవుతుండగానే వాతావరణం మబ్బులుపట్టి గాలి వీస్తూ వుంది. ర్యాలీ ప్రారంభం అయిన అరగంటకే వానచినుకులు ప్రారంభం అయినాయి. అవి కాసేపు వస్తూ, తగ్గిపోతూ గాలివీస్తూ మొదలైంది.

అరగంట గడిచేసరికి వానజల్లు బాగా ఉధృతం అయింది. ఆకాశంనిండా మబ్బులు ముసిరినాయి.

రోహిత్ స్టడీగా డ్రైవ్ చేస్తూ క్రమంగా స్పీడ్ పెంచుతూ డ్రైవ్ చేస్తున్నాడు. స్రవంతి శ్రద్ధగా రోడ్‌బుక్ చూస్తూ ట్యునిప్ రీడింగ్ చేస్తూ అతనికి హెచ్చరికలు చేస్తోంది.

ఇంతలో స్పీడ్‌మీటర్ పక్కన డైనమోలైట్ వెలిగింది. రోహిత్ అది చూడగానే కారుని స్లో చేశాడు.

"ఏమైంది?" అంది.

"ఫాన్‌బెల్ట్ పోయినట్టుంది" అన్నాడు. కారు రోడ్డుకి ఓ పక్కగా ఆపుచేస్తూ కారుదిగి బోనెట్ తెరిచి చూశాడు. అతను అన్నదే నిజం అయింది. ఫాన్‌బెల్ట్ పోయింది.

స్రవంతి దిగి వెంటనే డిక్కీ తెరిచి టార్చిలైట్ వేసి చూసి అందులో వున్న ఫాన్‌బెల్టు తెచ్చి రోహిత్‌కి అందిచ్చింది.

అతను పాతదితీసి కొత్తది బిగిస్తున్నాడు. పైన కుండపోతగా ఒకటే వర్షం! ఇద్దరూ తడిసిపోతున్నారు.

అతను బిగిస్తుంటే స్రవంతి టార్చిలైట్ వేసి చూపిస్తూ పట్టుకుంది.

వెనుకనుంచి వస్తున్న ర్యాలీకార్లు రంయ్‌న వచ్చి దూసుకుపోతున్నాయి.

"ఒకటి-రెండు-మూడు-నాలుగు-ఐదు-ఆరు" స్రవంతి తిరిగి చూడకనే లెక్కపెడుతోంది.

ఫాన్‌బెల్ట్ బిగించటం పూర్తి అయింది. రోహిత్ బానెట్ మూసేశాడు. "లవ్‌టీమ్"ని తడ్తూ "గుడ్‌బాయ్! టేకిట్ ఈజీ" అన్నాడు. ఇద్దరూ వచ్చి మళ్ళీ కారులో కూర్చుని సీట్‌బెల్ట్స్ బిగించుకున్నారు.

రోహిత్ కారు స్టార్ట్ చేసేముందు స్రవంతివైపు తిరిగి మధురమైన నవ్వు నవ్వాడు.

"ర్యాలీలో వెనకబడిపోయాం అని బెంగగా వుందా?"

అవునన్నట్టు తలతిప్పి నిజం ఒప్పేసుకుంది.

అతను మరింతగా నవ్వేసి స్రవంతి భుజంచుట్టూ చేయివేసి దగ్గరకు నొక్కుకున్నాడు.

"ర్యాలీలో గెలిస్తే ఏమిటి? గెలవకపోతే ఏమిటి? మనిద్దరం పక్కపక్కన వుండి వెళుతున్నాం! ఆ థ్రిల్ చాలదూ!"



స్రవంతి వెంటనే అవును అన్నట్టు ఒప్పుకుంది.

ఆ థ్రిల్ సామాన్యమైనది కాదు. దీనిముందు వారిచ్చే ఆ ట్రోఫీ, ఆ ... ఏవార్డ్ నథింగ్ అనే చెప్పాలి. అసలు ఎక్స్‌పీరియన్స్ యిదే!

ఆ ఆనందమే ఒక కనిపించని బహుమతి!

రోహిత్ కారు స్టార్ట్ చేశాడు.

స్రవంతికి అతని మనస్తత్వం విచిత్రంగా అన్పిస్తోంది! తనకు తెలిసిన ...తక్కి, ఈ రోహిత్‌కి ఎంత వ్యత్యాసం కన్పిస్తోంది! ఈ పందెంలో అతను ...త నిబ్బరంగా వున్నాడు! తనలా అతను ఉద్రేకపడిపోవటంలేదు. ...భంగం పడటంలేదు. ఒకే రకమైన మూడ్! రిలాక్సింగ్‌గా! మధ్యమధ్యలో ...సముదాయం మధ్యనుంచి వెళ్ళేటప్పుడు వెనక్కు ఆనుకుని, స్రవంతివైపు ...స్తాడు. ఆ కళ్ళల్లో, ఆ చూపుల్లో "ఎలా వుంది?" అనే ప్రశ్న కన్పిస్తుంది. స్రవంతికూడా అతనికి కళ్ళతోనే 'చాలా బాగుంది' అన్నట్టు జవాబు ...స్తుంది.

కాంపిటేటివ్ నేచర్ ట్రాక్‌మీదకి వచ్చినప్పుడు అతను చాలా ఏకాగ్రతతో ...టాడు.

ఒక దశలో ప్రదీప్-రమ్యా వాళ్ళని ఓవర్‌టేక్ చేసేటంత లీడ్‌లోకి ...చ్చేశారు.

ప్రదీప్-రమ్యా వెనకనుంచి రోహిత్ హారన్ మోగించినా లైట్స్ డిప్ చేసినా ...ళ్ళు సైడ్ ఇవ్వనేలేదు.

"చూడు. ఎలా చేస్తున్నారో?" అంది స్రవంతి.

వెనక వాళ్ళు తమని సైడ్ అడగగానే రోహిత్ ఇచ్చేశాడు.

"నువ్వు ఆవేశపడకు. నువ్వు ఆవేశపడితే నాకు ఆవేశం వస్తుంది" అన్నాడు రోహిత్.

లైట్స్ ఎంత డిప్‌చేసినా, ఎంత హారన్ మ్రోగించినా ప్రదీప్‌వాళ్ళు సైడ్ ఇవ్వనేలేదు.

ఇంతలో ఊరు ప్రారంభం అయింది. రోహిత్‌కి ఆ ఊరు బాగానే తెలుసు! చటుక్కున కారుని కుడివైపుకి తిప్పి స్పీడ్‌గా ఒక వీధిలోనుంచి వెళ్ళి మళ్ళీ మెయిన్‌రోడ్డుమీదకి రమ్య-ప్రదీప్ వాళ్ళ ముందుకి వచ్చేశాడు.

"ఇప్పుడు ఏం చేస్తారు వీళ్ళు?" స్రవంతి సంతోషంగా అంది.

"పళ్ళు కొరుక్కుంటూ వుంటారు. ఇక్కడ ఈ విలేజ్ రావటం మన అదృష్టం. అందుకే అంటారు డెప్పిలీని ఎవ్వరూ తప్పించలేరని!"

వెనక ప్రదీప్ హారన్ యిస్తూ లైట్స్ డిప్‌చేస్తూ సైడ్ అడగసాగాడు.

"రోహిత్! ఇవ్వద్దు నువ్వు" స్రవంతి గట్టిగా అంది.

కానీ రోహిత్ వినలేదు. ప్రదీప్‌కి సైడ్ ఇచ్చేశాడు.

ప్రదీప్-రమ్యవాళ్ళ మారుతీ వారి ప్రక్కనుంచి రయ్‌ని బాణంలా దూసుకు పోయింది.

వాన పూర్తిగా తగ్గిపోయింది. వెన్నెల ఇప్పుడిప్పుడే ఈ కార్లరేసుని చూడటానికి ఉత్సాహపడుతున్న దానిలా తొంగిచూస్తున్నట్లుగా వస్తోంది. రోహిత్ చెప్పాడు "ఇది మరీ డేంజర్' అని.

'జుయ్ 'జుయ్' అంటూ కార్లధ్వని తప్ప ఇంకే శబ్దం లేదు.

ఉండిఉండి కార్ల లైట్లు కన్పించటం, అవి దగ్గరకు వచ్చి సైడ్ తీసి ముందుకు వెళ్ళటమో, లేక వెనకనే, యింకా దూరం అయి లైట్లు కన్పించకుండా అదృశ్యం అవటమో జరుగుతోంది.

"వాళ్ళు మనల్ని సైడ్ ఇవ్వకుండా అంత ఏడిపించుకు తింటే నువ్వు వాళ్ళకి ఎందుకు యిచ్చావు...?" స్రవంతి రోహిత్‌మీద కినుకగా చూస్తూ అంది.

"టేకిట్ ఈజీ బేబీ!" అన్నాడతను.

కారు గాలిని దూసుకుంటూ వెళుతున్నట్టుగా వుంది. హోరుగా వున్న గాలికి కాస్త బిగ్గరగా మాట్లాడాల్సి వస్తోంది.

రోహిత్ ఒక ప్రీమియర్ పద్మినిని ఓవర్‌టేక్ చేసి ముందుకు వచ్చేశాడు.

స్రవంతి వెంటనే ఆనందంతో చప్పట్లు చరిచింది. "నీకు తెలుసా రోహిత్! మనం ఇప్పుడు 8వ కారుగా లీడ్‌లోకి వచ్చేశాం. ఆ పంజాబీ అతను పాపం క్రిందటిసారి అంత లీడ్‌లో వున్నాడా! ఇప్పుడు వెనక పడిపోయాడు."

రోహిత్ మాట్లాడలేదు. అతను వెనక్కి ఆనుకుని కూర్చున్నవాడల్లా కదిలి, కాస్త సరిగ్గా కూర్చున్నాడు.

ఇప్పుడు అతను వెనక్కి ఆనుకునిలేదు.



కారు ఫుల్‌స్పీడ్ అందుకుంది.

"కార్లు ముందు ఎన్ని లీడ్‌లో వున్నాయి? ఇంకా డిస్టెన్స్ ఎంత వుంది?" స్రవంతి మనసులోనే లెక్కలు వేస్తోంది.

హెడ్‌లైట్స్ కాంతిలో చాలాదూరంగా బ్రిడ్జి కన్పించింది. రోహిత్ స్పీడ్ తగ్గించాలని ప్రయత్నం చేస్తుండగానే బ్రిడ్జి దగ్గరకు వచ్చేసింది. ఫుల్‌స్పీడ్‌లోనే బ్రిడ్జిని దాటేసింది కారు. ఆ స్పీడ్‌కి బ్రిడ్జి దడదడలాడిన శబ్దం అయింది. రోహిత్ చేతివేళ్ళు స్టీరింగ్‌ని గుచ్చి పట్టుకున్నాయి. బ్రిడ్జి దాటి మామూలు రోడ్డుమీదకి రాగానే రోహిత్ చేయిచాచి, స్రవంతి వీపుమీద ఠపీమని ఈడ్చి తన్నాడు.

"ఇడియట్! మేజర్ యాక్సిడెంట్ లక్కీగా తప్పింది యూ ఫూల్! వేరార్ యూ!" తిట్టినట్టే అరిచేశాడు.

అతను కొట్టిన దెబ్బ వీపుమీదనే అంత చురుక్కుమంది. అదే చెంపమీద పడివుంటే, బహుశా పళ్ళువూడి క్రిందపడి వుండేవేమో!

"కాదు... మనం ఎన్నో కారుగా లీడ్‌లో వున్నామా అని ఆలోచిస్తున్నా..."

"షటప్! టేక్ యువర్ రోడ్‌బుక్! బి కాషస్... డోంట్ మేక్ ఎనీ సింగిల్ మిస్టేక్. ఐ వార్న్ యూ!"

లవ్‌టీమ్ ఫుల్‌స్పీడ్‌లో వెళ్ళిపోతోంది.

వరసగా ఎదురవుతున్న కార్లని ఓవర్‌టేక్ చేస్తోంది.

స్రవంతికి ఒకపక్క అతను కొట్టాడనే బాధ, మరోపక్క కారు ముందుకి వెళ్ళిపోతోందనే ఆనందం... రెండూ సమంగా అన్పించసాగినాయి.

రోహిత్ చేతుల్లో కారు రయ్‌న వెళుతుంటే, ఎదురుగా హెడ్‌లైట్స్ కాంతిలో ఒకచోట రోడ్డుపక్కన చెట్టుకి గుద్దేసి, పొగలువస్తున్న ఒక కారుని చూసి మళ్ళీ రయ్‌న వెనక్కి వచ్చేసి అక్కడ ఆగింది.

ఎర్ర మారుతీ! చెట్టుకి గుద్దుకుని పచ్చడి అయింది.

కాస్త దూరంలో బండి ఒరిగిపోయి, ఎద్దు చచ్చిపడివుంది.

బండి అతను క్రిందపడి మూలుగుతున్నాడు.

ఎర్ర మారుతీలు నాలుగు వున్నాయి.

ఇది ఎవరిదో తెలియలేదు.

రోహిత్ కారు ఆపుచేసి దిగి వెళుతుంటే స్రవంతి కూడా అతనివెంట దిగి వచ్చింది.

రోహిత్ కారుముందుకి వెళ్ళి చూశాడు.

"మైగాడ్!" అన్నాడు.

స్రవంతి అప్పటికే ఆ దృశ్యం చూసి భరించలేనట్టుగా ముఖం తిప్పేసింది.

ప్రదీప్ కారు అది!

స్టీరింగ్ అతని గుండెల్లోకి నొక్కేస్తూ దిగిపోయింది.

రమ్య సీటుమధ్య ఇరుక్కుపోయింది. తల బైటకి వేళ్ళాడుతోంది. తలకి, చేతులకి గాయాలు అయి రక్తం కారుతోంది.

రోహిత్ అతికష్టంమీద స్రవంతి సాయంతో రమ్యని ఇవతలికి లాగాడు. రమ్యకి స్పృహ లేదు.

రమ్యని ఇద్దరూ మోసుకువచ్చి, లవ్‌టీమ్ వెనక సీట్లో పడుకోబెట్టారు.

రోహిత్ మళ్ళా వచ్చి ప్రదీప్‌ని చూస్తున్నాడు. అతను పెదవి నములుతూ ఒక్కక్షణం ఆలోచించాడు. ప్రదీప్ 'డాక్టర్' 'డాక్టర్' అంటున్నాడు.

తను ఒక్కడూ ఏమీ చేయలేని పరిస్థితి అది! వెంటనే టైమ్ కంట్రోల్ దగ్గర రిస్క్‌టీమ్‌కి చెప్పి అంబులెన్స్‌ని పంపే ఏర్పాటు ఎంతత్వరగా చేస్తే అంత మంచిది.

అతను వెంటనే వచ్చి స్టీరింగ్ దగ్గర కూర్చున్నాడు.

స్రవంతికూడా వచ్చి అతని పక్కన కూర్చుంది.

రోహిత్ నెక్స్ట్‌టైమ్ కంట్రోల్ దగ్గరకి రాగానే రమ్యని అప్పచెప్పి 'మారుతీ ...టల్ యాక్సిడెంట్' అని రిపోర్ట్ యిచ్చాడు. వెంటనే ప్రదీప్ కోసం అంబులెన్స్ బయలుదేరింది.

కారు మళ్ళీ ఫుల్‌స్పీడ్ అందుకుంది.

స్రవంతికి బాగా కణతలు అదిరిపోతూ తలనొప్పి వచ్చేసింది. ఆ యాక్సిడెంట్ చూసింతర్వాత కళ్ళు తిరుగుతున్నట్టుగా అన్పిస్తోంది. కడుపులో ...ప్పుస్తూ వికారంగా, వాంతి అయ్యేట్టుగా అన్పించసాగింది!

"రోహిత్! మనకీ ర్యాలీ వద్దు. యీ యాక్సిడెంట్లూ వద్దు. స్పీడ్ తగ్గించు. ...ంగా ఇంటికి వెళ్దాం" అంది.



"సిల్లీగా మాట్లాడకు! కంట్రోల్ యువర్ సెల్ఫ్" ఆజ్ఞాపించినట్లే అన్నాడతను.

కారు బ్రేక్‌నెక్ స్పీడ్‌లో రోహిత్ ఈ ర్యాలీ గెలిచి తీరాలి అని పట్టుదలతో వున్నట్లుగా కారు హైదరాబాద్ వైపు వచ్చేస్తోంది.

కారులు వచ్చేస్తున్నాయి.

మొదటి కారుగా, తండ్రీకొడుకుల టీమ్ నూటనలభై ఐదు పెనాలిటీ పాయింట్స్‌తో వచ్చింది.

రెండవకారుగా రోహిత్, స్రవంతీల జంట నూటయాభై పెనాలిటీ పాయింట్స్‌తో వచ్చింది.

మూడో కారుగా భార్యాభర్తల జంట నూటఎనభై పెనాలిటీ పాయింట్స్‌తో వచ్చింది.

కార్లు వచ్చేసరికి ఫోటోగ్రాఫర్లు, టి.వి. వాళ్ళు, ప్రెస్ రిపోర్టర్స్ వేచి చూస్తున్నారు.

కారు దిగి రాగానే జంటలకి ఎదురు పరుగెత్తి ప్రశ్నలు అడుగుతూ ఫోటోలు క్లిక్ క్లిక్ మనిపిస్తున్నాయి.

"కంగ్రాచ్యులేషన్స్."

"కంగ్రాచ్యులేషన్స్..."

అందరూ అభినందిస్తున్నారు. కొంతమంది చెయ్యిచాచి కరచాలనం చేస్తున్నారు.

నాయర్‌గారు చేతులుచాచి ఇద్దరినీ దగ్గరికి తీసుకున్నారు. ఆయన కళ్ళల్లో ఎంత అణచుకుందామన్నా నీళ్ళు ఉబికి వస్తూనే వున్నాయి.

"ఈయనెవరు? మీ నాన్నగారా?" ఒక ప్రెస్ రిపోర్టర్ అడిగాడు.

"నా గాడ్‌ఫాదర్!" రోహిత్ నడుస్తూనే చెప్పాడు సమాధానం.

"ఈ అమ్మాయి?"

"నా కాబోయే భార్య."

ఫోటోలు క్లిక్‌మన్నాయి.

ఇద్దరూ ఇంటికి వచ్చేసరికి ఆ వీధిజనం అంతా ఇంటిదగ్గరే గుమిగూడి వున్నారు. రోహిత్-స్రవంతిల మెళ్ళల్లో దండలు వేశారు. స్వీట్లు పంచిపెట్టారు. అంతటా ఎన్నడూ ఏ పండగలేనంత హడావుడిగా వుంది.

వీళ్ళని చూడగానే బుజ్జి పరుగెత్తుకు వచ్చేసింది.

"కంగ్రాచ్యులేషన్స్ రోహిత్!"

"థ్యాంక్‌యూ."

"కంగ్రాచ్యులేషన్స్ స్రవంతి."

"థ్యాంక్స్"

ఇద్దరూ అందరూ అరుస్తుంటే, చేతులు జోడించి చెప్పి ఇంట్లోకి వచ్చారు.

"స్నానాలు చేయండి. మీకోసం ప్రత్యేకంగా వంట చేయించాను" అన్నారు నాయర్‌గారు.

"అంకుల్! కాస్త ఆగి తింటాను" స్రవంతి అక్కడే సోఫాలో కూలబడింది. రుక్షణంలో వెనక్కి వాలింది. కళ్ళు మూతలు పడిపోయినాయి.

రోహిత్ గదిలోకి వెళ్ళి మంచంమీద అడ్డంగా బోర్లాపడిపోయాడు.

అతన్ని నాయర్‌గారు సరిగ్గా పడుకోవాలి అన్నా, ఇక పలకలేదు. ఇద్దరూ ద్రపోయారు. "వాళ్ళు అలసిపోయి వున్నారు. రేపు రండి. ప్లీజ్" నాయర్‌గారు చ్చి అందరికీ చెప్పి పంపారు.

## 34

మర్నాడు సాయంత్రం ఫంక్షన్ అయింది. ట్రోఫీ ఇచ్చారు. రెండవ హుమతిగా రోహిత్‌కి పదిహేనువేలు యిచ్చారు. అంతేగాకుండా స్పాన్సర్ సిన ఎవరెవరో ఇంకా ఫాన్లు, ఫ్రిజ్‌లు, వాచీలు అంటూ రకరకాల హుమతులు ఇచ్చారు.

ప్రదీప్ పోయాడుట! రమ్య హాస్పిటల్‌లో కోలుకుంటోందిట.

పార్టీ చాలా వేడుకగా జరిగింది. ఆ లైట్స్, డాన్స్‌లు, డబ్బుకి మారుపేరుగా ండే ఆ వ్యక్తుల కేరింతలు, ఆ ఆడవారిలో ఫాషన్స్ మగపిల్లల్లో స్టయిల్స్, మాట్లాడే తీరు స్రవంతికి అదంతా వేరే ప్రపంచంగా అన్పించింది.

నాయర్‌గారు స్రవంతితో "చూడమ్మా! ఈ ప్రపంచం అంతా ఒకటే కుంటాం! దీనిలో మళ్ళీ ఎన్ని ప్రపంచాలున్నాయో! ఉన్నవాళ్ళ ప్రపంచం, వాళ్ళ ప్రపంచం, పెద్దల ప్రపంచం, పిల్లల ప్రపంచం, ఆడవాళ్ళది,



గవాళ్ళది, అందమైనవాళ్ళది, అందవిహీనులది, రాజకీయవేత్తలది, ళాకారులది, వ్యాపారస్తులది, మూర్ఖులది, తెలివిగలవాళ్ళది, సమర్థులది, సమర్థులది ఓహ్! విప్పినకొద్దీ శతకోటిదళాల పద్మంలా ఎన్నెన్నో!" అన్నారు.

రోహిత్ వాళ్ళందరితో పాలూ, నీళ్ళలా కలిసిపోయినట్టే వున్నాడు. మళ్ళా తామరాకుమీద నీటిబొట్టులా వారి ప్రపంచం తనకి అంటనట్టూ వున్నాడు.

రోహిత్ సంతోషంగా, తనకి నగదు బహుమతిగా యిచ్చిన చెక్ తెచ్చి నాయర్‌గారి చేతిలో పెడుతూ "అంకుల్! ఇదుగో! నేను మీకు తేగలిగిన గౌరవం యిదే! నా మూలంగా మీరు ఎంత అప్రతిష్టపాలు అయ్యారో నాకు తెలుసు. మీకు నావల్ల ఒక్కసారిగా గౌరవం రావాలి. అందుకోసమే నేను పట్టుదలగా ఈ ర్యాలీలో పాల్గొన్నాను. అంతకంటే నాకింకే కోరికా లేదు. ఈ ర్యాలీమీద నాకింకే విధంగా ఇంటరెస్ట్‌లేదు" అన్నాడు.

నాయర్‌గారు కన్నీళ్ళతో రోహిత్‌ని గట్టిగా కౌగిలించుకున్నారు.

"రోహిత్! ఏమిటిది? దానికి నువ్వింత కష్టపడాలా? నా మనసులో నీపట్ల ఎన్నడూ తక్కువ భావం లేదు. నేనేం చేసినా నీ బాధని అర్థం చేసుకున్నానే తప్ప, నేను అది అప్రతిష్టగా ఎప్పుడూ భావించలేదు. పద, ఇంటికి పద. ఇంటిదగ్గర మనవాళ్ళంతా పెద్దపార్టీ ఏర్పాటు చేశారు. నిన్ను రెండుమూడు సార్లు అరెస్ట్ చేసి వదిలేశాడే, ఆ పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిన్ను ఒకసారి చూడాలని తహతహలాడిపోతున్నాడు. వాళ్ళ తమ్ముడి కూతురు వుందిట పెళ్ళికి."

"ఓ! అంకుల్" అన్నాడు రోహిత్. ఆయన బిగ్గరగా నవ్వేశారు.

ఇంటికి వచ్చేసరికి హడావుడి జోరుగానే వుంది. వీధి అంతా షామియానా వేసి, ట్యూబ్‌లైట్లు పెట్టేశారు. బైట రోహిత్-స్రవంతిలకి సుస్వాగతం అంటూ మిలమిల మెరిసే రంగుదీపాల తోరణం వేళ్ళాడదీశారు.

నాయర్‌గారు డాక్టర్‌గారిని, పోలీస్ ఇన్స్‌పెక్టర్‌ని, హాస్పిటల్లో ఆ రోజు వైద్యంచేసిన డాక్టరుగారిని, ఆటోరిక్షా రహీమ్‌ని ఒక్కరిని విడవకుండా అందరినీ విందుకి పిలిచారు. ఆ వీధిలో అందరూ అది తమ ఇంట్లో పండగలా సంబరంగా తిరుగుతున్నారు. బుజ్జి అయితే చెప్పనవసరంలేదు.

రోహిత్, స్రవంతి, నాయర్‌గారు ఇంటికి వచ్చారు. పోలీస్ ఇన్స్‌పెక్టర్ రోహిత్ చెయ్యి పట్టుకుని ఆనందంగా కరచాలనం చేస్తూ "ఇటీజ్ ఎ వండర్

ఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఫర్ మీ" అన్నాడు. డాక్టరుగారు అయితే సరేసరి. "మీరు అసలు నన్ను కంగ్రాచ్యులేట్ చేయాలి" అంటున్నారు. అందరూ నవ్వుతున్నారు. ఆటో అతను రహీమ్ పెద్దపెద్ద గులాబీదండలు తెచ్చాడు.

"అయ్యయ్యో! ఇంత ఖరీదువి ఎందుకు?" అంది స్రవంతి.

"సంతోషం ఎప్పుడూ రాదుకదమ్మా" అన్నాడతను.

అందరూ జలాల్‌ని కూడా అభినందిస్తున్నారు.

స్రవంతి జరీపూలచీర కట్టుకుని, జడనిండా పూలు పెట్టుకుని, అంకుల్ కొనిఇచ్చిన కొత్తగొలుసు పెట్టుకుని కళకళలాడిపోతోంది.

"స్రవంతిని చూస్తే ఈరోజే పెళ్ళికాబోలు అనుకుంటారు" అన్నారెవరో.

"విన్నావా?" అన్నాడు రోహిత్ స్రవంతి ప్లేట్‌లో స్వీట్ తీసుకుని నోట్లో వేసుకుంటూ.

"విన్నాలే!" స్రవంతి అతని ప్లేట్‌లో స్వీట్ లాగేసుకుని తినేసింది.

"ఆ లాక్కోవటం ఎందుకు? అడిగితే నేను యివ్వనా?" అతను స్వీట్ తీసి స్రవంతి నోటిలో కుక్కాడు.

నాయర్‌గారు, డాక్టర్‌గారు, పోలీస్ ఇన్స్‌పెక్టర్, సత్యంగారు కూర్చుని ఏదో జోక్‌కి బిగ్గరగా నవ్వుకుంటున్నారు.

ఇంతలో ఒక కుర్రాడు పరిగెత్తుకువచ్చి నాయర్‌గారి చేతిమీద తడుతూ "అంకుల్! మీకోసం పె...ద్ద కారులో ఎవరో ఒకాయన వచ్చాడు" అన్నాడు.

"ఎవరూ?"

"పేరు చెప్పలేదు. మిమ్మల్ని అడుగుతున్నారు" అని మళ్ళా పరుగెత్తాడు.

"వెళ్ళండి. ఎవరో ఆడపిల్ల తండ్రి అయివుంటాడు. సందేహం లేదు" అన్నారు సత్యంగారు.

"ఆడపిల్ల తండ్రా! అయితే షూట్ చేస్తాను" అంటూ నవ్వుతూ వెళ్ళారాయన.

"నాయర్‌గారు నిజంగా చాలా అదృష్టవంతులు! ఈ రోజుల్లో స్వంత పిల్లలే చెప్పినమాట వినటంలేదు. పెంచుకున్న పిల్లలు చూడండి.. వాళ్ళ ముగ్గురిదీ ఒకటే మాట" అన్నాడు సత్యం.



నాయర్‌గారు షామియానా లోపలనుంచి బైటికి వచ్చారు. బైట పొడుగాటి కారు ఆగివుంది. ఒక ఏభై సంవత్సరాల వ్యక్తి దాన్ని ఆనుకుని నిలబడి వున్నాడు.

నాయర్‌గారు ఆయన్ని ప్రశ్నార్థకంగా చూశారు.

"ఎవరు కావాలండీ?" నమ్రతగా అడిగారు.

"మాధవ్‌నాయర్ కావాలి" ఆయన అడిగారు.

"నేనే! తమ శుభనామం?" అన్నారు నాయర్‌గారు.

అతను వెంటనే నమస్కరించాడు.

"నాపేరు గౌరీశంకర్! నేను రాజేశ్వరీదేవిగారి సెక్రటరీని. ఆవిడ నన్ను పంపించారు."

నాయర్‌గార్కి ఆవిడపేరు ఎప్పుడూ తను విన్నట్లుగా జ్ఞాపకం రాలేదు.

"రాజేశ్వరమ్మగారా?" అన్నాడు.

"అవును."

"ఆమెగారు..." ప్రశ్నార్థకంగా చూస్తున్నారు.

"రోహిత్ అమ్మగారు."

"ఏమిటీ???!!!" ఆయన పిడుగుపడ్డట్టే చూశారు.

"రాజేశ్వరమ్మగారి గురించి మీకు తెలియదేమో! ఆమె ప్రసిద్ధ సోషల్ వర్కర్. ఈ దేశంలో బీదా, సాదాకోసం ఆమె విదేశాలు తిరిగి డబ్బుతెచ్చి ఎన్నో కుటుంబాలకి సాయం చేస్తుంటారు. నేను ఆమె సెక్రటరీని. రోహిత్ ఆమె కొడుకు! తల్లికీ, కొడుక్కీ అంతగా పడదు. రోహిత్ ఇంట్లోంచి వెళ్ళిపోయాడు."

"ఇది... ఇది... ఎన్నాళ్ళమాట?" పెదవులు పొడారిపోతుండగా అడిగారాయన.

"దాదాపు ఐదు సంవత్సరాలు అయింది. రోహిత్ ఇంట్లోంచి వెళ్ళిపోయినప్పటినుంచీ మేం గాలిస్తూనే వున్నాం. కానీ దొరకలేదు. నిన్న పేపర్‌లో ఫోటో పడింది. ఆవిడ ఆరోగ్యం అస్సలు బాగాలేదు. లేకపోతే ఆవిడే స్వయంగా వచ్చేవారు. మీరు రోహిత్‌ని నా వెంట పంపించండి."

"అలాగే అలాగే. రండి" నాయర్‌గారి గొంతు లంఖణాలు చేసిన మనిషిలా పాతాళంనుండి వస్తున్నట్లుగా అయింది. ఆయనకి తను నిలబడిన చోట

భూమి ఊబిలా మారిపోయినట్టు, అందులోకి ఆయన దిగిపోతున్నట్టుగా అన్పిస్తోంది. ఈ ప్రమాదం తప్పించుకోలేనిది. ఆయనకి నిస్సహాయంగా అన్పిస్తోంది.

ఆయన గౌరీశంకర్‌ని వెంటపెట్టుకుని షామియానా లోపలికి తీసుకు వచ్చారు.

రోహిత్ సత్యంగారితో ఏదో మాట్లాడుతున్నాడు. ఏదో జోక్‌లా వుంది. అందరూ విరగబడి నవ్వుతున్నారు. స్రవంతి రోహిత్ పక్కనే వుంది.

నాయర్‌గారు వెనకనుంచి వచ్చి మెల్లగా రోహిత్ భుజం తడుతూ "రోహిత్! నీకోసం ఎవరు వచ్చారో చూడు" అన్నారు.

రోహిత్ వెనక్కి తిరిగాడు.

ఎదురుగా నిలబడిన గౌరీశంకర్‌ని చూడగానే అతనిముఖం ఒక్కనిముషం వెలవెలా పోయింది. ఆ కళ్ళు 'నువ్వా?' అన్నట్టున్నాయి. క్షణంలో తనని తాను నిబ్బరించుకున్నాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ అంకుల్...! ఈయనెవరో నాకు తెలియదు" అన్నాడు.

"రోహీ! డబాయించకు! అమ్మగారు ఎంత కృంగి కృశించిపోతున్నారో తెలుసా! నాన్నగార్కి యాక్సిడెంట్ అయింది. మంచంలోనుంచి లేవటంలేదు. వాళ్ళమీద ఏదైనా కోపం వుంటే, ఇంట్లో వుండి ముఖాముఖీ తేల్చుకోవాలి. అంతేగాని, ఇలా ఇంట్లోంచి పారిపోయివచ్చి, వారిని సాధించాలని అనుకోవటం వుందే."

"షటప్!" రోహిత్ అరిచాడు.

స్రవంతి అయోమయంగా చూస్తూ నాయర్‌గారి దగ్గరకి వచ్చి గాభరాగా "అంకుల్!" అంది.

ఆయన ఆగమన్నట్టు చేతితోనే సైగ చేశారు.

గౌరీశంకర్ నాయర్‌గారితో అన్నాడు. "రోహిత్ చిన్నప్పటినుంచీ ఇంతేనండీ! తల్లిచేసే సోషల్‌వర్క్ ఇతనికి గిట్టదు. ఫ్రెండ్స్‌తో కలిసి నానా గొడవా చేసేవాడు."

రోహిత్ చేతిలో గాజుగ్లాసు టేబిల్‌కేసి కొట్టాడు.

అతని కళ్ళు రక్తం చిందేంత ఎర్రగా అయినాయి.



పగిలిన గాజుగ్లాసు ముక్కతీసి చూపిస్తూ పళ్ళబిగువున "ఇక్కడ నుంచి పోతావా, ఇది గుచ్చమంటావా?"

"రోహీ!" గౌరీశంకర్ ఒక అడుగు వెనక్కి వేశాడు.

"షటప్! గెటవుట్! గెటవుట్ ఐసే! ఇంకో నిముషం నా కళ్ళముందుంటే చంపేస్తాను. నువ్వు నాకు చెబుతావా రాస్కెల్!"

రోహిత్ ఆయనమీదకి దూసుకువస్తుంటే, డాక్టరుగారు చప్పున వెనకనుంచి పట్టుకున్నారు. గౌరీశంకర్‌ని నాయర్‌గారు వెనక్కి లాగారు.

"ఏమైంది? ఏమైంది?" అందరూ అక్కడకు వచ్చి మూగారు.

"రోహిత్! నువ్వు లోపలికి వెళ్ళు. స్రవంతీ! రోహిత్‌ని లోపలికి తీసుకువెళ్ళు" నాయర్‌గారు అరిచారు.

ఒక్కసారి సంతోషంగా వున్న వాతావరణం అంతా, విషపుచుక్కపడిన పాలులా విరిగిపోయింది.

ఎవరీ గౌరిశంకర్!

రోహిత్‌కీ, అతనికి ఏమిటీ సంబంధం?

రోహిత్ ఎందుకు ఆయనని తిడుతూ, కొట్టటానికి సిద్ధం అవుతున్నాడు?

అందరూ రకరకాలుగా వూహాగానాలు చేయసాగారు.

❖ ❖ ❖

దాదాపు నాలుగు గంటల తర్వాత...

నాయర్‌గారి ఇంట్లో...

అప్పటికి టైమ్ రాత్రి పదకొండు గంటలు అయింది. బైట అంతా నిశ్శబ్దంగా వుంది. బజారు అంతా ఆదమరిచి నిద్రపోతోంది.

కానీ నాయర్‌గారి ఇంట్లోమాత్రం ఇంకా లైట్లు వెలుగుతూనే వున్నాయి.

ముందుగదిలో కుర్చీలో రోహిత్ కూర్చుని వున్నాడు. అతని కుర్చీవెనకే స్రవంతి నిలబడి వుంది. ఆమె చెయ్యి మాటిమాటికీ వచ్చి రోహిత్ ఆవేశంతో మాట్లాడుతుంటే, నాయర్‌గారితో చెబుతుంటే, స్రవంతి మెల్లగా అతని భుజంమీద అనునయిస్తున్నట్టుగా రాస్తోంది.

నాయర్‌గారు దూరంగా కిటికీ దగ్గర చేతులు కట్టుకుని నిలబడి వున్నారు. ఆయన ముఖం ఈ కొద్దిగంటల్లోనే వడిలిపోయినట్టుగా వుంది. సాయంత్రం

ఆయన కళ్ళలో ఉరకలువేస్తూ ఉప్పొంగిన ఉత్సాహం, ఆనందం ఇప్పుడు మచ్చుకుకూడా లేవు. ఆయన ఎందుకో కృంగిపోయిన మనిషిలా వున్నారు. హఠాత్తుగా వయసుభారం కుంగదీస్తున్నట్టుగా భారంగా వున్నారు.

అక్కడికి దగ్గర్లో మరో కుర్చీలో గౌరీశంకర్ కూర్చుని వున్నాడు. అతని ముఖంకూడా తర్కించి, తర్కించి అలిసినట్టుగా వుంది. ఆయన జేబులోనుంచి రుమాలు తీసుకొని కళ్ళజోడు తీసుకుని తుడుచుకుంటున్నారు.

రోహిత్ అంటున్నాడు సడన్‌గా! "అంకుల్! ఇప్పుడు మీరు చెప్పండి. నేను ఇల్లు వదిలి రావటంలో తప్పు వుందా? అది అసలు నా ఇల్లు అన్పించు కుంటుందా?" అతని కంఠంలో ఆవేశం, రోషం పోటీ పడ్తున్నాయి.

నాయర్‌గారు తన మనసుని పిండేస్తున్న బాధని మనసులో వెనక్కి నెట్టేశారు.

కిటికీ దగ్గరనుంచి కదలివచ్చి రోహిత్ ఎదురుగా వున్న కుర్చీ అంచుమీద కూర్చుంటూ, చాలా స్థిరమైన స్వరంతో ఎలాటి భావోద్రేకం లేకుండా- "రోహిత్! నువ్వు చెప్పినదంతా విన్నాను. నాకు అంతా అర్థంఅయింది. నీ మనసు ఎందుకు గాయపడిందో, నువ్వు కోరినది మీ అమ్మదగ్గర ఎలా లభ్యంకాలేదో అంతా నాకు తెలిసింది" ఆయన కాస్త ఆగి, శరీరంలో పారిపోయిన శక్తిని కూడదీసుకుని చెబుతున్నట్లుగా అన్నారు. "రోహిత్! చూడు. నువ్వు ఎంత చెప్పినా, ఏమన్నా ఒకటిమాత్రం నిజం! ఆమె నీ తల్లి! ఈ సత్యంనుంచి నువ్వు తప్పించుకోలేవు. ఆవిడ నీపట్ల తప్పు చేసింది నిజమే! నీపట్ల బాధ్యతగా ప్రవర్తించలేదు. అదీ నిజమే! నేను కాదనటంలేదు. కానీ నువ్వు ఆవిడ చేసిన తప్పు చేయకూడదు. ఇది ఒకరికోసం ఒకరు చేయటం కాదు! నైతికంగా ఎవరి బాధ్యత వారు నిర్వర్తించాల్సిన పని. పిల్లలు పెద్దయితే మనల్ని చూస్తారా లేదా అనే స్వార్థంతో తల్లితండ్రులు పిల్లల్ని చూడకూడదు. వాళ్ళు మన పిల్లలు, మనం వారిని కన్నాం కాబట్టి రెక్కలు వచ్చేవరకూ వాళ్ళని పెంచి పెద్దచేయటం అనేది తల్లిదండ్రుల నైతిక బాధ్యత! అలాగే పిల్లలు పెద్దవాళ్లు అయింతర్వాత... తల్లిదండ్రులు చిన్నప్పుడు మనల్ని చూశారా లేదా అనుకోకుండా, వార్ధక్యంలో వారు తప్పులు చేసినా, క్షమించి వదిలేసి వారిని ఆదుకుని కనిపెట్టి చూడటం వారి నైతిక బాధ్యత! ఇది ఎవరికివారు



స్వయం నిర్ణయం చేసుకోవాల్సిన విషయం. ఒకరికి ఒకరు చెప్పే సలహాకాదు. రోహిత్! మా అమ్మ విషయం నేనూ వయసులో వుండగా క్షమించలేదు. కానీ, ఉద్యోగంలో నాతోటివారు తప్పులుచేస్తే క్షమించాను. ఇరుగూ, పొరుగు వారు అన్యాయంగా మాటలు అంటే పోనీలే అని సరిపెట్టుకున్నాను. నేనే ఎక్కడో, ఎన్ని రకాలుగానో రాజీపడుతూ వచ్చాను. ఇప్పుడు అన్పిస్తోంది! నేను ఇన్నిచోట్ల రాజీపడ్డానే, ఇంతమందిని యిలా అర్థంచేసుకుని క్షమించి వదిలేశానే! మా అమ్మని ఎందుకు క్షమించలేకపోయానూ అని. దానికి కారణం కూడా నాకు తెలుసు. మన ఈ జీవితంలో ఎవరిని ఎక్కువగా ప్రేమిస్తామో వారు తప్పులుచేస్తే మనం క్షమించలేం. నా విషయంలోకూడా అంతే జరిగింది. నువ్వు చెప్పినదాన్నిబట్టి వింటే, మీ అమ్మ దగ్గరగా వుండాలని నువ్వు తహతహ లాడావు. నీ మనసుని ఆవిడ గుర్తించలేదు! ఆలోచించు... ఇది క్షమించరానంత నేరం కాదేమో! ఆవిడ జీవనసరళిలో ఆ వేగం, ఆ బిజీ అలాంటిది. ఆవిడని చూస్తే నాకు కోపం రావటంలేదు రోహిత్! నిజంగా జాలేస్తోంది.

మనచుట్టూ చాలామంది యింతే! ఈ జీవనవేగంలో మనసులు పారేసుకుని మరలా బ్రతుకుతూ, దేనికోసమో దొర్లుకుంటూ వెళ్ళిపోతున్నారు. ప్రేమించే భార్యలని గుర్తించని భర్తలు, పిల్లల్ని చూడని తల్లిదండ్రులు, తల్లిదండ్రులని పట్టించుకోని పిల్లలు. కుటుంబం కోసం గానుగెద్దులా చాకిరీచేసి డబ్బు తెస్తుంటే, ఆ వ్యక్తి సుఖం పట్టించుకోని ఆడవాళ్ళు. ఎన్నెన్ని రకాలో! అసలు 'ప్రేమలేని జీవితం, ప్రాణంలేని శరీరంలాంటిది' అని వీరిలో చాలామందికి తెలియదేమో! ఏదో పుట్టడం, ఏదో బ్రతకడం, ఏదో చచ్చిపోవడం! మరలా జీవితాలని వెళ్ళదీసేస్తారు. వాళ్ళ ఈ మూర్ఖత్వమే వాళ్ళ అదృష్టమేమో!మనిషికి ఆలోచన తెలిసినప్పటినుంచీ బాధే! కాబట్టి, ఇది నీ అంతర్యానికి సంబంధించిన ప్రశ్న! నువ్వే నిర్ణయం చేసుకోవాలి. నీ కర్తవ్యం నువ్వు నెరవేర్చుకో! మీ డాడీ నీకోసం తపిస్తున్నారని ఆయన అంటున్నారు. ఒక్కసారి వెళ్ళి చూస్తే వచ్చే నష్టమేమీ లేదేమో!" అన్నారాయన.

రోహిత్ తల చేతుల్లోకి దించుకుని కూర్చున్నాడు. అతని జీవితంలో మళ్ళా యిలాంటి క్షణం వస్తుందని అతను కలలోకూడా అనుకోలేదు.

"రోహిత్!" స్రవంతి అతని చేతిమీద తట్టింది. అతను తలెత్తి చూశాడు. స్రవంతి అతని కళ్ళలోకి చూస్తూ చెప్పింది. "వెళ్ళిరా రోహిత్! సందేహించకు! బ్రతికివుండగా తల్లిదండ్రులని దూరం చేసుకోవడం ఎంత దురదృష్టం! అపోహలు, అభిప్రాయబేధాలూ వుంటే ముఖాముఖి అడిగి తేల్చేసుకోవాలి. కనీసం నేను అలా అనుకుంటాను" అంది. రోహిత్ స్రవంతి కళ్ళలోకే చూస్తున్నాడు.

"వెళ్ళు రోహిత్! సందేహించకు. నువ్వు వెళ్ళకపోతే, ఆ కఠినహృదయం వుందే! అది నేను భరించలేను" అతని చెయ్యి స్రవంతి చేతిమీద ఆనింది. ఆ స్పర్శ స్రవంతికి తెలుసు. అతనికి ఇష్టం లేకపోయినా స్రవంతికోసం చేస్తున్నప్పుడు తీసుకునే నిర్ణయం అది.

"థ్యాంక్ యూ!" సజలనయనాలతో అంది.

"ఈరోజు మా అమ్మగారు మా అందరికీ వరాల మూట ఇచ్చేస్తారు" గౌరీశంకర్ అంటూ లేచాడు.

## 35

"అమ్మగారూ! అమ్మగారూ...!" గౌరీశంకర్ పిలుస్తూ, వడివడిగా అడుగులు వేస్తూ ముందు గబగబా ఇంట్లోకి వెళ్ళాడు.

రోహిత్ వెనక వస్తున్నాడు.

ఎంత వద్దనుకున్నా, అతని మనసు విరిగింది అనుకున్నా, ఈ ఇంటి ఆవరణలో అడుగు పెడుతుంటే, అతని గుండెలు చిత్రంగా స్పందించ సాగినాయి. కుడివైపు కార్లషెడ్లు అలాగే వున్నాయి. అక్కడ రంగయ్య తాత కూర్చునే స్టూలు అలాగే వుంది! తను వెనకనుంచి అతని వీపుమీద ఎక్కి బట్టతలమీద చేతులతో తబలా వాయించేవాడు. తోటమాలి తనచేత ఆ రోజున నాటించిన ఆ చిన్నారి మొలక, తెల్లపూవుల చెట్టు ఎంత పెద్దది అయిందో! విరగబూసి నేస్తం... నీకోసమే ఎదురుచూస్తున్నాను అన్నట్లుగా తెల్లటి పూలని నేలమీద రాల్చి నిలబడి వుంది.

రోహిత్ తల ఎత్తి చూశాడు. మేడ పైభాగంలో ఎడమవైపు గది కిటికీరెక్క మూసివుంది. అక్కడ నిలబడి తను ఎన్ని వేలసార్లు బిక్కమొహంతో, తల్లీ,



తండ్రీ కారులో వెళ్ళిపోతుంటే, వెక్కిళ్ళు పెడుతూ, ఏడుస్తూ చూస్తుండేవాడో! ఒకోసారి అక్కడనుంచి దూకి కారువెనక పరుగెత్తాలని ఎంతగానో అన్పించేది. రాత్రివేళ ఎప్పుడూ స్పీడ్‌గా వెళ్ళిపోతున్న తల్లికారు వెంట పరుగుపందెంలోలా ప్రాణానికి తెగించినట్టు పరుగు దీస్తున్నట్టే కల వచ్చేది. ఆయాసంతో, చెమటలు కారిపోతూ ఇక్క పరుగెత్తలేకపోతుంటే, కారు అదృశ్యం అయ్యేది. నిరాశతో, నిస్పృహతో ఏడుపు వచ్చేస్తుంటే ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్టుగా మెలకువ వచ్చేది. పక్కమీద లేచి కూర్చునేవాడు. 'మమ్మీ!' మెలకువ వచ్చిన తరువాత ఏడ్చేవాడు. రోహిత్ గుండెలనిండా గాలి పీల్చుకుని వదిలాడు. ఇంటిముందున్న పెద్దపెద్ద మెట్లెక్కి వరండాలోకి వచ్చాడు. చిన్నప్పుడు ఆ వరండా స్థంభాల చుట్టూ తిరుగుతూ తను ఒక్కడే ఎలా ఆడుకునేవాడు! చేత్తో ఒక స్థంభాన్ని పలకరించినట్టు తాకాడు.

మెట్లమీద వరసగా వరండాలో అక్కడ అక్కడా అందంకోసం అలంకారంగా పెట్టిన పూలకుండీలు అలాగే వున్నాయి. వాటిల్లో మొక్కల పచ్చదనం ఏమాత్రం తగ్గలేదు. ఆ యిల్లు, ఆ యింటిముందున్న తోట ఎప్పటిలాగానే కళకళలాడు తోంది.

అతను సింహద్వారంమీద చేయివేసి ఒక్కక్షణం ఆగాడు. తను మళ్ళా యీ ఇంట్లో అడుగుపెట్టే అవసరం వస్తుందని కలలోకూడా అనుకోలేదు! అతను మెల్లగా పాదంతీసి లోపలికి అడుగుపెట్టాడు. గౌరీశంకర్ మాట లోపల ఎక్కడో 'అమ్మగారూ!' అని విన్పిస్తోంది.

రోహిత్ పాంటుజేబుల్లో చేతులు పెట్టుకుని హాలులో ఒంటరిగా నిలబడ్డాడు. ఎదురుగా కన్పిస్తున్న పెద్ద స్టెయిర్‌కేస్ పై అంతస్థులోకి వెళుతుంది. దాని మెట్లు ప్రారంభం అయేచోట ఇరుపక్కలా అందమైన బొమ్మలున్నాయి. అతను యిల్లు కలియచూశాడు. ఇల్లంతా నీట్‌గావుంది. ఎక్కడి సామాను అక్కడ చెక్కుచెదరకుండా ఇంటి యజమానురాలి పర్యవేక్షణ బాగా ఉన్నట్టుగా రవంత దుమ్ముగాని, ధూళిగాని లేకుండా అందంగా, హుందాగా వుంది.

ఇల్లంతా ఇదివరకులా ఎక్కడబడితే అక్కడ మూగిన జనంతో సందడిగా కాకుండా నిశ్శబ్దంగా, రాజుగారు కొలువుతీరి వెళ్ళిపోయిన తర్వాత వుండే దర్బారులా నిర్మానుష్యంగా వుంది.

రోహిత్ కళ్ళముందు మరో దృశ్యం కదులుతోంది. పది సంవత్సరాల పిల్లాడు కళ్ళు నులుముకుంటూ, జ్వరంతో ఒళ్ళు కాలిపోతుండగా ఏడుస్తూ 'దాహం' అని వస్తే, ఆ హాలునిండా వున్న జనంలో ఒక్కరుకూడా పట్టించుకోలేదు. వారిలో నాటకాలు వేసేవాళ్లు, ఉద్యోగాల ప్రయత్నంమీద వచ్చిన వాళ్ళు, కూతుళ్ళని వెంటపెట్టుకుని పెళ్ళిళ్ళ ప్రయత్నాలమీద వచ్చినవాళ్ళు, కోర్టులో కేసులుంటే చూసుకోవటానికి వచ్చినవాళ్ళు ఒకరేమిటి? రకరకాల వాళ్ళు, రైల్వే ప్లాట్‌ఫాంమీద వున్నట్టుగా ఎవరి సోది వారు చెప్పుకుంటూ కూర్చుని వుండేవారు.

వారి మాటలు ఒక్కసారి మాత్రమే ఆగిపోయేవి. పైనుంచి "అమ్మగారు" దిగి వస్తున్నప్పుడో, లేక బైటనుంచి కారుదిగి గబగబా హాలులోకి వచ్చి మెట్లెక్కి పైకి వెళుతున్నప్పుడో!.

"అమ్మగారు, అమ్మగారు వచ్చారు" అంటూ అందరూ లేచి నిలబడి భక్తిగా నమస్కరించేవారు. ఆవిడ కట్టుకున్న చీర, జాకెట్, పెట్టుకున్న నగలూ ఆడవాళ్ళు నోరు తెరిచి చూస్తుంటే, ఆవిడ శరీరలావణ్యం మగవాళ్లు ఆబగా చూసేవాళ్ళు. ఆవిడ వెనక... "మనిషి జామపండులా వుంటుంది. అసలు ఆవిడ వెళ్ళి అడగాలే కాని, మహారాజులు కూడా రాజ్యాలు దానాలు చేసేస్తారు" అని ఒకరు, "ఆ సెక్రటరీకి ఆవిడకీ ఏదో సంబంధం వుందిట! ఆ పేరుతో వాళ్ళు జల్సాలు చేసి వస్తారుట" అని ఇంకొకరు రకరకాలుగా ఆవిడ వెనక చేసే వ్యాఖ్యానాలు, గుసగుసలు పది సంవత్సరాల పిల్లాడిచెవిలో పడి, అతని మనసుని చిల్లులు పడేలా చేసేవి. వాళ్ళందరికీ ఆ కుర్రాడు అనేవాడు అసలు ఆ ఇంట్లో వున్నాడా అనే విషయమే గుర్తుండేదికాదు. ఎందుకంటే, ఇంట్లో బంధువుల పిల్లలు చాలామంది వుండేవారు. వారిలో ఎవరెవరో ఎవరికీ తెలియదు. 'ఆవిడగారు' నా కొడుకుకి నేనేం తక్కువ చేస్తున్నాను? అనుకునేది. కుర్రాడికి అన్నం పెట్టటానికి ఆయా, చదువు చెప్పటానికి టీచర్, బైట తిప్పటానికి ఆయా, అడుగడుక్కీ నౌకర్లే! డబ్బు ఖర్చు అని చూడకుండా అంతమందిని పెట్టేది. ఎందుకంటే, పిల్లాడిని చూడటానికి ఆవిడగార్కి టైమ్ వుండేదికాదు. ఎప్పుడూ ఊర్లు, విదేశాల ప్రయాణాలు. ఊరిలో వున్నా



మీటింగ్స్, సోషల్ సర్వీస్! ఎంతమందికో సాయం చేసే బాధ్యత! ఎన్ని కుటుంబాలో ఆమెమీద ఆధారపడి వున్నాయి.

వంటవాడితో సరాగాలు ఆడటానికి టైమ్ దొరకపుచ్చుకోవటానికి ఆయా పాలలో నిద్రమత్తుమందు కలిపి ఇచ్చేది. దానితో ఎప్పుడూ నిద్రమత్తుగా అన్పించి తూలుతుంటే, టీచర్ సరిగ్గా చదడటంలేదని ఫిర్యాదు చేస్తే, తండ్రి కొట్టిన చెంపదెబ్బలు ఇంకా ఛెళ్‌మని తగిలినట్టే ఇప్పుడే ఆ పని జరిగినట్టు చురుక్కుమంటుంది. రోహిత్ చెంపమీద చేయివేసి రాచుకుంటూ ఆ ఇంట్లో తను పారేసుకున్న బాల్యం తాలూకు జ్ఞాపకాలు మననం చేసుకుంటున్నాడు.

ఎందుకు అలా ఎప్పుడూ మత్తుగా అన్పించేదో తనకి తెలిసేది కాదు. తర్వాత ఒకసారి రంగయ్యతాత ఆయాని పట్టుకుని తల్లి దగ్గిరకి ఈడ్చుకుని వెళ్ళి, ఈ దౌర్భాగ్యురాలు ఏం చేస్తోందో చూడండమ్మా అనటం తనకి ఇప్పటికీ గుర్తుంది. తర్వాత కూడా ఆవిడగారు తన పట్ల శ్రద్ధ తీసుకోలేదు. ఆ ఆయాని ఉద్యోగంలోనుంచి పీకేసి మరో ఆయాని వేసింది. ఆ ఆయాగారికి ఎప్పుడూ కోపమే.

తల్లీ-తండ్రీ ఎప్పుడూ ఊళ్ళూ-విదేశాలూ తిరగటమే! ఆవిడకి సోషల్ సర్వీస్‌తో క్షణం తీరుబడి వుండదు. ఆయనగారు ఆవిడవెంట వెళ్ళాలి. ఒకవేళ ఆయన ఇంట్లోవున్నా ఎవరో ఒకరు ఆయన లేడీఫ్రెండ్స్ వేంచేసేవాళ్ళు. ఆ గది తలుపులు కాఫీలకి, టిఫిన్లకి తెరవటం తప్ప ఎప్పుడూ మూసే వుండేవి. ఆవిడగారి తిరుగుడు ఆవిడది! ఈయనగారి తాగుడు ఈయనది! అన్నింటికంటే మరీ ఘోరం, అసహ్యం ఆవిడగారి స్నేహితురాళ్ళు ఈయనగారితో ప్రేమ కలాపాలు సాగించేవారు. అది తెలిసి కూడా ఆవిడ నిలదీసేదికాదు. భర్తతో పోట్లాడాలి అన్నా ఆవిడకు అసలు టైమ్ వుంటే కదా! ఒక అరగంట ఆమెగారి విలువైన కాలం వృధా చేసుకోవాలి.

ఉండటానికి పెద్ద ఇల్లు! అయితేనేం, ఎక్కడా గజం ఖాళీ లేనట్టు ఎప్పుడు చూసినా ఇంటినిండా జనాల గుంపులే! కిటకిటలాడుతూ వుండేవాళ్ళు. ఆ బంధువుల పిల్లలు తనమీద పోట్లాడేవాళ్ళు, గిచ్చేవాళ్ళు, వెక్కిరించేవాళ్లు. తను వాళ్ళతో పోట్లాడితే వాళ్ళ పెద్దవాళ్ళు ఆవిడగార్కి ఫిర్యాదు చేసేవాళ్ళు.

ఆవిడ వెంటనే దగ్గరకి పిలిచి చెవి మెలిపెట్టేసేది! 'బుద్ధిగా మసలటం నేర్చుకో!' అనేది.

తల్లీ-తండ్రి తర్వాత తర్వాత వాళ్ళు ఊరు వెళ్ళేటప్పుడు తనవల్ల బంధువులకి ఎక్కడ అసౌకర్యం కలుగుతుందోనని తీసుకువెళ్ళి నాయనమ్మ దగ్గర వదిలేసి వెళ్ళేవాళ్ళు. అది మరీ నరకం. తనపని పెనంమీద నుంచి పొయ్యిలో పడినట్లుగా వుండేది. ఆవిడ ఒక రాక్షసి! క్షణం నోరు వూరుకునేది కాదు.

కారు తనని దించి ఇలా బుర్రుమంటూ వెళ్ళిందో లేదో, ఆవిడ నడుంమీద చేయి వుంచుకుని పురాణం విప్పేది.

"ఆహా! తయారయ్యావూ! మీ నాన్నకి నన్ను చూడటానికి తీరుబడి లేదుకాని, నేను నిన్ను చూడాలి అన్నమాట! ఇప్పుడు గుర్తుకువచ్చింది ఈ ములసమ్మ ఒకత్తె వుంది అని. మీ అమ్మ నా కొడుకుని వలలో వేసుకుని నాకు లేకుండా చేసిందిరా! నువ్వు ఒకడివి పుట్టావు జెష్టవెధవ్వి. రా, అన్నానికి తగలడు. వాళ్ళు నా మొహానే గంజినీళ్ళు పోయకపోయినా, నీ మొహాన నేను పిండాకూడు తగలపెట్టాలిగా"

ఆవిడ వంట రుచిగానే చేసేది కానీ పెట్టటం మాత్రం ఘోరం. కంచంలో అన్నం, కూరలు విసిరిపడేసేది. 'చావు, మెక్కు' అనేది. తనకి అన్నం తినాలనిపించేది కాదు. ఒక్కోసారి అన్నం తింటుంటే దగ్గర కూర్చుని చాలా ప్రేమ నటిస్తూ "ఏరా నాన్నా! రోహీ! మీ అమ్మా-నాన్నా బాగా కలిసి ప్రేమగా వుంటారా?" అని అడిగేది.

ఆవిడ అలా ప్రేమగా "నాన్న-తండ్రి" అంటుంటే తన ప్రాణం లేచివచ్చేది. ఆవిడ అడిగినవన్నీ చెప్పేవాడు.

"ఏమిటీ! ఒక్కసారి కూడా పోట్లాడుకోలేదా?" ఆరా తీసింది.

"ఉహు!" అని చెప్పాడు తను.

"ఇంటి పెత్తనం అంతా మీ అమ్మదే! ఎప్పుడైనా మీ నాన్నని సంప్రదిస్తుందా?"

"ఏమో... నాకు తెలియదు."



"మొన్న మీ అమ్మ పుట్టినరోజు అయిందిటగా? మీ నాన్న ఏం యిచ్చాడురా?"

"మంచి నెక్లెస్ బామ్మా... ఎంత బాగుందో! అమ్మ పెట్టుకుంటే చాలా బాగుంది అని ఫ్రెండ్స్ అంతా అన్నారు."

ఆవిడ నెత్తిమీద మాడు చిల్లుపడేట్టు ఒక్కటి ఫెడీమని కొట్టింది. "మెతుకులు అలా క్రింద పడవేస్తావేంరా గాడిద? మీ అబ్బ సొమ్ము ఇక్కడ వుందనుకున్నావా? ఏదో ఈ పిచ్చిఇంట్లో రెండు గదులు అద్దెకిచ్చి ఒంటరి పక్షిలా బ్రతుకుతున్నాను. నా కెవరున్నారు? ఎవ్వరూ లేరు. నేను చచ్చినా ఎవ్వరికీ అవసరంలేదు. అందరూ హాయిగా, సుఖంగా వున్నారు. నా మొహానే ఆ దేవుడు ఇలాంటి ఖర్మ వ్రాశాడు. కడుపుమాడ్చుకుని మీ నాన్నని కాలేజి చదువు చదివించారా జెష్టవెధవా! ప్రేమట ప్రేమ! ప్రేమపెళ్ళంటూ నాకు చెప్పకుండా మీ అమ్మని చేసుకున్నాడు. నా కొడుకుని రాజాలా పెంచుకొన్నాను. అక్కడపోయి, మీ అమ్మ ఏంమందు పెట్టిందో ఏమిటో! నానా వూడిగం చేస్తున్నాడు. కుక్కలా వెంట తిప్పుకుంటోంది. తెలివి అంటే దానిదే! అమ్మో! అమ్మో! మాకు ఈ జాణతనాలు తెలియవమ్మా! మా మొగుళ్ళు మమ్మల్ని కొట్టి చంపేవాళ్ళు. ఇంటిచాకిరీ తప్ప నాకేం తెలియదు. ఓ ఊరా పాడా! ఓ దేవుడిగుడి కూడా తెలియదు నాకు!"

ఆవిడ శోకాలు పెట్టేస్తుంటే, తను బిత్తరపోయి చూసేవాడు.

"నెక్లెస్ చేయించాడుట నెక్లెస్! చేయించడూ! మురిపాల పెళ్ళామయ్యే! అన్నీ యిస్తాడు. రేపు నా ఎముకలు కూడా హారం చేయించి యిస్తాడు చవటవెధవ. వాడిని నోరులేనివాడినిచేసి, నాకు కాకుండా చేసింది. ఒరేయ్! మీ అమ్మ నా వుసురు తగిలి ఛస్తుందిరా! ఎప్పుడూ తిప్పుకుంటూ కార్లలో, విమానాల్లో తిరుగుతుందిరా, ఠాప్‌మని ఏదో పేలిఛస్తుంది."

ఎవరైనా సరే! తల్లిని తిడితే అస్సలు సహించేవాడు కాదు తను! వెంటనే అక్కడ వున్న పచ్చడిబండి తీసుకుని "మా అమ్మని తిడ్తావా నువ్వు..." అంటూ ఆవిడ బుర్రమీద బాదాడు.

తర్వాత పెద్ద గోల అయిపోయింది. ఆవిడకి తలమీద బాగానే దెబ్బ తగిలింది. తండ్రి వచ్చి తనని చితకబాదాడు.

"పెద్దా చిన్నా లేకుండా కొడ్తావా?" అంటూ తిట్టాడు.

ఇంటికి తీసుకువచ్చి గదిలోపెట్టి తాళంవేసి, రెండురోజులపాటు భోజనం పెట్టకుండా పనిష్మెంట్ యిచ్చారు.

అమ్మ ఫ్రెండ్స్ వచ్చి అమ్మకి సానుభూతి తెలియచేస్తూ, "ఈ రోజుల్లో పిల్లలు ఇలాగే డిప్పకాయల్లా తయారువుతున్నారు..." అంటూ పిల్లలమీద గంటలసేపు చెప్పుకున్నారు. "అమ్మా! నిన్ను ఆవిడ 'ఛస్తుంది' అని తిట్టిందమ్మా అందుకే కొట్టాను" అని తల్లికి చెప్పే అవకాశమే తనకి రాలేదు. మర్నాడు ఆవిడ, ఆయన బొంబాయి వెళ్ళిపోయారు. పైనుంచి కిటికీలోనుంచి ఏడుస్తూ చూశాడు తను.

అమ్మ మళ్ళా ఎప్పుడోగాని కన్పించదు. ఆ బాధ, ఒంటరితనం వద్దు. ఆ జ్ఞాపకం కూడా తను భరించలేడు!

రంగయ్యతాతకి ఒక్కడికే తనంటే యిష్టం వుండేది.

కానీ ఆయా తనని దగ్గరకి వెళ్ళనిచ్చేది కాదు.

ఒకరోజు రంగయ్య తాత రాలేదు! తర్వాత అస్సలు ఇక కంటికి కన్పించలేదు. 'రంగయ్యతాత ఎందుకు రాలేదా' అని ఆయాని అడిగితే "యింకెక్కడి రంగయ్యతాత! హార్ట్ఎటాక్‌తో చచ్చిపోయాడు" అని చెప్పింది.

తను మాలితో స్నేహం చేసేవాడు. పూలమొక్కలకి అతను నీళ్ళు పోస్తుంటే తనూ పోసేవాడు. తనచేత మాలి తెల్లపూల 'గరుడవర్ధనం' చెట్టు నాటించాడు. తను సంతోషంతో పరుగెత్తుతుంటే కాలుజారి పడి ఒంటినిండా బురద అయింది. అప్పుడే మమ్మీ కారులో ఫ్రెండ్స్‌తో వచ్చింది.

నాన్నతో తర్వాత "వీడు అతిగా వాళ్ళతో తిరిగి చెడిపోతున్నాడు" అని ఫిర్యాదు చేయటం తను విన్నాడు. తను సోఫాలో నిద్రపోయాననుకొని వాళ్ళు మాట్లాడుతున్నారు. తను నిద్రపోలేదు. అన్నీ విన్పిస్తున్నాయి.

"వీడికి చెడ్డ అలవాటు అయింది. మన ఇంట్లో విషయాలు అన్నీ అందరికీ చెబుతున్నాడు. మొన్న నెక్లెస్ విషయం అమ్మకి చెప్పాడు చూడు... వెధవ బుద్ధులు."

"నేను నాలుగు బాదానుగా" అంది.

"ఇక్కడుంటే ఇంకా చెడిపోతాడు. మనకా టైమ్ వుండదు. ఆ అలగావాళ్ళ దగ్గర చేరతాడు. ఏదైనా హాస్టల్‌లో పడేసే నయం."



"నేనూ అదే అనుకుంటున్నాను."

వెంటనే పబ్లిక్ స్కూల్ హాస్టల్లో చేర్పించారు.

తల్లి ఇంకా దూరం అయిపోయింది. తను సెలవుల్లో ఏదో ఒక రోజున టికి రావటం, ఆ రోజు తల్లి ఇంట్లో వుండదు. ఒకవేళ వున్నా ఆవిడగారు ! ఫార్మల్‌గా పలకరింపులు. తర్వాత తన గదిలోకి వెళ్ళిపోవటం.

ఇదివరకు తల్లి కనీసం కంటికైనా కన్పించేది. దూరంగా చూసినా తోషంగా వుండేది! ఇప్పుడు అదికూడా లేదు. ఎప్పుడూ తను పరాయివాళ్ళ ధ్య! వాళ్ళకి తనని చూస్తే 'రాజేశ్వరమ్మగారి కొడుకు' అనే అకారణమైన షం. ఆవిడ ఎప్పుడైనా స్కూలుకి వస్తే స్కూలు అధికారులు ఎంతో రవించేవారు. ఇది చూసిన తోటిపిల్లలకి ఈర్ష్యగా వుండేది. రాము అని క కుర్రాడు వుండేవాడు. వాడు మరీను! తనంటే అకారణంగా ఈర్ష్య వాడు. వాడి తల్లితండ్రులకి డబ్బు వుంది తప్ప సంఘంలో ఫలానా అని ర్తింపుగాని, గౌరవంకాని లేవు.

ఓ రోజున వాడు ఈసడింపుగా "వీళ్ళ అమ్మగురించి మా అమ్మ చెప్పిందిలే! లా తిరుగుబోతుట! కులుకులాడిట! ప్రతివాళ్ల దగ్గరకి వెళ్ళి డబ్బు గుతుందిట!" తను ఈ మాటలు వినగానే తాడు తెంచుకున్న పోట్లగిత్తలా డి మీదపడి కుమ్మేశాడు. నేలమీద పడేసి, పీక నులుముతుంటే, సాటి ల్లలు విడదీశారు. ఇంతలో సార్ రానే వచ్చారు. వాడి కన్ను పచ్చడి అయింది.

సార్ వెంటనే తనకి పనిష్మెంట్ యిచ్చారు.

సాయంత్రానికి తల్లి వచ్చింది. వస్తూనే చిటపటలాడిపోతూ వచ్చింది. నువ్వు నాకు ఎక్కడున్నా మనశ్శాంతి లేకుండా చేస్తున్నావు. నేనిప్పుడే ంబేనుంచి వచ్చాను. అక్కడ నాకు రేపు ఉదయం అర్జెంట్ మీటింగ్ వుంది. న్నిసార్లు చెప్పాను. సాటివారితో మర్యాదగా ప్రవర్తించాలని, కలిసిమెలిసి ండాలని. ఎక్కడ వుంచినా నాకు తలనొప్పిగా తయారవుతున్నావు."

"మమ్మీ... వాడిని నేను ఎందుకు కొట్టానో తెలుసా?" అని చెప్పాలని న ఆరాటం! తాపత్రయం!

"షటప్!" అరిచింది ఆవిడ. "నేను దీనికి నీకిచ్చే పనిష్మెంట్ ఏమిటో లుసా! అసలు ఈసారి సెలవులకి ఇంటికే రానీయను" ఆవిడ పక్కకి తిరిగి

గౌరీశంకర్‌తో, "గౌరీశంకర్! మెడ్రాస్‌లో ఒక హాస్టల్ వుందని చెప్పారుగా మీరూ?"

"అవును మేడమ్! కొంతమంది టీచర్స్ ప్రత్యేకంగా ఇలాంటి ఆకతాయి పిల్లలని దారిలోకి తీసుకురావటానికి, క్రమశిక్షణ నేర్పడానికి నడుపుతున్నారు. చాలా మంచి హాస్టల్. ఆ టీచర్స్ అంతా చాలా గొప్ప వ్యక్తులులెండి" అన్నాడు.

"రోహిత్‌ని అందులో చేర్పించే ఏర్పాటు చేయండి వెంటనే!"

"మమ్మీ!" ఏడుపు గొంతుతో అన్నాడు.

"నా ప్లేన్‌కి టైమ్ అయిపోతోంది. నేను మళ్ళా సాయంత్రానికి బాంబేలో వుండాలి. నీ మూలంగా ఎంత డబ్బు దండగో చూడు. నేను మీ సర్‌ని క్షమాపణ కోరాను."

ఆవిడ గబగబా అనేసి వెళ్ళిపోయింది.

"ఇంకా తను మమ్మీ వస్తుంది. మమ్మీకి జరిగినదంతా చెప్పి నేను యిక్కడ వుండను మమ్మీ. నీతో వచ్చేస్తాను. ఇంటి దగ్గర చదువుకుంటాను" అని చెప్పాలని ఎంతగానో ఎదురుచూస్తున్నాడు. మమ్మీ రానూ వచ్చింది. వెళ్ళిపోనూ వెళ్ళిపోయింది. తను అక్కడే వుండాల్సి వచ్చింది. రాఘు సాటిపిల్లలతో కలిసి యింకా ఏడిపించి కచ్చి తీర్చుకున్నాడు. వెంట ఎప్పుడూ ఈ గౌరీశంకర్ ఒకడు.

మమ్మీని వూపిరి ఆడనీయడు. ఆమె చేయాల్సిన పన్లు, అనాల్సిన మాటలు ఆలోచించాల్సిన ఆలోచనలూ డ్రామాలో ప్రాంప్టచేసే వ్యక్తిలా ఎప్పుడూ అందిస్తూ వుంటాడు.

తను పరీక్షలు అవగానే పెట్టె, బెడ్డింగ్‌తో మెడ్రాస్‌లో హాస్టల్‌లో దిగాడు. క్రమంగా అర్థంఅయింది. గౌరీశంకర్ చెప్పిందంతా అబద్ధమే! అదొక బోగస్ సంస్థ. వాళ్ళు కొంతమంది కలిసి పిల్లలకి క్రమశిక్షణ నేర్పుతాం అంటూ చెప్పి ఒక హాస్టల్ ప్రారంభించి వున్నవాళ్ళ పిల్లల్ని మాత్రమే చేర్చుకుని డబ్బు గుంజుతున్నారు. భోజనాలు సరిగ్గా పెట్టరు. పిల్లల్నిగురించి పట్టించుకోరు. స్వేచ్ఛగా తిరగనిస్తారు. తల్లిదండ్రులు వచ్చినప్పుడు మాత్రం ఎంతో ప్రేమని ఒలకపోస్తారు. అక్కడ ఆ వాతావరణం అస్సలు తనకి పడలేదు.

"గౌరీశంకర్ ఒట్టి అబద్ధాలకోరు. ఇక్కడ ఈ టీచర్స్ కూడా గౌరీశంకర్ లాంటి అబద్ధాలరాయుళ్ళే మమ్మీ! నాకిక్కడ బాగాలేదు. నేను ఇంటికి



స్తాను" అంటూ ఉత్తరం వ్రాశాడు. ఆవిడ వెంటనే చివాట్లు పెడుతూ, శంకర్‌లాంటి పెద్దమనిషిని అలా అసభ్యపు మాటలతో కించపరిచినందుకు ర్ యిస్తూ బుద్ధిగా వుండమని జవాబు వ్రాసింది. తను ఆ ఉత్తరం ని ముక్కలు చేసేశాడు. అక్కడా గొడవ పడ్డాడు. చెప్పకుండా ట్రైన్ ఎక్కి టికి వచ్చేశాడు. తల్లి ఊరిలో లేదు. అసలు ఈ దేశంలోనే లేదు. జెనీవాలో టింగ్ వుంటే వెళ్ళిందిట. రోహిత్‌కి అమ్మవారు పోసింది. చూసేవాళ్ళు వ్వరూ లేరు. ఆయా ఊరు వెళ్ళింది. ఇంటినిండా ఎవరెవరో.

శరీరం అంతా తాపంలాంటి మంటలు. "అమ్మా! అమ్మా!" అని ఒకటే వరింతలు, ఏడుపులు. దాహం అయి లేచివస్తే ఎవ్వరూ మంచినీళ్ళు వ్వలేదు. అక్కడ హాలులో క్రింద పడిపోయాడు.

"అమ్మా!" అని ఏడుస్తుంటే చూసినవారు భయంగా వెనక్కి వెళ్ళి "అమ్మో! మ్మవారు అయింది. మన పిల్లలకి అంటుతుందేమో" అని ఒకరు, "వాళ్ళ మ్మదగ్గరకి పంపేద్దాం" అని మరొకరు నిర్ణయంచేసేసి ఆటో తీసుకువచ్చి ందులో కూర్చోమని అడ్రస్ చెప్పారు.

దోవలోనే నిద్రపోయాడు. ఆటో అతను లేపితే లేచాడు.

తలుపు తడితే బామ్మ వచ్చి తలుపు తీసింది.

"ఏమిట్రా ఇప్పుడు తగలడ్డావ్?" అంది తిడుతూ.

"జ్వరంగా వుంది బామ్మా!"

"నేనేం చేయను? మీ అమ్మ దగ్గరకి పో" ఆవిడ తలుపులు వేస్తుంటే టో అతను కసిరాడు. "ఆ పిల్లాడిని చూడమ్మా ఎలా వున్నాడో? మీరు మనిషి కాదా? పద బాబూ... నువ్వు వెళ్ళి లోపల పడుకో."

లోపల పడుకోబెట్టి వెళ్ళిపోయాడు.

ఆవిడ జ్వరంగావున్న తనని పట్టించుకొనేది కాదు. ఆవడకి తనని చూస్తే తన కొడుకు గుర్తుకువచ్చి కసి వచ్చేది. "చావు!" అటూ నిముషానికి పదిసార్లు ట్టేది. ఇంట్లోపెట్టి తాళంవేసి గుడికి వెళ్ళిపోయేది. రోహిత్‌కి భయం వేసేది. గది గోడలనిండా మమ్మీ డాడీ ఐ లవ్ యూ" అని వ్రాసేవాడు. ఎట్లాగో ట్లా అమ్మవారు తగ్గింది.

తల్లీ, తండ్రీ జెనీవానుంచి వచ్చారు. మెడ్రాస్‌లో చెప్పకుండా వచ్చేసినందుకు మళ్ళీ తిట్లు, చివాట్లు. ఆవిడగారి స్నేహితురాళ్ళ సానుభూతి.

పాపం! రాజేశ్వరికి యిదేమిటో ఖర్మ! ఒక్కగానొక్క కొడుకు, చెప్పినమాట వినడు. ఏడిపించుకు తింటున్నాడు."

తర్వాత తనని ఊటీలో చేర్పించారు. ఆ తర్వాత బెంగుళూరు, మళ్ళా హైదరాబాద్‌లో. ఇంజనీరింగ్ కాలేజి అప్పుడే తనకి వినోద్ పరిచయం అయ్యాడు. కార్లంటే తనకి చిన్నప్పటినుంచీ పిచ్చే. వినోద్‌కీ వుంది. ఇద్దరూ ర్యాలీలో పాల్గొన్నారు. తను ఆంధ్రప్రదేశ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్‌మెంబరేకాదు. జాయింట్ సెక్రటరీ కూడా అయ్యాడు. స్పోర్ట్స్‌క్లబ్ జీవితసభ్యుడిగా అయ్యాడు. అప్పుడే రజనీతో కూడా ఫ్రెండ్‌షిప్ కలిసింది. జీవితం బాగానే వున్నట్టుగా వుంది. రజనీ ఒకరోజున "మీ అమ్మగురించి..." అంటూ అసభ్యంగా మాట్లాడింది. రజనీని అతను కొట్టలేదు. ఆడపిల్ల కాబట్టి తమాయించుకున్నాడు. కానీ ఆ క్షణంనుంచీ ఆమెతో స్నేహం తెంచేసుకున్నాడు.

రజనీ తల్లిదండ్రులు తల్లికి ఫోన్లు చేశారు.

"మీ అబ్బాయి మా అమ్మాయితో తిరిగి పెళ్ళిచేసుకుంటానని ఆశపెట్టి మోసం చేశాడు" అంటూ.

ఆవిడ హాస్టల్లో వున్న తనకి ఉత్తరం వ్రాసింది. "నువ్వు చివరికి ఇవికూడా మొదలుపెట్టావా? ఆడవాళ్లని మార్చటం ఇప్పటినుంచే మొదలుపెట్టావన్న మాట. అయితే నీలో మీ నాన్నరక్తం బాగానే ప్రవహిస్తోంది.

ఆ ఉత్తరం తన మనసులో శూలంలా దిగింది. ఆ బాధనుంచి తను చాలారోజులు అయినా మామూలు కాలేకపోతున్నాడు. అప్పుడే కొత్తగా పరిచయం అయ్యాడు దిలీప్. "అన్ని బాధలూ తీరిపోతాయి. ఇది వేసుకో" అంటూ ఒక పొడి యిచ్చాడు. తనకి అది వేసుకున్న తర్వాత జీవితంలో ఎన్నడూ ఎరగనంత హాయి అన్పించింది. మనసు తేలికగా ఎక్కడో తేలిపోతున్నట్టుగా వుంది. తర్వాత తెలిసింది అది మత్తు పదార్థాలకి చెందిన పౌడర్ అని. కానీ తనకి వికారం కలగలేదు. ఈ బాధనుంచీ, ఈ ఒంటరితనం నుంచీ తనకి విముక్తి లభించింది. అది చాలు. బాధ అనేది తెలియనిస్థితి! పది సంవత్సరాల వయసునుంచీ తన మెడలో గుదిబండ వేళ్ళాడదీస్తున్నట్టు తనని కృంగదీస్తున్న భారం ఏదో తెగిపోయినట్టుగా వుంది. సెలవులకి ఇంటికి వెళ్ళడం మానేశాడు. తనకి ఇప్పుడు ఒక తోడు దొరికినట్టయింది.



తను డ్రగ్స్ తీసుకుంటున్నాడని తెలియగానే యింట్లో ఇంకా గొడవలు అయినాయి. ఒకసారి సెలవులకి బలవంతంగా ఇంటికి తీసుకువచ్చారు. అప్పటికే తనకి బాగా అలవాటు అయింది. ఇంజక్షన్ తీసుకుని వున్నాడు. చాలా మత్తుగావుంది. తల్లి తిడ్తోంది. తండ్రి అరుస్తున్నాడు. తనకి అవేమీ తెలియటంలేదు. వారి ముఖాలు వికృతంగా, పెద్దముక్కులతో, నోళ్ళతో, పెద్దపెద్ద కనుగుడ్లతో దగ్గరకి వస్తున్నట్టుగా అన్పించింది.

మర్నాడు మెలకువ వచ్చేసరికి తనని బాత్‌రూమ్‌లో తాళంవేసి వుంచారు. తలుపులు బాదాడు. తలుపులు విరగతంతుంటే, తండ్రి వచ్చి తీశాడు. తనకి శరీరం తూలిపోతోంది. అవతల గదిలో మమ్మీ ఏడుస్తోంది. తను సరాసరి వెళ్ళి మంచంమీద వున్న ఆవిడ కాళ్ళదగ్గర కూలిపోయాడు. పిచ్చి ధైర్యం వచ్చింది. ఆవిడ చీరకొంగు అంచులని గట్టిగా రెండుచేతులతో పట్టుకున్నాడు. "మమ్మీ! ఐ లవ్ యూ! ఐ లవ్ యూ!" పెద్దగా ఏడ్చేశాడు.

అక్కడ నిలబడిన గౌరీశంకర్, మమ్మీని ఓదారుస్తున్న ఆమె ఫ్రెండ్స్ యిదంతా ఒక డ్రామాలో ఘట్టంలా చూస్తున్నారు. ఒకామె అంది "యితనికి మదపిచ్చి పట్టింది. ఈ మత్తులో అతనికి తల్లి అనికూడా తెలియటంలేదు. కాళ్ళూ చేతులూ కట్టి పిచ్చాసుపత్రిలో పడేయటం మంచిది."

ఆ మాట వినగానే తను శివంగిలా లేచి ఆవిడమీదకి ఉరికాడు. "ఏమన్నావే రాక్షసీ! నీకు తెలుసా?" ఆవిడని చితకబాదేస్తుంటే తల్లి, తండ్రి, గౌరీశంకర్ వచ్చి ఆవిడని విడిపించారు. నౌకర్లు ఒకామె ఆదేశించగా తనని పట్టుకుని యీడ్చుకు వెళ్ళి గదిలో పడేసి తలుపులు వేసేశారు.

తను వెంటనే ఇంజక్షన్ చేసేసుకున్నాడు. ఇప్పుడు హాయిగా వుంది! బాధ తెలియని లోకంలో మనసు జోగాడుతోంది.

తర్వాత ఆవిడగారి ఫ్రెండ్స్ అంతా తనకి మదపిచ్చి అనే ముద్రవేశారు. తనని హాస్పిటల్లో చేర్పించటానికి సన్నాహాలు చేస్తున్నారు. తను ఆ ఇంట్లోంచి తప్పించుకుని బైటపడ్డాడు. జన్మలో ఆ ఇంటిముఖం చూడకూడదని, ఆ ఇంట్లో అడుగు పెట్టకూడదని అనుకున్నాడు. ఇంటిలోనుంచి బైటకి వస్తూ వెనక్కి తిరిగి చూశాడు. "ఐ హేట్ యూ మమ్మీ! ఐ హేట్ యూ! నేను నీకు అవసరంలేదు. నీకు వాళ్ళే కావాలి. ఐ హేట్ యూ!" కసిగా అనుకున్నాడు.

వాచీ అమ్మేసి గోవా వెళ్ళిపోయాడు. అక్కడ కొన్నాళ్ళు. తర్వాత అదీ బాగాలేదు. డబ్బుకోసం పడవల దగ్గర కూలీగా చేశాడు. బీచ్ రెస్టారెంట్స్‌లో సర్వర్‌గా చేశాడు. సుస్తీ పడ్డాడు, కోలుకున్నాడు. చిన్నచిన్న దొంగతనాలు ప్రారంభించాడు. ఒకరిద్దరు డ్రగ్‌ఎడిక్ట్స్ ఫ్రెండ్స్ అయ్యారు. గుంపుగా ఊళ్ళు మారటం ప్రారంభించారు. డబ్బు కావాల్సినప్పుడల్లా రైల్వేస్టేషన్స్‌లో, బస్ స్టాండ్స్ దగ్గరా కార్లవెంటపడి అడుక్కునేవాళ్ళు. అడుక్కోవటం ప్రారంభించి నప్పటినుంచీ అంత పెద్దగా ఇబ్బంది అన్పించటంలేదు. ఒక్కోసారి చచ్చిపోవాలని అనిపించేది. సాటి డ్రగ్‌ఎడిక్ట్స్ వాళ్ళు రక్షించారు. నాకెవ్వరూ లేరు, నేనెవరికీ అవసరంలేదు అని తను ఏడిస్తే- "అరే భాయీ! మనకి మనం వున్నాం. అది చాలు. యింకోరు ఎందుకు?" అంటే, యింకోరు "అరే బ్రదర్! నేను వున్నాను నీకు. మనిద్దరికీ ఈ ఆకాశం వుంది. భూమివుంది. యీ గాలి వుంది" అంటూ ఓదార్చాడు. అదంతా ఆ నిషాలో చెప్పేమాటలు. తర్వాత ఎవరు ఏమన్నారో ఎవరికీ గుర్తుండదు. ఆ విధంగా తన జీవితం ఒక చీకటికూపం అయిపోయింది.

"రోహిత్! రా లోపలికి" గౌరీశంకర్ కేకపెట్టాడు.

రోహిత్‌కి ఎందుకో ఒక్కసారి వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలని అనిపించింది. 5 సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ యింట్లో అడుగుపెట్టాడు. ఈ ఇంట్లోంచి ఎవరూ చేతులు చాస్తూ తనని దగ్గరకు తీసుకోవటానికి రాలేదు. ఈ ఇంట్లో మార్పేంలేదు. ఈ ఇల్లు ఎందరికో ఆశ్రయం ఇచ్చి వుండచ్చు. కానీ తనని మాత్రం వీధిలోకి నెట్టేసి బజారుపాలు చేసింది. అయినా సరే! చిత్రంగా ఈ ఇల్లంటే తనకి ఇంకా ఇష్టంగానేవుంది.

గౌరీశంకర్ అప్పటికే బైటకి వచ్చాడు. "రా! రా! అమ్మగారు స్నానం చేస్తున్నారు. నాన్నగారు పిలుస్తున్నారు."

రోహిత్ అయిష్టంగానే ఆయన గదిలోకి వెళ్ళాడు.

అక్కడ తండ్రి మంచంమీద పడుకుని వున్నాడు.

గౌరీశంకర్ కిటికీ కర్టెన్ లాగుతూ చెప్పాడు. "రెండేళ్ళక్రితం కారు యాక్సిడెంట్ అయింది. వెన్నెముకకి దెబ్బ తగిలింది. మంచంలోనుంచి లేవలేరు."



అప్పటికే ఆయన రెండుచేతులూ చాచాడు. "రోహిత్!" ఆ పిలుపు ందనలా వుంది. రోహిత్ క్షణంసేపు ఆయనవైపు చూశాడు. ఆయన ఖంలో ఒంటరితనం! అశాంతి! వాటి కోరల్లో చిక్కుకుని చిత్రహింసకి అవుతున్న ఆయన ఆత్మ ఆ చిక్కిన కళ్ళలో కన్పిస్తోంది.

"రోహిత్!" అయన పిలిచిన ఆ పిలుపుకి అతను దగ్గరగా వెళ్ళకుండా ండలేకపోయాడు. వెళ్ళి మంచంమీద తలదగ్గర కూర్చున్నాడు. ఆయన పిల్లాడిలా అతన్ని దగ్గరకు తీసుకుని ఏడ్చేశాడు.

"రోహిత్! నన్ను క్షమించు. నేను చాలా పొరపాటుచేశాను. అది తెలుసుకునే కే నువ్వు దూరం అయ్యావు. నిన్ను వెతుక్కుంటూ రావటానికి ఈ క్సిడెంట్ అయింది. నన్ను క్షమించు" ఆయన కళ్ళలో ఆరోజు బొమ్మ ళ్లలో వుండే ఒంటరితనం కన్పిస్తోంది. అనారోగ్యం, ఒంటరితనం, అశాంతి యన కృంగిపోయిన మనిషిలా వున్నారు. "నువ్వు నాకంటికి కన్పించావు. దే చాలు! ఇక నేనుపోయినా ఫర్వాలేదు. రోహిత్! మీ అమ్మా, నేనూ యాలోకంలో పడి నిన్ను పోగొట్టుకున్నాం. మమ్మల్ని క్షమించు. నేను లా తప్పు చేశాను. నిన్ను అర్థం చేసుకోలేకపోయాను."

రోహిత్ మనసులో కఠినత్వం క్రమంగా కరిగిపోసాగింది. తండ్రిని దగ్గరకి సుకున్నాడు. "నేనెక్కువకాలం బ్రతకను. నన్ను వదిలి వెళ్ళిపోనని మాట వ్వు."

"డాడీ!" రోహిత్‌కి గొంతు పెగలటంలేదు. ఆయన పశ్చాత్తాపం అతనికి అర్థం అవుతోంది.

ఇంతలో బైట "గౌరీ!" అని పిలుపు విన్పించింది ఆవిడ కంఠం.

"ఇక్కడ వున్నాం అమ్మా!" ఆయన చప్పున బయటికి వెళ్ళాడు.

"వచ్చాడా?"

"ఆ! వచ్చాడమ్మా! గదిలో తండ్రిదగ్గర వున్నాడు."

ఆవిడ గదిలోకి వచ్చింది. వస్తూనే కొడుకువైపు చూడలేదు. భర్తవైపు చూడలేదు. భర్త మంచందగ్గరకి వెళ్ళి మంచంఅంచుకి తల ఆనించి ఏడవసాగింది.

"రోహిత్! వెళ్ళు, వెళ్ళి మీ అమ్మని దగ్గరకి తీసుకో" అన్నాడు తండ్రి.

రోహిత్ వెళ్ళలేకపోయాడు.

"నాకు తెలుసండీ. నేను వాడిని అశ్రద్ధ చేశాను. నన్ను వాడు క్షమించడు" ఆవిడ యింకా ఏడ్చేసింది.

"మమ్మీ" రోహిత్ ఆవిడ దగ్గరకి వెళ్ళాడు.

"నాకు తెలియలేదు. ఏమిటో! ఈ సేవ, ఆ మీటింగ్స్ అదే పరమార్థం అనుకున్నాను. ఏం చెప్పటానికీ నోరు రావటంలేదు. మీ నాన్న యాక్సిడెంట్ అయిన తర్వాత నా కళ్ళు తెరిపినపడ్డాయి. నేను చేసిన తప్పేమిటో అర్థం అయింది. రోహిత్! నన్ను క్షమించు" ఆవిడ బేలగా చూసింది.

"మమ్మీ" అతను తల్లిని దగ్గరకు తీసుకున్నాడు.

"ఇప్పుడా మాటలు ఏమీ వద్దు" అతను చిన్నపిల్లని దగ్గరకి తీసుకున్న తల్లిలా ఆవిడని ఓదారుస్తున్నాడు.

కాసేపు అయిన తర్వాత ఆవిడ వెక్కిళ్ళమధ్య అంది. "నువ్వు వచ్చావు. నాకిప్పుడు ధైర్యం వచ్చింది. నా బెంగ తీరిపోయింది. నాచుట్టూ రాక్షసుల్లా వీళ్ళంతా నన్ను పీక్కుతింటున్నారు" అంది.

## 36

స్రవంతి కిటికీలో కూర్చుని బయట ప్లేగ్రౌండ్‌లో ఆడుకుంటున్న పిల్లల్ని చూస్తోంది. వారెంత స్వచ్ఛంగా నవ్వగలుగుతున్నారు? వాళ్ళని చూస్తుంటే ఎన్నడూ లేనిది ఈ రోజున ఈర్ష్యగా అన్పిస్తోంది.

రోహిత్ తమ యింట్లోంచి వెళ్ళి ఇప్పటికి దాదాపు నెలరోజులు అవుతోంది. అతను ఆ రోజున తనూ, అంకుల్ బలవంతంగా పంపగా వెళ్ళిన వ్యక్తి మర్నాడు సాయంత్రం తిరిగివచ్చాడు. నేను అక్కడ చూడాల్సిన పనులు కొన్ని వున్నాయి. అవి చూసి వచ్చేస్తాను. కారులో లాయరుగారు వున్నారు. మళ్ళీ రేపు వస్తాను" అని హడావుడిగా వెళ్ళిన మనిషి మళ్ళీ ఇక కన్పించలేదు.

అదేవారంలో స్రవంతికి "ఆసరా"లో ఉద్యోగం పోయింది. స్రవంతి వంటవాడితో కలిసి డబ్బు కాజేసి పిల్లలకి సరిగ్గా అన్నం పెట్టటంలేదని ఉద్యోగంలోనుంచి తీసేసిన కాగితం చేతికి యిచ్చారు.

స్రవంతికి మతిపోయినట్టయింది.



సుశీలాదేవికి ఫోన్‌చేస్తే ఊళ్ళో లేదు అన్నారు.

ఇంటికివచ్చి నాయర్‌గారికి చెప్పింది.

"వాటీజ్ దిస్ నాన్సెన్స్!" అన్నారాయన. ఆయన వెంటనే బట్టలేసుకుని మండిపడుతూ సుశీలాదేవి ఇంటికి వెళ్ళారు. ఆయన హడావుడి చూసి వెంట సత్యాన్ని పంపింది స్రవంతి.

ఆవిడ ఊళ్ళోనే వుందిట. "మిస్టర్ నాయర్! ఉద్యోగంలో నుంచి నోటీస్ ఇవ్వకుండా మేం తీసేస్తాం అని మొదటే వుంది" అంది ఆవిడ.

"మీ ఉద్యోగం... మీరూ... గో టూ హెల్. ఈ వంటవాడితో కలిసి డబ్బు కాజేసి, పిల్లలకి సరిగ్గా అన్నం పెట్టకపోవటం ఏమిటి...? అది ఋజువు చేయకపోయారంటే అందరినీ కాలు కాలు, కీలు కీలు విరిచేస్తాను."

"మిస్టర్ నాయర్! అనవసరంగా మాటలు మీరారంటే ముందు మీకు ఆ స్థితి వస్తుంది."

వంటవాడు కాజేసినట్టు ఋజువు అయింది. ఇదుగో సాక్ష్యాలు" ఆవిడ కొన్ని రశీదులు పడేసింది.

"అది మా స్రవంతేగా పట్టించి మీకు రిపోర్టు యిచ్చింది."

"అది అతి తెలివితో చేసినపని. అందులో స్రవంతికి కూడా భాగం వుంది అని వంటవాడు చెప్పాడు."

"అది మీరు నమ్మారా మేడమ్?" ఆయన నిలదీస్తూ అడిగాడు.

"నా సంగతి అనవసరం. ఈ కేసు తేలేవరకూ అందరినీ సస్పెండ్ చేశాం. ఇక మాట్లాడకండి. వెళ్ళండి."

"మేడమ్! మీరేనా ఈ మాటలు మాట్లాడేది? స్రవంతిని మీరు నెలరోజుల క్రితమే ఎంత మెచ్చుకున్నారు?"

"అనవసర ప్రసంగం చేశానే అని యిప్పుడు బాధపడుతున్నాను."

ఆయన బల్లగుద్ది చెప్పారు. "కాదు మేడమ్. ఒకరోజుకి మీరే అనవసరంగా స్రవంతిని ఇరికించానే అని పశ్చాత్తాపపడతారు. ఐ విల్ హేట్ ఇట్."

ఆయన ఆవేశంగా వస్తుంటే, సుశీలాదేవి తమ్ముడు అసలు రహస్యం చెప్పేశాడు. రమ్యావాళ్ళ అమ్మ ఫోన్ చేసి చెప్పిందిట. "ఆవిడకి రాజేశ్వరిగారు ఈ పని జరగాలని కబురు చెప్పారుట."

"రాజేశ్వరిదేవిగారా! ఆవిడెవరు?" ఆయన ప్రశ్నించారు.

"మన రోహిత్ వాళ్ళ అమ్మగారు" సత్యం చెప్పాడు.

"ఆవిడా!" ఆయన ఆశ్చర్యపోయాడు.

ఇంటికి వచ్చారు. నాయర్‌గారు యిదంతా చెప్పలేదు కానీ సత్యంగారు చెప్పకుండా ఉండలేకపోయారు.

"జరిగిందేదో జరిగింది. మీరు బాధపడకండి అంకుల్" అంది స్రవంతి.

"పడనమ్మా! బాధపడను. అస్సలు పడను. ఈ లోకం సంగతి నాకు తెలుసుగా! మనిషి మానవత్వం చూపిస్తూ చెంపపెట్టు కొట్టే రోజులు యివి. దగా, మోసం, స్వార్థం యివి వున్నవాళ్ళే ఎందుకు బాగుపడుతున్నారో ఇప్పుడు అర్థంఅయింది. రోహిత్‌కి నేను మానవత్వం చూపించి వాళ్ళ అమ్మదగ్గరకి పంపించాను. ఇదీ ఆవిడ మనకిచ్చిన బహుమతి. దొంగ అని ముద్రవేయించి మరీ ఉద్యోగంలో నుంచి తీయించేసింది."

"అంకుల్! ఆవేశపడకండి. మీకు బి.పి. వచ్చేస్తోంది" అంది స్రవంతి... రోహిత్ వస్తాడని ఎదురుచూస్తున్నారు. కానీ అతను రాలేదు.

రెండురోజుల తర్వాత అతని తండ్రి పోయాడని తెలిసింది. నాయర్‌గారు కోపం తగ్గించుకుని చూడటానికి వెళ్ళారు. సాయంత్రానికి తిరిగివచ్చారు.

"రోహిత్ కలిశాడా?" అడిగింది స్రవంతి.

"ఉహు! ఎంతమందో జనం.. ఇసకవేస్తే రాలటంలేదు. అతను లోపల ఎక్కడో తల్లిదగ్గర వున్నాడు."

తండ్రిపోయికూడా ఇరవైరోజులు పైగా అయింది. రోహిత్ రాలేదు. కనీసం కబురైనా చేయలేదు. జగదీష్‌చంద్ర స్రవంతికి ఆసరాలో మళ్ళీ ఉద్యోగం ఇప్పిస్తానని ఇంటికి వచ్చి చెప్పాడు. స్రవంతి వద్దు అంది. నాయర్‌గారు కూడా స్రవంతిని ఆసరాలో మళ్ళీ అడుగుపెట్టనీయనని అన్నారు. అతను నిరాశగా వెళ్ళిపోయాడు. వెళ్ళేముందు అతను ఇంకోటికూడా చెప్పాడు. "రోహిత్ తల్లి రాజేశ్వరీదేవి, రమ్య తల్లీ చాలా మంచిస్నేహితురాళ్ళు. పిల్లలిద్దరికీ పెళ్ళిచేసి స్నేహం బంధుత్వంగా కలుపుకోవాలని అనుకుంటున్నారని విన్నానని" చెప్పి వెళ్ళాడు. ఈ మాట వినగానే స్రవంతి స్థబ్దురాలయింది.

"అదెలా జరుగుతుందో నేనూ చూస్తాను" అన్నారు నాయర్‌గారు.



ఆయన మళ్ళీ రోహిత్‌ని కలవటానికి వెళ్ళారు. తిరిగివచ్చిన ఆయనని చూస్తే స్రవంతికి భయంవేసింది.

"ఏమైంది అంకుల్!" అని అడిగింది.

"ఏమీలేదు."

"రోహిత్ కన్పించాడా?"

"లేదు. బొంబాయి వెళ్ళాడుట!" ముక్తసరిగా అన్న ఆయన బట్టలు మార్చుకుని పడక్కుర్చీలో కూర్చున్నారు. గుండెమీద చేయివేసి రాసుకుంటూ, "స్రవంతీ! నువ్వు ఇక రోహిత్ గురించి మర్చిపోవడం మంచిది" అన్నారు. స్రవంతి మాట్లాడలేదు. మౌనంగా వుండిపోయింది. వంట యింట్లోకి వెళ్ళి టీ కలిపి తెచ్చి యిచ్చింది. ఆయన తీసుకుంటూ. "చూడమ్మా! నేను ఏ మాటా వూరికే అనను అని నీకు తెలుసుగా."

"తెలుసు అంకుల్."

"ఈరోజు రోహిత్ లేదు. వాళ్ళ అమ్మ వచ్చి నాతో మాట్లాడింది. రోహిత్‌కీ నాకూ పరిచయం ఏమిటీ అని అడిగింది. జరిగినదంతా చెప్పాను. తర్వాత- నన్ను- ఒక మాట అంది."

ఆయన మళ్ళా గుండెలమీద చేత్తో రాచుకున్నాడు.

"ఏమంది...?" హీనస్వరంతో అడిగింది స్రవంతి.

"ఆవిడకీ- ఆవిడ కొడుక్కీ వచ్చిన మనస్పర్థలు నేను కాష్ చేసుకోవాలని చూడకూడదుట. అప్పుడేదో మనస్పర్థలు వచ్చాయి. విడిపోయారు. ఇప్పుడు అవిపోయి కలిశారు. మీకు పెళ్ళికాలేదు కాబట్టి పిల్లలమీద మమకారం ఏమిటో మీకు చెప్పినా తెలియదు. నా కొడుకుని నానుంచి దూరం చేయకండి అంది. నాకు కోపం వచ్చింది. కబుర్లు చెప్పకండి మేడమ్, ఇది మీరు ఉపన్యాసం ఇచ్చే సభకాదు. కన్నంతమాత్రాన పిల్లలు అవరు. వాళ్ళని ప్రేమతో పెంచుకోవాలిగాని అన్నాను. మా ఇద్దరిమధ్యా మాటామాటా పెరిగింది. ఆవిడ నన్ను డబ్బుకోసం ఎర వేశావు అంది. ఖబడ్దార్! అన్నాను. నౌకర్లు వచ్చి అవతలకి తోశారు. ఈ రోజు 'నా కొడుకు' అంటున్నారే మీరు ఆ వ్యక్తి మీకు మా స్రవంతి పెట్టిన భిక్ష అన్నాను."

"అలా ఎందుకు అన్నారు అంకుల్!" గాభరాగా అంది.

"మరి ఇంక ఎలా అనాలమ్మా! ఇంకా చాలాచాలా అనాలని అన్పించింది. కానీ కంట్రోల్ చేసుకున్నాను. ఎంతైనా ఆవిడ రోహిత్ తల్లి..." స్రవంతి కూర్చొని ఆయన కుర్చీచేతిమీద తలదించుకుంది. ఆయన స్రవంతి తలమీద చేయివేశారు. "స్రవంతీ! దోవ పొడుగునా ఇంటికి వస్తుంటే ఇదే ఆలోచించాను. ఆవిడతో మాట్లాడిన తర్వాత మనం ఇక రోహిత్‌ని మర్చిపోవటం మంచిది అన్పించింది. ముఖ్యంగా నువ్వు! ఎందుకంటేనమ్మా, అతను ఇక ఇక్కడ మనతో వుండటం అసంభవం. ఒకవేళ వున్నా ఆవిడ బ్రతకనీయదు. అలాంటి మనిషే ఆవిడ. ఒకవేళ నిన్ను రోహిత్ ఆ ఇంటికి తీసుకువెళ్ళినా నువ్వు ఒక్కక్షణం కూడా అక్కడ వుండలేవు. ఆ ఇంట్లో ఆవిడ పెత్తనం అలాంటిది. ఆవిడకి భర్తపోయాడు. చేతిలో నా అనే మనిషి కావాలి. అదృష్టవశాత్తూ రోహిత్ సరిగ్గా సమయానికి తిరిగివచ్చాడు. రోహిత్‌ని ఆవిడ ఇక ఒక్కనిముషం కూడా వదలదు. అతని జీవితం ఆవిడే ప్లాన్‌చేస్తుంది. అతను కాదంటే నరకం పెట్టేస్తుంది. అలాంటి మనిషి ఆమె! కాబట్టి రోహిత్‌ని మర్చిపోవటమే మనం చేయాల్సిన పని" అన్నారాయన.

ఆ రాత్రి స్రవంతి నిద్రపోలేదు. ఇన్ని రోజులనుంచీ ఏ కాస్త శబ్దం అయినా రోహిత్ వచ్చాడనే పరుగెత్తి చూస్తోంది. కానీ అతను రాలేదు! ఉత్తరం కూడా వ్రాయలేదు.

అతను తప్పక వస్తాడనే గుండెధైర్యం రోజురోజుకీ చెరిగిపోసాగింది. క్షణక్షణం అతని జ్ఞాపకాలే వెంటాడుతున్నాయి. గదిలోకి వస్తే నిలువుటద్దం అతని జ్ఞాపకాలు గుర్తుచేస్తోంది. ముందుగదిలోకి వెళితే ఆ పడక్కుర్చీ. అల్మైరాలో షీల్డ్, ఆ కారుర్యాలీ, ఆ రాత్రింబవళ్ళు ఆనందంగా కలిసి పనిచేయటం... అసలు అదంతా నిజమేనా? లేక తను కన్న ఒక కలా? కల అయితే ఆ షీల్డ్ ఎక్కడిది? ఆ అద్దం ఎవరిచ్చారు? తనలో సగభాగం కోసేసినట్టే అన్పిస్తోంది. ఆ నవ్వులు, ఆ సంతోషం ఏమయినాయి?

రోహిత్ తన వెంట తీసుకువెళ్ళిపోయాడు.

ఒక్కసారి కన్పించి ఇదీ సంగతి అంటే, అది ఏమైనా సరే తను ఆనందంతో ఒప్పుకునేది కాదా?

స్రవంతి అక్కడికీ పట్టలేక వీధిచివర షాపుకి వెళ్ళి అతనికి ఫోన్ చేసింది.



"లేదు. బొంబాయి వెళ్ళాడు" ఒకటే జవాబు.

అంకుల్ చెప్పిన మాట నిజమే! అతన్ని మర్చిపోవటం తప్ప వేరే దారిలేదు ని తెలుసు. కళ్ళవెంట నీళ్ళు ధారగా వచ్చేస్తున్నాయి.

అతను ఎన్నిసార్లు పెళ్ళిచేసుకుందాం అని తొందరపెట్టాడు! ఏ శని తన నెత్తిమీద కూర్చుందో వద్దంటూ వాయిదా వేయించింది. స్రవంతికి ఇప్పుడు అన్పిస్తోంది. అది శని కాదేమో! తమ మార్గాలు విడిపోవాలని వుంది కాబట్టే అలా జరిగిందేమో! బహుశా తన మంచికో, అతని మంచికో కూడా అలా జరిగిందేమో! పెళ్ళి అయితే ఇంకా ఎంత కష్టంగా వుండేది! బైట ఎక్కడో స్కూటర్ హారన్ విన్పించింది. స్రవంతి కాళ్ళ దగ్గర పడుకుని వున్న బుజ్జి గభాల్న లేచి ఉరకలువేస్తూ వీధిగుమ్మం దాటి బైటికి పరుగెత్తింది. కాసేపటికి తోక ముడుచుకుని మామూలుగా నడుస్తూ వచ్చేసి మళ్ళీ స్రవంతి కాళ్ళదగ్గర పడుకుంది.

"పిచ్చి బుజ్జీ! రోహిత్ వచ్చాడేమోనని కదూ నీ ఆరాటం కూడా. అతను ఇక రాడని నాకు తెలుసు. నీకు అర్థంకాదు" అనుకుంది.

అంకుల్ తనకంటే ఇంకా డీలాపడిపోయారు. ఎప్పుడు చూసినా ఆ పడక్కుర్చీలో నిశ్శబ్దంగా ఆలోచిస్తూ కూర్చుని వుంటారు. ఆయనలో ఎప్పుడూ వుండే ఆ సరదా అయిన ప్రవర్తన, ఆ జోకులు అదంతా ఎక్కడికి పోయిందో? రోహిత్ వెళుతూ వెళుతూ తమలో వుండే ఆనందాన్నీ, ఉత్సాహాన్నీ కూడా మూటగట్టుకుని తీసుకువెళ్ళిపోయాడు.

"అతన్ని మర్చిపోవటం మంచిది" అంకుల్ మాటలు గుర్తుకువచ్చాయి. అది అంత సులభమా? నిన్న మొన్నటివరకూ ఒకేప్రాణంలా కలిసిమెలిసి వుండి, కలిసి భోజనంచేసి, కలిసి తిరిగి ఒక్కసారి ఆ మనిషి మాయం అయ్యాడని మర్చిపోమంటే ఎలా సాధ్యం అవుతుంది? ఆ కారుర్యాలీ, ఆ షెడ్‌లో ఆ రాత్రింబవళ్ళు పనిచేయటం, ఆ ఆనందం పంచుకోవటం అదంతా అబద్ధం అనుకునేకంటే ఆ గోడకి తలవేసి పగలకొట్టుకుని అసలు ఈ జ్ఞాపకాలే లేకుండా చేసుకోవడం మంచిది.

అంకుల్ అన్న మాటలు అక్షరలక్షల సత్యాలు.

"ప్రేమలేని జీవితం ప్రాణంలేని శరీరంలాంటిది."

"ప్రస్తుతం తన శరీరం అలాగే వుంది.

ఓ చెంపన అంకుల్‌ని చూస్తుంటే గుండెలు చెరువు అవుతున్నాయి. ఆయన తను భవిష్యత్తుగురించి అనుకున్న ఆలోచనలన్నీ కళ్ళముందే నీటిమీద రాతల్లా చెదిరిపోయినాయి. తనకి అన్నం తినబుద్ధి కావటంలేదు. కానీ అంకుల్‌కోసం లేని ధైర్యం నటిస్తోంది. ఆయన కూడా తనలాగే రోహిత్ చేసి వెళ్ళిన గాయం మూగగా భరిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ తను అలాగే కూర్చుండిపోతుంది. బహుశా తన శేషజీవితం అంతా ఇలాగే గడిచిపోతుందేమో!

❖ ❖ ❖

ఆ రాత్రి పడుకుని స్రవంతి తన మనసుని తానే నిలదీసుకోసాగింది. నేనేం చేశాను? రోహిత్‌కి ఆసరాగా నిలబడ్డాను...! అతను మామూలు మనిషి అయ్యాడు. అతనివాళ్ళ దగ్గరకి అతను వెళ్ళిపోయాడు. దానికి నేను బాధపడటం అన్యాయంకదూ! నిన్న పేపర్లో రోహిత్, తల్లి కలిసి గవర్నర్‌గార్కి కరువు బాధితుల సహాయార్థం బిల్ అందిస్తున్న ఫోటో పడింది. వాళ్ళిద్దరూ తల్లీ కొడుకులు. అయినవాళ్ళు. అపార్థాలు తొలిగి అయినవారుగా దగ్గరయారు. పరాయివ్యక్తిగా తాను దూరంగానే వుండిపోయింది. ఇది చాలా సహజం. ఆసరాలో వ్యక్తులుకూడా అంతే! ఒక్కొక్కసారి వాళ్ళవాళ్ళ వ్యక్తులు వచ్చి తీసుకెళ్ళిపోతుంటారు. శ్రీదేవి ఇప్పుడు బాగానే అయిందిట. జగదీష్‌చంద్ర వచ్చి బేబీని ఇంటికి తీసుకువెళ్ళిపోయాడు. బేబీకి, రోహిత్‌కి తేడా ఏమిటి?

ఏం లేదు.

ఉన్నదల్లా తన గుండెల్లో గల స్వార్థం.

బేబీపట్ల తనకేం స్వార్థంలేదు కాబట్టి బాధ కలగలేదు. పైనుంచి చాలా ఆనందించింది.

రోహిత్ తనకే వుండాలనే స్వార్థం వుంది కాబట్టి అది జరగలేదని బాధగా వుంది. అంతేతేడా! రోహిత్‌ని అనారోగ్యంలోనుంచి చేయూత ఇచ్చేటప్పుడు నువ్వు నాకే వుండాలి అని తనేం షరతులు పెట్టనూలేదు. అతను వాగ్దానాలు చేయనూలేదు.



తను అతనికి ఒక స్నేహితురాలిగా వుండిపోవాలిగాని, అతని మనో మందిరం ముందు భిక్షకురాలిలా నిలబడకూడదు. ఇప్పుడు తను అలాగే చేస్తోంది.

స్రవంతి తనని తాను నిలవరించుకునే ధైర్యం బలవంతంగా పళ్ళబిగువున తెచ్చుకోసాగింది. శరీరానికి గాయం అయితే కొన్నాళ్ళకి మానుతుంది. మనసుకి గాయం అయితే ఎప్పటికీ మానదేమో!

## 37

నాయర్‌గారు ఊళ్ళో లేరు. ఆయనకి తెలిసిన ఒక ఆయన స్టేట్స్‌కి కొడుకుల దగ్గరకి వెళ్ళిపోతున్నాడు. ఆయనకి వున్న మెడికల్ షాపు రన్ చేసుకోగలవా అని ఉత్తరం వ్రాశాడు. నాయర్‌గార్ని కూడా ఈ వూళ్ళో వుండాలని లేదు. "అదేదైనా కుదిరితే మనం మెద్రాస్ వెళ్ళిపోదామా అమ్మా?" అని అడిగారు.

"మీ ఇష్టం అంకుల్" అంది స్రవంతి నిరాసక్తిగా.

స్రవంతిని ఒంటరిగా వుంచి ఊరు వెళ్ళటం ఆయనకిష్టంలేదు. స్రవంతిని కూడా తనతో రమ్మనమని అడిగారు. కానీ స్రవంతి ఇష్టపడలేదు.

"రెండు మూడురోజులే కదా! మీరు వెళ్ళిరండి అంకుల్" అంది. ఆయన వెళ్ళలేక వెళ్ళారు. "నా గురించి భయపడకండి అంకుల్... నేనేం చిన్నపిల్లని కాను. జీవితం గురించి నాకు తెలుసు" అంది.

స్రవంతి ఇప్పుడు వీడియో లైబ్రరీలో నాయర్‌గారు పనిచేసే చోటునే చేస్తోంది. ఆయన స్రవంతికి అక్కడ ఉద్యోగం వేయించారు. ఈ పరిస్థితుల్లో స్రవంతి తన కంటికి ఎదురుగా వుండటమే నయం అనుకున్నారు.

ఆ రోజు మంగళవారం. వీడియోలైబ్రరీకి ఆ రోజు సెలవు. అంకుల్ ఎలాగూ ఊళ్ళోలేరు. స్రవంతికీ వంట చేయబుద్ధి కాలేదు.

బేకరీకి వెళ్ళి బ్రెడ్ కొనుక్కుంటోంది.

ఇంతలో బేకరీముందు కారు ఆగింది.

దానిలోనుంచి జగదీష్‌చంద్ర దిగివచ్చాడు. వెంట బేబీకూడా వుంది. బేబీ స్రవంతిని చూడగానే కాళ్ళచుట్టూ చేతులు పెనవేసి 'అక్కా' అంటూ కౌగిలించుకుంది.

జగదీష్‌చంద్ర చిరునవ్వుతో చెప్పాడు. "రోజూ మీ దగ్గరకి వెళదామని ఒకటే గొడవ. మరిపించలేక నా తలప్రాణం తోకకి వస్తోంది. మీ ఇంటికి వెళ్లాం. తాళం వేసివుంది. వెళుతూ బేబీ చాక్‌లెట్స్ కావాలంటే ఇక్కడ ఆగాను. లక్కీగా మీరు కన్పించారు. ఐయామ్ హాపీ' అన్నాడు. ఎన్ని రోజుల తర్వాత చూసినా నిన్న చూసినట్టే చనువుగా వుంటుంది. స్రవంతికి బేబీకిష్టమైన చాక్‌లెట్స్ తెలుసు.

"పదండి ఇంటికి. నేను దింపుతాను" అన్నాడతను.

"వద్దు. నేనిప్పుడే ఇంటికి వెళ్ళడంలేదు. బైట పనిమీద వెళ్తున్నాను" అంది.

అతను కాస్త ఆగి అన్నాడు. "మీకు ఇది తెలుసా? రోహిత్ రమ్యలకి వివాహమట. సుశీలాదేవి నిన్న చెప్పారు."

"నాకు తెలియదు" మొహం దించుకుంటూ అంది. తన కళ్ళలో భావం అతనికి కన్పించటం ఇష్టంలేదు.

"మీకు ఇంకా రోహిత్‌మీద ఆశపోయినట్టు లేదు. అతను రాజేశ్వరీదేవితో వచ్చేవారం నెదర్లాండ్స్ వెళుతున్నాడని విన్నాను."

"నేను వెళ్తాను. పనుంది. బైటికి నడుస్తూ అంది. తను అడగనివి, కోరనివి, ఉత్సాహం చూపనివి, ఆసక్తికానివి ఆ వివరాలు ఎందుకు అలా చెప్తాడు అతను.

"రండి. నాకిప్పుడేం పనిలేదు. మీరు ఎక్కడ దిగుతానంటే అక్కడ దింపుతాను" అన్నాడు వెంట నడుస్తూ.

"రా అక్కా! వెళదాం" బేబీ బ్రతిమిలాడింది.

వాళ్ళు ముగ్గురూ బైటకి వస్తుంటే, ఇంతలో అక్కడికి ఒక తెల్లమారుతీ వచ్చి ఆగింది. అందులో డ్రైవింగ్ సీట్‌లోనుంచి రోహిత్ దిగాడు. ప్రక్క సీట్‌లోనున్న రమ్యకూడా దిగింది.



అతని చెయ్యి పట్టుకుని మీదికి ఒరిగిపోయి నడుస్తూ గారాలు పోతూ "రోహిత్! నాకు ఐస్‌క్రీం కావాలి" అంటోంది. రోహిత్ అప్పుడే స్రవంతిని చూశాడు.

జగదీష్, స్రవంతి, బేబీ ఒక కుటుంబంలా నడిచి వస్తున్నారు.

రోహిత్ స్రవంతి దగ్గరకి వచ్చాడు.

జగదీష్‌చంద్ర అతన్ని చూడగానే "హలో" అని పలకరించాడు.

"హలో" అని జవాబు యిచ్చిన రోహిత్ స్రవంతిని పలకరించబోయాడు.

అప్పటికే స్రవంతి కళ్ళు క్షణంసేపు రోహిత్‌చేతిని రెండు చేతులతో పట్టుకుని వేళ్ళాడుతున్నట్లు నిలబడిన రమ్య చేతుల్ని చూసినాయి.

స్రవంతికి అప్పటికే కళ్ళు తిరుగుతున్నట్టు అన్పిస్తోంది. రోహిత్ పలకరింపు విన్పించుకోలేదు.

"మనం వెళదామా?" జగదీష్ చేతిమీద చేయి ఆసరాకోసం ఆనిస్తూ అంది.

"ష్యూర్! ఓ.కె. రోహిత్-రమ్మా బై. వస్తాం!" అన్నాడు జగదీష్‌చంద్ర.

రమ్య చేయివూపింది.

ఇద్దరూ వచ్చి కారులో కూర్చున్నారు.

జగదీష్‌చంద్ర డ్రైవ్‌చేస్తూ అన్నాడు. "నేను చెప్పిన మాటలు అబద్ధం కాదని ఇప్పుడైనా మీకు తెలిసిందా! మీరు రోహిత్‌మీద ఆలోచనలు వదిలేసుకోవటం మంచిది. మీకు తెలుసా స్రవంతీ! నేను శ్రీదేవికి డైవోర్స్ యిచ్చేస్తున్నాను. చీటికీ మాటికీ ఆమెచేసే గొడవ, ఆ ఉద్రేకం, ఆ పోట్లాటలు నా నరనరాలమీద చాలా వత్తిడి తెస్తున్నాయి. 'ఇంకో ఆర్నెల్లు నువ్వు ఆవిడతో కాపురంచేస్తే నీకు పిచ్చెక్కినా నేను ఆశ్చర్యపోను' అన్నాడు మా డాక్టర్‌గారు. నేను వదిలేస్తానని అన్నతర్వాతనే శ్రీదేవి దారికి వచ్చింది. బేబీని చూస్తానని ఇంటికి తీసుకురమ్మంది. కానీ నా మనసు విరిగిపోయింది. నేను వ్యాపారస్థుడిని. నా వ్యాపార విషయాల వత్తిడికి- అతని చేయిచాచి స్రవంతి చేతిని అందుకుంటూ- నీలాటి భార్య అయితే చాలా ఆనందంగా వుంటుంది. శ్రీదేవికి డైవోర్సు ఇవ్వటం ఖాయం! డైవోర్స్ గోల అయిపోయింతర్వాత నీ దగ్గర పెళ్ళి సంగతి ఎత్తుదామని అనుకున్నాను" అన్నాడు.

కారు ఎటు వెళ్ళాలో చెప్పింది స్రవంతి.

"ఇదేమిటి? ఇది మీ ఇల్లు కదా?" అన్నాడు.

"అవును."

"ఎక్కడికో వెళ్ళాలని అన్నారుకదా?"

"అవును. మనసు మార్చుకున్నాను."

అతను స్రవంతిని ఇంటిదగ్గర దింపాడు. అతను కారుదిగి రాబోతుంటే ఆపుచేసింది. "క్షమించండి. నాకు ఒంట్లో బాగాలేదు. ఇంకోసారి ఎప్పుడైనా...." అంది చేతులు జోడిస్తూ.

అతను స్రవంతిముఖం చూశాడు. ఆ ముఖం నిజంగానే వాడిపోయి, నీరసంగా, కళావిహీనంగా వుంది.

"ఓ.కె. ష్యూర్! నేను మళ్ళీ గురువారం వస్తాను. ఓ.కె. టేక్ యువర్ టైమ్" అతను వెళ్ళబోతూ ఆగి కారులోనుంచి తల బైట పెట్టి "స్రవంతీ! నేను చెప్పింది తప్పకుండా ఆలోచిస్తావుకదూ" అన్నాడు.

స్రవంతి సమాధానంగా మరోసారి చేతులు జోడించింది. బేబీ చేయి వూపింది. కారు వెళ్ళిపోయింది.

స్రవంతి ఇంటి తలుపులు తాళంతీసి లోపలికి వచ్చింది. ఎదురుగా, గంతులువేస్తూ బుజ్జి రాలేదు. అక్కడ దాని పాలుతాగే గిన్నె అలాగే వుంది. అది కూర్చునే కుర్చీ ఖాళీగా వుంది.

స్రవంతికి నిశ్శబ్దంగా బావురుమంటూ వున్న ఆ ఇంటిని చూస్తే ఒక్కసారిగా దుఃఖం ముంచుకు వచ్చేసింది.

ఇంతలో అడుగుల చప్పుడు అయింది. స్రవంతి చప్పున కొంగుతో కళ్ళనీళ్ళు తుడిచేసుకుంది. అడుగులు దగ్గరగా వస్తున్నాయి. ఇదేమిటి? జగదీష్‌చంద్ర వెళ్ళిపోలేదా? వెళ్ళినట్టే వెళ్ళి లోపలికి వచ్చాడేమిటి? తిరిగి చూసింది. ఎదురుగా రోహిత్ నిలబడి వున్నాడు.

అతన్ని చూడగానే స్రవంతిముఖం మరింత కళావిహీనం అయింది.

అతను చాలా కటువుగా, వ్యంగ్యంగా అడిగాడు. "ఏమిటీ? అలా వచ్చేశావు? ఏం? అంత బైటపడిపోతున్నావు? రమ్యని నాతో చూసేసరికి అంత ఈర్ష్య అనిపించిందా?"



స్రవంతి కళ్ళు రెపరెపలాడినాయి. అతను విసిరే శూలాల నుంచి తప్పించుకోవటానికి మనసు ఎక్కడో మారుమూలలకి పారిపోతోంది. రాత్రింబవళ్ళు చీమ చిటుక్కుమంటే చాలు అతను వస్తాడని ఎదురుచూస్తోంది. అతను వచ్చాడు. అదిగో! తనపట్ల అతను అభిమానంగా, ప్రేమగా మాట్లాడిన మాటలు అవి!

అతను కావాలని మరింత వ్యంగ్యంగా అన్నాడు. "మొత్తానికి నువ్వుకూడా 'నేనూ ఒక ఆడదాన్నే' అని ఋజువుచేశావు. ఇలాటి స్వభావం గలవాళ్ళంటే నాకు అసహ్యం. నాకు పరమ అసహ్యం. విన్నావా? అసలు మీ ఆడవాళ్ళ నైజం ఎందుకింత నీచంగా వుంటుంది? ఒక ఆడదాన్ని చూస్తే ఇంకో ఆడది ఎందుకింత ఈర్ష్య పడుతుంది? తన సాటిస్త్రీ అనే గౌరవడం కూడా లేకుండా, ఒక దొంగని చూసినట్టు చూస్తుంది ఎందుకు? నువ్వు రమ్యని చూశావు చూడు! అది రమ్యకి కాదు, నాకు అవమానం. 'విన్నావా' నువ్వు నన్ను ఇన్సల్ట్ చేశావు. ఇవాళ నా కళ్ళు తెరిపించావు. నువ్వూ అందరిలాంటి దానివే! నాకు నిన్ను చూస్తే అసహ్యంగా అన్పిస్తోంది. నీ సంపద అంతా ఏదో దోచినట్టుగా, నీరసంగా, బాధగా" అతను గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

స్రవంతి శరీరంలో ప్రాణంలాంటిది ఎగిరిపోయినట్టయింది. ఎవరిని ఎవరు ఇన్సల్ట్ చేస్తున్నారు?

రమ్యని తను దొంగలా చూసిందా? తనకేమిటి అవసరం?

స్రవంతి కళ్ళు శూన్యంలోకి చూస్తున్నాయి. మనసులో అవమానపు అగ్నిజ్వాలలు నాలుకలు చాచి అంతెత్తున లేస్తున్నాయి. ఏమనుకున్నాడు తనని? ఎవరితో మాట్లాడుతున్నాడో మర్చిపోయినట్లున్నాడు. ఇంకొక్క క్షణం ఇక్కడ నిలబడివుంటే అతనికి తెలిసేది. ఇంటికి వచ్చి అవమానం చేసే హక్కు అధికారం అతనికి తనమీద ఏం వున్నాయట?

స్రవంతి స్థాణువులా నిలబడి వుంది.

ఎంతసేపు అయిందో తెలియదు!!

వెనక అడుగుల శబ్దం అయింది. గాజుకళ్ళలా, శూన్యంలోకి భావరహితంగా చూస్తున్న స్రవంతి యాంత్రికంగా ఇటు తిరిగింది. రోహిత్ లోపలికి వచ్చాడు.

అతను రెండుచేతులూ చాస్తూ దగ్గరకి వస్తూ అంటున్నాడు. "స్రవంతీ! ఐయామ్ సారీ! సత్యంగారు చెప్పారు. బుజ్జి కారుక్రిందపడి చచ్చిపోయిందని నాకు తెలియదు" అతను దగ్గరకి వస్తుంటే స్రవంతి చప్పున వెనక్కి అడుగులు వేసి, అతనికి దూరంగా వెళ్ళి నిలబడింది. చూపుడువేలు చూపిస్తూ, "వెళ్ళు, ఇక్కడ ఇంకోక్షణం వున్నావో ఈ గోడకేసి తలకొట్టుకు చస్తాను నేను" స్రవంతి కళ్ళలో అవమానపు అగ్నిజ్వాలలు ఎర్రగా కన్పిస్తున్నాయి.

అతను అక్కడే ఆగిపోయాడు. ఒక్కనిముషం హతాశుడైనట్టు చూశాడు.

"వెళ్ళు!" స్రవంతి బిగ్గరగా అరిచింది.

అతను వెనక్కి తిరిగి గుమ్మంవైపు వెళ్ళిపోయాడు. గుమ్మందాటి వెళ్ళిపోలేదు. అక్కడ తలుపులు మూసి, గడియవేసి యిటు తిరిగాడు.

"స్రవంతీ! ప్లీజ్! నేను చెప్పేది నువ్వు వినాలి."

"నేను వినను" మళ్ళా అరిచింది.

"విని తీరాలి" అతను దగ్గరగా వచ్చాడు. ఈసారి అతని అడుగులు దృఢనిశ్చయంతో పడ్తున్నాయి. స్రవంతి దూరంగా వెళ్ళింది అతనికి. అతను జేబులోనుంచి ఉత్తరం తీసి చూపిస్తూ "స్రవంతీ! ప్లీజ్! నేను నీకు ఉత్తరం వ్రాశాను. ఆరోజు నేను వస్తే ఇల్లు తాళంవేసి వుంది. రత్తమ్మకిచ్చి నీకు యిమ్మన్నాను. ఆరోజు నువ్వు కన్పించలేదు. ఆవిడ ఆ సాయంత్రం ఊరు వెళ్ళిందిట. వాళ్ళబ్బాయి మర్చిపోయాడట. నేను అడిగితే ఇగిగో యిచ్చాడు. ఇది చదువు. నాకు ఎందుకు కోపం వచ్చిందో తెలుస్తుంది."

"నేను చదవను! నీవంటే అసహ్యం అన్నవాళ్ళకి నేను వేయిమైళ్ళ దూరాన వుంటాను" స్రవంతి పూర్తిచేయనేలేదు.

"స్రవంతీ! ప్లీజ్!" అతను దగ్గరకి వచ్చేశాడు.

స్రవంతి చటుక్కున పక్కకి తిరిగి గది గుమ్మంలోకి వెళ్ళి, తలుపులు మూసేసుకోబోతుంటే, అతను కాలు గుమ్మంలో పెట్టి, స్రవంతి చేతులు పట్టుకుని ఆపేశాడు.

ఇద్దరిమధ్యా శరీరబలం అంతా ఉపయోగించినట్టు పోరాటం జరిగింది.

అతన్ని వదలించుకోవాలని ఆమె!

ఆమెని ఏమైనాసరే వదలకూడదు అని అతను!



ఇద్దరూ ఎవరి పట్టుదల వారికి నెగ్గాలన్నట్టు పెనుగులాడారు.

చివరికి ఎలాగయితేనేం, అతను ఆమెని చేతుల్లో చిక్కించుకున్నాడు. స్రవంతి బలం అంతా ఉపయోగించి అతని ఛాతీమీద పెట్టి వెనక్కి తోసింది. అతను వెనక్కి పడిపోయాడు.

అదృష్టవశాత్తూ వెనక మంచంవుంది. క్రింద పడివుంటే అతని తల బద్దలయిపోయి వుండేది. అతని చేతులు ఆమెని వదలలేదు. దగ్గరకు లాక్కునే వున్నాడు. మంచంమీద అడ్డంగా పడిన రోహిత్ తనమీద పడిన స్రవంతిని బిగికౌగిలిలో బంధించి వేశాడు. "ప్లీజ్ స్రవంతీ!" అంటూ గుండెల్లో తల దాచేసుకున్నాడు.

స్రవంతి అతనినుంచి విడిపించుకోవడం కోసం అతని జుట్టు రెండు చేతులతో పట్టి పీకింది. 'స్రవంతీ! ప్లీజ్!' అతని కంఠం ప్రేమగా పలికింది. అతని చెంపలమీద చేత్తో ఎడాపెడా కొట్టింది. అతను కిమ్మనలేదు. అతని భుజాలమీద పిడికిళ్ళు బిగించి గుద్దింది. అతను సహనంతో ఆ చర్యని భరించాడే తప్ప గర్జించలేదు. ఐయామ్ సారీ, ఐయామ్ సారీ!" ఆర్తిగా అంటున్నాడు.

"నువ్వంటే నాకు అసహ్యం!" అరిచింది.

"ఐ లవ్ యూ! ఐ లవ్ యూ!" అతనిది ప్రేమపూర్వక కంఠంతో ఒకటే సమాధానం.

అతని చేతులు మాత్రం ఆమెని వదల్లేదు.

నిస్పహాయురాలు అయిన స్రవంతికి ఏడుపు వచ్చేసింది. ఒక కెరటంలా మొదలై చివరికి పెద్ద ఉప్పెనలా మారింది. అతని చేతులు ఆమెని దగ్గరకు తీసుకున్నాయి. మెల్లగా, ఆమెని తనలో ఐక్యం చేసుకున్నాడు. అతని 'శరీరం-మనసూ' రెండూ 'నేనూ- నువ్వూ' అనే బేధభావం లేదు అని ఆమె శరీరానికీ-మనసుకీ చెబుతున్నాయి అర్థం అయేలా!

❖ ❖ ❖

దాదాపు గంట తర్వాత...

అతని నడుంచుట్టూ చేతులు పెనవేసి, అతని గుండెల్లో ముఖం దాచుకుని అతని కౌగిలిలో ఒదిగిపోయింది స్రవంతి. అతనికి అతను వెళ్ళిన తర్వాత

జరిగింది చెప్పింది. నాయర్‌గారు "నువ్వు రోహిత్‌ని మర్చిపోవటం మంచిది" అన్నది కూడా చెప్పింది.

చెమటకి తడిసి, ముఖానికి అంటుకుపోయిన ఆమె ముంగురులని సరిచేస్తూ అతను మంద్రస్వరంతో చెబుతున్నాడు. "డాడీ హఠాత్తుగా పోవటంతో నేను వెంటనే రాలేకపోయాను. ఆస్తిపరమైన చిక్కులు సరిచేస్తానని, గౌరీశంకర్‌ని ఆ యింటినుంచి వెళ్ళగొట్టేవరకూ ఆ యింట్లోంచి అడుగు బైట పెట్టనని డాడీకి ఆఖరిక్షణాల్లో మాట ఇచ్చాను నేను. అక్కడ అడుగుపెట్టిన తర్వాత ఒక సాలెగూడులోలాగా ఇరుక్కుపోయాను. భోజనం చేయటానికి కూడా తీరుబడి లేని హడావుడి. ఒకటే తొందరపన్లు. ఈ వూరు వెళ్ళటం, ఆ వూరు వెళ్ళటం. పరుగులు. ఫోనులలో డిస్కషన్స్. నేను ఒకసారి ఆసరాకి ఫోన్‌చేస్తే నువ్వు ఉద్యోగం మానేశావని అన్నారు. నాకు అర్థంగాలేదు. ఇంటికి వస్తే నువ్వు లేవు. ఉత్తరం వ్రాసియిచ్చి వెళ్ళాను. సుశీలాదేవి నువ్వు జగదీష్‌చంద్ర ప్రోత్సాహంమీద ఉద్యోగం మానేశావని, అతను శ్రీదేవికి డైవోర్స్ ఇస్తున్నాడని, నీకోసం బొంబాయిలో ప్రత్యేకంగా బిజినెస్ సెటప్ చేశాడని, మీరు పెళ్ళి చేసుకొని అక్కడ వుంటారని ఏదేదో వాగింది. నేను అది నమ్మలేదు. నీకు ఉత్తరంలో వ్రాసాను నేను ఢిల్లీ వెళ్తున్నానని, పదిరోజుల్లో వస్తానని అక్కడికి ఫోన్ చేయమని ఫోన్ నెంబర్ యిచ్చాను. నువ్వు జగదీష్‌తో తిరగవద్దని వ్రాశాను. నువ్వు నాకు ఫోన్ చేయలేదు. అక్కడనుంచి నాగపూర్, బాంబే వెళ్ళాల్సి వచ్చింది. బెంగుళూర్‌లో పని! ఒకరోజు యిక్కడికి వచ్చి మళ్ళీ ఆ సాయంత్రం మెడ్రాస్ వెళుతూ డ్రైవర్‌ని నిన్నూ, అంకుల్‌ని తీసుకురమ్మనమని పంపాను. అంకుల్ "మా గురించి మర్చిపో" అని ఉత్తరం వ్రాసి పంపారు. నాకు అసలు అర్థంకాలేదు. ఇక్కడికి వచ్చి మాట్లాడి వెళ్ళే టైమ్ లేదు. ఆరోజు ప్రయాణం కేన్సిల్ అయితే మెడ్రాస్‌లో ఆ వ్యక్తులు మళ్ళీ దొరకరనే తొందర, తాపత్రయం అంతా. వీలయినంత త్వరగా ఆ పనులు చేసేసి బైటపడాలని! అక్కడ ఆ చికాకులు, డబ్బు గొడవలు, లాయర్లు ఓ గాడ్! చెప్పాను కదా! అదొక సాలెగూడు. అప్పారావు మా నాయనమ్మ నాకు వ్రాసియిచ్చిన పాత ఇల్లు అమ్మకానికి వచ్చిందని, మాధవ్‌నాయర్ అనే ఆయన కొనటానికి గౌరీశంకర్‌కి డబ్బు యిచ్చారని చెప్పాడు. ఇది వినగానే నాకు ఎంతో సంతోషం



...సింది. ఆ యిల్లు నేను ఆయనకి ఒక రూపాయికి అమ్ముతాను అని అంటే ...ప్పారావు తెల్లబోయాడు. నేను వచ్చి నిన్ను తీసుకువెళ్ళి నేను జ్వరంతో ...డలమద మమ్మీ... డాడీ అని వ్రాసినవి చూపించాలని అనుకున్నాను. ...నీ నువ్వు చెప్పింది విన్నతర్వాత నా మతిపోతుంది. మమ్మీ అంకుల్‌తో ...ట్లాడిన సంగతి నాకు అసలు తెలియదు. నిన్ను ఉద్యోగంలోనుంచి కూడా ...ళ్ళు తీసేసిన సంగతి నాకు తెలియదు" అన్నాడు.

"అంకుల్, నేనూ మతిపోయినవాళ్ళలా వున్నాం. ఈ ఊరునుంచి ...ళ్ళిపోదామనీ అనుకున్నాం" అంది.

అతను వెంటనే స్రవంతిని గుండెలమీదకి లాక్కున్నాడు. రెండుచేతులతో ముఖం ఎత్తి, కళ్ళలోకి చూస్తూ "థ్యాంక్‌గాడ్! ఇంకేం ప్రమాదం జరగకుండానే ...నం దగ్గరకి వచ్చేశాం. స్రవంతీ! నీకు తెలుసా? అక్కడ నాకు నువ్వు ...క్షణం గుర్తుకు వచ్చేదానివి. మా యింటికి నేను ఎప్పుడు వెళ్ళిపోతానా ...న్నట్టు వుండేది. అతను మెడలో నల్లటి తాడుకట్టిన ఆంజనేయుని బిళ్ళ చూపిస్తూ ఇదొక్కటే నీ జ్ఞాపకం నా దగ్గర. దీన్ని చేతితో తాకితే నువ్వు నా దగ్గర వున్నట్టే, నీ గుండెల్లో నేను ముఖం దాచుకున్నట్టే ఫీలయ్యేవాడిని. ఇదేమాట యింకెవరైనాచెబితే నేను బహుశా 'వాట్ నాన్సెన్స్' అని నవ్వే ...వాడినేమో..." అంటూ స్రవంతి ముఖం దగ్గరకు వంచి పెదవులమీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

❖ ❖ ❖

మరో గంట తర్వాత...

రోహిత్ టేబిల్ దగ్గర కూర్చున్నాడు. స్రవంతి అతని ఒడిలో కూర్చుని వుంది. స్రవంతి చేతిలో టీ కప్పు వుంది. అది అతని నోటికి అందించి ఒక గుక్క అతను తాగుతుంటే, మరోటి తాను తాగుతోంది.

అతను ఉత్తరం వ్రాస్తున్నాడు.

రోహిత్ ముఖం ఇప్పుడు ప్రశాంతంగా వుంది. ఆ ఉత్తరం వ్రాయటంలో ఎలాంటి తొందరపాటుగాని, ఆవేశంగానీ లేవు. నిజం నిలకడతో, గుండె ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో అవతల వ్యక్తికి నిర్మొహమాటంగా వ్యక్తీకరిస్తు ...న్నట్టుగా వుంది.

అతను వ్రాస్తున్నాడు.

స్రవంతీ- నేనూ పెళ్ళిచేసుకుంటున్నాం. నాకు పునర్జన్మ యిచ్చిన స్రవంతిని, నాకు దూరం చేయాలని నాకు తెలియకుండా ప్రయత్నించి నువ్వు నువ్వేనని, కాస్తకూడా నువ్వు ఏమీ మారలేదని, నా గురించి నువ్వు ఏ మాత్రం ఆలోచించలేదని ఋజువు చేసుకున్నావు. థ్యాంక్యూ! నువ్వు మారి వుంటావని, నీకు ఒక అవకాశం యివ్వాలని ప్రయిత్నిస్తున్న నా కళ్ళు, నాకు తీరనినష్టం జరగకముందే తెరిపించి నన్ను రక్షించావు.

నువ్వు నా చిన్నప్పుడు నా గురించి ఆలోచించలేదు. నీ పరువు, ప్రతిష్ఠ వాటిలోనే మునిగితేలావు. కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఇప్పుడైనా నీకు మనుష్యులు, అయినవాళ్ళ విలువ తెలుస్తుందని ఆశించాను. అది పొరపాటే! నన్ను నువ్వు తల్లిగా దగ్గరగా వుండాలని కోరుకున్నావు. నిజమే! కానీ ఎందుకు? నేను కొడుకుగా- నువ్వు నాకు తల్లిగా! మనం మనకి తెలియకుండా పారేసుకున్న ఆ అనుబంధాన్ని తిరిగి సరిచేసుకోవటానికి, దాన్ని చిగురింప చేసుకోవటానికి కాదు! నీ జీవితంలో గౌరీశంకర్ ఒక తలనొప్పిగా తయారయాడు. అతన్ని తొలగించిన తర్వాత ఒక వ్యక్తి నీకు అండగా కావాలి. అది నేనే అయితే నీకు సుఖం. అందుకే నాకు తెలియకుండా, నా మనసు అర్థం చేసుకోకుండా రమ్యతో నా వివాహం జరిపించటానికి, స్రవంతిని దూరం చేయాలని చూశావు. నేను నీకు దగ్గరగా వుండాలని అనుకుంటే, మళ్ళీ నన్ను మనిషిగా చేసి నీ ముందుకు సలక్షణంగా పంపిన స్రవంతికి నువ్వు కృతజ్ఞత చూపించటమేనని మర్చిపోయావు.

నువ్వు మారలేదు మమ్మీ! చిన్నప్పుడు నిన్ను చూసి నాకు చాలా దుఃఖం అనిపించేది. ఆవేశం వచ్చేది. ఇప్పుడు ఏమీ అన్పించటంలేదు. ఎవరి జీవితం వారిష్టం అన్పిస్తోంది. ఆ పేరుప్రతిష్టలు, ఆ ఎండమావుల వెనక ఆ పరుగు, నీకు చాలా యిష్టం. అదే జీవితం అనుకుంటావు. దానికి నిన్ను నేను ఏమాత్రం విమర్శించటంలేదు. తప్పుపట్టడంలేదు. కానీ ఆ సందడిలో నీ కొడుకుగురించి మర్చిపోయావు. అది నాకు బాధగానే వుంది. మనం ఎవరిని ప్రేమిస్తామో, ఎవరికి దగ్గరగా వుండాలని అనుకుంటామో వారికి మనల్నిగురించి కనీసం ఆలోచించటానికి కూడా టైమ్ వుండదని, మనం గుర్తుండమని తెలిస్తే ఏ



వ్యక్తిమాత్రం ఏం చేస్తాడు? కొన్నాళ్ళు బాధపడ్తాడు. కృంగిపోతాడు. ఆ తర్వాత ఆ వ్యక్తికి దూరంగా వెళ్ళిపోతాడు. నేనుకూడా అదే చేస్తున్నాను.

మరోసారి నీకు తెలియచేస్తున్నాను. నీ మీద నాకేం కోపంలేదు. ఈ జీవనవేగం నాకు తెలుసు, ఇందులో కొంతమంది మనసులు పారేసుకుని మరలుగా మారిపోతున్నారు. వారిని తప్పుపట్టి ఏం ప్రయోజనం లేదు. ఈ కాలంలో మనిషికి ఎదురు అవుతున్న ఆసక్తులు, ఆరాటాలు అలాంటివి.

నువ్వు ఎక్కడ వున్నా, ఏం చేసినా నాకు మమ్మీవే! నువ్వంటే నాకు చాలా యిష్టం మమ్మీ! నీమీద నాకు గల యీ 'యిష్టం' బ్రతికించుకోవటానికి నేను నీకు దూరంగా వెళ్ళిపోతున్నాను.

నీకెప్పుడు నా దగ్గరకి రావాలనిపించినా వెంటనే వచ్చెయ్. ఈ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటాయి. నాకు ఉత్తరంగాని, టెలిగ్రాం కానీ ఏదీ యివ్వనవసరంలేదు. కానీ ఒకటిమాత్రం గుర్తు వుంచుకుని రా! నువ్వు మాయింటికి 'నాకు అమ్మగా మాత్రమే వస్తున్నావు. రాజేశ్వరీదేవిగా కాదు. నేను, స్రవంతి, మాకు పుట్టబోయే పిల్లలూ నిన్ను ఎప్పుడూ ప్రేమిస్తాం, గౌరవిస్తాం.

ఇంతకంటే నేను నీకు ఏం చెప్పగలను మమ్మీ! 'ఐ లవ్ యూ!' ఈ మాట సగర్వంగా చెబుతున్నాను. ఈ ప్రపంచంలో తల్లిది ఎంత ఉన్నతమైన స్థానమో, అది అర్థం చేసుకోగలిగినవారికే తెలుస్తుంది. తల్లి పిల్లలకోసం ఎంత అలమటిస్తుందో నేను చాలామంది తల్లుల్ని చూశాను. వారికి ఆ నిస్వార్థమైన శక్తి ఎలా వస్తుందా అని ఆశ్చర్యపోయేవాడిని. తర్వాత తర్వాత అర్థం అయింది. ఆ శక్తి 'పిల్లలపట్లగల ప్రేమతోనే వస్తుంది' అని.

నేను నిన్ను ద్వేషించి, అసహ్యించుకోకుండా నిన్ను అర్థం చేసుకుని దూరంగా వుంటున్నాను. నాకు తెలుసు నీకు చాలా ఆశాభంగం కలిగించానని. నన్ను అర్థం చేసుకుంటావో, కోపగించుకుని ఆక్షేశపడ్తావో అది నీ యిష్టం. ఈ ప్రపంచంలో మగవాడిని పిచ్చివాడిని చేసినా, మంచివాడిని చేసినా అది స్త్రీకే సాధ్యం అవుతుంది అనుకుంటున్నాను.

నేను మత్తుమందు వ్యసనంలో జీవచ్ఛవంలా తిరుగుతున్నప్పుడు స్రవంతి నాకు ఒక 'ఆసరా' యిచ్చింది. తర్వాత ఒక గూడు కల్పించింది. తర్వాత

నూరేళ్ళు బ్రతికితే బాగుండు అన్పించే ఒక జీవితం ప్రసాదించింది. అలాంటి స్రవంతికి అసలు నేను ఏమిస్తే రుణం తీరుతుంది? నా భవిష్యత్, నా జీవితం ఆమెకి అర్పించాను. ఆమెని వదులుకుంటానని నువ్వు అనుకోవటమే, ఆ నీ ఆలోచనే మనిద్దరినీ దూరం చేసింది. థాంక్యూ మమ్మీ! 'పరోక్షంగా' నువ్వు నాకు చాలా మేలుచేశావు. స్రవంతిని నేను యింకా ఎంతో జాగ్రత్తగా, నా జీవితంలో పదిలంగా దాచుకోవాలని హెచ్చరిక చేశావు.

కష్టమైనా, సుఖమైనా, బాధ అయినా, ఆనందం అయినా ఆమెతో జీవితం నాకు ఆనందం. ఎందుకంటే నా మనసు ఆమెకి తెలుసు కాబట్టి. ఆమె నీడలో నేను ఎప్పుడూ 'ఒంటరితనం' అనే భయంకరమైన రాక్షసిని ఎదుర్కోను కాబట్టి. తల్లిదండ్రులు పిల్లలకి, భార్యాభర్తలు ఒకరొకరికి, స్నేహితులు పరస్పరం యివ్వాల్సింది యీ "తోడుగా వున్నారు" అనే బలీయమైన భావన మాత్రమే అనుకుంటున్నాను.

వుంటాను.

నీ
రోహిత్.

## సమాప్తం



## ముఖాముఖి

ప్రియమైన పాఠకులకి,

నమస్తే! నా యీ పుస్తకం చదవటం పూర్తి అయిన తర్వాత, మీరు మళ్ళీ పుస్తకం మొత్తంమీద ఏ ఒక్క పేజీ అయినా, తిరిగి చదవాలని పేజీలు తిరగవేస్తే నా యీ రచనాలక్ష్యం నెరవేరినట్టే!

కొంతమంది నన్ను 'ప్రేమ ప్రాధాన్యతగల ఇతివృత్తాలే ఎందుకు వ్రాస్తారు అని ప్రశ్నిస్తుంటారు. దానికి నా సమాధానం 'ప్రేమల' వెనక 'ఒంటరితనం' వుంది. ఒంటరితనం అనుభవించిన మనషికే 'ప్రేమ' గురించి అర్థం అవుతుంది. 'ప్రేమ' అంటే మనలో చాలామందికి సెక్స్‌కి సంబంధించిన భావం అనే అపోహ చాలా వుంది. ప్రేమ అంటే, చాలా ఇష్టంతో కోరుకునే విషయం. తల్లి పిల్లల్ని ప్రేమించవచ్చు. మనిషి ఒక కుక్కపిల్లని ప్రేమించవచ్చు. మగవాడు అధికారాన్ని ప్రేమించవచ్చు. ఒక కళాకారుడు తన కళని ప్రేమించవచ్చు. ఇదంతా పరిశీలిస్తే ప్రేమ అంటే, మనిషి ఎక్కువగా కోరుకుని ఇష్టపడే ఒక తోడు అన్పిస్తుంది.

మనిషికి ఒంటరితనం ఎందుకు వస్తుందీ అంటే, దీనికి మళ్ళీ నూటికి తొంభైతొమ్మిదిపాళ్లు 'కుటుంబ వ్యవస్థ' అనేది కారణం అవుతోంది. ఈ 'కుటంబ వ్యవస్థ' గురించికూడా రకరకాల కోణాల్లో చెప్పాలని ప్రయత్నించటం నాకు యిష్టం. వ్యక్తి వృత్తిపరంగా ఎంత తెలివిగల వాడైనా, ఎంత జీనియస్ అయినా, 'కుటుంబపరం'గా అతను ఒక భాగం మాత్రమే! ఇక్కడికి వచ్చేసరికి, బైట ప్రపంచంలో వెలుగులు చిమ్మే అతనికి వ్యక్తి వికాసం, స్వయంప్రతిపత్తి లేవు. వ్యక్తి స్వాతంత్ర్యం కూడా వుండదు.

ఎన్నో రంగాల్లో నిష్ణాతులై, పేరుప్రతిష్టలు సంపాయించినవాళ్ళు యీ 'కుటుంబవ్యవస్థ' దగ్గరకి వచ్చేసరికి వాళ్ళు పూర్తిగా 'పరాజితులు' అయిన వాళ్ళని నేను ఎంతోమందిని చూశాను.

అసలు యీ రోజుల్లో యీ 'కుటుంబ వ్యవస్థ' యొక్క పునాదులూ కదలిపోతున్నాయి అన్పిస్తోంది.

నేను నా చుట్టూ చూస్తున్న ఎన్నో కుటుంబాల్లో తల్లిదండ్రులకీ, పిల్లలకీ, భార్యాభర్తలకీ, ఇరుగూ-పొరుగూకి చాలా 'స్ట్రెయిన్డ్ రిలేషన్‌షిప్స్' నడుస్తున్నాయి. ఎవరు, ఎవరికీ పడటంలేదు. అటు పెద్దవారిని చూసినా, ఇటు పిన్నవారిని గమనించినా ఎవరికివారే ఎదుటవారు తమని అర్థం చేసుకోవటంలేదనే ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

ఈ ఆవేదనలో కొంతమంది 'కుటుంబం' వదిలేసి, దూరంగా వెళ్ళి శాంతిగా బ్రతకాలని తహతహలాడుతున్నారు. అలా వెళ్ళినవారినీ చూస్తున్నాను. అక్కడ వారికి ఇంకేవో యిబ్బందులు ఎదురు అవుతున్నాయి. మనిషి ఎప్పుడూ యవ్వనంతోనూ, ఆరోగ్యంగానూ వుండలేడు. అనారోగ్యం, వార్థక్యం మనిషి జీవితానికి యినపపళ్ళు లాంటివి. వాటి కోరల్లో ఎప్పుడో ఒకసారి చిక్కుకోక మానదు. అప్పుడు 'ఒంటరితనం' మనిషిని చాలా వేధిస్తుంది.

ఇదంతా గమనిస్తే నాకు మనిషి ఇటు ఒంటరిగానూ వుండలేడు. అటు కుటుంబంతోనూ కలిసి గడపలేడు అన్పిస్తోంది.

అసలు యీ సమస్యలు అన్నింటికీ మూలకారణం ఏమిటీ. అని శోధిస్తే యీ లోపం కేవలం 'వ్యక్తిదే' అన్పిస్తోంది. కుటుంబవ్యవస్థది ఏ మాత్రం తప్పుకాదు. మన పూర్వీకులు మనిషి పడే యీ అన్నిబాధలూ పడీ ఆ అనుభావాలు అన్నీ క్రోడీకరించి మనిషికి ఒక రక్షణలాంటి ఈ 'కుటుంబ వ్యవస్థ'ను ఏర్పరచారు. వ్యక్తి కుటుంబంతో కలసి వుండాలీ అంటే, కొన్ని నియమాలు పాటించాలి. కొన్ని బాధ్యతలు నిర్వర్తించాలి. కొంత స్వార్థం విసర్జించాలి. ఇదివరకు పెద్దలూ-పిన్నలూ యిది పాటించేవారు. అందుకని లోపాలు కొన్ని వున్నా కుటుంబవ్యవస్థ పటిష్టంగా వుండేది. ఇప్పుడు వ్యక్తి ప్రాముఖ్యం ప్రాధాన్యత వహిస్తోంది. 'స్వార్థం' తన వికృతమైన తల బైటకిపెట్టి తొంగిచూస్తోంది.

నాకు తెలిసిన ఒక కుటుంబం సంగతి యిది. చిన్నప్పుడు తల్లీతండ్రీ 'బిజీ' అని పిల్లల్ని హాస్టల్లో వదిలేశారు. వారిగురించి డబ్బు పంపడం తప్ప



ఇంకేం పెద్దగా పట్టించుకోలేదు. పిల్లలు పెద్దవాళ్ళు అయ్యారు. తల్లిదండ్రులని "ఏజ్డ్‌హోమ్స్"లో పడేసి, చూడటానికి రావటానికి మాకు టైమ్‌లేదు అంటున్నారు. ఆరోజు ఆ చిన్నారి చెయ్యి "అమ్మా నన్ను వదలకు. హాస్టల్లో భయం వేస్తుంది" అని అంటే తల్లి తండ్రులు వినలేదు. ఈ రోజు వృద్ధాప్యంతో, వడిలి ముడతలు పడిన చెయ్యి కొడుకు చేయి పట్టుకుని "నేనిక్కడ వుండలేను" అంటుంటే, అతను నిర్ధాక్షిణ్యంగా వెళ్ళిపోతున్నాడు. ఎంత నీచమైన స్థితి యిద్దరిదీ! తల్లిదండ్రులు తప్పులుచేస్తే, ఆ తప్పులు పిల్లలు క్షమించాలిగాని, శపించకూడదు. ఆ విధంగానే, ఏ కారణం చేతనైనా పిల్లలు తాము అనుకున్న విధంగా కాకపోయినా అసమర్థులు అయినా, వ్యసనపరులు అయినా, ఏదైనా తప్పుచేసి నష్టం వాటిల్లచేసినా, తల్లిదండ్రులు ఆవేశపడకూడదు. తమ పరువు ప్రతిష్టలు పోతున్నాయో అని వాటికోసం ఏడవకుండా పిల్లల్ని గుండెల్లో దాచుకోవాలి. ఆ తప్పు చేయటానికి ఏ పరిస్థితులు దోహదం చేసినాయో, వాటి మూలకారణం ఏమిటో ఆలోచించాలి.

ఈ రోజుల్లో పిల్లలపట్ల తల్లిదండ్రులకి ఎక్కువ సహనం కావాలి అనేది నా అభిప్రాయం! బైట ప్రపంచంలో అక్కడ ఎదురయ్యే వ్యామోహా, ఉద్రేకాలకి తట్టుకోవడం వారికి కత్తిమీద సాముగానే వుంటోంది. తల్లిదండ్రులు పిల్లలపట్ల 'ప్రేమతో' వారికి తోడూ, నీడగా వుండటం, వారిని అర్థం చేసుకోవడం చేయాలి.

ఇందులో 'కార్ర్యాలీ' గురించి కుమార్‌గారు చెబుతున్నప్పుడు అసలిదే మొత్తం ప్రధానాంశంగా తీసుకుని నవల రాద్దామా అన్పించింది. కానీ, నా పాఠకుల్లో ఎక్కువమంది స్త్రీలు, పదహారు సంవత్సరాల వయసునుంచి అరవై ఒకటవ సంవత్సరం వరకూ స్త్రీలే ఎక్కువగా చదువుతారని, స్టాటిస్టిక్సులో తేలింది. ఏ కొత్త విషయం చెప్పినా, యీ ఫామిలీ ఎమోషన్ జతచేసి, వాటిలో అది సగభాగం మాత్రమే చేయాలి. యీ ఇబ్బంది కూడా వుంది., అందుకని యితివృత్తం బాక్‌గ్రౌండ్ ఎక్కువగా మనిషి-మనసు- మనిషి రకరకాలుగా పడే అంతర్మధనం, కుటుంబం, ఇవే నా నవలల్లో ప్రధానాంశంగా వుండటానికి కారణం. హీరో హీరోయిన్ మధ్య ఒక ప్రేమ సంభాషణ నడిచే సీన్, ఒక డిస్కోడాన్స్ చూస్తూ హోటల్లో ఒక టేబిల్ దగ్గర వ్రాయవచ్చు. అదే సీను,

ఇంట్లో ఆ అమ్మాయి పళ్ళెంలో మల్లెపూలు పోసి గుచ్చుతుంటే, అతనుకూడా కూర్చుని ఆమెచేతికి ఒక్కొక్క మొగ్గ అందిస్తుండగా మాట్లాడే సన్నివేశంగాను రాయవచ్చు. సన్నివేశం, భావం, సంభాషణ పాఠకుని మనసుకి గుర్తుండటం ప్రత్యేకత అయివుండాలి. జీవితాన్ని ఒక్కొక్కరూ ఒక్కొక్క యాంగిల్‌లో చూస్తారు వారు చూసే కోణం బట్టి వారి అభిరుచి, అనుభవం వుంటాయని నా నమ్మకం. ప్రతి నవలలో పాత్రలు, స్వభావాలు, సంభాషణలు, ఎవరికో ఎక్కడో వారి మనసుకి 'ఇది మనకి దగ్గరగా వుంది సుమా' అన్పించి తీర్తాయని నా నమ్మకం. ఎందుకంటే, ఏ 'కళ' అయినా జీవితానికి ప్రతిబింబం కాబట్టి! నేను వ్రాసిన నవల చదవటమే కాదు, ఇలా నా ఆలోచనలు కూడా పంచుకున్నందుకు మీకు–

నా,

హృదయపూర్వకమైన కృతజ్ఞతలు!

సెలవ్,

సులోచనారాణి